ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**మంగళవారము, మార్చి 4, 2008**

**12 వ శా. స. XIII స. వాల్యూం -- III నంబరు -- 5**

**శక సంవత్సరము - 1929, ఫాల్గుణం - 14**

**TUESDAY, THE 4TH MARCH, 2008**

**12 L.A. XIII S. VOL-- III No. - 5**

14 - Phalgun, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము : పదిహేడవరోజు)
**మంగళవారము, మార్చి 4, 2008**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. సభా కార్యక్రమము (టి.ఆర్.ఎస్. సభ్యుల రాజీనామాలను గురించి)
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-2)
5. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు
6. ప్రకటన
7. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై

   నాల్గవరోజు ఓటింగ్

   | | | | |
   |---|---|---|---|
   | అభ్యర్థన నెం. **XI** | **(11)** | - | రోడ్లు, భవనాలు, ఓడరేవులు |
   | అభ్యర్థన నెం. **XXXIII** | **(33)** | - | భారీ, మధ్యతరహా నీటి పారుదల |
   | అభ్యర్థన నెం. **XXXIV** | **(34)** | - | చిన్నతరహా నీటి పారుదల |
   | అభ్యర్థన నెం. **XXXV** | **(35)** | - | ఇంధనం |

   (ప్రతిపాదించబడినవి) (అనుబంధము-3)

8. ప్రభుత్వ తీర్మానము
   1. తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుడు శ్రీ ఎస్. జనార్ధన్ రెడ్డి సస్పెన్షన్ గురించి
   2. తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి
9. సభా కార్యక్రమము (టి.ఆర్.ఎస్. సభ్యుల రాజీనామాలను గురించి)


----------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR SPEAKER: Adjournment motions have been received today. The first adjournment motion given notice of by Smt Padala Aruna Goud Garu and others regarding various problems being faced by women due to shortage of cooking gas and cylinders and also raising prices of essential commodities is disallowed.

The second adjournment motion given notice of by Dr G Vijaya Rama Rao Garu and others regarding the need to adopt a resolution immediately for separate Telangana State is disallowed.

The third adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the implementation of G.O. 610 and the development of backward areas in the State is disallowed.

The fourth adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding alleged failure in the implementation of G.O. 610 and the Development of regions in the State is disallowed.

The fifth adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu, regarding the abnormal increase of rates of Petrol and diesel and the raising prices of essential commodities causing inconvenience to the people, is disallowed.

The sixth and last adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding taking up of works relating to roads, bridges and school buildings during Prajapatham in all villages in Metpally constituency is disallowed.

మిష్టర్ స్పీకర్: అరుణగారు నిన్ననే లిస్టు అయివుండే మీది, అమ్మా మీరు 344 క్రింద కావాలని అన్నారు, నిన్ననే లిస్టు అయివుండే, మీకు తెలుసు నిన్న గ్రూప్ -ఎ, ఈ రోజు గ్రూప్ -బి, గ్రూపు బి క్రింద మీరు ఇచ్చిన నోటీసు రాదు. అది రేపు టేకప్ చేద్దాము. నిన్ననే ఆల్‌రెడీ లిస్టు అయివుండే కాని నిన్న ఇక్కడ వాతావరణం వల్ల అ అంశం చర్చకు రాలేకపోయింది. అయితే , అవును రేపు వేస్తామని చెప్పాను కదా. We will take it up tomorrow

( తెలంగణా రాష్ట్రం వెంటనే ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ శాసన సభ్యులు ప్ల కార్డులు ప్రదర్శించారు)

( టిఆర్ఎస్ శాసన సభ్యులు జై తెలంగాణా, జై, జై తెలంగాణా అని నినాదాలు చేశారు)

( ప్రభుత్వ నిబంధనలు మార్చండి, గ్యాస్ కొరత తీర్చండి అని టిడిపి శాసన సభ్యులు ప్ల కార్డులు ప్రదర్శించారు)

మిష్టర్ స్పీకర్: It will be taken up. మనం బిఎసిలో తీసుకున్న నిర్ణయాన్ని బట్టి గ్రూపింగ్స్ చేశాము. ఈ అంశం గ్రూప్ ఎ లో వుంది అది రేపు వస్తుంది. నిన్న కూడా ఎజండాలో వున్నది. రేపు ఎజండాలో వుంటుంది.

( టిఆర్ఎస్ శాసన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

(అంతరాయం)

It is coming up tomorrow. విజయరామారావుగారు మీ తీర్మానం విషయంలో, నేను మీకు గత 8,9 సార్లు ఇదే ఇష్యూ మీద మీరు హౌస్‌కు వస్తూనే ఉన్నారు. దానిపైన ఏ పద్ధతిలో టేకప్ చేయాలో నేను మీకు సూచనలు ఇచ్చాను. మళ్లీ ఒకసారి చెబుతున్నాను if you want in your capacity from your party, you always have option of non-official resolution. నాన్ అఫీషియల్ రిజల్యూషన్ వుంది. you can please take it up. .విజయరామారావుగారు మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంటు మోషన్, మీరు దయచేసి వినండి.

డా.జి.విజయరామారావు(ఘనాపూర్): అధ్యక్షా, మా సభ్యులు అందరు రాజినామా పత్రాలు సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నారు, మా రాజినామా పత్రాలు తీసుకోండి, మా సభ్యులు రాజినామా చేయడానికి కారణాలు ఏమిటి? మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: ఇప్పుడు సభ ముందు ఎడ్జర్నమెంటు మోషన్ వున్నది. మీరు తీర్మానం కావాలని ఎడ్జర్నమెంటు మోషన్ ఇచ్చారు. ఈ ఎడ్జర్నమెంటు మోషన్, అన్ని ఎడ్జర్నమెంటు మోషన్సు డిస్ఎలౌ చేశాము. మీరు కావలసిన తీర్మానం ప్రవేశ పెట్టడానికి మీకు ఏ విధమైన మార్గాలు ఉన్నాయో అవి మీకు సూచించాను. మీరు దానిని ఉపయోగించుకోండి.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, మీ నిర్ణయానికి జవాబుగా మా రాజినామా తీసుకోవాలి. మేము రాజినామా చేసిన తరువాత మాట్లాడే అవకాశం కల్పించండి.

మిష్టర్ స్పీకర్: విజయరామారావుగారు the issue before the House is 'Resolution' and not 'Resignation'. The issue is, you have given me a notice for adjournment motion. Now, the adjournment motion has been disallowed.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, చివరి రోజు ఈ రోజు అయినా మైక్ ఇవ్వండి. మీ నిర్ణయంపై స్పందించేందుకు చివరి రోజు మైక్ ఇవ్వండి.

MR SPEAKER: I have a suggestion on this. Please go back to your seat. This is a Resolution notice. Now, the House is seized of the resolution, which has been disallowed. That has been disallowed. మీరు, మీ సీట్లలోకి వెళ్లండి, నేను చెబుతున్నాను. మీరు కూర్చొండి నేను చెబుతున్నాను. ఇప్పుడు మీరు నాకు రిజల్యూషన్‌పైన ఎడ్జర్నమెంటు మోషన్ ఇచ్చారు. Now if you want to come up with something like this...... You know, you are fully well-versed with it. The adjournment motion is disallowed.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, మీ నిర్ణయానికి జవాబుగా మేము రాజినామా చేస్తున్నాము.

మిష్టర్ స్పీకర్: ఒకసారి మీరు రిజల్యూషన్ ఇచ్చి తీర్మానం కావాలని చెప్పారు. ఆ ఎడ్జర్నమెంటు మోషన్ నేను డిస్ఎలౌ చేశాను. డిస్ఎలౌ చేశాను కాబట్టి మీరు అందరు ఇక్కడికి వచ్చి మీరు ఏ విధమైన నిర్ణయం తీసుకోవాలంటే I have to understand what is that happening here. నా ముందు కాగితాలు చూపించి రాజినామాలు అంటే I have to fully convince myself with what is happening here. మీరు నాకు ఇచ్చారు మీరు ఎడ్జర్నమెంటు మోషన్‌పైన నోటీసు ఇచ్చారు . విజయరామారావుగారు మీరు out

of blow, if you come up with this, it will be difficult.  I am adjourning the House for 10 Minutes.  You can meet me in my Chambers.

The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 8.38 A.M.)

**(THE HOUSE REASSEMBLED AT 9.24 a.m.)**
**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

(The Hon'ble Members belonging to T.R.S. Legislature Party stood at the podium and shouted "జై తెలంగాణ జై జై తెలంగాణ" slogans.)

MR. SPEAKER: Yes! We still have sometime for taking up the question hour.

## సభా కార్యక్రమము
## (టి.ఆర్.ఎస్. సభ్యుల రాజీనామాలను గురించి)

డా. జి. విజయ రామా రావు: మేము రాజీనామా చేస్తున్నాము. మాకు మాట్లాడానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: What is your submission? I request the Members to go back to their seats.

(The Hon'ble Members belonging to T.R.S. Legislature Party resumed their seats)

డా. జి. విజయ రామా రావు: స్పీకర్ సార్, గత శాసన సభ ఎన్నికల ముందు ఈ శాసన సభలో వున్నటువంటి 41మంది శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అత్యంత అవశ్యకం కాబట్టి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని అనాడు ఈ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ డిమాండు చేసిన అంశం ఇక్కడ రికార్డులో వుంది. శాసన సభలో కాంగ్రెస్ పార్టీ డిమాండు చేస్తున్న సందర్భంగా టిఆర్‌యస్ పార్టీ తెలంగాణా అంశంతో, తెలంగాణ ఏర్పాటు వాదమే ఏకైక అంశంగా టిఆర్‌యస్ పార్టీ ఏర్పడింది. ప్రజా క్షేత్రంలో తెలంగాణా ఉద్యమాన్ని మేము కొనసాగిస్తున్న సందర్భంగా సార్, సిద్దిపేట ఉప ఎన్నిక పెడితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవసరం తక్షణమే వుందనితేలింది, సిద్దిపేట అసెంబ్లీ నియోజక వర్గ ఉప ఎన్నిక జరిగిన సందర్భంగా స్పష్టంగా గణనీయమైన మెజారిటీతోటి తెలంగాణ ప్రజల అభిప్రాయం తెలంగాణ ఏర్పాటు కావాలని, ఆ రోజు సిద్ధిపేట అసెంబ్లీ నియోజక వర్గ ఉప ఎన్నిక ద్వారా స్పష్టం చేశారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటు కావాలని, బయట టిఆర్‌యస్ పార్టీ ఉద్యమిస్తుంటే ఎన్నికల ముందు ఎందుకంటే సార్, ఆ రోజు కాంగ్రెస్ పార్టీ, టిడిపి పార్టీ చేతిలో అనేక దెబ్బలు తిని తిని చచ్చిపోయే స్థితికి వచ్చి చతికిలపడి పూర్తిగా కోమా స్టేజ్‌లో వున్నది టిఆర్‌యస్ పార్టీ అనేది కొత్తగా చంద్రబాబు నాయుడుతో సృష్టించబడ్డది. చంద్ర శేఖర్ రావు గారికి, చంద్రబాబు నాయుడు గారికి అగ్రిమెంట్ ఏమి అగ్రిమెంట్ అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా అడ్డుపడేందుకే ఈ టిఆర్‌యస్ పార్టీ అనే కొత్త ఉద్యమ సంస్థ పేరు మీద చంద్రబాబు నాయుడే, చంద్ర శేఖర్ రావుతో ఉద్యమం నడుపిస్తున్నాడని, కొంత మంది మిత్రులు కాంగ్రెసు పార్టీ వాళ్లు ఆ రోజు గొంత్తెత్తి మాట్లాడిన్నారు. ఎన్నికల ముందు అయితే మా తోటి పొత్తు కలుస్తారా? లేదా? మాతోటి ఒకవేళ పొత్తుకు రాకపోతే, మీరు తప్పనిసరి టిడిపి పార్టీ ఏజెంటే. మీరు తెలంగాణ వాదులైతే తెలంగాణ కొరకే వున్న ఉద్యమ పార్టీ అయితే మీరు తక్షణమే కాంగ్రెసు పార్టీతో పొత్తు కలవాలని, మరి మేదావి వర్గాలతో, అనేక సంఘాలతో ఇదే కాంగ్రెసు పార్టీ నాయకులు, టిఆర్‌యస్ పార్టీపైన ఒత్తిడి తీసుకురావడమే కాకుండా ఆనాడు టిఆర్‌యస్ పార్టీతో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పొత్తు పెట్టుకొని ఎవరూ ఎవరి ఇంటికి పోయినారు సార్, గులాం నబీ

అజాద్ గారు కాంగ్రెసు పార్టీ ఇన్‌చార్జీ ఆ రోజు. కాంగ్రెసు పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవహారాలను చూస్తున్న ఇన్‌చార్జీగా, ఎన్నికలలో టిఆర్‌యస్ పార్టీతో కలిసిపోకుంటే, మేము ఒకవేళ ఎక్కడ ఆగం అయిపోతామో, ఎక్కడ కనుమరుగైపోతామో అని చంద్ర శేఖర్ రావు ఇంటికి వచ్చి బ్రతిమిలాడి మాతో కలిసి రావాలి. పొత్తు వుండాలి. మనం విడివిడిగా పోటీ చేస్తే, తెలుగు దేశం పార్టీని ఒడించలేము. మరల తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుంది. మీరు నిజంగా తెలంగాణ వాదులు అయివుంటే, మేము కూడా తెలంగాణ ఇచ్చేందుకు సిద్ధం అయ్యాము. మా శాసన సభ్యులందరు తీర్మానము చేసి సోనియా గాంధీ దగ్గరకి అర్జీలు యిచ్చినాము. సోనియా గాంధీ గారు కూడా తెలంగాణ కొరకు నిర్ణయం చేసేందుకు సిద్ధంగా వున్నారు. కాబట్టి, మీరు మాతో కలిసి రావాలి అని అనాడు కె. చంద్ర శేఖర్ రావు ఇంటికి ఎవరూ వెళ్లారు? లేక కె. చంద్ర శేఖర్ రావు మీ ఇంటికి వచ్చాడా? మీరు కె. చంద్ర శేఖర్ రావు ఇంటికి వచ్చి బ్రతిమిలాడరనేది అనాడు చాలా స్పష్టంగా ఇక్కడ వున్న మిత్రులందరు గాని, మరి ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న ప్రజానీకం ఎవరూ కూడా మరిచిపోలేదు. అందరికీ కూడా గుర్తు వుంది. ఎన్నికల కొరకు అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు, అవతలి పార్టీ అధికారంలోకి రాకుండా అడ్డుపడేందుకు, అనాడు టిఆర్‌యస్ పార్టీని గాక, ఎవరు కనిపిస్తే, వారి దగ్గరకు వెళ్లి మరి ఆ రోజు బ్రతిమిలాడిన సంగతి మరి ఈ రోజు మనం మరిచిపోకూడదు సార్. తర్వాత ఎన్నికల సందర్భంగా ఒక అగ్రిమెంట్ అయింది. అగ్రిమెంట్ ఏమంటే మరి మీరు ఉత్తగా మాట చెబితే, ఎన్నికల్లో ఏమి చేస్తారో, ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఇస్తారో లేదో అని మేము గట్టిగా అడిగిన సందర్భంగా ఒక అగ్రిమెంట్ చేసుకున్నాము. సార్, కాంగ్రెసు పార్టీ మరియు టిఆర్‌యస్ పార్టీ ఆ సందర్భంగా డి. శ్రీనివాస్ గారు కాంగ్రెసు పార్టీ, పిసిసి అధ్యక్షునిగా, మరి వారి ఇంట్లోనే ఈ అగ్రిమెంట్ జరిగింది. ఈ అగ్రిమెంట్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. కాంగ్రెసు పార్టీ మొదటి ఎస్సార్సీని గౌరవిస్తూ, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు అనేక విలువైన కారణాలు వున్నట్లు గమనిస్తున్నది. ఇది మొదటి వాక్యం సార్. "The Congress Party respects the First States Reorganization Commission for Telangana and Vidharba." తర్వాత దేశంలో వున్న ఇతర ప్రాంతాల డిమాండులను దృష్టిలో పెట్టుకొని, మేము రెండవ ఎస్సార్సీని కూడా వేసుకుంటామనేది ఇది అగ్రిమెంట్‌లో అనాడు కాంగ్రెసు పార్టీ వ్రాత పూర్వకంగా, తెలంగాణ రెండవ అగ్రిమెంట్‌లో వుంది.

ఉ.9.30

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ మొదటి కమీషన్ నివేదికను కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తూ, విదర్భ, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు అనేక విలువైన కారణాలు ఉన్నట్లు గుర్తిస్తున్నది. అయితే ప్రస్తుత రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ లో అనేక అంశములు ఇమిడి ఉన్నందున సమగ్ర పరిశీలన కొరకు మరో కమీషన్ అవసరమని కాంగ్రెస్ భావిస్తున్నది.

(కాంగ్రెస్ పార్టీ నాయకుల నుండి అంతరాయం )

SRI T. JEEVAN REDDY: Speaker sir, I am on a point of order. Sir, he is trying to mislead the House.

DR. G. VIJAYARAMA RAO: " However, the reorganization of the existing states raise a large number of issues. The Congress Party feels that the whole matter could be best addressed by another States Reorganization Commission to look into all other issues involved in the country. While respecting the report of the First S.R.C., the Congress Party notes that there are many valid reasons for formation of separate state in Vidharba and Telangana." కాంగ్రెస్ పార్టీ నాయకులు నమ్మించడం వలన ఎన్నికలలో పొత్తు

కుదుర్చుకున్నాం. పొత్తు కలసిన తరువాత ఎన్నికలలో కలసి పోటీ చేశాం. శ్రీమతి సోనియాగాంధీ గారు, డా.రాజశేఖర రెడ్డిగారు, కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాయకులు కూడా మా గులాబీ రంగు కండువాను ధరించారు. అధ్యక్షా, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ప్రధాన అంశంగా భావించిన పార్టీ కండువాను కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరించడంలో ఇమిడి ఉన్న ఆంతర్య మేమిటి? కాంగ్రెస్ పార్టీ జెండా మరియు కండువా మీద కూడా ప్రత్యేక తెలంగాణా చిహ్నమును ముద్రించుకున్నారు. కానీ అధికారంలోకి వచ్చి అన్ని హంగులు వచ్చిన తరువాత, ప్రత్యేక తెలంగాణా అంశాన్ని ప్రక్కన పెట్టి, అధికార మత్తులో ఆనాడు చేసినటువంటి వాగ్దానాలను కాలదన్ని, మమ్మలను నమ్మించి మోసంచేసినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: రెడ్యానాయక్ గారూ, మీరు కూర్చోండి. విజయరామారావుగారూ, మీరు పూర్తి చేయండి.

డా. జి.విజయ రామారావు: ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత, యుపిఏ ఆధ్వర్యంలో ఒక సమూహంగా ఏర్పడి, తెలంగాణా ఏర్పాటు అంశాన్ని కేంద్రప్రభుత్వం తన కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో పొందుపరచుకుంది. ఆరోజు రెండు సభలను ఉద్దేశించి రాష్ట్రపతి పార్లమెంట్‌లో ప్రసంగించిన సందర్భంగా I want to quote the speech of His Excellency, the President of India made in April, 2004. "The Government will consider the demand for the formation of Telangana State at an appropriate time after due consultations." What is the appropriate time? After passing the four years of time, is it not the appropriate time? What is meant by "after holding due consultations"? With whom, they want to consult and how do they procure the opinion? అధ్యక్షా, కన్సల్టేషన్స్ కొరకు ప్రణబ్ ముఖర్జీ నాయకత్వాన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో మరో ఇద్దరు మెంబర్లుగా ఉన్నారు. ప్రణబ్ ముఖర్జీ ఏర్పాటు చేసిన కమిటీ ప్రత్యేక తెలంగాణా అంశాన్ని అధ్యయనం చేసి ఎనిమిది నెలలలోపే రిపోర్టు ఇస్తారు, దానికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కానీ ఇప్పటికి నాలుగు సంవత్సరాలు గడిచింది. మరొక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ప్రణబ్ ముఖర్జీ గారు ప్రత్యేక తెలంగాణా పట్ల మీ అభిప్రాయం ఏమిటని పార్లమెంటులో ఉన్న అన్ని పార్టీలకు లేఖలు వ్రాయడం జరిగింది. కానీ మళ్లీ పట్టించుకున్న పాపాన పోలేదు. మా తెలంగాణా పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు గారు అన్ని పార్టీల నాయకుల దగ్గరకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఢిల్లీలో ఉన్నటువంటి అనేక పార్టీల నాయకులు ప్రత్యేక తెలంగాణాకు అనుకూలంగా మద్దతును తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే ప్రత్యేక తెలంగాణాను అంగీకరించలేదు. తెలంగాణా పార్టీ ఏర్పాటు చేసుకుంటే, శాసనమండలిలో మాకు ఇష్టం లేకపోయినా, మీరు ప్రత్యేక తెలంగాణా పార్టీని ఇస్తే మేము వద్దన్నామా? అని సిపిఐ, సిపిఎమ్ పార్టీలు కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నారు.

(రోశయ్య గారు సభలో తెలంగాణా రాష్ట్ర సమితి వారి ప్రసంగాన్ని వినకుండా దినపత్రిక చదువుకోవటం టిఆర్ఎస్ మీద చులకన భావమని టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, సభలో టిఆర్ఎస్ సభ్యుల ప్రసంగాన్ని వింటూనే, ఎవరికీ ఆటంకం కలుగకుండా దినపత్రిక చదువటంలేదు, చూస్తున్నాను.

డా.జి. విజయరామారావు: అధ్యక్షా, రోశయ్యగారు అనేక సంవత్సరాల అనుభవం కలిగివున్న పెద్ద మనిషి, వారు పత్రిక చదువుతూ మా టిఆర్ఎస్ అంశాన్ని చెవిలో పడకుండా, దృష్టిలో పెట్టకుండా, తమకు అవసరంలేని అంశంగా భావించడం చాలా బాధాకరమైన విషయం. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణను ఇస్తే వారికి అభ్యంతరంలేదని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు, మాజీ స్పీకర్ రామకృష్ణుడు గారు కూడా తెలిపారు. ఈ మధ్య జరుగుతున్న రాజకీయ పరిణామాలు, ప్రజాభిప్రాయాలను గుర్తించి తెలుగుదేశం పార్టీ కూడా తెలంగాణకు మద్దతును ఇస్తోందని తెలుస్తోంది. బిజెపి పార్టీ తరపున పార్లమెంటరీ పార్టీ నాయకులు అద్వానీ గారు కూడా తెలంగాణ బిల్లు పెట్టండి మద్దతు ఇస్తామని స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం ఇప్పటివరకు వారి అభిప్రాయాలను తెలుపలేదు.

ఉ.9.40

ఒక్కరే ఒక్కరు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు. కాంగ్రెస్ పార్టీ సి.ఎం.పి.లో తెలంగాణ ఏర్పాటు విషయాన్ని ఒక అంశంగా పొందుపరిచి, రాష్ట్రపతి ద్వారా పార్లమెంటులో చెప్పించారు. ప్రధానమంత్రి హైదరాబాద్ వచ్చినపుడు గవర్నర్‌గారి ఇంట్లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు. The Government of India is determined to establish Telangana State అని చెప్పారు. మరి ఇన్నిసార్లు తెలంగాణ ఏర్పాటు అంశం పట్ల మీరు మభ్య పెట్టి, మాయ చేసి, నాలుగు సంవత్సరాలు కాలయాపన చేశారు. సార్, తెలంగాణ విషయంలో రేపో, ఎల్లుండో అప్రాప్రియేట్ టైమ్‌లో, సరైన నిర్ణయాన్ని సోనియా గాంధీగారు తీసుకోబోతున్నారని ఇక్కడ కూర్చొన్న చాలా మంది మంత్రులు చెప్పారు. ముఖ్యమంత్రి ఆ మేరకు నిర్ణయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా చెప్పారు. మేము నాలుగు సంవత్సరాల నుండి ఎదురు చూశాము. కాని, వారం రోజుల కిందట ముఖ్యమంత్రిగారు ఈ నిండు శాసనసభలో మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటు చేసే అంశం పట్ల వారి వైఖరి, వారి అభిప్రాయం ఏమని వ్యక్తం చేశారు అధ్యక్షా? తెలంగాణకు తీర ప్రాంతం లేదంట. తెలంగాణను అభివృద్ధి చేసేందుకు తీర ప్రాంతం అడ్డు వస్తాది, తీర ప్రాంతంలో ఉన్నటువంటి కోస్తా, రాయలసీమ నాయకులు, రాయలసీమకు కూడా తీర ప్రాంతం లేదు, అది వేరే సంగతి అనుకోండి, కోస్తా, రాయలసీమ అంతా ఒకే ఏరియా కింద లెక్కలోకి తీసుకుంటున్నారేమో ! అయితే కోస్తాంధ్ర నుండి ఉన్న నాయకత్వం అయితేనేమి, ఈ ఆంధ్రప్రదేశ్‌ను అందులోనూ ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల్గిన సత్తా , అధికారం వారికే ఉందని, మరి వారి వెంట ఉన్న మిత్రులు ఏమి చెపుతున్నారంటే, తెలంగాణ అభివృద్ధి కావాలంటే, ఇప్పుడు తెలంగాణ ఇవ్వొద్దు, 2014 సంవత్సరం వరకు చూడాలి, ఆగాలి, పూర్తిగా అభివృద్ధి అయిన తర్వాత తెలంగాణ ఇచ్చే అంశాన్ని ఆలోచించాలని చెపుతున్నారు. తెలంగాణ ఏర్పాటు అంశం ఏమైనా రాజశేఖర్ రెడ్డి గుత్త పట్టుకున్నాడా? లేక వారి మంత్రి వర్గ సభ్యులు గుత్త పట్టుకున్నారా? అసలు తెలంగాణ ఏర్పడితే అభివృద్ధి చేసుకోగల్గిన సత్తా, బలం తెలంగాణ ప్రాంతంలో ఉన్న రాజకీయ పార్టీల వారికెవరికీ లేనట్లుగా ఈ మధ్య కాలంలో మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటు అంశాన్ని అటు కాశ్మీరుతోనూ, పాకిస్థాన్‌తోనూ, ఇటు ఉగ్రవాదులతోనూ పోలుస్తూ, ఇక తెలంగాణ ఏర్పాటయ్యే అవకాశం లేదన్నట్లుగా ఈ శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత, కేంద్రంలో ఉన్న యుపిఏ ప్రభుత్వం గాని, యుపిఏ అధ్యక్షురాలైన సోనియాగాంధీ గారే నిర్ణయం వెలిబుచ్చుతారేమోనని మేము కూడా ఎదురుచూశాము. మేము రాజీనామాలు చేస్తాము, మీ వైఖరి తేటతెల్లం చేయాలి, మీరు తెలంగాణ ఏర్పాటు చేయకపోతే, మేము రాజీనామాలు చేసి ప్రజా క్షేత్రంలోకి వెళ్లతామని మేము నెల రోజుల నుండి చెపుతున్నా కాని, ఇక్కడ ఖచ్చితంగా తెలంగాణ ఏర్పాటు కాదు, మేము తెలంగాణ ఏర్పాటు కానీయబోము, ఎట్టి

పరిస్థితుల్లో మేమే తెలంగాణను అభివృద్ధి చేస్తాము, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పేరు మీద, జలయజ్ఞం పేరు మీద తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన కృష్ణా, గోదావరి నదీ జలాలను మేము నిరంతరంగా తరలించుకుపోయేందుకు అలవాటు పడ్డ మేము, సమైకాంధ్రగా ఉంటేనే పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు నీరు తరలించుకునిపోయే అవకాశం ఉంటుంది, అదే విధంగా పోలవరం ప్రాజక్టు నిర్మాణానికి అన్ని సన్నాహాలు చేసుకుంటున్న ప్రభుత్వం, రేపొద్దున తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇక్కడ పోలవరం కాదు, తెలంగాణ ప్రాంతంలో ప్రవహిస్తున్న గోదావరి నదీ జలాలను కూడా తరలించుకునిపోయే అవకాశం మాకు రాదు అనే కుట్రతో, కుతంత్రాలతో తెలంగాణ ప్రాంతాన్ని శాశ్వతంగా దోపిడి చేసే ఆలోచనా సరళితో ఈ ప్రాంతంలో ఉన్న నదీ జలాలే కాకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను నిరంతరంగా కొల్లగొట్టే ప్రయత్నంలో భాగంగానే రాజశేఖర్ రెడ్డిగారు ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా కేంద్రంలో ఉన్న యు.పి.ఏ.ను, అధిష్టాన వర్గాన్ని నమ్మించి, తప్పుదారి పట్టించారు. ఈ మధ్య కాలంలో ఇంకొక మాట మాట్లాడుతున్నారు ముఖ్యమంత్రిగారు. నిన్న, మొన్న చెపుతూ వస్తున్నారు. చట్టబద్ధ సంస్థల ఏర్పాటు ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారంట. ఇదేమిటి సార్? చట్టబద్ధ సంస్థలు ఇంతవరకు రాలేదా? ప్రెసిడెన్షియల్ ఆర్డర్, ఆరు సూత్రాల పథకం, తద్వారా ఉద్భవించిన 610 జి.ఓ. --ఇవన్నీ చట్టబద్ధ సంస్థల ద్వారా రాలేదా? ఇవన్నీ కె.సి.ఆర్. ఇంట్లో తయారు చేసుకుని వచ్చిన ఆరు సూత్రాల పథకమా? లేకపోతే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 371 కాని, ఇవన్నీ చట్టబద్ధ సంస్థ ద్వారా వచ్చిన అవకాశం కాదా? తెలంగాణ అభివృద్ధి కొరకు చట్టబద్ధ సంస్థలను ఏర్పాటు చేసి తెలంగాణ ప్రాంతాన్ని నేను అభివృద్ధి చేస్తానని నమ్మబలికి, నమ్మించి, మోసం చేసినందుకు నిరశన తెలుపుతున్నాము. కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులకు ముఖ్యమంత్రి కొన్ని ఆశలు చూపిస్తున్నారు. త్వరలోనే క్యాబినెట్‌ను విస్తరించబోతున్నట్లుగా, అధికారాన్ని పంచబోతున్నట్లుగా, చట్టబద్ధ సంస్థ ఏర్పాటు చేసి, మీ అందరికీ అవకాశం కల్పిస్తాను, మీ మీ నియోజకవర్గాల్లో మీరు ఏది అడిగినా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను, ఒక్క తెలంగాణ తప్ప ఏదైనా అడగండి అని కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులందర్నీ నమ్మించి, మాయ చేసి, ప్రలోభపరచి బుట్టలో వేసుకుని ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే విధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాము. ఎందుకంటే అధ్యక్షా, మాకు వేరే మార్గం కనిపించడం లేదు. మాకు మిగిలింది ఏకైక మార్గం. తెలంగాణ ఏర్పాటు అంశానికి సంబంధించి ఈ శాసనసభలో నాలుగు సంవత్సరాల నుండి అనేక విధాలుగా చర్చకు పెట్టాము. 50 సంవత్సరాల నుండి తెలంగాణ అనేక రంగాల్లో నిరంతరంగా ఏ విధంగా దోపిడీ చేయబడిందో గణాంకల రూపంగా చర్చకు లేవనెత్తాము. అంతేకాకుండా మీ శాసనసభ కమిటీల ద్వారా కాని, అనేక కమీషన్ల ద్వారా గాని, అనేక జి.ఓ.ల ద్వారా గాని మా నదీ జలాలను కాపాడుకోలేని పరిస్థితి, మా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మేము కాపాడుకోలేక, వాటిని మా ప్రజలకు దక్కించుకోలేని పరిస్థితి, మరి తెలంగాణ ప్రాంతంలో ఉన్న అనేక సహజ వనరుల్ని కొల్లగొడుతూవుంటే మేము ప్రేక్షకపాత్ర వహించడం తప్ప మాకు ఏమి మిగల్లేదు. ఆనాడు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామి, మాటను నిలబెట్టుకోకుండా, పూర్తి స్థాయిలో మోసం, దగా చేసి, విస్మరించి, ఈ రోజు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఒక్క టిఆర్ఎస్ కే కాదు, తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసినందుకు నిరశనగా మరి మాకు వేరే మార్గం లేక, నేను ఈ శాసనసభ నుండి రాజీనామా చేసి వెళ్లిపోవాలని నిర్ణయం తీసుకున్న సందర్భంగా , నా రాజీనామాను సమర్పించేందుకు సిద్ధపడి మీకు రాజీనామా పత్రం సమర్పిస్తున్నాను.

MR. SPEAKER: You just forward that to the Secretary.

(డా. జి. విజయరామారావుగారు తమ రాజీనామ పత్రాన్ని సమర్పించారు)

శ్రీ నాయని నర్సింహా రెడ్డి (ముషీరాబాద్): సార్, అందరం ఒకేసారి ఇస్తాము.

MR. SPEAKER: There are just two or three Members, who want to make their submission. After that it will be over.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 16 మంది శాసనసభ్యులు ఒకే సమస్యపైన రాజీనామా చేస్తున్నారు. ఇదొక చారిత్రాత్మక ఘట్టం....

(టిఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యులు బల్లలు చరిచారు)

మేము ఒక చరిత్ర సృష్టిస్తున్నాము. ఆ చరిత్రలో మీ అందరి చరిత్ర కూడా వ్రాయబడుతుంది. ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ చరిత్ర వ్రాయబడుతుందని చెప్పి నేను మనవి చేసుకుంటున్నాను. 2004 సం.లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలు రెండూ కలిసి తెలుగుదేశం పార్టీని ఓడగొట్టడానికి సీట్ల సర్దుబాటు చేసుకున్నాము. తొమ్మిది సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీని ప్రతి ఎన్నికలో ఓడించి, ఓడించి, చావు దెబ్బలు కొడితే, ఆ పార్టీ చతికిలబడితే, మేము తెలంగాణ సెంటుమెంటుతో కాంగ్రెస్ పార్టీకి ఆక్సిజన్ ఇస్తే, తెలంగాణ ప్రజలు ఆక్సిజన్ ఇస్తే, అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. కాని ఈనాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు నమ్మక ద్రోహం చేసింది. ఆనాటి ఎన్నికల ప్రచారంలో మా కండువాలను వాళ్లు వేసుకున్నారు, వాళ్ల కండువాను మేము కప్పుకున్నాము. నాలుగు సంవత్సరాల అయిన తర్వాత కూడా మేడమ్ సోనియా అమ్మగారు నోరు విప్పడం లేదు. దానికి కారణం ఏమిటి? మన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు, నేను ఒకేసారి 1978లో ఎమ్.ఎల్.ఏ.లు అయ్యాము. వారు కాంగ్రెస్ పార్టీలో ఉండి ముఖ్యమంత్రి అయిపోయారు.

ఉ. 9 . 50

నేను కూడా ఒక సంవత్సరంవరకు మంత్రిపదవి చేశాను . కానీ కాంగ్రెస్‌పార్టీ తెలంగాణా ప్రజలకు మోసం చేస్తుంది అని తెలిసి మేము మా పదవులకు రాజీనామా చేసి వచ్చాము . ఈ రోజు నాలుగు సంవత్సరాలయినా కూడా మేడమ్ సోనియాగాంధీగారు ఎందుకు నోరు విప్పడంలేదు ? కామన్ మినిమం ప్రోగ్రాం ఎక్కడకు పోయింది ? మీరు మాతో చేసుకున్న ఒప్పందం ఎక్కడకు పోయింది ? మేము తెలంగాణా ఇస్తామని మీరు అన్నారు . మీరు అన్నది రికార్డులు ఉన్నాయి . రేపు ప్రజలలో పెడుతున్నాము . మిమ్ములను ఎండగడతాము . మిమ్ములను వదిలిపెట్టము . ప్రజలు చాలా కక్షతో ఉన్నారు . చాలా కోపంతో వున్నారు . రేపు మీరు బై ఎలక్షన్లు పెట్టండి . మీ బలం ఏమిటో, మా బలం ఏమిటో తెలుస్తుంది . మనమిద్దరం కలిసి ఎన్నిక లలో పోటీ చేసినప్పుడు మేము రాజీనామా చేస్తున్నాము . మీరు కూడా రాజీనామా చేయాలి . మీరు మీపార్టీ పేరుమీద పోటీచేసి గెలవండి . మీ దమ్ము, ధైర్యం ఈరోజు బయటపడుతుంది . ఒకాయన లేచి అంటున్నాడు . ఏ దో అనుకుంటున్నాడు . మీకు చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేయండి . ప్రజలకు మాట ఇచ్చాము.. మాటకు నిలబడడంలేదని మేము బయటకు పోతున్నాము . మీరు నిలబడేవారయితే తెలంగాణా ఇవ్వండి . లేకపోతే రాజీనామా చేసి మాపార్టీ మీద పోటీ చేయండి . మీపార్టీమీద మేము పోటీ చేస్తాము . తెలంగాణా ప్రజల తీర్పు తీసుకుందాము . తెలంగాణా ప్రజలు ఏ తీర్పు ఇస్తే ఆ తీర్పు మేము శిరసావహిస్తాము . మీ దగ్గర దమ్ము ధైర్యం లేదు . మీకు అధికారం కావాలి .

మోసంచేస్తారు, దగా చేస్తారు . తెలంగాణా ఉద్యమం వస్తే 350 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకున్నారు . తరువాత మీరు ఏమన్నారు, మాకు తెలంగాణా ఇచ్చే చిత్తశుద్ధి ఉంది, ఆనాడు పొరబాటు అయింది అని గెలిచిన 11 మంది ఎంపిలను 1972 లో కాంగ్రెస్‌పార్టీలో కలుపుకున్నారు . ఆ రోజు కూడా మోసంచేశారు . మళ్లీ ఈ రోజు కూడా మోసంచేస్తున్నారు కాబట్టి ఈ రోజు అత్యున్నతమైన న్యాయస్థానం ముల్కీరూల్స్ ఉండాలని చెప్పింది . కానీ కాంగ్రెస్‌పార్టీ మీ సంఖ్యాబలంతో రద్దుచేసింది . తరువాత ఆరుసూత్రాలు అన్నారు . ఏమయ్యాయి ఆరు సూత్రాలు ? ముల్కీ రూల్స్, ఆరుసూత్రాలు అన్నీ పోయినాయి . పెద్దమనుషుల ఒప్పందం పోయింది . అన్నీ తుంగలో తొక్కారు . 610 జివో అన్నారు . ఏమయింది ? దానిని ఇంప్లిమెంట్ చేయకుండా మళ్లీ ఆంధ్ర నుండి తీసుకునివచ్చి ఇక్కడ ఉద్యోగాలు ఇస్తున్నారు . ఈ విధంగా మా ప్రజలను మోసం చేశారు . దగా చేశారు . ఈనాడు తెలంగాణాకు ముఖ్యమైన కృష్ణానది మీద పోతిరెడ్డిపాడు కడుతున్నారు . కట్టి హైదరాబాద్‌కు మంచినీరు లేకుండా చేస్తున్నారు . నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మంలను ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నారు . అక్కడ పులిచింతల కట్టి మా భూములను ముంచివేస్తున్నారు . పోలవరం కట్టి మా ఖమ్మంజిల్లాలో గిరిజనుల సంస్కృతికి నష్టంచేసే కార్యక్రమం చేసున్నారు . తెలంగాణా ప్రజలకు చాలా అన్యాయం చేస్తున్నారు . తెలంగాణ ప్రజలు ఈరోజు కోపంతో వున్నారు కాబట్టి మేము కోరేది ఏమిటంటే, మీకు చిత్తశుద్ధి లేదు . ఉంటే మరి, పోలవరం ప్రాజెక్టు కట్టి తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు . పులిచింతల, పోతిరెడ్డి పాడు కడుతున్నారు . మీ వెంట ఉంటే ఏమీ లేదు . మీరు మా తెలంగాణాను 50 సంవత్సరాల నుండి మోసం చేస్తూ, దగా చేస్తు, మమ్ములను చాలా అన్యాయాలకు గురిచేశారు . మా ఉద్యోగాలు పోయినాయి, రెండు లక్షల ఉద్యోగాలు కొట్టుకుని పోయారు . మా నిధులు, మా నీళ్లుపోయాయి . మొత్తం ఈనాడు చేనేత కార్మికులు ఉరివేసుకుంటున్నారు . రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . మరి మా గొంతులు పొయినా, మేము ఏమిచేసినా పట్టించుకునే కార్యక్రమం లేదు . కాబట్టి ముఖ్యమంత్రిగారు వారికి ఈరోజు మీకు బలం ఉండవచ్చు . సోనియాగాంధీగారి నోరు మూయించవచ్చు . రేపు ఎలక్షన్లు వస్తే మీకు అడ్రసు లేకుండా అవుతుంది . ఆ పరిస్థితి మీరు తెచ్చుకుంటున్నారు . ఆ పరిస్థితిని ఇన్‌వైట్ చేస్తున్నారు . మీకు రేపు తెలంగాణా ప్రజలు శిక్షవేయబోతున్నారు . తెలంగాణా ప్రజలు తప్పకుండా నమ్మకద్రోహులకు శిక్షవేస్తారు . మా తెలంగాణా భూములన్నీ అమ్ముకుంటున్నారు . రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌లలో ఉన్న భూములు వేలంవేసి అమ్ముకుంటున్నారు . మీకు ఎవరిచ్చారు అధికారం ? మిమ్ములను ప్రభుత్వం నడిపించమన్నారుగానీ భూములు అమ్ముకునే అధికారం మీకు ఎవరిచ్చారు ? ఎట్లా అమ్ముకుంటున్నారు ? ఎందుకు అమ్ముకుంటున్నారు ? మా భూములు అమ్ముకుని, మాకు ఇక్కడ అన్యాయంచేసి , ఇందిరమ్మ ఇచ్చిన భూములు కూడా గుంజుకుంటున్నారు . ఆ విధంగా మాకు అన్యాయం, చేస్తున్నారు, ద్రోహం చేస్తున్నారు నష్టం చేస్తున్నారు . మాకు మీమీద నమ్మకం లేదు . నమ్మకం పోయింది . అందుకొరకే మా పార్లమెంటు సభ్యులు రాజీనామా చేశారు , మేము 16 మంది శాసనసభ్యులం రాజీనామా చేసి , మళ్లీ బై ఎలక్షన్‌కు రడీగా ఉంటాము . మీరు బై ఎలక్షన్ పెట్టండి, అందులో తేల్చుకుందాము . మీరు మాకు అన్యాయం చేయలేదు అంటున్నారు . ఆ నాడు శ్రీనివాస్‌గారు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు, అపుడు వారి ఇంట్లో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి వెంకటస్వామిగారు, శ్రీనివాస్‌గారు, మా కెసిఆర్‌గారు ఆ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మా ఒప్పందం గురించి ఎనౌన్స్ చేశారు . దాని గురించి సెకండ్ ఎఆర్‌సి నాలుగు సంవత్సరాల నుండి ఎందుకు వేయలేదు అని అడుగుతున్నాను . ఈ రోజు ఎలక్షన్లు దగ్గరకు వస్తే సెకండ్ ఎస్ఆర్‌సి అన్నారు

దానిపై ప్రజలు వ్యతిరేకించితే, దానిని విత్‌డ్రా చేసుకుంటామని అన్నారు . దానిని విత్‌డ్రా చేసుకుంటే ఇక తెలంగాణా ఒక్కటే ఇవ్వాలి . తెలంగాణా ఇవ్వడానికి మీరు సిద్ధంగా లేరు కాబట్టి మేము మా సభ్యత్వానికి రాజీనామా చేసి ప్రజల దగ్గరకు పోతున్నాము . మేము ఈ కాంగ్రెస్‌పార్టీ నమ్మకద్రోహాన్ని ఎండగడతాము . మీయొక్క మోసపూరితమైన కుట్రపూరితమైన రాజకీయాలను ఎండగట్టి మీకు కాంగ్రెస్‌పార్టీకి తెలంగాణాలో అడ్రసు లేకుండా చేసే కార్యక్రమం తీసుకుంటామని మనవిచేస్తున్నాము .

మిస్టర్ స్పీకర్ ః రాజేందర్‌గారూ, 5 నిముషాలలో పూర్తిచేయండి .

శ్రీ ఇ . రాజేందర్(కమలాపూర్) ః అధ్యక్షా, మనిషి తనకోసం తాను బ్రతికేవాడు ఈగకన్నా హీనమైనవాడు . మనిషి ఇతరులకోసం బ్రతికేవాడు హిమాలయాలకన్నా ఉన్నతమైనవాడు . నేను ఈరోజు ఎంఎల్‌ఏగా గర్వపడడంలేదు . టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏగా గర్వపడుతున్నాను . ఎంత గొప్పగా ఉందంటే మా మూడున్నర కోట్ల తెలంగాణా ప్రజల ఆత్మగౌరవాన్ని ఆవిష్కరించే రోజుగా మేము ఈ రోజు భావిస్తున్నాము . ఇక్కడ చాలామంది చాలా అనుభవజ్ఞులు, విజ్ఞానవంతులు ఉన్నారు . చాలా చదువుకున్న వాళ్లు ఉన్నారు . తెలంగాణా రాష్ట్రసమితి ఏకైక ఎజెండా తెలంగాణా రాష్ట్రాన్ని సాధించడం . మాపార్టీతో ఐక్యం కావడం అంటే తెలంగాణా ఇవ్వడంకోసం ఐక్యం కావడం అంటే తెలంగాణా కోసం అయినట్లు, లేక ద్రోహం కోసం, పదవీకాంక్ష కోసం, తెలంగాణా ప్రజలను వంచించడం కోసం ఏ అడ్డదారి తొక్కయినా అధికారం కావాలని ఆశించడానికి వచ్చారా అనే దానికి సమాధానం కావాలి . స్వయంగా 2004 ఎన్నికల ముందు సోనియాగాంధీగారు అన్నమాటలు ఇవి . తెలంగాణా ప్రజలకు సంబంధించి ఆవేదన నాకు తెలుసు . తెలంగాణా ప్రాంతానికి జరిగిన అన్యాయం గురించి నాకు తెలుసు . తెలంగాణా ప్రజల గుండెచప్పుళ్లు నాకు తెలుసు . తెలంగాణా ప్రజలు ఏమి కోరుకుంటున్నారో నాకు తెలుసు . ఇవన్నీ అధికారంలోకి వచ్చిన తరువాత తప్పకుండా పూర్తిచేస్తామని చెప్పిన మనిషి సోనియాగాంధీగారు .
ఉ.10.00

కాని 4 సంవత్సరాల కాలంలో ఆ పార్టీ చేసిన ద్రోహానికి మూడున్నర కోట్ల మంది తెలంగాణా ప్రజల గుండెలు రగిలిపోతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ద్రోహం ఈనాటిది కాదు. 1952 నుంచి 2008 వరకూ అనేక సందర్భాలలో ద్రోహం చేసిన ఏకైక పార్టీ ఈ దేశం మొత్తం మీద కాంగ్రెస్ పార్టీయే. ఆనాడు స్వయంగా జవహర్‌లాల్ నెహ్రు గారు చెప్పిన మాటల్ని చెబుతాను.

( సాంకేతిక అంతరాయం )

అధ్యక్షా, 1955 మార్చ్ 5వ తారీఖున స్వయంగా జవహర్‌లాల్ నెహ్రు గారు ఖలీల్‌వాడి మైదానంలో ఏమి చెప్పారంటే, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలు కలిసి వుండలేకపోతే, ఆలు మగలు లాగ విడిపోవచ్చునని చెప్పారు. ఇది నేను చెప్పిన మాట కాదు.

( తిరిగి సాంకేతిక అంతరాయం )

అధ్యక్షా, స్వయంగా ఆ రోజు జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పిన మాట. 1956లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినపుడు మనం ఒక పెద్ద మనుషుల ఒప్పందం చేసుకున్నాము. స్వయంగా ఆ రోజు ఢిల్లీలో మంతనాలు జరిపిన తరువాత ఫస్ట్ ఫస్ట్ ఈ రాష్ట్రానికి ఏ పేరు పెట్టాలని అన్నపుడు ఢిల్లీలో తెలంగాణా ఆంధ్ర రాష్ట్రంగా నామకరణం చేయాలని మాట్లాడుకున్నారు. కాని అక్కడ ఫ్లయిట్ ఎక్కి ఇక్కడ హైదరాబాదుకు రాకముందే తెలంగాణా పేరు తీసేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని పేరు పెట్టి మొట్టమొదట ద్రోహానికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయే. ఉపముఖ్యమంత్రిగా వున్న నీలం సంజీవరెడ్డి గారు ఈ రాష్ట్రానికి సిఎం అయ్యారు. మన పెద్ద మనుషుల ఒప్పందంలో క్లియర్‌గా చెప్పబడింది. ఆంధ్ర ప్రాంతానికి సిఎం పదవి ఇస్తే ఉప ముఖ్యమంత్రి పదవి తెలంగాణా వారికి ఇవ్వాలి, ముఖ్యమంత్రి పదవి తెలంగాణా వారికి ఇస్తే, ఉప ముఖ్యమంత్రి పదవిని ఆంధ్ర ప్రాంతం వారికి ఇవ్వాలని పెద్ద మనుషుల ఒప్పందంలో క్లియర్‌గా వుంది.

మొట్టమొదటిసారిగా నీలం సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఉప ముఖ్యమంత్రి పదవి ఆరవ వేలు లాంటిదని చెప్పి అపహాస్యం చేసి, ఆ పెద్ద మనుషుల ఒప్పందాన్ని తుంగలో తొక్కిన మొట్టమొదటి ఘనుడు నీలం సంజీవరెడ్డి గారు. ఆ నాటి నుంచి ఈనాటి వరకూ ఉల్లంఘన జరుగుతూనే వుంది. 1969లో ఆనాడు విద్యార్థులు మాకు దక్కవలసిన 25000 ఉద్యోగాలు మాకు రావాలని ఆందోళన చేస్తే, ఆనాడు పంజాబ్‌లో జనరల్ డయ్యర్ ఏ విధంగా నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపాడో అదే పద్ధతిలో కాసు బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వుండగా, 370 మంది యువ కిశోరాలను చంపి తెలంగాణా ద్రోహానికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీవారిదేనని మనం మరచిపోకూడదు.

అయినప్పటికీ, 1972లో ఎన్నో రకాలైన ఒప్పందాలు కుదుర్చుకున్నప్పటికీ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చినపుడు ఆరు సూత్రాల పథకం వచ్చింది. ఆరు సూత్రాల పథకం తెలంగాణా ప్రజానీకానికి మరణ శాసనంగా వ్రాయబడి, ఆ రోజు ఒక చీకటి రోజుగా మారింది. ఆనాడు మొదలైన అన్యాయాల పరంపర ఈనాటికి కూడా కొనసాగుతోంది. ఇది బాధాకరం కాదా ? ఎన్నో జిఓలు చేసినప్పటికీ కూడా ఆనాడు 1975లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చిన తరువాత దానిని పూర్తిగా తుంగలో తొక్కిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఆనాటి నుంచి1982 వరకూ కాంగ్రెస్ పార్టీ పాలించింది. ఆ కాలంలో 65000 ఉద్యోగాలు తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన వాటిని వారు గుంజుకున్నారని స్వయంగా ఎన్.టి.రామారావు గారు చెప్పి 610 జిఓ ఇస్తే, దానిని అమలు చేయకుండా 22 సంవత్సరాల పాటు కాలయాపన చేసిన ఒక ప్రజాస్వామ్య రాష్ట్రం ఈ ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేదు, అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే.

అధ్యక్షా, తమకు తెలుసు, ఆనాటి తెలుగుదేశం పార్టీ విధానాల వల్లనే తెలంగాణా ఉద్యమం పుట్టిందనే విషయాన్ని అర్థం చేసుకున్నాము, తప్పకుండా తెలంగాణా ప్రజానీకానికి న్యాయం చేస్తామని స్వయంగా ప్రకటించిన ముఖ్యమంత్రి గారు 4 సంవత్సరాలు గడచిపోతున్నప్పటికీ కూడా ఆ 610 జిఓ ను అమలు చేయని ముఖ్యమంత్రి ఈ ముఖ్యమంత్రి కాదా అని అడుగుతున్నాను. ఉద్యోగాల సంగతి అది, మరి నీళ్ల విషయానికి వస్తే, స్వయంగా ముఖ్యమంత్రి గారు ఏమన్నారు? తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేసిన తరువాతనే మిగతా ప్రాంతాలకు న్యాయం చేస్తామని చెప్పారు.

స్వయంగా ఈ సభలో ఇద్దరు గౌరవ సభ్యులు వున్నారు. ఒకరు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు కాగా, రెండో వారు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు. పులిచింతల ప్రాజెక్ట్ కట్టడానికి వెళితే అక్కడ వున్న సామగ్రిని

తగలబెట్టి, వాగులలో వేసిన పరిస్థితి వుంది. ఆ రోజున శాసన సభ్యులు చేసిన పని తప్పా ? లేకపోతే ఈనాడు ప్రభుత్వం దానిని తుంగలో తొక్కి, గత ప్రభుత్వం ఏ విధంగా తెలంగాణా ప్రాంతానికి ద్రోహం చేసిందో, ఆ ద్రోహాన్ని తలపించే విధంగా, ఆ ద్రోహాన్ని కొనసాగించే రీతిలో పులిచింతల ప్రాజక్టును కట్టడం న్యాయమా అని మూడున్నర కోట్ల మంది తెలంగాణా ప్రజలు అడుగుతున్నారు.

అంతేకాదు, తెలంగాణా ప్రాంత ప్రజానీకానికి చివరి ఆశ అయిన శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ 40 సంవత్సరాలుగా నత్తనడక నడుస్తుంది. మీకు తెలుసు, మొన్నటికి మొన్న కరీంనగర్ జిల్లాలో అనేక ప్రాంతాల నుంచి రైతాంగమంతా కూడా మా చివరి ప్రాంత గ్రామాలకు నీరు అందడంలేదు, మా పంట పొలాలు ఎండిపోతున్నాయి, మా ఉసురు తగిలి పోతారని శాపనార్థాలు పెట్టిన సందర్భాలు కూడా మనకు తెలుసు. శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ విషయానికి వస్తే, 7500 క్యూసెక్కుల నీటిని వదిలిపెడితే కరీంనగర్‌లోని అప్పర్ మానేరు ప్రాంతంలో 4 లక్షల ఎకరాలకు నీరు పారతాయి. కాని 3500 క్యూసెక్కులు వదిలిపెడుతూ 10 లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నామని దొంగలెక్కలు చెబుతున్న పరిస్థితి వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, మీకు తెలుసు, దేనికైనా పద్ధతులు వుంటాయి. రైపేరియన్ రైట్స్ అనేవి వుంటాయి. కృష్ణా న ది కాని, గోదావరి నది కాని 70 శాతానికి పైన తెలంగాణాలో ప్రవహిస్తూ, మీకు రైపరేరియన్ రైట్స్ లేకపోయినప్పటికీ కూడా, మీ బేసిన్ పెన్నా బేసిన్ అయినప్పటికీ కూడా వరద జలాల పేరిట కృష్ణా నదిని పోతిరెడ్డిపాడు ప్రాజక్ట్ ద్వారా 80000 క్యూసెక్కుల మేరకు తీసుకుపోతున్నారు. ఒరిజినల్‌గా వచ్చే 44000 క్యూసెక్కులే కాకుండా, వరద జలాల పేరిట పాత వెంట్స్ ద్వారా 11000 క్యూసెక్కులను, దానిని సిమెంట్ లైనింగ్ చేసుకుంటూ పోతే మొత్తం సుమారు 80000 క్యూసెక్కుల వరకూ కృష్ణా నదిని తరలించుకుపోయారు. మా తెలంగాణా ప్రాంతాన్ని ఎడారిగా మార్చే ప్రయత్నం ఈ దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీయే చేసిందనే విషయాన్ని ఎవరూ మరచిపోకూడదు.

చాలా మంది టెక్నికాలిటీల గురించి చెబుతున్నారు. టెక్నికాలిటీస్ కాదు, మీకు నిజాయితీ వుంటే పార్లమెంట్‌లో కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో ఎందుకు పెట్టారు ? ప్రణబ్ ముఖర్జీ గారి నాయకత్వంలో ఎందుకు కమిటీ వేసారని అడుగుతున్నాను. మీరు ప్రెసిడెన్షియల్ అడ్రస్‌లో ఎందుకు పెట్టించారని అడుగుతున్నాను. ఓపికకు, సహనానికీ ఒక హద్దు వుంటుంది. మీరు తెలంగాణా ప్రాంత ప్రజలను వంచించారు, తెలంగాణా ప్రాంత ప్రజలు మిమ్మల్ని క్షమించరు. తప్పకుండా రాబోయే కాలంలో తెలంగాణా ప్రాంతంలో మీ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని చెబుతున్నాను. ఈనాళ చాలా మంది అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు. నేను ఒకటే ప్రశ్నిస్తున్నాను. స్వయంగా ముఖ్యమంత్రి గారే కడప జిల్లాలో రు.10000 కోట్ల అభివృద్ధి చేసుకున్నామని ప్రకటించారు కదా.
ఉ.10.10

నేను కాంగ్రెస్ పార్టీలోని తెలంగాణా మంత్రులను ఒకటే ప్రశ్నిస్తున్నాను. 10 జిల్లాల్లో తెలంగాణా ప్రాంతానికి 10,000 కోట్లు పెట్టిన లెక్కలు చూపించగలుగుతారా? అబివృద్ధి అనేది మా తెలంగాణా ప్రాంత ప్రజల కోసం చేస్తున్నారా? మాకు అబివృద్ధి అనేది నిజమయితే మా తెలంగాణా ప్రాంతంలో రైతుల ఆత్మహత్యల పరంపర ఎందుకు కొనసాగుతుంది? అంతేకాకుండా, చేనేత కార్మికుల ఆత్మహత్యలు మా సిరిసిల్లా, దుబ్బాక మండలాలలో ఎందుకు జరుగుతున్నాయి. తెలంగాణా ప్రజలు అర్థం చేసుకుంటారు. మొన్ననే కె.సి.ఆర్‌గారు

స్వయంగా అగ్నిపరీక్షకు దూకితే మేము అంతా తెలంగాణాకోసం ఉన్నామని తాలంగాణా దేవుళ్లారాఅని వారంతా అన్నారు. అటువంటి తీర్పు ఇచ్చిన విషయం వారు మరచిపోయారాఅని అడుగుతున్నాను. తప్పకుండా రేపు రాబోయే కాలంలో తెలుస్తుంది. తెలంగాణా ప్రజానీకం ఎడ్డి ప్రజానీకం కాదు, గుడ్డి ప్రజానీకం కాదు. నైపుణ్యం సంపాదించుకున్న గొప్ప ప్రజానీకం మా తెలంగాణా ప్రజానీకం. మా తెలంగాణాప్రజలు గుండెలు రగిలేలా ప్రజాస్వామ్యబద్ధంగా మాకు మా రాష్ట్రం వస్తుందిఅని చివరిసారిగా ఆశ పడ్డారు. ఆ ఆశని నిర్వీర్యం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. స్వయంగా నిన్న బి.జె.పి. లాంటి పార్టీలో 400 పైచిలుకు ఎం.పిలు తెలంగాణా రాష్ట్రం రావలసినదే, తెలంగాణా వాదం న్యాయమయ్యిందేనని మాట్లాడినా, చివరగా చెప్పినా వినలేదు. ఈ రోజు కమిటి వేసిన పార్టీ, ప్రెసిడెన్షియల్ అడ్రెస్‌లో పలికించిన పార్టీ ద్రోహం చేయడం మొత్తం తెలంగాణా ప్రాంతాన్ని కన్నెర్ర చేయడం అయింది. కాబట్టి రాబోయే కాలంలో తప్పకుండా దీనికి మూల్యం చెల్లించే ఆస్కారం వస్తుంది. ఆనాడు 1971లోజిల్లాల్లో తెలంగాణా ప్రజాసమితి నాయకత్వంలో 11 మంది ఎం.పిలు గెలిచిన చరిత్ర ఉంది. వారిని కొని తెలంగాణా ప్రజలకు ద్రోహం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ధృతరాష్ట్రుడి పాలనలాగా ముఖ్యంగా ఒక మిత్ర పక్ష పార్టీని ద్రోహం చేశారు. మా పార్టీ నాయకులు, మా జిల్లా పరిషత్ ఛైర్మన్‌ని స్వయంగా వారి పార్టీలోకి తీసుకువెళ్లిన ఘనత కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. అంతేకాకుండా, మా పార్టీ తరఫున 26 మంది శాసనసభలో ఎన్నికల్లో ఎన్నిక అయితే, మా ఆశయాన్ని పద్ధతులను మరచిపోయి 10 మంది ఎంఎల్‌ఏలను ద్రోహపూరితంగా మార్చే ప్రయత్నం, ఆ పరంపర కొనసాగింపచేసింది కాంగ్రెస్ పార్టీనే. చాలా మంది మా గురించి మాట్లాడుతున్నారు. మా గుండెలు రగులుతున్నాయి. ఎంతో మంది వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. మా పాట్లన్నీ ప్లాట్ల కోసం అంటున్నారు. మా ఎం.పి., భూములు పోతాయని కొందరు అంటున్నారు. ఈ రోజు ఇవన్నీ కూడా మాకు ప్రధానమైనవి కాదు. మేము ఒకటే విషయం చెప్పదలచాము. మేము సైట్ల కోసం, ఫ్లై ఓవర్ బ్రిడ్జిల కోసం కాదు. మేము గెలిచింది తెలంగాణా ప్రజల కోసం. మేము గెలిచింది మూడున్నర కోట్ల తెలంగాణా ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం మాత్రమే. తప్పకుండా మా ప్రజానీకం మమ్ములను గెలిపిస్తారు. రేపు రాబోయే కాలం తప్పకుండా మా తెలంగాణా ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి తెలంగాణాలో గోరీ కట్టే ప్రయత్నం చేస్తారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్‌గౌడ్(మేడ్చల్): మెంబర్స్ సభను వదులుతున్నప్పుడు వారికి సఫీషియంట్ టైమ్‌ని కేటాయించండి. వారికి ప్రభుత్వం ఏమేమి ద్రోహాలు చేశారో చెప్పాలికదా.

శ్రీ ఇ. రాజేందర్: ఒకరయితే రియల్ ఎస్టేట్ బ్రోకర్. అగ్రిమెంట్స్ చేస్తుంటారు. ఆయన వృత్తి అగ్రిమెంట్లే. మాటిమాటికీ ఊ, అంటే మొదటి ఎస్ఆర్‌సి., రెండవ ఎస్ఆర్‌సి అంటూ ఉంటారు. ఆయన తప్పకుండా తెలంగాణా రాష్ట్రం రాక మానదుఅని అంటారు. రేపు రాబోయే కాలంలో మా మొత్తం తెలంగాణా ప్రాంత ఆస్తులను అమ్ముకొని మా తెలంగాణా రాష్ట్రాన్ని దోచిపెట్టడానికి ఒక పెద్ద కుట్ర జరుగుతోంది. అందుకు కంకణం కట్టుకున్నట్లు, దాని కోసం ఈ ప్రభుత్వం ఉంది. ఇవన్నీ కూడా అందరూ వ్రాసుకుంటున్నారు. రాబోయే కాలంలో అవి కాంగ్రెస్ పార్టీకి డెత్‌వారెంట్‌గా ఇష్యూ చేయడానికి తెలంగాణా ప్రజానీకం సంసిద్ధమయిందని మనవిచేస్తున్నాను. తప్పకుండా మరొకసారి మా మూడున్నం కోట్ల తెలంగాణా ప్రజల ఆశయానికిగాను మేము రాజీనామా చేస్తున్న సందర్భంగా గొప్పగా గర్వపడుతూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు(సిద్ధిపేట): అధ్యక్షా, ఇది హిస్టారికల్ ఈవెంట్. రాష్ట్ర శాసనసభ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని సంఘటన ఇప్పుడు జరుగుతోంది. దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టవలసిందిగా తమనుకోరుతున్నాను. ఈరోజు చట్ట సభలు అంటే, ప్రజలకు గౌరవం పోయే పరిస్థితి వచ్చింది . ఈ రోజు ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పు గౌరవించబడాలి. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజలు ఇచ్చే తీర్పును శిరసావహించాలి. కానీ ఈ రోజు ప్రభుత్వం తెలంగాణా విషయంలో కాలరాస్తోంది. ఆ రోజు 1971లో టిపిఎ., పేరు మీద తెలంగాణ లో11 మంది ఎంపిలు గెలిస్తే 11 మందిని ప్రలోభపరచి తెలంగాణా ప్రజల ఆశయాన్ని మంటకలిపారు కాంగ్రెస్ పార్టీవారు. 2004లో తెలంగాణా ప్రజలు తెలంగాణా కావాలని కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ అలయన్స్‌ని ఆమోదించి పెద్ద మెజారిటీతో గెలిస్తే, తెలంగాణా విషయం మాట్లాడకుండా, తెలంగాణా విషయం తేల్చకుండా కేవలం అధికారం కోసం గెలిచినట్లు మరొకసారి మోసం చేస్తున్నారు. ఈ విధంగాచూస్తే, పేద ప్రజలకు ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉంటుందా? ఈ సభ మీద గౌరవం ఉంటుందా? ఈ సభ, ప్రజాస్వామ్యం ఎక్కడికి పోతుంది? ఒక్కసారి ఆలోచించాలని తమ ద్వారా కోరుతున్నాను. ముఖ్యంగా తెలంగాణా ఉద్యమం వచ్చినా, తెలంగాణా రాష్ట్రం గురించి మాట్లాడినా, పదవులను ముడిపెట్టుకుంటారు. ఈ రోజుమా టిఆర్ఎస్ పార్టీ పదవులను త్యజించి త్యాగాల కోసం ముడిపడింది. మా పార్టీ 2001 ఏప్రెల్ 27న పుట్టింది. అప్పుడు డెప్యూటీ స్పీకర్‌గా ఉన్న చంద్రశేఖర్‌గారు పదవి వదిలి తెలంగాణా ఉద్యమం ప్రారంభించారు. ఈ తెలంగాణా ఉద్యమం ఎప్పుడూ త్యాగాల మీద నడుస్తుంది. రాష్ట్ర మంత్రి వర్గం నుండి ఒక సంవత్సరానికి ఈ ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారి ప్రబుత్వం తెలంగాణాకి ద్రోహం చేస్తూ ఉంటే, అన్యాయం చేస్తూ ఉంటే ఒకే సంవతర్సరానికి మంత్రివర్గం నుండి వైదొలిగాము. కేంద్ర మంత్రి పదవి నుండి వైదొలిగారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యత్వాన్ని వదలుకున్నాము. కేంద్రంలో నలుగురు ఎంపిలు, రాష్ట్రంలో 16 మంది ఎంఎల్ఏలు, ముగ్గురు శాసన మండలి సభ్యులు రాజీనామాలు చేసి మరొకసారి మాకు పదవులు ముఖ్యం కాదు, మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ముఖ్యమని, తెలంగాణా రాష్ట్రం ముఖ్యమనే మాట తమద్వారా మనవిచేస్తున్నాను. పదవుల కోసం మేము పాకులాడడం లేదు. ఈ రోజు పదవుల కోసం పాకులాడేది ఆంధ్ర ప్రాంతంవారే. వారి పదవులు కాపాడుకోవడం కోసం ఈ రోజు తెలంగాణాని అడ్డుకొంటున్నారు కాంగ్రెస్‌పార్టీవారు, ఆంధ్ర ప్రాంత నాయకులు. ఈ రోజు వారు తెలంగాణా రాష్ట్రం ఏర్పడుతుందని, ఈ రాయలసీమ ప్రాంతానికి చెందిన ప్రధాన పార్టీ నాయకుడు, ప్రతిపక్ష పార్టీ నాయకుడు వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని ఈ రోజు తెలంగాణాని అడ్డుకుంటున్నారు. యావత్ తెలంగాణా ప్రజలు గమనిస్తున్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణా ప్రజలంటే మమకారం, వారంటే ఇష్టం అన్నారు. ఆ ఇష్టం ఎక్కడ పోయింది? స్వయంగా ఆయనను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు రాజకీయ జీవితాలను పణంగా పెట్టి ముఖ్యమంత్రి పదవిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన పదవి కోసం ఈ రోజు తెలంగాణా ప్రాంత కాంగ్రెస్ ఎంఎల్ఏలను బొందపెడుతున్నారు. వారంతా మేము ఓడిపోతాము, మాకు ఇబ్బంది ఉందని ఎంత చెప్పుకున్నా వినని పరిస్థితిలో ఉన్నారు. పదవుల కోసం పాకులాడేది ఆంధ్ర ప్రాంత నాయకులుకానీ, తెలంగాణా ప్రాంతం వారుకాదు. తెలంగాణాలో మేము గెలిచిన వారం అయినా మాకు పదవులు ముఖ్యం కానే కాదు. ఈ రోజు మరొకసారి రుజువు చేశాము. కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసింది. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్న రాజగోపాల్‌గారు పార్లమెంట్‌లో మాట్లాడుతూ, తెలంగాణాకు మేము ఒప్పుకోలేదుఅని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో ఏమి మాట్లాడారో ఒక్కసారి వినిపిస్తాను.

ఉ.10.20

ఇవ్వాళ ఇది ద్రోహం కాకపోతే ఏమంటారో మీరే చెప్పాలి. మాజీవన్ రెడ్డి గారు ఈ రోజు బాగా మాట్లాడుతున్నారు. వారు ఒకసారి ఏమి మాట్లాడారో చెబుతాను. 4వ తేది డిసెంబర్,2004న ఒక ప్రెస్ మీట్‌లో మంత్రులు జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇలా అన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు అధిష్ఠాన వర్గం అనుకూలంగా వుందని దానిని ప్రచారం చేసుకోవడం లో తప్పు లేదని, ఒకవైపు ఎఐసిసి కార్యదర్శి దల్జీర్ సింగ్ చెబుతూ వుంటే పిసిసి అధక్షులు తప్పు పట్టడం విడ్డూరంగా వుందని, అలాగే తెలంగాణా ప్రాంతంలో పలు జిల్లా పరిషత్తులు తెలంగాణా రాష్ట్రం కావాలని తీర్మానం చేశాయని, అందులో కరీంనగర్ ఒకటని, ఈ తీర్మానానికి మద్దతు తెలిపిన శాసనసభ్యుడు శ్రీధర్‌బాబును జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమించినప్పుడు ప్రత్యేక తెలంగాణాకు అనుకూల ప్రచారం చేస్తున్న ఇంద్ర కరణ్ రెడ్డిని తప్పు పట్టడం లేదని జీవన్‌రెడ్డి గారన్నారు. అంటే వీరు ప్రతిపక్షంలో వున్నప్పుడు తెలంగాణాకు అనుకూలంగా ప్రచారం చేసుకోవాలి, ప్రజల మద్దతు పొందాలి కాని అధికారంలోకి రాగానే తెలంగాణా ప్రజల్ని ముంచాలి. ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి అధ్యక్షా? స్వయంగా ముఖ్యమంత్రి గారు పాదయాత్రకు పోయినప్పుడు కరీంనగర్ జిల్లాలో ఒకసారి మాట్లాడారు. ఒకటే లైన్‌లో చెబుతాను. ఏప్రిల్ 28వ తేదీన కరీంనగర్‌లో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణా భావనను తమ పార్టీ గుర్తించిందని, వచ్చే ఎన్నికలలో అధికారంలోకి వస్తే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమీషన్ ఏర్పాటు చేసి తద్వారా తెలంగాణా రాష్ట్రానికి సహకరిస్తామని చెప్పారు. కాని ఇవ్వాళ ఏం చేశారు? నాలుగేళ్ల నుండి ఎస్‌ఆర్‌సి వేయలేదు. వేసిన ప్రణబ్ ముఖర్జీ కమిటీ రిపోర్టు రాలేదు. అడుగడుగునా ఈ ముఖ్యమంత్రి అడ్డం పడుతున్నారు. అప్పుడు పిసిసి అధ్యక్షునిగా వున్న ఎమ్మెస్సార్ గారు ఏమన్నారు? మేం గెలిస్తే తెలంగాణా...... మేం గెలిస్తే తెలంగాణా...... అని వై ఎస్ పాదయాత్రల సందర్భంగా పక్కనే కూర్చొని మాట్లాడారు. ఇవ్వాళ గెలిచి నాలుగేళ్లయింది. ఎక్కడ పోయింది తెలంగాణా? మీకు అధికారం వచ్చింది. మీకు మంత్రి పదవులు వచ్చాయి. తెలంగాణా మాత్రం మీకు కనపడడం లేదు. ఇది మోసం కాకపోతే, ఇది దగా కాకపోతే, తెలంగాణా ప్రజలను వంచించడం కాకపోతే ఏమిటో మీరే ఒకసారి చెప్పాలి. ఇవ్వాళ నిస్సిగ్గుగా కొంతమంది మంత్రులు లేచి మాట్లాడుతున్నారు. ఇవ్వాళ నేను వాళ్లనడుగుతున్నాను. కడప జిల్లాలో జరిగిన అభివృద్ధిలో కనీసం సగం అయినా మీ జిల్లాలలో జరిగిందా? తెలంగాణాకు అన్యాయం జరుగుతూవుంటే, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడే దమ్ము లేక మీ జిల్లాలకు అన్యాయం జరుగుతూ వుంటే మాట్లాడడం చేత కాక ఇవ్వాళ మమ్మల్ని విమర్శిస్తున్నారు. మీకు చేతనైతే మమ్మల్ని కాదు విమర్శించవలసింది. మీ ముఖ్యమంత్రి చేయి పట్టుకొని అడగండి. మీ ముఖ్యమంత్రిని నిలదీయండి. మా జిల్లాకు నిధులివ్వమని అడగండి. ఇవ్వాళ నేనడుగుతున్నాను. కడప నుంచి బెంగుళూరు వరకు రైల్వేలైన్ వేయడానికి రు. వెయ్యి కోట్లు ఖర్చయితే అందులో రు. 500 కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుంచి ఇస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో వెనుకబడిన మెదక్,కరీంనగర్,ఆదిలాబాదు జిల్లాలలో మాత్రం రైల్వే లైన్లు వేయించడానికి ఈ ముఖ్యమంత్రికి చేతులు రావు. మాకు రు. 500 కోట్లు ఎందుకు పెట్టరని వీళ్లు అడగరు. అడగడం చేత కాదు వీళ్లకు. కడప జిల్లాలో విమానాశ్రయం కావాలి. కడప జిల్లాలో ఇన్‌స్టిట్యూషన్స్ కావాలి. ఇవ్వాళ కడప జిల్లాలో ట్రిపుల్ ఐటి పెటారు. కడప జిల్లాలో జెఎన్‌టియు ఇంజనీరింగ్ కాలేజి పెట్టారు. నాలుగు జిల్లాలున్న రాయలసీమలో రెండవ ఇంజనీరింగ్‌కాలేజి పెట్టారు. పది జిల్లాలున్న తెలంగాణాలో ఐదు ఇంజనీరింగ్ కాలేజీలుండాలి. కాని ఈ రోజున్నవి ఎన్ని సార్?

(అధికార పక్షం వైపు నుంచి అంతరాయం )

సార్ సభను ఆర్డర్‌లో పెట్టండి సార్. నేను కడపలో ఎందుకు పెట్టారని అడగడం లేదు. మా తెలంగాణా జిల్లాలలో ఎందుకు పెట్టడం లేదని అడుగుతున్నాను. మా వాటా ఏమైందని అడుగుతున్నాను. మా చేత కాని మంత్రులను నిలదీస్తున్నాను. కడపలో పెట్టుకుంటుంటే గుడ్లప్పగించుకొని ఎందుకు చూస్తున్నారు, నిలదీయండని మా చేత కాని మంత్రులకు చెబుతున్నాను...... మీకు కాదు...... కడప జిల్లాలో జెఎన్‌టియు పెట్టారు. నాలుగు జిల్లాలున్న రాయలసీమలో రెండు జెఎన్‌టియులుంటే పది జిల్లాలున్న తెలంగాణాకుఐదు రావాలి. మరి వున్న వెన్ని? రెండోది కరీంనగర్ ఉప ఎన్నికల పుణ్యమా అని ఇచ్చారు. కాని దాని పని ఇప్పటికీపూర్తి కాలేదు. కాని కడపలో పూర్తయింది. కడపలో గవర్నమెంటు మెడికల్ కాలేజీ పెట్టుకున్నారు. నాలుగు జిల్లాలున్న రాయలసీమలో నాలుగు గవర్నమెంటు మెడికల్ కాలేజీలున్నాయి పది జిల్లాలున్న తెలంగాణాలో ఇవ్వాళ మూడు గవర్నమెంటు మెడికల్ కాలేజీలున్నాయి. మా మంత్రులేం చేస్తున్నారు? ఇదేనా అభివృద్ధి అంటే? డెంటల్ కాలేజి, నర్సింగ్ కాలేజి, స్పోర్ట్స్ స్కూల్, యూనివర్సిటీలు....... నాలుగు జిల్లాలున్న రాయలసీమలో మూడు యూనివర్సిటీలున్నాయి. పది జిల్లాలున్న తెలంగాణాలో ఎన్ని వుండాలి? 8 యూనివర్సిటీలుండాలి. ఈరోజు మూడే వున్నాయి. ఇచ్చిన కొత్త తెలంగాణా యూనివర్సిటీకి నిధులు ఇంకా ఇవ్వలేదు. దాని పనులు అక్కడే వున్నాయి. కడపలో పది కోట్లతో సోనియా గాంధి గారిని పిలిపించుకొని దాని ఇనాగురేషన్ చేయించుకున్నారు. ఇదా సార్ తెలంగాణా అభివృద్ధి? ఇది కాదా సార్ ద్రోహం? ఇట్లా చెప్పుకుంటూ పోతే ఈ ముఖ్యమంత్రి పరిస్థితి గమ్మత్తుగా వుంటుంది. ఈయనను ఎక్కడికైనా పిలవాలంటే భయం. ఎక్కడికైనా పోయి ఏదైనా చూశారంటే అది కడపలో ఎందుకుండకూడదన్న ఆలోచన వస్తుంది. ఈ మధ్య హైదరాబాద్‌పబ్లిక్‌స్కూల్ వాళ్లు గెస్ట్‌గా పిలిచారు. హైదరాబాదు పబ్లిక్ స్కూల్ అనేది హైదరాబాదులో నిజాం నవాబు పెట్టాడు. అది హైదరాబాదులో మాత్రమే వుంటుంది. ఆయనకు దాని మీద దృష్టి పడింది. వెంటనే కడపలో హైదరాబాదు పబ్లిక్ స్కూల్ పెట్టాడు. శిల్పారామం వెళ్లాడు. అది కడపలో ఎందుకుండకూడదని అనుకున్నాడు. తెల్లారే శిల్పారామం కడపకు పోయింది. నల్సార్ యూనివర్సిటీ కాలేజీకి వెళ్లాడు. అది కడపలో పెట్టుకున్నాడు. ఎపిరెసిడెన్సియల్ స్కూల్‌లో ఒక ప్రోగ్రామ్‌కు వెళ్లాడు.దానిని కడపలో ఎందుకు పెట్టుకోకూడదనుకున్నాడు. అది కడపకు పోయింది. ఆర్ ఆర్ అకాడమీకి పోయాడు అది పెట్టుకున్నాడు.

మిస్టర్ స్పీకర్ః హరీశ్ రావు గారూ కంప్లీట్ చేయండి.....

శ్రీ టి.హరీశ్ రావుః నేను వాస్తవాలు చెబుతున్నాను సార్, తప్పులుంటే చెప్పమనండి. ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లాలో వున్న కోరుకొండలో ఒక సైనిక్ స్కూల్ వుంది. రెండవ స్కూల్ మంజూరైతే దానిని ఎక్కడ పెట్టాలి అధ్యక్షా? వెనుకబడ్డ తెలంగాణాలో పెట్టాలి కాని ఈ ముఖ్యమంత్రి కడపకు తీసుకుపోయారు. రెండూ మీ కడప జిల్లాలోనే పెట్టుకోండి. మా మంత్రులు మాత్రం చేతులు కట్టుకొని కూర్చుంటారు. అడిగితే వున్న మంత్రి పదవి వూడిపోతుంది. వాళ్లకు పదవి కావాలి కాని తెలంగాణా ప్రజలు అవసరం లేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడా గెస్ట్ హౌస్‌లు కట్టలేదు. కాని కడపలో రు. ఐదు కోట్లతో గెస్ట్ హౌస్ కట్టారు. పులివెందులలో రు. 2 కోట్లతో రాజమందిరం లాంటి గెస్ట్‌హౌస్ కట్టారు. అంటేకడపకు రూల్స్ వర్తించవు. కడప అభివృద్ధి ఎక్కడున్నా ఆగిపోదు. తెలంగాణా మాత్రం వాళ్లకు కనపడదు. ఇంకొకటి గోల్ఫ్ కోర్స్. నాడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఫార్ములా వన్ అని కార్ల రేసు వచ్చింది. అప్పుడు ప్రతిపక్షనాయకులుగా వున్న ఇప్పటి ముఖ్యమంత్రి గారు ఫార్ములా వన్ కార్ల రేసు మనకు అంత అవసరమా? ఎమ్ఆర్ ప్రాపర్టీస్ గోల్ఫ్ కోర్స్ ఈ రాష్ట్రానికి అంత అవసరమా? ప్రజలకు

తిండి లేదని ప్రతిపక్ష నేతగా ఈ రాజశేఖర రెడ్డి గారు మాట్లాడారు. ఇవ్వాళ కడపలోని ఇడుపులపాయలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డబ్బులతో గోల్ఫ్ కోర్స్ పెట్టారు. ఇడుపులపాయకు గోల్ఫ్‌కోర్స్ అంత అవసరమా సార్? తెలంగాణా ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటారు. తెలంగాణా ప్రజలు ఆకలిచావులకు గురవుతారు. మీరు మాత్రం గోల్ఫ్ కోర్స్‌లు పెట్టుకుంటారు. ఇడుపులపాయ గెస్ట్‌హౌస్‌లో కూర్చుని ముఖ్యమంత్రి గారు, ముఖ్యమంత్రి గారి కుటుంబసభ్యులు ఆడుకుంటారు. మా మంత్రులు చూస్తారు. ఇది మా దురదృష్టం. రు. 120 కోట్లతో కడపలో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం కొరకు ఒక ప్యాకేజి ఇచ్చారు. చివరికి దేవుణ్ణికూడా వదల్లేదు. టిటిడి డబ్బులు టిటిడి గుళ్లకు తప్ప దేనికీ ఇవ్వరు. దానిని కూడా ఈ ముఖ్యమంత్రిగారు వదల్లేదు. రు. 20 కోట్లు తెప్పించి కడప జిల్లాలో వున్న గండి క్షేత్రం దేవుని కడప అభివృద్ధి కోసం పెట్టుకున్నారు. బొటానికల్ గార్డెన్, ఎకో పార్కు పెట్టుకున్నారు. రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్ మూడుసార్లు ఎక్స్‌ప్యాన్షన్ చేశారు.

మిస్టర్ స్పీకర్ః హరీశ్ రావ్‌గారూ, మీరు సబ్మిషన్ టైంలో ఏదో ఒకటి, రెండు రెఫరెన్సులిస్తే ఓకె. అలా కాకుంటే మళ్లీ ఇదిడిబేట్ క్రింద మారిపోయే ప్రమాదముంది. If you convert this into a debate, it is not good. మీరు కొన్ని రెఫరెన్సులు చెపితే ఫరవాలేదు. ఈ సాంప్రదాయం ఎక్కడా లేదు. మొదటిసారి మీ కోసం అలా చేస్తున్నాను. ఇది మీకు కూడా తెలుసు. దయచేసి దానిని దృష్టిలో పెట్టుకొని మాట్లాడండి.

శ్రీ టిహరీశ్ రావుః మా బాధను చెప్పుకోనివ్వండి సార్......

( డా.ఎన్.జనార్ధన రెడ్డి గారిచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీకు రూల్స్ తెలియవు జనార్ధన రెడ్డి గారూ, you do not know the Rules. జనార్ధన రెడ్డి గారూ, you are not aware of the Rules.

శ్రీ టి.హరీశ్ రావుః మేము రాజీనామా ఎందుకు చేయవలసి వచ్చిందో, నాలుగేళ్లు ఈసభలో మేము పిట్ట అరచినట్లు అరచినా మమ్మల్ని వారు పట్టించుకోలేదు. మేం మా ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు, మా తెలంగాణా రానప్పుడు ఈ సభలో ఎందుకుండాలి? మా ఆవేదన చెప్పుకుంటున్నాము. మీరు వినాలి సార్ దయచేసి...... ఇవ్వాళ బొగ్గు అంతా తెలంగాణాలో వుంది. గోదావరి నది మొట్టమొదట ఎంటర్ అయ్యేది తెలంగాణాలో. గోదావరి నది కాని, బొగ్గు కాని తెలంగాణాలో వున్నాయి. మా రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ను ఎక్స్‌ప్యాన్షన్‌చేయలని కొన్ని వందల సార్లు మా తెలంగాణా ప్రాంత ప్రజలు కాని, శాసనసభ్యులు కాని ఎన్నోసార్లు చెప్పాము. రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ 62.5 మెగావాట్లుంది. కాని కడపలో 210 మెగావాట్లది రెండవ సారి ఎక్స్‌ప్యాన్షన్ 210 మెగావాట్లది అయిపోయింది. మూడవ ఎక్స్‌ప్యాన్షన్ కూడా 210 మెగావాట్లకు జరుగుతున్నది. కాని తెలంగాణాలోని రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌కు కనుచూపుమేరలోనే నీళ్లుంటాయి. బొగ్గుంటుంది కాని ఎక్స్‌ప్యాన్షన్ చేయరు వీళ్లు. ఇక ఆర్‌అండ్ బి రోడ్ల గురించి ఒకసారి నేను పేపర్లలో చదివాను. ఆర్‌అండ్‌బి మినిస్టర్‌గా జక్కంపూడి రామ్మోహన్ రావు గారు ఒకసారి కడపకు వెళ్లినప్పుడు అక్కడి వాళ్లు ఇంకా ఏవోరోడ్లు కావాలన్నప్పుడు ఇప్పటికేరు. 600 కోట్లు ఇచ్చాము మీకడప జిల్లాకు. ఇంకా మీకు ఎట్లా ఇవ్వాలని మాట్లాడారు. ఒక్క పులివెందుల నియోజకవర్గంలోనేరు. 200 కోట్ల విలువైన రోడ్లు వేసుకున్నారు. సార్, ఇది ప్రాంతీయతత్వం కాకపోతే మరేమిటి? ఈ ముఖ్యమంత్రి రాయలసీమకు చెందిన పెద్ద ప్రాంతీయవాది. ఈయన పెద్ద ప్రాంతీయవాద తత్వం కలిగినవాడు. ఇవ్వాళ మమ్మల్ని ప్రాంతీయవాదులము అనే హక్కు మీకు లేదని మనవి చేస్తున్నాను. ఇవ్వాళ మీరు ఈ రాష్ట్రానికి కాదు ముఖ్యమంత్రి. కడప ప్రజలకు, రాయలసీమ ప్రాంతానికి, ఆంధ్ర ప్రాంతానికి ఒక ముఖ్యమంత్రిగా వగనహరిస్తున్నారు తప్ప తెలంగాణా ప్రజలను

సమానంగా చూడడం లేదన్న దానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ ఏం కావాలి? ఇవ్వాళ కడప నుండి పులివెందులకు వెళ్లాలంటే రెండు గంటల టైం పడుతుందని పేపర్లలోచదివాను. నేను 45 నిమిషాల్లో అక్కడికి వెళ్లాలంటే ఎట్లా చేస్తావో చేయమని ఇఎన్‌సి గారికి ఆయన చెబితే ఇవ్వాళ కడప నుండి పులివెందులకు four lane road with divider and lights వేశారు. కడప నుంచి పులివెందులకే కాదు పులివెందుల నుంచి ట్రిపుల్ ఐటి, ఇడుపులపాయ వరకు కూడా నాలుగు లేన్ల రోడ్డు వేసుకున్నారు.

ఉ.10.30

ఈరోజు తెలంగాణా జిల్లాలకు నాలుగు లైన్ల రోడ్లు లేవు. కానీ వీళ్ల ఇడుపులపాయకు, వీళ్ల ఎస్టేట్లకు, వీళ్ల గెస్ట్ హౌస్‌లకు నాలుగు లైన్ల రోడ్లు వేసుకుంటున్నారు. ఇది వివక్షత కాకపోతే ఏమవుతుంది సార్? పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు వల్ల తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని పాపం చనిపోయిన పిజెఆర్ గారు ఎన్నో సార్లు చెప్పారు. మా తెలంగాణా ప్రాంతాన్ని బొంద పెట్టే ఈ పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పనులను ఈరోజు పోలీసు పహారాలో చేస్తున్నారు. దేశంలో ఏ ప్రాంతంలో కూడా ఈవి ధంగా జరగదు, పోలీసు వాళ్లను పెట్టి ప్రాజెక్టులు కడుతున్నారు. నీళ్లు మళ్లించుకపోతుంటే మాతెలంగాణా మంత్రులు మాట్లాడే పరిస్థితుల్లో లేరు. ఇది మా తెలంగాణా ప్రాంత ప్రజల దురదృష్టం సార్. వీళ్ల గురించి చెప్పాలంటే చాలా వుంది.

అధ్యక్షా, ఏదీ వదలిపెట్టలేదు. క్రాప్ ఇన్సూరెన్స్‌లో కూడా కడప జిల్లాకు, అనంతపురం జిల్లాకు మాత్రమే న్యాయం చేశారు తప్ప తెలంగాణా ప్రాంత రైతులకు న్యాయం చేయలేదు సార్. తెలంగాణా ప్రాంతంలో రాళ్ల వాన పడి పంటలు నష్టపోయినా క్రాప్ ఇన్సూరెన్స్ రాదు, తెలంగాణా ప్రాంతంలో నష్టం జరిగినా క్రాప్ ఇన్సూరెన్స్ రాదు. ఈనాడు మన రాష్ట్రం మొత్తానికి రూ. 500 కోట్లు వస్తే, కడప మరియు అనంత పురం ఈ రెండు జిల్లాలకే రూ. 200 కోట్లు పెట్టారు. ఇది వివక్షత కాకపోతే ఏమంటారు అధ్యక్షా ? చివరికి పాల విషయంలో కూడా మాకు అన్యాయం చేశారు. తెలంగాణా ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే పాలకు తక్కువ ధర, ఆంధ్ర ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే పాలకు మాత్రం ఎక్కువ ధర ఇస్తున్నారు. ఈ రెండు ప్రాంతాలలో ఉత్పత్తి అయ్యే పాలను కొనేది మాత్రం డెయిరీ డెవలప్‌మెంట్ కార్పోరేషనే. ఆంధ్ర ప్రాంతంలో ఉత్పత్తి అవుతున్న పదిశాతం ఫ్యాట్ వున్న లీటరు పాలకు రూ. 24.30 పైసలు, అదే తెలంగాణా ప్రాంతంలో ఉత్పత్తి అవుతున్న పదిశాతం ఫ్యాట్ వున్న లీటరు పాలకు రూ. 22.30 పైసలు ఇస్తున్నారు, అంటే రెండు రూపాయలు తక్కువ చేసి ఇస్తున్నారు. అంటే మీకు తెలంగాణా పాలు కూడా పనికి రావా సార్ ? అంటే మాకు అన్యాయం చేయడంలో ఎందులోనూ వదలి పెట్టరన్నమాట . గేదె పాలు, ఆవు పాల విషయంలో అన్నింటిలో అన్యాయం జరుగుతోంది. ఇన్ని రకాలుగా మామీద వివక్షత చూపిస్తున్నారు అధ్యక్షా !

మొన్న ఈ మధ్య ఒక సోదరుడు చెప్పారు. తెలంగాణా ప్రాంతంలోని జిల్లాపరిషత్‌లలో స్టాఫ్ చూస్తే తక్కువగా వుంది. తూర్పుగోదావరి లో 110 మంది వుంటారు, పశ్చిమ గోదావరిలో 133 మంది, ఈ విధంగా వందల సంఖ్యలో అక్కడ వుంటే, తెలంగాణాలోని మెదక్ లో 46 మంది, రంగారెడ్డి లో 55 మంది వున్నారు, అంటే జిల్లాపరిషత్ లలో వుండే స్టాఫ్ విషయంలో కూడా వివక్షత వుంది. అన్నింటికంటె ముఖ్యమైన దారుణం ఏమంటే, చెప్పుకుంటే నాకే బాధేస్తోంది సార్. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హుడా) క్రింద కొన్ని ల్యాండ్స్ వుంటాయి సార్. దాని యాక్ట్, రూల్స్ బుక్ ఏమి చెబుతోందంటే – హుడా ద్వారా వచ్చే ఆదాయంతో హుడా పరిసరాలను అభివృద్ధి చేయాలని చెబుతోంది. కానీ వీళ్లు ఏమి చేస్తున్నారంటే, హుడా భూములను అమ్మి రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బులను తీసేసుకుని ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు పెడుతున్నారు.

అయితే హుడా వాళ్లు వేసే ఔటర్ రింగ్‌రోడ్డు, రేడియల్ రోడ్లకు నిధులు లేకపోతే మీరెళ్లి అప్పులు తెచ్చుకో మని వాళ్లకు చెబుతున్నారు. హుడా నుంచి రాష్ట్ర ప్రభుత్వం 2005-06 లో రూ. 334 కోట్లు తీసుకుంది, 2006-07 లో రూ. 66 కోట్లు తీసుకుంది, 2007-08 లో రూ. 2200 కోట్లు తీసుకుంది, అంటే హుడా యాక్ట్‌కు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం హుడా నుంచి మొత్తం రూ. 3134 కోట్లు తీసుకుంది. తెలంగాణా భూములు అమ్మితే వచ్చిన మొత్తాన్ని, తెలంగాణా ప్రాంతంలో ఖర్చు పెట్టవలసిన రూ. 3134 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం హుడా నుంచి తీసుకుంది. హుడా వాళ్లను మాత్రం అప్పులు తెచ్చుకోమని చెబుతున్నారు. అంటే తెలంగాణా ప్రజల మీద అప్పులు మోపుతున్నారు, భారం మోపుతున్నారు, తెలంగాణా ప్రాంత భూము లను అమ్ముకుంటున్నారు. ఒక్క హుడానే కాదు సార్, ఎపిఐఐసి ద్వారా కూడా మొత్తం తెలంగాణా భూము లన్నీ అమ్ముకుంటున్నారు. ఈరోజు ముస్లిం మైనారిటీలు గానీ, క్రిస్టియన్ సోదరులు గానీ , ఈరోజు హైదరా బాదులో బొంద పెట్టుకోవడానికి మాకు జాగాలేదు, కొంత జాగా ఇవ్వండని అడిగితే ఇవ్వడం లేదు గానీ ఉన్న భూములన్నీ అమ్ముకోవడానికి మాత్రం వీళ్లకు చేతులు వస్తున్నాయి అధ్యక్షా . తెలంగాణా ప్రజల అవసరాలకు ఇవ్వడానికి మాత్రం వీళ్లకు చేతులు రావడం లేదు.

ఈరోజు తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని అంటున్నారు. మేము న్యాయంగా అడుగు తున్నాం . ఆదాయం కూడా తెలంగాణా నుంచే ఎక్కువ వస్తోంది. ఆంధ్ర ప్రాంత సొమ్మును మేము అడగడం లేదు. తెలంగాణాకు ఎక్కువ నిధులు కేటాయిస్తున్నాం, ఎక్కువ డబ్బులు ఖర్చు పెడుతున్నామని చెబుతు న్నారు. మేము **Right to Information Act** క్రింద ఫైనాన్స్ డిపార్టుమెంటు నుంచి , ప్రధానంగా ఎక్కువ ఆదాయం వచ్చే నాలుగైదు డిపార్టుమెంట్ల లెక్కల సమాచారం తీసుకున్నాం . ఆ వివరాలను ఈ సభ ద్వారా రాష్ట్ర మొత్తానికి వినిపించదలుచుకున్నాను. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు కు 2005-06 లో వచ్చిన ఆదాయం – ఆంధ్ర ప్రాంతం నుంచి రూ. 782 కోట్లు, రాయలసీమ నుంచి రూ. 193 కోట్లు, తెలంగాణా నుంచి రూ. 1405 కోట్లు . అంటే రెండింతలు ఎక్కువగా తెలంగాణా నుంచే ఈ డిపార్టు మెంటుకు ఆదాయం వస్తోంది. కమర్షియల్ డిపార్టుమెంటుకు సంబంధించి – ఆంధ్ర ప్రాంతం నుంచి రూ. 1658 కోట్లు, రాయలసీమ నుంచి రూ. 332 కోట్లు, తెలంగాణా నుంచి ......

మిస్టర్ స్పీకర్ : హరీష్‌రావుగారూ, నేను అప్పుడే చెప్పాను, మీరు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవా దాలు తెలిపే తీర్మానం పై జరిగిన చర్చలో పాల్గొని వుంటే ఇదంతా వివరంగా మాట్లాడే అవకాశం ఉండె అని.

శ్రీ టి. హరీష్ రావు : 50 ఏళ్ల నుంచీ చెబుతూనే వున్నాం సార్. ఈ మొండి ప్రభుత్వానికి, ఈ గుడ్డి ప్రభుత్వానికి , ఈ చెవులు లేని ప్రభుత్వానికి ఎంత చెప్పినా దండగే సార్. ఈ ప్రభుత్వం మారుతుందనే నమ్మకం ఇక మాకు లేదు . ఇక ఎక్సైజ్ డిపార్టుమెంటు చూస్తే – ఆంధ్ర ప్రాంతం నుంచి రూ. 500 కోట్లు, రాయలసీమ నుంచి రూ. 205 కోట్లు, తెలంగాణా నుంచి రూ. 1978 కోట్లు వస్తోంది. అసలు లెక్క వుందా? మాదగ్గర నుంచే ఈ డిపార్టుమెంటుకు నాలుగింతల ఎక్కువ ఆదాయం వస్తోంది , అయితే ఆ డబ్బులను మా ప్రాంత అభివృద్ధికి మాత్రం ఖర్చు పెట్టరు. మినరల్ డిపార్టుమెంటుకు సంబంధించి – ఆంధ్రప్రాంతం నుంచి రూ. 310 కోట్లు, రాయలసీమ నుంచి రూ. 135 కోట్లు, తెలంగాణా నుంచి రూ. 271 కోట్లు ఈ డిపా ర్టుమెంటుకు వస్తోంది. ఇందులో ఒక జిమ్మిక్కు చేశారు సార్. హైదరాబాదు హెడ్‌క్వార్టర్స్ అని సెపరేటుగా పెట్టారు. అందులో కోల్ సెస్ క్రింద రూ. 357 కోట్లు చూపెట్టారు. కోల్ అంతా వున్నది తెలంగాణాలోనే . కోల్ సెస్ క్రింద వచ్చే ఆ రూ. 357 కోట్లు కూడా తెలంగాణా నుంచే వస్తోంది. ఆఫీస్ ఆఫ్ ది కమిషనర్ ఆఫ్

ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి – ఆంధ్ర ప్రాంతం నుంచి రూ. 388 కోట్లు, రాయలసీమ నుంచి రూ. 128 కోట్లు, తెలంగాణా నుంచి రూ. 525 కోట్లు, ఈవిధంగా ఏ డిపార్టుమెంటును తీసుకున్నా, ఏ రంగం నుంచైనా సరే ఎక్కువ ఆదాయం మా తెలంగాణా ప్రాంతం నుంచే వస్తోంది, అయితే ఖర్చు మాత్రం ఆంధ్ర ప్రాంతంలో పెడుతున్నారు. ఖర్చు పెట్టేది ఆంధ్రవాళ్లే, ఖర్చు పెడుతున్నది ఆంధ్ర ప్రాంతంలోనే. తెలంగాణా ప్రాంతం నుంచి వచ్చిన ఆదాయాన్ని న్యాయంగా మా ప్రాంతంలో ఖర్చు చేయడానికి వీళ్లకు చేతులు రావు. తెలంగాణా భూములు అమ్ముతున్నారు, ఆవిధంగా వచ్చిన ఆదాయానికి అదనంగా బడ్జెటులో కేటాయింపులు చేసి మా తెలంగాణా ప్రాంతంలో ఖర్చు పెట్టమంటే వీళ్లకు చెవులు వినబడవు. మా తెలంగాణా మంత్రులు మామీద మాట్లాడతారు గానీ, ఈ విషయాలన్నింటి మీదా ముఖ్యమంత్రిగారిని నిలదీసే దమ్ము, ధైర్యం వీళ్లకు లేదు. ఎందుకంటే వాళ్ల మంత్రి పదవులు పోతాయి కాబట్టి . ఇది వీళ్ల పరిస్థితి . కేంద్రం నుంచి ఎఐడియస్‌య స్‌యం క్రింద కొన్ని డబ్బులు వచ్చాయి. వీళ్లు అందులో కడప జిల్లాకు ఎన్ని పెట్టుకున్నారంటే రూ. 236 కోట్లు పెట్టుకున్నారు .

మిస్టర్ స్పీకర్ ః మీరు ఏదైతే టైము అడిగారో అంతకంటె ఎక్కువ టైమే మీకు ఎలాట్ చేయబడింది. పూర్తి చేయండి, కేవలం సబ్‌మిషన్ చేయాలి, ఇది చర్చ కాదు.

శ్రీ టి. హరీష్‌రావు ః సార్, మా బాధలు కొంచెం చెప్పుకోవాలి కదా ! మా ఆవేదన చెప్పుకోకపోతే ఎలా సార్ . ఒక్క ప్రభుత్వ రంగంలోనే కాదు, ప్రైవేటు రంగంలో కూడా మా ప్రాంతానికి అన్యాయం జరిగింది. ఈరోజు హైదరాబాదును మేమేదో అభివృద్ధి చేస్తున్నామని అంటున్నారు. మీరు చేసిందేమిటి? హైదరా బాదు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందే దేశంలోనే ఐదవ పెద్ద నగరం . ఈరోజు కూడా ఐదవ పెద్ద నగ రమే . హైదరాబాదు ఆనాడూ దేశంలోనే ఐదవ పెద్ద నగరం, ఈనాడు కూడా ఐదవ పెద్ద నగరమే. ఆంధ్ర వాళ్లు ఇక్కడకు వచ్చి చేసిందేమీ లేదు. ఆంధ్ర వాళ్లు ఇక్కడకు వచ్చినా , రాకపోయివున్నా, హైదరాబాదుకు సహజంగానే నాలుగు వందల ఏళ్ల చరిత్ర వుంది సార్. హైదరాబాదుకు geographical గా advantage వుంది కాబట్టే ఈరోజు ఇక్కడకు ఇండస్ట్రీస్ వస్తున్నాయి. కొత్తగా వీళ్లు చేసిందేమీ లేదు. ఈరోజు మాటి మాటికి హైదరాబాదును మేము అభివృద్ధి చేశామని అంటున్నారు. ముమ్మాటికీ తెలంగాణా ప్రాంత ప్రజల రక్త మాంసాల నుంచి, కష్టం నుంచి హైదరాబాదు నగరం నిర్మితమైందే తప్ప కొత్తగా వీళ్లు వచ్చి చేసిందేమీ లేదు. వీళ్లు ఇక్కడకు వచ్చి హైదరాబాదు నగర వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తున్నారు, హైదరాబాదులో భూములను ఎంజాయ్ చేస్తున్నారే తప్ప వీళ్లు హైదరాబాదుకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదు. ఈరోజు వీళ్లు హైదరాబాదు గురించి మాటిమాటికి మాట్లాడుతున్నారు, హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలని, లేకపోతే రాయలసీమను ప్రత్యేక రాష్ట్రం చేయాలని అంటున్నారు, ఈ డిమాండ్స్ గతంలో వున్నాయా? తెలంగాణా ప్రజలు తెలంగాణా రాష్ట్రం కావాలని తమ ప్రాణాలను అర్పించారు, పదవులు త్యాగం చేశారు, రకరకాల ఉద్య మాలు జరుగుతున్నాయి, వీటన్నింటికీ కూడా ఇలాంటి అడ్డంకులే పెట్టి తెలంగాణా రాష్ట్రాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారు. కానీ తెలంగాణా ప్రాంత ప్రజలు వీళ్లను క్షమించరనే మాట మనవి చేస్తున్నాను.

గౌరవనీయులు మా రెడ్యానాయక్‌గారు నన్నే సీరియస్‌గా చూస్తున్నారు అధ్యక్షా . నాకు గుర్తు వుంది, ఆరోజు నేను అక్కడ వున్నాను. రాజశేఖర్‌రెడ్డిగారి పాదయాత్ర వరంగల్ జిల్లా రెడ్యానాయక్‌గారి డోర్నకల్ నియోజకవర్గం గుండా పోతున్న సందర్భంలో స్వయంగా రెడ్యానాయక్‌గారు – రాజశేఖర్‌రెడ్డిగారిని కలిసి తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఒక మెమోరాండమ్ ఇచ్చి, మాట్లాడమంటే రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడ

లేదు. మాట్లాడకపోతే ధర్నాలు చేశారు, తెలంగాణా గురించి మీరు చెప్పాలని ఆనాడు డిమాండ్ చేశారు. కానీ ఈవేళ దురదృష్టం ఏమంటే, మంత్రివర్గంలోకి వచ్చాక అదే డిమాండ్ చేయడం లేదు. ఆనాడు తెలంగాణా ప్రజల ముందు అడిగి, ఆ ప్రాంత ప్రజలను నమ్మించారు. కానీ ఆయన ఈరోజు మాట్లాడే పరిస్థితుల్లో లేరు.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాటిమాటికి – నాకు చేవెళ్ల అంటే ఎంతో ప్రేమ, రంగారెడ్డి జిల్లా అంటే ఎంతో ప్రేమ – అని అంటుంటారు. ఈరంగారెడ్డి జిల్లా ఈ ప్రభుత్వంలో ఎంత అన్యాయానికి, నష్టానికి గురైందంటే , ఒక్క రంగారెడ్డి జిల్లా నుంచే దాదాపుగా రూ. 20వేల కోట్ల భూములను ఈ ప్రభుత్వం అమ్ముకుని ఆ డబ్బులు తీసేసుకుంది. అయితే ఈ రాష్ట్రంలో ఒక్క గవర్నమెంటు డిగ్రీ కాలేజీ కూడా లేని జిల్లా ఏదైనా వుందంటే అది రంగారెడ్డి జిల్లానే . పిల్లలు చదువుకుందామంటే ఈ రంగారెడ్డి జిల్లాలో ఒక్క గవర్నమెంటు డిగ్రీ కాలేజీ కూడా లేదు అధ్యక్షా . పరిగి, తాండూరు, వికారాబాదు లలో ఒక్క గవర్నమెంటు డిగ్రీ కాలేజీ కూడా ఓపెన్ చేయరా? గుంటూరు జిల్లాలో ఎయిడెడ్ మరియు ప్రభుత్వ కాలేజీలు 28 వున్నాయి. కృష్ణా జిల్లాలో 26 గవర్నమెంటు డిగ్రీ కాలేజీలున్నాయి, కడప జిల్లాలో 26 గవర్నమెంటు డిగ్రీ కాలేజీలున్నాయి. అదే మా రంగారెడ్డి జిల్లాలో ఒక్క గవర్నమెంటు డిగ్రీ కాలేజీ కూడా లేదు. Is it not an injustice ? ఇంత కన్నా అన్యాయం ఏముంటుంది అధ్యక్షా ? మా మెదక్ జిల్లాలో ఏడు గవర్నమెంటు డిగ్రీ కాలేజీలున్నాయి. ఇంకొక గవర్నమెంటు డిగ్రీ కాలేజీ కావాలని ఎన్నిసార్లు అడిగినా ఈ ప్రభుత్వం పట్టించుకోనటువంటి పరిస్థితి వుంది. రంగారెడ్డి జిల్లాకు చెందిన భూములు అమ్ముకుంటున్నారు గానీ రంగారెడ్డి జిల్లాలో చదువుకుంటామంటున్న పిల్లలకు మాత్రం అవకాశాలు ఇవ్వరు. రంగారెడ్డి జిల్లాకు ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. నాలుగు సంవత్సరాల నుంచి డిపిఆర్ తయారు కాలేదు, నాలుగు సంవత్సరాల నుంచి ఎస్టిమేట్స్ ప్రిపేర్ కాలేదు. ఎలక్షన్స్ వచ్చాయి, ప్రజలు నిలదీస్తారు గనుక ఇప్పుడు చివరి సంవత్సరంలో ఏమి చేశారంటే ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టుకు రూ. 200 కోట్లు పెట్టారు . ఇంత అన్యాయమా? ఆ ప్రాజెక్టు కాస్ట్ రూ. 20వేల కోట్లు . రూ. 20వేల కోట్ల ప్రాజెక్టుకు రూ. 200 కోట్లు పెట్టారు, అంటే one per cent.

ఉ.10.40

ఈ లెక్కన వంద సంవత్సరాలైనా చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్ట్ పూర్తి కాదు. ఇప్పుడు బ్రతికున్న వారు ఎవరూ ఆ నీళ్లు చూడలేరు. ఇది తెలంగాణా ప్రజల మీద ముఖ్యమంత్రి గారికున్న ప్రేమ. కడప జిల్లా ప్రాజెక్టులకు, రాయలసీమ ప్రాజెక్టులకు ఆగమేఘాల మీద ఉత్తర్వులు వస్తాయి, డబ్బులు శాంక్షన్ అవుతాయి, అన్నీ అవుతాయి. కాని, తెలంగాణాకు ఏమీ అవ్వవు. తెలంగాణా ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడానికి చేతులు రావు. తెలంగాణా ప్రాజెక్టులలో అవినీతి. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు బొక్కలు పడి, పైపులు పగిలి పేలిపోయాయి. దేవాదుల ప్రాజెక్టు గాలిలో తేలుతుంది. తెలంగాణా ప్రాజెక్టులలో అంతా అవినీతి మయం. పని జరుగుతుందా అంటే జరుగుతుంది అన్నట్లు ఉంది. ఏమైనా అంటే, తెలంగాణా ప్రాజెక్టులకు పెద్ద పీట వేశామని చెబుతున్నారు. నీళ్లున్న ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు నిధులు ఇవ్వరు. నీళ్లు లేని ప్రాజెక్టులకు, నీళ్లు రాని ప్రాజెక్టులకు కాలువలు త్రవ్వి తెలంగాణా ప్రజలను మభ్య పెడుతున్నారు. ఆరు జిల్లాలకు సంబంధించి పన్నెండున్న లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు మాత్రం డబ్బు ఇవ్వడానికి, ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి మనసు రావడం లేదు. ఇది అన్యాయం కాకపోతే ఏమిటి? ఇంకా ఎన్ని రోజులు మమ్మల్ని అన్యాయం చేస్తారు?

అధ్యక్షా, ప్రైవేట్ ఇండస్ట్రీస్ అన్నీ ఆంధ్రా ప్రాంతానికి వెళ్తున్నాయి. తెలంగాణా ప్రాంతంలో ఉన్న హైదరాబాద్‌లో ఉన్న ఇండస్ట్రీస్ ఒకొక్కటీ మూత పడుతుంటే, ఆ భూములను గుంజుకొని అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్‌లో బాలానగర్‌లో ఉన్న ఐ.డి.పి.ఎల్ ఇండస్ట్రీ మూత పడింది. ఈ ప్రభుత్వానికి ఆ ఇండస్ట్రీని ఏ విధంగా తెరిపిద్దామా అని లేదు. వీధిన పడ్డ కార్మికులను ఎట్లా రక్షిద్దామా అని లేదు. ఆ భూమిని ఎట్లా గుంజుకుందామా, ఆ భూమిని ఎట్లా అమ్ముకుందామా అని చూస్తున్నారు. ఐ.డి.పి.ఎల్‌ని తెరిపించడానికి ప్రభుత్వం ఆలోచించడం లేదు. జూపార్క్ మీద కూడా ఈ ప్రభుత్వం కన్ను పడింది. ఎప్పుడు దీనిని షిఫ్ట్ చెయ్యాలి అని చూస్తున్నారు. దీనిని అమ్ముకుంటే ఇరవై వేల కోట్ల రూపాయలు వస్తాయని చూస్తున్నారు. ఇక బేగంపేట ఎయిర్‌పోర్ట్. బేగంపేట ఎయిర్‌పోర్ట్‌ని ఎట్లా అభివృద్ధి చేద్దాము, హైదరాబాద్‌లో ఉన్న పేదవారికి ఇళ్లు కట్టించే ఏర్పాటు చేద్దామని ఈ ప్రభుత్వానికి లేదు. అన్నీ భూములను అమ్ముకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉంది. ఎయిర్‌పోర్ట్, ఐ.డి.పి.ల్ ఇండస్ట్రీ, చిన్న చిన్న ప్లాట్లు కూడా ఈ ప్రభుత్వం అమ్ముకుంటుంది. తెలంగాణాలో ఉన్న ఇండస్ట్రీస్ మూత పడితే ఆ భూములను గుంజుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. ముఖ్యమంత్రి గారి ప్రాంతంలో ఇండస్ట్రీస్ తెరిపించే ప్రయత్నం చేస్తున్నారు. రఘురాం సిమెంట్ ఫ్యాక్టరీ, బ్రహ్మణి స్టీల్స్, రహేజ ఐ.టి. పార్క్, గోవిందరాజ్ టెక్స్‌టైల్స్, సైన్స్ సిటీ ఈ విధంగా కడప జిల్లాను అభివృద్ధి చేసే ఆలోచన తప్ప తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి, రాజశేఖరరెడ్డి గారికి లేదని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, తెలంగాణా కాంగ్రెస్ నేతలకు చేతులెత్తి ప్రార్థిస్తున్నాను. మీరు ఆత్మవంచన చేసుకోకండి. పదవులు శాశ్వతం కాదు. మనం ప్రజల పక్షాన ఉంటే ఎన్నిసార్లు అయినా ప్రజలు గెలిపిస్తారు. అంతేకాని, ఆత్మవంచన చేసుకొని, ముఖ్యమంత్రి గారి అడుగులకు మడుగులు వత్తి తెలంగాణా ప్రజలకు అన్యాయం చెయ్యొద్దని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. ఎందుకంటే, వీళ్లు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా పరిగి గ్రామంలో ఒక మీటింగ్ పెట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తిలో ఒక పబ్లిక్ మీటింగ్ పెట్టారు. 42 మంది ఎం.ఎల్.ఏలు డయాస్ మీద కూర్చున్నారు. వేలాది మంది ప్రజల ముందు వీళ్లు ప్రతిజ్ఞలు చేశారు. తెలంగాణా కోసం కట్టుబడి ఉంటాము, అవసరమైతే ప్రాణాలు త్యాగం చేస్తాము, ఖచ్చితంగా తెలంగాణా తెచ్చి తీరుతామని మాట్లాడారు. ఇవ్వాళ ఒక్కరు కూడా మాట్లాడడం లేదు. ఇది ఎంతవరకూ న్యాయం? చరిత్రలో చరిత్రహీనులుగా మిగలొద్దని చెబుతున్నాను. ఆనాటి నుండి నేటి వరకూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ప్రజలకు, తెలంగాణాకు ద్రోహం చేస్తూనే వచ్చింది. ఇప్పటికైనా చివరి అవకాశం ఉంది. మీ నాయకుడ్ని నిలదీయండి. మీ నాయకుడి మెడలు వంచండి. , తెలంగాణా రాష్ట్రం తీసుకురండి. మీరు లేనిదే మీ నాయకుడు లేడు. మీ నాయకుడికి భయపడవలసిన అవసరం లేదు. మనమంతా ఉంటేనే నాయకుడు ఉంటాడు. మీరు గట్టిగా నిలదీస్తే మీ నాయకుడు వస్తాడు. మీరు ఎక్కడ నుండి వచ్చారు, తెలంగాణా ప్రజల నుండి వచ్చారు. మీ నాయకుడు మీకు టికెట్ ఇస్తాడేమో, పైసలు ఇస్తాడేమా కాని ఓట్లు మాత్రం తెలంగాణా ప్రజలే వెయ్యాలి. ఈ విధంగా చేస్తే వాళ్లు ఓట్లు వెయ్యరనే విషయాన్ని మీ ద్వారా తెలంగాణా కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులకు మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఏ రంగంలోనూ మమ్మల్ని విడిచిపెట్టలేదు. తెలంగాణా గురించి మాట్లాడినప్పుడల్లా తెలంగాణాలో నక్సలైట్లు ఉన్నారు, టెర్రరిస్టులున్నారని అంటున్నారు. తెలంగాణాను కాశ్మీర్‌తో పోలుస్తున్నారు. ఎంత అన్యాయం? అడుగడుగునా మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు అధికారంలోకి

రాగానే, ఒకసారి, తెలంగాణా రాష్ట్రం గురించి మీ మంత్రులు రాజీనామా చేస్తున్నారంట అని అడిగితే, " అయితే ఏమిటంట అని అన్నారు". ఇంకొకసారి, వంద కోట్ల మంది ప్రజలు ఒప్పుకుంటే తెలంగాణా వస్తుంది అని అన్నారు. ఎనిమిది కోట్ల మంది ప్రజలు ఒప్పుకుంటే ఆయన ముఖ్యమంత్రి అయ్యారా? ప్రజాస్వామ్యంలో మెజారిటీ ప్రజలిచ్చే తీర్పుకు కట్టుబడి ఉండాలి. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవించాలి. ఆనాడు కరీంనగర్‌లో కె.సి. ఆర్ గారు రాజీనామా చేస్తానంటే, నైనిటాల్‌లో ఉన్న ముఖ్యమంత్రి అన్నారు. కే.సి.ఆర్ గారు సవాలు విసిరితే Yes, this is a రెఫ్రండం అని నైనిటాల్‌లో అన్నారు. ప్రజలు రెండు లక్షల మెజారిటీతో తీర్పు ఇచ్చినా కూడా ఆ రెఫ్రెండాన్ని వీళ్లు గౌరవించలేదు. తెలంగాణా ప్రజల యొక్క ఆలోచనా విధానాన్ని, ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ గుర్తించలేదు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుంది.

అధ్యక్షా, జలయజ్ఞంలో కూడా అన్యాయం చేస్తున్నారు. తెలంగాణా ప్రజలకు పన్నెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్నాము, ఇరవై లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్నాము అని అన్నారు. ఇది ఎంత అన్యాయం? ఒక టి.యం.సికి ఆంధ్రా ప్రాంతంలో ఆరు వేల ఎకరాలు చూపిస్తున్నారు. తెలంగాణాలో బిందు సేద్యం చేసుకోండి అని చెబుతున్నారు. ఒక టి.యం.సి వాటర్ ఇరవై వేల ఎకరాలకు పారించుకోండని అంటున్నారు. అసలు తెలంగాణా ప్రాంతానికి ఇచ్చిన నీళ్లు ఎన్ని, మా తెలంగాణా వాటా ఎంత? కృష్ణా వాటర్‌లో, గోదావరి వాటర్‌లో మాకు రావలసిన వాటా ఎంత? ప్రజలను గోల్‌మాల్ చేసి నీళ్లు రాని ప్రాజెక్టులకు ఖర్చు పెట్టి, నీళ్లు తక్కువ ఇచ్చి, ప్రాజెక్టులు కట్టకుండా కాలువలు త్రవి ప్రజలను మభ్య పెడుతున్నారు. ఇది నమ్మడానికి తెలంగాణా ప్రజలు సిద్ధంగా లేరు. తెలంగాణా ప్రజలు ఆత్మగౌరవంతో బ్రతకాలని కోరుకుంటున్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాటం జరిగేటప్పుడు, బ్రిటీష్ వాళ్లు అభివృద్ధి చేస్తున్నారు కదా, మనకు స్వాతంత్ర్యం అవసరం లేదని అప్పుడు చాలా మంది మాట్లాడారు. "మాకొద్దు, మాకొద్దు ఈ తెల్లదొరతనం అని చెప్పారు" ఈ నాడు తెలంగాణా ప్రజలు " మాకొద్దు మాకొద్దు ఈ ఆంధ్రా పెత్తనం అని చెబుతున్నారు". ఈ ఆంధ్రాపెత్తనం మాకు అవసరం లేదు, మీరు అభివృద్ధి చెయ్యవలసిన అవసరం లేదు, మేము అభివృద్ధి చేసుకోగలుగుతాము. కొంతమందిని ఈ ముఖ్యమంత్రి గారు డిల్లీకి తీసుకెళ్లి అభివృద్ధి అయిన తెలంగాణా కావాలని మాట్లాడతారు. అభివృద్ధి అవుతుందా? ఈ నాలుగు సంవత్సరాలలో తెలంగాణా బ్రతికి చెడిందా, చెడి బ్రతికిందా? ఈ నాలుగు సంవత్సరాలలో తెలంగాణాను దోచుకున్నారు. తెలంగాణా నీళ్లు మళ్లించుకున్నారు. G.O.610 ఈ ప్రభుత్వం అమలుచెయ్యలేదు. 610 G.O అంటేనే తెలంగాణా ప్రజలు నవ్వుతున్నారు. ఈ జీవోను అమలుచేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టారు. ఎక్కడైనా అది అమలయ్యిందా? నేను House Committee on 610 GOలో మెంబర్‌గా ఉన్నాను. ఆ కమిటీ సమావేశాలు పెట్టడం లేదు. కమిటీ సమావేశాలు నిర్వహించాలని అసెంబ్లీలో గాంధి విగ్రహం ముందు ధర్నాలు చేసాము. మీకు మెమోరాండం కూడా ఇచ్చాము. 610 జీవో సమావేశాలు జరగడానికి మేము ధర్నాలు చెయ్యాలంటే అసలు ఈ 610 GO అమలు అవుతుందా? ఇప్పటివరకూ ఎన్ని డిపార్ట్‌మెంట్స్‌లో లెక్కలు తీసారు? ఈ ప్రభుత్వం ఇంతవరకూ లెక్కలు కూడా తియ్యలేదు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి గారు G.O.72, G.O. 399, G.O.415 తీసుకొచ్చారు. ఆ జీవోలకు విలువేలేదు. ఏ జీవో ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు రద్దు చేస్తారో తెలియదు. ఒకనాడు నాలుగువేల మందికంటే ఎక్కువ లేరని అంటారు, ఒకనాడు ఆరు వేల మంది అని అంటారు. మొన్న ఈ మధ్య15,900 మంది స్థానికేతరులను గుర్తించామని అన్నారు. వాళ్లను ఎప్పుడు గుర్తించారు, ఎంతమందిని పంపించారు? ఇప్పటివరకూ అన్ని డిపార్ట్‌మెంట్స్ నుండి పూర్తిగా లెక్కలు రాలేదు.

అధ్యక్షా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ని 15 మందిని రిక్రూట్ చేస్తే 15 మంది ఆంధ్రా వాళ్లే వచ్చారు, ఒక్కరు కూడా తెలంగాణా వాళ్లు రాలేదని మేము ధర్నా చేసి, అసెంబ్లీని స్థంబింపచేస్తే మాకు ఏమి దక్కింది? ఆ 15 మందికి ఆర్డర్స్ ఇచ్చారు, ట్రైనింగ్‌కి పంపించారు, వాళ్లు ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అసెంబ్లీని స్థంబింపచేస్తే ఒక్క ఉద్యోగం కూడా దక్కలేదు. అటువంటప్పుడు మేము ఎందుకు కలిసి ఉండాలి? అప్పుడు మేము ఆరుగురు మంత్రులము ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి, ఈ రాష్ట్ర చరిత్రలో ఒక్కనాడు కూడా అడ్వొకేట్ జనరల్ తెలంగాణా వాడు కాలేదు, మీరు అవకాశం ఇవ్వండని చెప్పాము. నమ్మకమైన వ్యక్తిని పెట్టుకోవాలి, అడ్వొకేట్ జనరల్ అనేది ముఖ్యమైన పోస్టు, ఇంత ముఖ్యమైన పోస్టుకు తెలంగాణా వాడిని ఎట్లా పెట్టుకుంటాను? నాకు నమ్మకమైన వాడిని పెట్టుకుంటానని అన్నాడు. తెలంగాణా ప్రజల మీద, తెలంగాణా ప్రాంతంలో ఉన్న వేలాది అడ్వొకేట్ల మీద మీకు నమ్మకం లేకపోతే మీరు మమ్మల్ని ఎందుకు పరిపాలించాలి? మేము మీతో ఎందుకు కలిసి ఉండాలని అడుగుతున్నాను.

ఉ.10.50

అందువల్ల చరిత్రలో ఏరకంగా చూసినా ఆనాడు ఫజల్ ఆలీ ఆధ్వర్యంలోని మొదటి ఎస్సార్సీ కమీషన్ స్పష్టంగా చెప్పింది. తెలంగాణ ప్రజలు ఆంధ్రలో కలవలేరు. తెలంగాణ ప్రజలు అమాయక ప్రజలు కావున వారు ఆంధ్ర ప్రజలతో కలిసి ఉండలేరు, అన్యాయానికి గురవుతారని ఆనాడు స్పష్టంగా చెప్పారు. ఆ రిపోర్టు పూర్తిగా............

SRI N.KIRAN KUMAR REDDY(Vayalpadu): Speaker Sir, Point of Order.

MR.SPEAKER: What is your Point of Order.

SRI N.KIRAN KUMAR REDDY: Sir, I am not questioning your authority or discretionary power. I am quoting Page No.17 ‘Practice & procedure of Parliament’.

డా.జి.విజయరామారావుః అధ్యక్షా సభ్యులు మాట్లాడుతున్న సమయంలో, చర్చ జరుగుతున్న సమయంలో.............

MR.SPEAKER: He is only bringing............. వారు చెబుతున్నారు కదా! వారిని చెప్పనివ్వండి.

SRI N.KIRAN KUMAR REDDY: Sir, what is conveyed to the House. I submit before you, the reason given by a Member for resignation

“A Member who resigned the seat cannot make statement on the Floor of the House in explanation of his resignation” Let us go on to the regular business.

MR.SPEAKER: Vijaya Rama Rao garu, Please listen one minute. దానిలో ఇబ్బంది ఏమీ లేదు. బుక్‌లో ఉన్న పార్లమెంటరీ సాంప్రదాయాన్ని వారు వివరించారు. అయినా మీకు అనుమతిచ్చాం. మీరు గంట సమయం కావాలని అడిగారు. ఇప్పటికే గంటా నలభై నిమిషాల సమయమిచ్చాం. కావున మీరు పూర్తిచేయండి.

శ్రీ టి.హరీష్‌రావుః అధ్యక్షా, ఫజల్ ఆలీ కమీషన్ తన నివేదికలో తెలంగాణ ప్రజలు ఆంధ్రలో కలవలేరని, కలిస్తే అన్యాయానికి గురవుతారని చెప్పినా కూడా కాంగ్రెస్ పార్టీ కలిపింది. అప్పుడు ఫజల్ ఆలీ కమీషన్ చెప్పింది ఇప్పుడు నిజమైంది. చివరకు అన్యాయం జరిగింది, నష్టమే మిగిలింది తప్ప సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు ఏమి దక్కలేదు. ఎప్పుడు తెలంగాణ ఉద్యమం వచ్చినా, అభివృద్ధి చేస్తామని, హక్కులు కల్పిస్తామని, న్యాయం చేస్తామని చెబుతున్నారు. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రిగారు కొత్త పల్లవి అందుకున్నారు. తెలంగాణ అభివద్ధికి చట్టబద్ధ సంస్థను ఏర్పాటుచేస్తామని చెబుతున్నారు. రాజ్యాంగంద్వారా కల్పించబడిన హక్కులే మా తెలంగాణ ప్రజలకు దక్కలేదు. అసెంబ్లీలో చెప్పినట్లు చట్టబద్ధ సంస్థలు మాకు న్యాయం చేస్తాయా? భారత రాష్ట్రపతిద్వారా వచ్చిన ఆరు సూత్రాల పథకం కూడా తెలంగాణ ప్రజలకు కాపాడలేకపోయింది. ఈ చట్టబద్ధ సంస్థలు మమ్మల్ని కాపాడతాయా? ఇవన్నీ కూడా ప్రజల్ని మెస్మరైజ్ చేసి ప్రజల దృష్టిని మళ్లించడానికి వీరు ఎంత స్థాయికైనా దిగుజారుతారు. ప్రజల్ని గందరగోళపరుస్తున్నారు. ఈ చట్టబద్ధ సంస్థలు గానీ, ఒప్పందాలు కానీ మాకు న్యాయం చేయలేవు.

తెలంగాణ ప్రజలకు ఒకటే పరిష్కారం. ప్రత్యేక తెలంగాణాతోనే మా సమస్యలు పరిష్కారమవుతాయి. ఆత్మగౌరవంతో బతుకుతాం తప్ప వేరే పరిష్కారాలు లేవు. ఇప్పుడు సభలో చూస్తే తెలంగాణను అడ్డుకుంటున్న ఇద్దరు ముఖ్యులు సభలో లేరు. వారు సభా నాయకులైన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు, మరొకరు ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు. ఆ ఇద్దరు వ్యక్తులు వారు అధికారం చెలాయించడంకోసం తెలంగాణను అడ్డుకుంటున్నారు. వారిద్దరూ సమాధానం చెప్పడానికి ఇప్పుడు సభకు రాలేదు. నేనొక్కటే అడుగుతున్నాను.

చివరగా మేం ఇప్పుడు చేస్తున్న రాజీనామాలు తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి డెత్ వారెంట్. కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో భూస్థాపితం చేస్తామని తెలంగాణ ప్రజలు ఒకటే నిర్ణయం తీసుకున్నారు. ఏ పార్టీని నమ్ముకున్నా తెలంగాణ ప్రజలకు ఏమీ మిగలలేదు. వారికి న్యాయం జరగాలంటే తెలంగాణ ప్రజలందరూ ఒక తాటిమీదకు వచ్చి ఒక శక్తిగా ఎదిగిననాడే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుంది. మేం రాజీనామాలు సమర్పించి ప్రజలలోకి వెళతాం. కాంగ్రెస్ పార్టీ గానీ, తెలుగుదేశం పార్టీ కానీ తెలంగాణకు ఏవిధంగా ద్రోహం చేసిందీ వారికి తెలియజేస్తాం. యాభై సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన వివిధ పార్టీలు తెలంగాణ నిధులను ఏవిధంగా కొల్లగొట్టారో, తెలంగాణ నీటిని ఏ విధంగా కొల్లగొట్టారో ప్రజలవద్దకు తీసుకవెళతాం, ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం . ప్రజాస్వామ్యంలో ప్రజలను మించినవారు ఎవరూలేరు. కావున ఆ ప్రజలే మీ మీద తిరగబడతారు. మీకు బుద్ధి చెబుతారు. ప్రజాస్వామ్యంద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొంటామని మనవిచేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము –1)

MR.SPEAKER: All the questions other than the postponed questions are deemed to have been answered. Short Notice questions are postponed.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –2)

### సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

All the papers are deemed to have been laid on the table of the House.

1. "A copy of the Notification issued in G.O. Ms. No. 1541, Revenue (CT.II) Department, dated 18th December, 2007, as required under Section 78 (5) of the Andhra Pradesh Value Added Tax Act, 2005."

2. "A copy of the 32nd Annual Report of Andhra Pradesh Forest Development Corporation Limited for the year 2006-2007, in compliance with Section 619-A of the Companies Act, 1956."

(జై తెలంగాణ అని నినాదాలు చేసుకుంటూ తెరాస సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు రాజీనామాలు సమర్పించడానికి స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

MR.SPEAKER: You please give it to the Secretary. నేను చెబుతున్నాను కదా! సెక్రటరీ గారికి ఇవ్వండి.

(తెరాస సభ్యులు గౌరవ స్పీకర్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు)

### ప్రకటన

I have an announcement.

"I am to announce to the House that Sri Masku Narsimha along with others was taken into custody by the Police at Karmanghat Cross Roads, Saroornagar at 2.00 P.M. on 03.03.2008 in Crime No. 225/08 under Section 151 Cr.P.C. of Saroornagar Police Station, when they moved to Assembly under 'Chalo Assembly' programme demanding conversion of 2 Lane Sagar Road (SH.2) into 4 Lane Road from Gunagal to Hyderabad. Later, the Hon'ble Member was released on personal bail at 3.15 P.M., on the same day."

(జై తెలంగాణ అని నినాదాలు చేసుకుంటూ తెరాస సభ్యులు సభనుంచి నిష్క్రమించారు)

MR SPEAKER: Kishan Reddy Garu, what is that you want to say?

SRI G KISHAN REDDY: Zero Hour.

MR SPEAKER: Please sit down. All the questions are deemed to have been answered and shot notice questions are postponed. Now Tea break for 10 minutes.

(The House then adjourned for Tea Break at 10:58 AM)

(తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.11.22 ని.లకు ప్రారంభమైంది)
(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)
* * *

శ్రీ కె.కళా వెంకట్రావు(ఉనుకూరు): అధ్యక్షా, శ్రీ అయ్యన్నపాత్రుడు తమకు రాజీనామా పంపించారు. దీని మీద ప్రస్తావన వచ్చింది. హోమ్ మినిస్టర్‌గారి చేత స్టేట్‌మెంట్ ఇప్పిస్తామన్నారు. శ్రీ అయ్యన్నపాత్రుడు సభకు హాజరు కావడం లేదు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : స్టేట్‌మెంట్‌కి వివరణ ఇవ్వాలి.

శ్రీ కె.కళా వెంకట్రావు : ఈ రోజు స్టేట్‌మెంట్ ఇప్పిస్తామని చెప్పారు.

MR.SPEAKER: You have requested for the statement by the Home Minister. The Home Minister is in the other House. I will just fix up the time and let you know.

శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డి (నాగర్ కర్నూల్): మీరు మరలా మరచి పోతారు.

మిస్టర్ స్పీకర్ : మీరు నాలుగు రోజుల తరువాత అడిగి నేను మరచి పోతానంటే ఎట్లా? Now first we will take up the demands and then we will take it up. Before that the Government will move Demands for Grants.

## 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన పై నాలుగవ రోజు ఓటింగు

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XI** | **(11)** | - | రోడ్లు, భవనాలు, ఓడరేవులు |
| అభ్యర్థన నెం. **XXXIII** | **(33)** | - | భారీ, మధ్యతరహా నీటి పారుదల |
| అభ్యర్థన నెం. **XXXIV** | **(34)** | - | చిన్నతరహా నీటి పారుదల |
| అభ్యర్థన నెం. **XXXV** | **(35)** | - | ఇంధనం |

(ప్రతిపాదించబడినవి) (అనుబంధము-3)

SRI T. JEEVAN REDDY: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.3287,16,71,000/- under Demand No.XI -- Roads, Buildings and Ports. "

SRI PONNALA LAKSHMIAH: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.19285,50,66,000/- under Demand No. XXXIII -- Major & Medium Irrigation. "

SRI PONNALA LAKSHMIAH (DEPUTIZING THE HON'BLE MINISTER FOR MINOR IRRIGATION & GROUND WATER): I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.1681,49,84,000/- under Demand No.XXXIV -- Minor Irrigation and Ground Water. "

SRI D. SRINIVAS (DEPUTIZING THE HON'BLE MINISTER FOR ENERGY & MINORITIES WELFARE): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.2787,22,99,000/- under Demand No.XXXV -- Energy. "

MR. SPEAKER: Demands moved. The Cut Motion Nos. 206-512 are deemed to have been moved.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, ........

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ, ఒక్క నిముషం, రామకృష్ణుడు గారూ, you have requested for a statement from the Government. What is that?

శ్రీ యనమల రామకృష్ణుడు(తుని) : అధ్యక్షా, మనకు ఉన్న సిస్టమ్ ప్రకారంగా, ఒక మెంబరు రాజీనామా చేసిన తరువాత ఎందుకు రాజీనామా చేస్తున్నారో వివరణ ఇచ్చిన తరువాత దాని మీద మరలా చర్చించనవసరం లేదు, చర్చించకూడదు. దాని మీద మరలా పర్సనల్ ఎక్స్ప్లనేషన్ అనేది అప్లై కానే కాదు. ఎందు చేతనంటే డి.శ్రీనివాస్ గారు దాని మీద మాట్లాడదామనే లేచినట్లున్నారు. మన సాంప్రదాయాలు అనుమతించవు. నిన్న పార్లమెంటులో చూసినా, శ్రీ నాగిరెడ్డి గారి సందర్భంలో చూసినా, వాజ్‌పేయి గారి సందర్భంలో చూసినా కూడా, ఏ సందర్భంలో చూసినా రాజీనామా చేసిన తరువాత, ఆ మెంబరు పర్సనల్ ఎక్స్ప్లనేషన్ ఇచ్చి బయటకు వెళ్లిన తరువాత దాని మీద చర్చ అనేది, పర్సనల్ ఎక్స్ప్లనేషన్ అనే సందర్భాలు రానే రావు. అటువంటిది ఓపెన్ చేయవద్దని దయచేసి మిమ్మల్ని కోరుతున్నాను.

MR.SPEAKER: Like you said, while seeking point of clarification the Hon'ble Members went on to tender their resignations. During the course of that, they have leveled certain allegations that were personal in nature. How do we overcome this issue? What is your opinion?

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, అనేక సందర్భాలు ఉన్నాయి. కొంత మంది సభ్యులు సభలో రాజీనామా చేసి, ఎందుకు రాజీనామా చేసారో వివరణ ఇచ్చుకొని బయటకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. నిన్న కూడా పార్లమెంటులో అదే జరిగింది. గతంలో వాజ్‌పేయి గారి విషయంలో కూడా అదే జరిగింది, నాగిరెడ్డి గారి టైములో కూడా అదే జరిగింది, ఏ సందర్భంలో చూసినప్పటికీ ఒక మెంబరు రాజీనామా చేసిన తరువాత, వివరణ ఇచ్చుకొని వెళ్లిపోయిన తరువాత మరలా దాని మీద ఓపెన్ చేసి క్లారిఫికేషన్ ఇచ్చే సందర్భాలు లేవు. పర్సనల్ ఎక్స్ప్లనేషన్ అనేది ఇక్కడ ఉత్పన్నం కాదు. ఎందుచేతనంటే ఒక మెంబరు తనకున్న బాధను చెప్పుకొని బయటకు వెళ్లిపోయినారు. ఒక వేళ ఏదైనా సందర్భంలో మాట్లాడుకుంటే మాట్లాడుకోమనండి. అంతే గానీ దాని మీద మేము పర్సనల్ ఎక్స్ప్లనేషన్ ఇస్తామని చెప్పడానికి మన సాంప్రదాయాలు అనుమతించవు. ఇంతకు ముందు చరిత్రలో కూడా ఇటువంటి సందర్భాలు లేవు.

SRI N.KIRAN KUMAR REDDY: Sir, I am quoting from page No. 920 of Kaul and Shakdhar. "When allegations are made in the House against the particular political party, the leader or the chief whip of the party or group in the House is permitted to make a

statement in regard thereto. Sir, the member desiring to make personal explanation is, however, first required to submit to the Speaker the text of the statement to be made by him." ఇక్కడ వారి రాజీనామా సందర్భంలో పార్టీ పైన, ప్రభుత్వం పైన మా నాయకుల పైన వారు ఆరోపణలు చేసారు. ఖచ్చితంగా ప్రభుత్వం నుంచి, పార్టీ నుంచి దాని మీద వివరణ ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత మా మీద ఉంది. ఖచ్చితంగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. సార్, వాళ్లు రామారావు గారు రాజీనామా చేసిన తరువాత కూడా అవకాశం ఇవ్వలేదు, that is left to their wisdom. కానీ మీరు అనుమతించిన తరువాత, వారు ఆరోపణలు చేసిన తరువాత it is the duty of Government and Party to protect ourselves.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మామూలుగా ఒకే ఇస్యూ మీద 15, 16 మంది రాజీనామా ఇచ్చినప్పుడు తమరు ముగ్గురికో, నలుగురికో అవకాశం ఇచ్చారు, వారు ఒక్కొక్కరు ఒక్కొక్క విషయం మీద మాట్లాడటం జరిగింది. రాజీనామా అనుమతించిన తరువాత మరలా శ్రీనివాసరావు గారు గానీ, నేను గానీ, ఇంకొకరు గానీ వివరణ ఇవ్వడానికి మీ దగ్గర నుంచి ప్రత్యేక అనుమతి తీసుకోవాలి. ఒక వేళ రామకృష్ణుడు గారు అన్నట్లుగా అలాంటి సాంప్రదాయం లేదేమో నాకు తెలియదు. కానీ మీరు రాజీనామా ఇంకా అనుమతించలేదు. రాజీనామా ఇచ్చారు, వెళ్లారు అది ఇంకా పెండింగులో ఉన్నంత వరకు రాజీనామా చేసిన వారు మాట్లాడుతూ చేసిన అనేకమైన ఆరోపణలకు సమాధానం చెప్పే అవకాశం ఉండాలి. ఆ సమాధానానికే వారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తామని అడుగుతున్నారు.

MR.SPEAKER : Yes, Ramakrishnudu garu, do you want to quote any rule?

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇక్కడ "కౌల్ అండ్ షక్ధర్ " బుక్ చదివారు. దాంట్లో ఎవరికి ఏమి అభ్యంతరం లేదు, ఎందుచేతనంటే ఎప్పుడైనా, ఏ మెంబరు మీద నైనా ఎలిగేషన్ పెట్టినప్పుడు పార్టీ మీద ఎలిగేషన్ పెట్టినప్పుడు చీఫ్ విప్ గానీ, ఏ మెంబరు గానీ, ఏ మినిస్టర్ గాని రిప్లై ఇవ్వవచ్చు, దాంట్లో ఎవరికీ బేధాభిప్రాయం లేదు.

ఉ. 11.30

కానీ ఈ కాంటెక్స్ట్ వేరు. రిసిగ్నేషన్, ఈ సందర్భంలో in person హౌస్‌లో ఇచ్చినపుడు అతను వ్యక్తిగతంగా ఎందుకు రాజీనామా చేసాడో చెప్పుకున్నటువంటి సందర్భం తప్ప, ఎలిగేషన్ కాదిక్కడ. ఆయన ఎందుకు రాజీనామా చేస్తున్నారనేటువంటిది వాళ్లు చెప్పుకున్నారు, వాళ్లు ఇన్సిడెంట్స్ కోట్ చేసారు, వారు వెళ్లిపోయారు. నిజంగా ఎలిగేషన్ చెయ్యాలంటే మీకు కూడా నోటీస్ ఇవ్వాలి కదా. ఎలిగేషన్ చెయ్యలేదు వాళ్లు. వాళ్లు జరిగినటువంటి ఇన్సిడెంట్స్ క్రోనోలాజికల్‌గా చెప్పుకుని వెళ్లిపోయారు. వెళ్లి పోయిన తరువాత ఎట్లా తిరిగి ఓపెన్ చేస్తారు? వారు దిలీప్ గారు చదివింది దీనికి అప్లై కాదు అధ్యక్షా.

(INTERRUPTIONS)

అధ్యక్షా, రోశయ్య గారు చెప్పారు, యాక్సెప్ట్ కాలేదని. యాక్సెప్ట్ చెయ్యాలా లేదా అనేది మీరు తీసుకోవాల్సిన నిర్ణయం. వాళ్ల నిర్ణయాన్ని వారు తీసుకుని వెళ్లిపోయారు. దాన్ని మళ్లీ ఓపెన్ చేసి, ఇక్కడ డిబేట్ జరగడమనేది కరెక్ట్ కాదు. ఇంకొకటి అధ్యక్షా, వారు ఎన్.టి. ఆర్. గారి గురించి చెబుతున్నారు, బహుశా రికార్డులుంటాయి లైబ్రరీలో. మీరు ఆ రికార్డులు తీసుకుని చూడండి, ఆ సందర్భంలో అప్పటికి రాజీనామా చేసారో, లేదో వారికే తెలుస్తుంది.

MR. SPEAKER: Narasimhaiah garu! Do you want to quote any rule?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): అధ్యక్షా, ఛీఫ్ విప్ గారు చెబుతున్నారు, అపారమైనటువంటి అనుభవం కలిగిన రామకృష్ణుడు గారు చెప్పారు. నేను అనేదేమంటే Rule 186 deals with the resignation of the Members in the House. ఇక్కడ వాళ్లు వాళ్ల రిసిగ్నేషన్ ఇచ్చారు. తమరు కొంతమందికే మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు. ఎంతమందైతే రాజీనామా చేసారో, రాజీనామా చేసిన అందరికీ అవకాశం ఇవ్వలేదు. ఎందుకంటే to save the valuable time of the House. అంతేకదా, అంతకంటే వేరే లేదు కదా. ఇప్పుడు మనం ఎవర్నీ డిఫెండ్ చేయడానికైనా ఆ ఛైర్ లేదు, మనమెవ్వరం లేము. అందుకోసమని హౌస్ టైము సేవ్ చెయ్యడం కోసమని ఇది జరిగింది. వారు చేసిన ఎలిగేషన్ ఏమిటి సార్? తెలంగాణకు సంబంధించినటువంటి త్రాగు, సాగు, ఇతర నీరు గాని, ఆ రోజు వున్నటువంటి కాంగ్రెసు ఢిల్లీ ఇన్‌ఛార్జ్ గాని, మేడమ్ సోనియా గాంధీ గారు గాని, ఈ రకమైన ఒప్పందం చేసుకున్నారు, మమ్మల్ని మోసం చేసారు అని, nobody is competent to explain here. మీకు ఏం అర్హత వుంది . మీరు చెయ్యాల్సిందేమన్నా వుంటే బయట చేసుకోండి. డి. శ్రీనివాసులు గురించి వాళ్లేం చెప్పలేదు .

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం )

సార్, దీంట్లో లాజికల్ పాయింట్ కూడా వుంది. ఇక్కడ మీరిచ్చినటువంటి అవకాశం వుంది కదా, ఆ అవకాశం ఇవ్వమని అన్లేదు. ఇందులో చాలా స్పష్టంగా చెప్పారు. " The Secretary shall as soon as the acceptance of the resignation of the Member by the Speaker should ensure that the information is published in the gazette. ఇక్కడేమన్నారంటే అవకాశం ఇవ్వమని లేదు. మీకు అపారమైన అనుభవం వుంది. ఇది natural justice sir. రాజ్యాంగం ప్రకారంగా డిఫెండ్ చేసుకునే హక్కు వాళ్లకుంది. వాళ్లు పూర్తిగా వారి పదవులను త్యాగం చేసి పోయారు. వాళ్లు ఎందుకు చేస్తున్నారో చెప్పుకున్నారు. మీకేమయ్యింది? నాశనం చేసినటువంటి దాంట్లో మీరుండి, మేం చేస్తున్నామంటే అది ఎట్లా కరెక్ట్ అవుతుంది? అంటే ఇక్కడ మీరు సభా సమయం వృధా చెయ్యాలని చూస్తున్నారు. ఎందుకు మోసం చేసారో, ఎట్లా మోసం చేసారో మీరు బయట వివరణ ఇవ్వండి. లేదంటే వాళ్లున్నపుడు ఇవ్వాల్సింది. వాళ్లున్నప్పుడు డిబేట్ పెట్టి మేము పలానా, పలానా అన్నాం, మీరు పలానా పలానా అన్నారని చెప్పి చర్చ పెట్టమని వందలసార్లు హౌస్‌లో చెప్పాం. అప్పుడేమో చేత కాలేదు. వాళ్లు రాజీనామా చేసిన తరువాత మేం మాట్లాడతామంటే నిద్రపోయిన వాడిని తన్నులు తన్నిన శక్తి మీకేనా, ఎవరికైనా వుంటుంది. అది కాదు. సార్, నేను అనేదేమంటే మీరు వాళ్లకు ఏ పరిస్థితులలో కూడా అవకాశం ఇవ్వడానికి వీల్లేదు. It is against the procedures, sir.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : సార్, రిసిగ్నేషన్ వాళ్లు ఇచ్చేటప్పుడు మీరు అవకాశం ఇవ్వడానికి ఇబ్బంది లేదు. వాళ్లు కొన్ని ఎలిగేషన్స్ గవర్నమెంట్‌పైన, మా నాయకులపైన, పార్టీ పైన చేసినప్పుడు it is our primary duty... వీళ్ల పర్మిషన్ మాకు అక్కర్లేదు సార్.. మాపై ఎలిగేషన్స్ చేసినపుడు మేము పబ్లిక్ కు ఖచ్చితంగా చెప్పవలసిన అవసరం వుంది. వారు చెప్పింది ఎంతవరకు వాస్తవం, వాటిల్లో సరైన పద్ధతి ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మాపైన వుంది. మీరు పర్మిషన్ వారికిచ్చారు, కాబట్టి వాటిని కూడా క్లారిఫై చేయవలసిన బాధ్యత మా ప్రభుత్వంపై వుంది, పార్టీపైన వుంది, కాబట్టి దయచేసి మాకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: That is enough. Now, I am quite convinced. Ramakrishnudu garu! The matter is very clear. మీరు కూర్చుంటే, నేను చెప్పవచ్చు. See, the question before the House is that the Hon'ble Members gave an adjournment motion in the morning. 3,4 అడ్జార్న్‌మెంట్ మోషన్స్ హౌస్ ముందుకు వచ్చాయి. After rejection of the adjournment motions, when the Hon'ble Member wanted to seek some clarification, we would like to clarify on certain issue అని చెప్పారు. What is the issue to be clarified అనే అంశంపై మాట్లాడుతూ finally, it went to the extent of resignation.

(సార్, ఎట్లా సార్ ఇది అంటూ తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్ధనరెడ్డి గారి నుంచి అంతరాయం )

Please listen to me. ఆ తరువాత, before that also the Hon'ble Members when they met me also they said that they would like to seek clarification and said that they will tender resignation. ఇదే విధంగా చెప్పారు . We will seek clarification, we would like to resign అని చెప్పారు. So, if you want to resign, procedures వున్నాయి. ఇప్పుడే మీరు రూల్స్ కోట్ చేసారు. రాజీనామా చేసే సమయంలో సభ్యులకు మాట్లాడే అవకాశం ఎంత వుంటుందనేది రూల్స్‌లో చాలా స్పష్టంగా వుంది. కాబట్టి, ఆ రూల్స్ ఇక్కడ అమలు చేస్తే ఆ గౌరవ సభ్యులకు అంతసేపు మాట్లాడే అవకాశం లేకపోయేది. Since the Hon'ble Members have put in a request, the Speaker by using his inherent powers of the Chair, has asked the Members to avail some time. వారు గంట సమయం కావాలన్నారు, కానీ గంటన్నర సమయం మాట్లాడారు. During the course of explaining the reasons, while citing the reasons for their resignations - రాజీనామా ఏఏ కారణాలతో మేం చేస్తున్నామని చెప్పే సమయంలో అటువంటి సమయంలో they have made certain allegations.

(పర్సనల్ ఎలిగేషన్స్ సార్, అని తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్ధనరెడ్డి అన్నారు)

You cannot decide it. The Chair has to decide it.

(సిపిఐ పార్టీ గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎ. గఫూర్ గారి నుంచి అంతరాయం)

Please, ఏంటండీ మీకు ఆవేశం? What are you dictating? What is your problem? I am only setting the records straight. Yes, I am only setting the records straight. In the morning, I have allowed them beyond the scope, అవకాశం లేకున్నా I have allowed them. ఎందుకంటే ఈ విధంగా అయినదని. వాళ్లకు అవకాశం లేకపోయినా, వాళ్లను అలౌవ్ చేసాను, మాట్లాడించాను, మాట్లాడిన తరువాత కొన్ని పర్సనల్ ఎలిగేషన్స్ వచ్చాయి. మీపైన రావచ్చు, వారిపైన రావచ్చు. Whoever wants to seek clarification they will be permitted. దాంట్లో ఇష్యూ ఏముంది?

SRI. M.A. GAFOOR (Kurnool): Sir, I am not dictating. మీరు అజెండాతో నడపండి. మమ్మల్ని భయపెడుతున్నారేమిటి సార్?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్‌ః ఏమిటండీ... what is your problem? You are a senior Leader. You cannot talk like that. Gafoor Saheb, that is not the way. ఇప్పుడు నేను జరిగిన విషయాలన్నీ

చెప్పాను. ప్రొద్దున నుంచి కూడా ... మీరు వినండి... మీరు వింటే కదా... ఇప్పుడు చూడండి, మీరు ఏ విధంగా ఏమన్నా నడుస్తుంది.. Procedure, Practice చెబితే దానికి ఇంత ఏంది? ఒక్క మాట అంటే ఇంత బాధ వుంది మీకు. ప్రొద్దున నుంచి, నెలల కొద్దీ, సంవత్సరాల కొద్దీ ఛైర్‌ని ఏవిధంగా మాట్లాడారో చూసారా మీర్లు that is not good. I am trying to tell you that when the House started in the morning - ప్రొసీజరు ఏదైతే వుండేదో, ఆ ప్రొసీజరుకు వ్యతిరేకంగా వారికి నేను పర్మిషన్ ఇచ్చాను. With the permission of the Chair వారు మాట్లాడారు. వారు రాజీనామా చేసే సమయంలో.. మీరు పార్లమెంట్‌లో అన్నారు. పార్లమెంట్‌లో రెండు, మూడు నిమిషాలు మాట్లాడారు, కానీ ఇక్కడ one hour మాట్లాడతామన్నారు, but I have permitted them one and half hour. ఎందుకంటే ఒక పార్లమెంటరీ స్పిరిట్‌తో పర్మిట్ చేసాను. అంతేగానీ.... వారు మాట్లాడారు, వారి ఆవేదన , వారి కారణాలు వారు చెప్పుకున్నారు. While speaking, if they have leveled any personal allegations, the Members are well within their right to offer explanation. మీరు వుంటే మీరు అడగండి, వారుంటే వారు అడగుతారు. Anybody who is affected by their comments will be entitled to give personal explanation. What is wrong in that?

(ప్రతిపక్ష పార్టీల గౌరవ సభ్యుల నుంచి అంతరాయం )

That is enough. Now, it is clarified.

ఉ. 11.40

MR. SPEAKER: Gafoor saheb! Now, I am setting the records straight. జరిగిన విషయాలన్నీ చెప్పాను. నేను ప్రొసీజర్, ప్రాక్టీస్ చెపితే కూడా ఇంత గొడవ చేస్తే ఎలా? ఇలా బెదిరిస్తే ఎలా? ఒక మాట అంటే మీకు ఇంత బాధ ఉంది, నెలల కొద్దీ, సంవత్సరాలకొద్దీ ఏ విధంగా మాట్లాడారో చూశారా మీరు. That is not good. ప్రొసీజర్ ఏదైతే ఉందో దానికి వ్యతిరేకంగా I have permitted them. With the permission of the chair వాళ్లు మాట్లాడారు. రాజీనామా చేసే సమయంలో పార్లమెంటులో రెండు మూడు నిముషాలు మాట్లాడారు. ఇక్కడ ఒక గంట మాట్లాడతామన్నారు I have permitted them upto one and half-hour. ఎందుకంటే పార్లమెంటరీ స్పిరిట్‌తో పర్మిట్ చేశాము. వారి ఆవేదన, కారణాలు వారు చెప్పుకున్నారు. If they have leveled any personal allegations, the members are well within their right to explain to the House. మీరు ఉంటే మీరడగండి, వారు ఉంటే వారడుగుతారు Anybody, who is affected by their comments will be entitled to give personal explanation. What is wrong in it?

(ప్రతిపక్ష సభ్యులనుండి అంతరాయం)

That is enough. Now, things are clarified.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః ఒక్క నిముషం వినండి. I am quoting from Page No.919 of Kaul and Shakdhar. "Normally, when a member makes an allegation in the House against a Minister or a member without giving advance notice thereof, provisions of the rule on the subject are invoked and the member is called to order. In many cases .."

(INTERRUPTIONS)

Let them listen.

"In many cases these allegations find a place in the proceedings and if they go unchallenged they might affect the honour and dignity of the member concerned. Therefore, where any such allegations have gone on record, the Minister or member against whom allegations have been made is allowed, if he so requests, to make a statement in the House clarifying the position either on the same day or later on and that brings the matter to an end. "

వాళ్లు క్లారిఫై చేసిన తరువాత ఆ విషయం end అవుతుంది. క్లారిఫై చేసినంతవరకు రికార్డులలో ఉంటుంది కాబట్టి ఇవి ఖచ్చితంగా చెయ్యవలసిన అవసరం ఉంది.

MR. SPEAKER: Now, the matter is clear. The member affected will be given an opportunity.

(INTERRUPTIONS)

If you are affected then you will be given an opportunity.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, ఉదయం మన మధ్య ఉన్నటువంటి 16 మంది సభ్యులు ఎందుకు రాజీనామా చెయ్యవలసివచ్చిందో వివరించారు, తమరు కూడా అంగీకరించి వారికి కొంత సమయం ఇచ్చారు. పార్లమెంటరీ డెమొక్రసీలో we are all affected people. 16 మంది శాసనసభ్యులు ~~ఈ~~ చట్ట సభ నుండి తమ పదవులను త్యాగం చేసి వెళ్లిపోయిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ from the day one తెలంగాణా ప్రజానీకాన్ని ఏ విధంగా మోసం చేస్తోందో చెప్పారు.

టి.ఆర్.ఎస్. సభ్యులు మాట్లాడేటప్పుడే గౌరవ ముఖ్యమంత్రిగారు "లేదు బాబు నేనేమీ మోసం చెయ్యలేదు'' అని చెప్పి ఉంటే మాకేమీ అభ్యంతరం ఉండేది కాదు. సభ్యులు బయటకు వెళ్లిపోయిన తరువాత మాట్లాడడమనే చెడ్డ సాంప్రదాయం మనం పెట్టవద్దు. దయచేసి స్పీకర్ సార్ తమరు ఆలోచన చెయ్యండి . Here the issue is that certain personal allegations have been made. It definitely affects the honour and dignity of the members. There are rules and provisions and we are going by that.

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారు ఒక్క నిముషం నా మాట వినండి. ఎవరైతే సభ్యులు రాజీనామా చేశారో వారికి సాధారణంగా మాట్లాడే అవకాశం ఉండదు. కానీ వాళ్లకి అవకాశం ఇవ్వడం జరిగింది. వారు అవకాశం ఉపయోగించుకొని మాట్లాడడం జరిగింది. ఇంత కన్ఫ్యూజన్ అవసరం లేదండీ. While the Member speaking on certain issue - నార్మల్‌గా కొన్ని సందర్భాలలో హౌస్‌లో వాకౌట్ చేస్తుంటారు. Then they have a right to reply. It happens. There are certain rules and provisions and we are going by it.

శ్రీ చాడ వెంకటరెడ్డి: అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇంతమంది సభ్యులు ఒకేసారి రాజీనామాలు చెయ్యడం ఇదే ప్రథమం . వారొక సంఘటనపై మనస్తాపానికి గురై రాజీనామా ఇచ్చారు. రూల్186 ప్రకారం డిస్కషన్ లేనప్పటికీ సాంప్రదాయం ప్రకారం వారికి మాట్లాడడానికి సమయం ఇచ్చారు. గంట కాదు, గంటన్నర ఇచ్చారు. వారి ఆవేదనలు, అనుభవాలు కేంద్రంలో, రాష్ట్రంలో అధినాయకులు చేసినటువంటి ఒప్పందాల గురించి చెప్పారు.ఇప్పుడు వారిక్కడ లేని సమయంలో క్లారిఫికేషన్స్ పేరుతో మళ్లీ చర్చ పెడతామంటే ఇదెక్కడి సాంప్రదాయమో నాకర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డి గారు ఒక్క నిముషం వినండి వారు రాజీనామా చేసినటువంటి సమయంలో వారికి ఇంత వివరంగా మాట్లాడే అవకాశం ఉండదు. కానీ ఇంతమంది సభ్యులు రాజీనామా చేశారు కాబట్టి మనం పర్మిట్ చేశాము. పర్మిషన్ ఇచ్చాక వారు కొన్ని పర్సనల్ అలిగేషన్స్ చేసినప్పుడు ఆ record straighten కావాలి కదా . It will only be straightened. You will also be permitted.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : సార్, మాకు జనరల్ స్పీ చ్‌లు వద్దు. ప్రొసీజర్స్ , రూల్స్ గురించి ఏవైనా కోట్ చేస్తే we are ready to listen. అంతేగానీ బుక్ పట్టుకొని జనరల్ స్పీచ్‌లు ఇస్తే we are not ready to listen. Some procedures or practices చదివి ఈ విధంగా చెయ్యాలంటే we do not mind. అలా కాక వాళ్ల చేసే అలిగేషన్స్ తోపాటు, వీళ్ల కూడా అలిగేషన్స్ చేస్తే ఎలా సార్? వాళ్ల చేసిన అలిగేషన్స్‌కు మా పార్టీ తరఫున మంత్రులు మాట్లాడిన తరువాత the subject is automatically closed. Our people are not going to make allegations. They will give personal explanation to the allegations made. వాస్తవాలు చెప్పే హక్కు మాకుంది సార్. I request you to please permit us to give explanation.

(తెలుగుదేశం సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

MR.SPEAKER : You cannot dictate terms like this. If there is anything to clarify, you will be given opportunity.

DR. N. JANARDHAN REDDY: It is unethical, sir.

MR. SPEAKER: Now, I am making it very clear. You have to understand. ఎవరికనుకూలంగా వారు చెబితే సరిపోదు. I have allowed the members వాళ్లు మాట్లాడారు. వాళ్లు ఎలిగేషన్స్ చేశారు. వీరు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తున్నారు. There is nothing wrong in it. Please sit down.

(శ్రీ జి. కిషన్ రెడ్డి గారు మైక్ ఇవ్వమని గౌరవ స్పీకరుగారిని కోరారు.)

You see, either you quote a rule or a precedent. ప్రొసీజర్ లేకుండా మైక్ ఇవ్వమంటే ఎలా? That is not the procedure. I have allowed them to give personal explanation. They want to set the records straight.

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO T.D.P.)

I have not sent anybody out.

(INTERRUPTIONS)

They want to give personal explanation.

ఉ.11.50

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, ఇవాళ ఎవరికి ఏమి ఆనందమైన రోజు కాదు. ఎవరు ఏమి ఆనందించడం లేదు. ఇస్యూలోమాకు సంబంధించి, మా పార్టీకి సంబంధించి, నాయకులకు సంబంధించిన అంశాలపైన అంతే తప్పా, మీరు ఎందుకు ఉలికి పడుతున్నారు, వాళ్లకి ఏమి సంబంధం అనేది నాకు అర్థం కావడం లేదు. Even we would like to make the records straight. వారికి ఎందుకు అర్థం కావడంలేదు? మేము ఏమి మాట్లాడుతామో వినే ఓపిక ఉండాలి కదా? మేము ఏమి చెబుతున్నామో వినే ఓపిక ఉండాలి కదా. Once the Hon'ble Speaker has given a ruling, this sort of behaviour is unfortunate. ఈ రకంగా బిహేవ్ చేయడం అనేది అన్‌ఫార్చ్యునేట్ .

( ఇది గాంధీభవన్‌కాదు, అసెంబ్లీ అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)
ఇది అసెంబ్లీ అని మాకు బాగా తెలుసు. అసెంబ్లీ సాంప్రదాయల మేరకే, మీ ఆదేశాలు మేరకే మాకు మైక్ వచ్చింది మాట్లాడుతున్నాను. మరి వారి సాంప్రదాయలు తెలిసి వుంటే ఆ రకంగా చేయవలసింది కాదు. Once you have given a direction, we are entitled to speak.

(అంతరాయం)

MR.SPEAKER: After the Minister speaks మీరు ఏదన్నా కావాలంటే, you will be given an opportunity. వారి పర్శనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వనీయండి. If there is anything you want to seek, మీకు అవకాశం ఇస్తాను, మీరు కూర్చోండి. Let the Minister give his personal explanation. వారిపై చెప్పారు కాబట్టి, he is setting the records straight.

శ్రీ డి.శ్రీనివాస్:అధ్యక్షా, ఈ రోజు వాస్తవంగా కూడా ఏమి మాట్లాడతామో వినకముందే, గాంధీభవన్ కాదు ఏందయ్యా? మాకు, వారికి సంబంధించిన అంశం . వారు మా గురించి మాట్లాడారు. దానికి వాస్తవమైన పరిస్థితులను సభ దృష్టికి, ప్రజల దృష్టికి తెస్తావుంటే, మీరు ఎందుకు ఉలిక్కి పడుతున్నారో అర్ధం కావడంలేదు.

మిష్టర్ స్పీకర్: నేను చెబుతున్నాను ఒకటి మీకు, one minute. My appeal is వారి పేరు తీసుకున్నారు స్పెసిఫిక్‌గా వారిపై చెప్పారు. కాబట్టి it is only a personal explanation. He is entitled because allegations have been levelled against him. వారి మాట్లాడిన దాంట్లో మళ్లీ మీకు అభ్యంతరం వుంటే మీరు మాట్లాడండి. You will be given an opportunity. ఈ విధంగా అయితే రేపటి నుంచి సభ ఎలా జరుగుతుంది చెప్పండి మీరు. మేము మాట్లాడుతాము, మా తరువాత ఇంకా ఎవరు మాట్లాడ కూడదు అంటే, this is not good. అందుకే వారికి అవకాశం ఇచ్చాను. లేకుంటే రూల్సులో పర్మిజబుల్ కాదు. మాట్లాడడానికి స్కోపు లేదు. అయినా వారికి అవకాశం ఇచ్చాను మాట్లాడపించాను, మాట్లాడుతూ వారి అభిప్రాయలు చెప్పారు, ఎలిగేషన్సు కొన్ని చేశారు. మినిష్టర్‌గారిపైన మిగతా వారిపైన పర్శనల్ ఎలిగేషన్ చేశారు. You are all well versed with Parliament rules. He is only trying to give personal explanation. అది కూడా మాట్లాడవద్దు అని మీరు చైర్‌ని డిక్టేట్ చేస్తే ఎట్లా? We are only trying to raise the level of the House. అల్టిమేట్‌గా మేము వినము మేము బయటకు పోతాము అంటే , how can you dominate the Chair? పర్శనల్‌గా వారిపైన ఎలిగేషన్ వచ్చినప్పుడు వారికి పూర్తి అవకాశం ఇవ్వాలి అది రూల్సులో ఉన్నాయి. He is only availing the opportunity. ఆ రూల్ ఇంప్లిమెంటు చేసే బాధ్యత నా పైన వుంటుంది. All the parties will be given chance. Do not worry.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, దయచేసి మీరు ఏకకాలంలో ఇంతమంది మాట్లాడుతూవుంటే ఎదటి వాళ్లకి వినపడటం కాని మీలో ఉన్నటువంటి వాళ్లకి వినపడదు. కొంచెము మీరు ఒపిక పట్టండి. సమస్య ఏమంటే టిఆర్ఎస్‌కు సంబంధించిన వాళ్లు ఎడ్జర్నమెంటు మోషన్ ఇచ్చి దాని మీద మాట్లాడుతూ కొన్ని ఆరోపణలు, కొన్ని నిందలు కొన్ని అసంగతిమైన విషయాలు మాట్లాడడం జరిగింది. దానికి జవాబు చెప్పే ప్రయత్నం చేస్తావుంటే మధ్య వాళ్లకి ఏమిటి ఇబ్బంది నాకు అర్ధం కావడం లేదు. తెలుగుదేశం పార్టీకి

సంబంధించినంతవరకు ఇప్పటికి ప్రత్యేక తెలంగాణా వాదనపై నోరు విప్పలా, సిపిఐ కొంత అనుకూలంగా మాట్లాడింది వాళ్లకి వివాదం వుంది. బిజెపి ఒకప్పుడు ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్నా ఈ మధ్య లేకపోయిన ఇప్పుడు ప్రత్యేక తెలంగాణా అంటున్నారు. నేను ప్రధానమైన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీని ఒకటి అడుగుతున్నాను. ఆరోపణలు చేసిన వారు, సమాధానం చెప్పే దానికి ప్రయత్నం చేస్తున్నారు. మధ్యలో మీకు ఏమిటి ఇబ్బంది? మీకు ఏమైనా సర్టిఫికెటు ఇచ్చారా? చంద్రబాబునాయుడుగారి పేరు చెప్పి, సభలో లేరు, ఎక్కడ ఉన్నారో, మీకు అది సంతోషకరంగా వుందా? కనుక సమయానుకూలంగా ఇలా వ్యవహరించి సభా కార్యక్రమాలను నిబంధనలు పూర్తిగా నడ్చుకొనే దానికి ఆస్కారం కల్పించకుంటే , తమరు అనుమతి ఇస్తే సభా కార్యక్రమాన్ని సవ్యంగా నడుపుకోడానికి దోహదపడే రీతిలో తాను సభలో వుండి కార్యక్రమంలో దోహదపడేవాళ్లు వుంటారు లేకపోతే బయకు వెళతారు.

MR.SPEAKER: My last appeal, the Minister is on the personal explanation. వారికి ఆరైట్ వుంది and I have allowed him. You should not come in the way. మీరు మధ్యలో మినిష్టర్‌గారిని మాట్లాడనీయకుండా అభ్యంతరం తెలిపితే, then you will be only bringing pandemonium in the House. నేను ఏమి చెప్పాను ఇప్పటికే మీకు, వారు మాట్లాడుతారు, మీకు ఏదన్నా ప్రర్శనల్ ఎక్స్‌ప్లనేషన్ కావాలంటే మీకు కూడా అవకాశం ఇస్తానని చెప్పాను. Now please sit down.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

ఇప్పుడు సీరియస్‌గా నేను చెప్పేది ఏమంటే నేను ఏమైనా మార్గం చూపించవచ్చు, నేను చెప్పేది చెబుతాను, మీరు చేసేది చేస్తాను అంటే రామకృష్ణుడుగారు, I have made the entire position clear. ఇది స్పష్టంగా మీ ముందు ఉంచాను. He has quoted Rule 284 under which he says, నాపైన ఆరోపణలు వచ్చాయి. I need to set the records straight. So, he has sought time and I agreed to that. What is your objection to that? మీ తరుపున కూడా మీ పార్టీ కాని మిగతా వారు కాని అవకాశం కావాలంటే I said I will allow all of you. But the record has to be set straight అనేది హౌస్‌లో ఉన్న మూడ్ and I am going by that.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధక్షా, మిమ్ములను ఒప్పించాలని, నొప్పించాలని మా ప్రయత్నం కాదు .I want to bring it to the notice of the House. ఎందుచేత అంటే ఇంతకుముందు కూడా చెప్పాను 284 రూల్ అప్లయి కాదు అనేటటువంటి మాట. అందుచేత పర్శనల్ ఎక్స్‌ప్లేషన్‌కు తావు లేదు. నేను ఇప్పుడు ఎందుకు లేచాను అంటే రోశయ్యగారు లేచి వాయిదా తీర్మానం మీద మీరు పర్మిట్ చేశారు. అందుచేత చెప్పడానికి అవకాశం వుంది. I want to set the records straight. మీరు చెప్పింది మీరు చెప్పారు. వాళ్లే రాజినామా ఎందుకు చేస్తున్నారు? వాళ్లకి పర్మిషన్ ఇచ్చానని మీరు చెప్పారు. ఇప్పుడు రోశయ్యగారు లేచి వాయిదా తీర్మానంపైన పర్మిషన్ ఇచ్చారు. కాబట్టి వాళ్లు తీర్మానం మీద మాట్లాడుతూ ఎలిగేషన్సు పెట్టారు అనేటటువంటిది అన్నారు. వాయిదా తీర్మానాలు రిజక్టు చేశారు. చేసిన తరువాత దాని మీద మాట్లాడే అవకాశం ఇవ్వరు, ఇచ్చి ఉండరు కూడా. దానిని వక్రీకరించి మాట్లాడుతున్నారు. దానిని చెప్పడానికి నేను లేవడం జరిగింది. రూలు 284 మాత్రం ఇక్కడ అప్లయి కాదు. వాళ్లు ఎలిగేషన్సు పెట్టలేదు. వాళ్లు ఫ్యాక్ట్సు అన్ని కూడా హౌస్ ముందు పెట్టారు. ఫ్యాక్ట్సు పెట్టినప్పుడు ఎలిగేషన్సు ఎట్లా అవుతాయి? వాళ్లు ఫ్యాక్ట్సు చెప్పుకొని వెళ్లిపోయారు. ఇన్సిడెంటు చెప్పుకొని వెళ్లి పోయారు. ఇద్దరు కలసి పోటి చేశామని చెప్పారు. ఇద్దరు కలసి సంతకాలు పెట్టామని చెప్పారు.Is it not a fact?

మ.12.00

రెండవది అధ్యక్షా, మా స్టాండ్ ఏదైతే వుందో, ప్రణబ్ ముఖర్జీ కమిటీ ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు లెటరు ఇవ్వలేదండీ? మేము కూడా అడగడానికి వున్నాయి. My request to the Hon'ble Speaker is that let us not open pandora's box. The issue is closed. ఇక్కడ ఇస్యూ క్లోజ్ అయింది. అందుచేత నెక్స్ట్ ఎజండాకు పొమ్మని మేము అంత కూడా participate చేస్తామని చెప్పుతున్నాము. తీర్మానం చేస్తే ఏదో భయపడే ప్రసక్తే లేదు. We too want to set the records right. That is why we are requesting the Hon'ble Speaker to run the House and take up the agenda first.

శ్రీ జి.కిషన్ రెడ్డి(ముషీరాబాద్): అధ్యక్షా, ఈ రోజు వాయిదా తీర్మానాలను అంగీకరించడం లేదని చెప్పిన తర్వాత మీరు రాజీనామా చేయడానికి సమయం ఇచ్చారు. 16 మంది రాజీనామా చేస్తే, 4 మందికి మాత్రమే మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. న్యాయంగా ఈ సభలో అందరూ కలిసి రాజీనామా చేస్తున్నారు. ఎందుకు రాజీనామా చేస్తున్నారు? ఒక పార్టీ తరుపున కాదు. వ్యక్తిగతంగా ఒక సభ్యుడు ఇచ్చాడు. అందరూ కలిసి ఇవ్వలేదు. వ్యక్తిగతంగా ఇచ్చినప్పుడు అందరికీ 16 మందికి అవకాశం ఇవ్వాలి. అందులో 12 మంది మాట్లాడకుండా వెళ్లిపోయారు. మీరు సమయం ఇవ్వలేదని.

మిస్టర్ స్పీకర్: నలుగురికి అని వాళ్లు ముందు అడిగారు. వాళ్ల అడిగారు నలుగురికి మాట్లాడానికి అవకాశం ఇచ్చాము. వాళ్ల గంటసేపు మాట్లాడుతామని అడిగారు. గంటన్నర సేపు వారికి అవకాశం ఇచ్చాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: కాబట్టి, వాళ్లు వెళ్లిపోయారు సార్. వాళ్లు రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఆ రాజీనామా లెటర్స్ మీ దగ్గర వున్నాయి. వాళ్లు వెళ్లిపోయిన తర్వాత ఇప్పుడు మాట్లాడడం అనేది న్యాయబద్ధం కాదు. దయచేసి మీరు ఎజెండా తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: నేను తమరికి రామకృష్ణుడు గారికి గాని, కిషన్ రెడ్డి గారికి గాని, అందరికీ కూడా మనవి చేస్తున్నది, ఒకటే రికార్డులో అన్ని కూడా వారు మాట్లాడినా, వీరు మాట్లాడినా ప్రతి మాట రికార్డు అయింది. రికార్డును straighten చేయటం కోసమే మా ప్రయత్నం తప్ప మరొకటి కాదు. రామకృష్ణుడు గారు ఒక మాట అన్నారు. వారు మీరు కలిసి పోటీ చేసిన మాట యదార్థమే కదా మీరు అంగీకరించిన మాట యదార్థమే కదా? అసలు వివాధమే అక్కడ వస్తే, మీరు ఒక సర్టిఫికేటు ఇచ్చి మీరు మధ్యవర్తి కాదు. సాక్షి కాదు ఆ రోజు. మీకు ఏమి సంబంధము లేకుండానే, అది సర్టిఫై చేసి అది వాస్తవమని ముద్ర వేస్తే, ఆ పని మేము చెవిలో పువ్వు పెట్టుకొని వినడానికా మేము ఇక్కడ వుంది? నీవు ఎవరివి ఇక్కడ ముద్ర వేయడానికి అధ్యక్షా, నేను ఇస్యూలోకి వెళ్లకుండానే నేను మనవి చేస్తున్నది ఒకటే, ఇప్పుడు ఒక మాటకు ఒక మాట అంటే రామకృష్ణుడు గారికి చాలా కష్టం వేస్తుంది. మీరు ఇది వరలో యన్.టి రామా రావు గారు ఒక మాట మాట్లాడుతానంటే మీరు ఆ చైర్‌లో కూర్చొని అవకాశం ఇచ్చారా? ఎందుకని ఇవ్వలేదు? నేను మనవి చేస్తున్నది ఒకటే, సభ నడవాలి, రికార్డులో శ్రీనివాస్ గురించి గాని, ప్రభుత్వం గురించి కానివ్వండి వారికి కొన్ని మాటలు యదార్థమని అనిపించవచ్చు. మేము ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. లేకపోతే రికార్డులో అట్లా వుండడం మంచిది కాదనే భావనలో వున్న వారము వున్నాము. కనుక రికార్డును straighten చేయటం కోసం తమరు అవకాశం ఇవ్వాలి. పాత సాంప్రదాయం ప్రకారమే సభను ఒక సభ్యుడు ఒకసారి కాదు. అనేక సందర్భాలలో కొన్ని మాటలు మాట్లాడం

జరిగింది. వాటికి వివరణ ఇచ్చే అవకాశం ప్రభుత్వానికి వుండాలి. అందుకనే అడుగుతున్నాము. దయచేసి వాళ్లు కూడా సహకరించాలి. మీరు చాలా ఉదారంగా చెప్పారు, మీకు కూడా మాట్లాడానికి సమయం ఇస్తామని అన్నారు. వారి ప్రస్తావన లేకపోయిన కూడా సార్, వాళ్లు ఎక్స్‌ప్లెనేషన్ చేయవలసి వస్తే, మేము మాట్లాడడం కాదు. ఇంతకు ముందు మాట్లాడిన దానికి గాను, వారు కూడా ఏమైన మాట్లాడాలనుకుంటే తమ అనుమతి కోరుకొని తాము అనుమతి ఇస్తామంటే మాకు ఏమి అభ్యంతరం లేదు. అంతేగాని సభ కార్యక్రమాలను సజావుగా నడుపుకుందాము. వారు బయటకు వెళ్లారంటే అధ్యక్షా, కాంగ్రెసు పార్టీ ప్రతి పక్షంలో వున్నప్పుడు మమ్మలను బయటికి పంపించిన తర్వాత మీరు ఆనాడు ఎన్ని ఉపన్యాసాలు చేశారు? ఉపన్యాసాలు గంట సేపు, గంటన్నర సేపు, రెండు గంటల సేపు చేసిన సందర్భాలు వున్నాయి. మీరు ఈ రోజు వేదాంతాలు వల్లించవలసిన అవసరం లేదు. మీరు కూడా పంపించారు. మేము కూడా పంపించిన తర్వాత, ఎందుకు పంపవలసి వచ్చిందో, కారణాలు వివరించాము. కనుకనే వారు బయటకు వెళ్లిన తర్వాత కూడా మాట్లాడే అవకాశం సంపూర్ణమైన స్వేచ్ఛ వుంది. తమ అనుమతితో మాట్లాడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Now, whatever is the decision of the Chair, it cannot be questioned. Whoever sits in the Chair, and whatever decision the Chair takes, it cannot be questioned.

(INTERRUPTIONS FROM SRI Y.RAMAKRISHNUDU,MEMBER, TDP)

Let him give personal explanation. It will be over now.You have also made it clear Ramakrishnudu Garu. Yes, this is the last time I am allowing you. After this, the Minister will give personal explanation.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, ఇప్పుడు మేము టెక్నికల్ పాయింట్ రైజ్ చేశాము. తర్వాత జరుగుతున్న దానిపై రైజ్ చేశాము. రోశయ్య గారు రెండు విషయాల పైన మాట్లాడారు. ఒకటి మాట్లాడారు. వాకౌట్ అయిన తర్వాత మరల చెప్పుకునే అవకాశం వుందని ఆ యొక్క రూలింగ్ నేనే ఇచ్చాను. మీరు, మేము అందరు మాట్లాడుతున్నారు. రూలింగ్ కూడా నేను చైర్‌లో వున్నప్పుడు ఇచ్చాను. దానిలో మాకు ఏమి అభ్యంతరం లేదు. వాకౌట్ వేరు. ఇక్కడ రాజీనామా వేరు. ఈ రెండు కూడా అర్థం చేసుకోకుండా మాట్లాడితే, నేను ఏమి చెప్పలేను. రెండవది ఒక వేళ మీకు రూల్స్ పర్మిట్ చేస్తే, ఆ రోజు నేను స్పీకర్‌గా వున్నప్పుడు యన్‌టిఆర్ గారి ఇష్యూ రైజ్ చేశారు. మీరు రూల్స్ పర్మిట్ చేస్తే, మీరు ఆ రికార్డులు అన్ని కూడా తెప్పించండి. రోశయ్య గారికి నాకు డిబేట్ పెట్టండి. ఎవరూ తప్పో ప్రజలు తేల్చుతారు.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, వాస్తవాలు చెప్పడానికి భయం లేదు. సిగ్గు పడవలసిన అవసరం లేదు. వాస్తవమైన ఒక విషయం చెప్పాలనే భావనతోనే లేవడం జరిగింది. ఈ రోజు మేము ఆనందపడే రోజు కాదు. 16 మంది గౌరవ సభ్యులు అందులో మా వెంట కలిసి పోటీ చేసిన వారు రాజీనామా చేసి పోతే మేము ఏమి ఆనందించడం లేదు. మాకు బాధాకరంగానే వుంది. ఇటువంటి పరిస్థితి రావలసింది కాదనే, మేము కోరుకుంటున్నాము. కాని, వారికి వున్న ఒత్తిడుల వలన, వారికి వున్న ఎజెండా వలన వారి నిర్ణయం వారు తీసుకున్నారు. ఈ రోజు నలుగురు మాట్లాడినారు. మాట్లాడిన వారందరూ నా పేరు తీశారు. Alliance చేసినప్పుడు నేను అప్పుడు పిసిసి అధ్యకునిగా వున్న మాట వాస్తవం అన్న సంగతి అందరికీ తెలుసు. ఏ రకంగా అలీయెన్స్ చేశామనే దాంట్లో నా గురించి మాట్లాడినారు. నేను వారిని వ్యక్తిగతంగా, పర్సనల్‌గా చేతులు జోడించి రెక్వెస్టు చేశాను. మీరు ఎందుకు ఈ రకంగా సస్పెండ్ అవుతూ పోతున్నారని నేను అడిగాను. మీరు

దయచేసి ప్రతిసారి తప్పు చేస్తున్నారు. మీరు గవర్నర్ గారి ప్రసంగాన్ని ఉపయోగించుకొని, మమ్మును ఏమి అనదలుచుకుంటే అనండి. మా ప్రభుత్వాన్ని ఏమి అనదలుచుకుంటే అనండి. కాని, మీరు ఈ రకంగా వ్యవహారం చేయడం కరెక్టు కాదు. అలాగే, బడ్జెటులో కూడా పార్టీసిపేషన్ చేయండి. మీరు తెలంగాణ అంశం కావ్వండి. ఇంకా ఏమైనా మాట్లాడండి అని పదే పదే మనవి చేశాను. వారేమంటే వారు వారి నాయకుల ఆదేశాల మేరకు వారు ప్రవర్తించారు. నాకు ఏమి అభ్యంతరం లేదు. ఒక స్నేహితుడిగా, కలిసి పోటీ చేసిన పార్టీగా మేము సలహాలు చెప్పుతాము. అంతే తప్ప, అంతకు మించి లేదనే మాట మనవి చేస్తున్నాను. అదే రకంగా వాళ్లు ఈ రోజు రాజీనామా చేశారు. చాలా బాధకరమైన విషయం. అయితే వారు మాట్లాడే సందర్భంలో కొన్ని ఇష్యూలను ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. కొన్ని ఇష్యూలను ప్రస్తావించినప్పుడు అలీయెన్స్ ఏ విధంగా జరిగింది. ఎట్లా జరిగిందనేది ఆనాడు ఎవరో కాదు. నేను కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగా వున్నాను. రాష్ట్ర కమిటీకి ఏ మాత్రం సంబంధం లేదనే మాట నేను ఘంటాపథంగా చెప్పుతున్నాను. అలీయెన్స్ అనేది చేసింది మొత్తం మా కేంద్ర పార్టీ, ఏఐసిసి లెవల్లో అలీయెన్స్ జరిగింది. అలీయెన్స్ జరిగిన తర్వాత వారు accept అయిన తర్వాత రాజ శేఖర్ రెడ్డి గారు కూడా వున్నారు. మేము అంత గాంధీ భవన్లో వున్నాము. గులాం నబీ ఆజాద్ గారు కూడా వున్నారు. సీనియర్ నాయకులు సుమారు 10 మంది వున్నారు. మాజీ చీఫ్ మినిష్టర్స్ కూడా వున్నారు. చంద్ర శేఖర్ గారు ఫోన్ చేసి అలీయెన్స్కు మేము ఒప్పుకున్నాము. గులాం నబి ఆజాద్ గారు కూడా ఇక్కడ వున్నారు. గనుక మరి మేము ఖచ్చితంగా announce చేద్దాం. ప్రెస్ కాన్ఫరెన్స్ కూడా పెట్టుదాము. ప్రెస్ కాన్ఫరెన్స్ ఎక్కడికి అంటే అక్కడికి పిలుద్దాం అంటే గౌరవ పూర్వకంగా వారు ముందుకు వచ్చిన దృష్ట్యా ఏమి మాట్లాడుకున్నారు. ఏ రకంగా జరిగింది. ఎట్లా ఏమి జరిగిందనే దాంట్లో ఏ మాత్రం రాష్ట్ర పార్టీకి పెద్ద పాత్ర ఏమి లేదు. అధ్యక్షా, వారు చేసిన తర్వాత మేము అందరము సంప్రదించుకొని వారు voluntaryగా ముందుకు వచ్చినప్పుడు మనం వారి ఇంటికి వెళ్లడం మర్యాద అనే భావనతోని Alliance సంబంధాలు పెట్టుకున్నప్పుడు ఒక పద్ధతి ప్రకారం నేను, గులాం నబి ఆజాద్ గారు చంద్రశేఖర్ గారి ఇంటికి వెళ్లడం అక్కడ వారు ప్రెస్ కాన్ఫరెన్స్లో అనౌన్స్ చేయడం మేము కలిసి పోటీ చేస్తాము.

మ.12.10

మాకాంగ్రెస్ పార్టీ నాయకులందరం కలసి మాట్లాడుకొని, నేనూ, అజాద్ గారు కలసి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారింటికి వెళ్లినప్పుడు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్లో మేము కాంగ్రెస్ పార్టీతో కలసి పోటీచేస్తామని వారు అనౌన్స్ చేయడం జరిగింది. ఇది పత్రికలలో రావటం వాస్తవం కాదా అని నేను ప్రశ్నిస్తున్నాను. రెండు రోజుల తరువాత మా ఇంటి దగ్గర జరిగిన వర్కింగ్ కమిటీ తీర్మానంలో చాలా స్పష్టంగా ఉంది. "While respecting the report of the 1st State Re-organization Commission, the Congress Party notes that there are many valid reasons for the formation of separate State in Vidarba and Telangana. However, the re-organization of existing States raise large number of issues. The Congress party feels that the whole matter could be best addressed to another State re-organization Commission to look into these issues involved." This is the Resolution which they have accepted. ఆ రోజు కె.చంద్రశేఖర్ రావు గారు లేరు కానీ నేను, నరేంద్ర గారు, మా వర్కింగ్ కమిటీ సభ్యులు ఉన్నారు. అప్పుడు వారు చంద్రశేఖర్ గారితో ఫోన్లో మాట్లాడి we accept the contents అని సంతకం చేశారు. While respecting and while noting that there are many valid reasons in the demand of the formation of Vidarba and Telangana అంటూనే దాని పరిష్కారం కోసం, వాళ్లు సజెస్ట్ చేసిన another State Re-organization Commission ద్వారా ఎన్నికలు నిర్వహించడం జరిగింది.

ఎన్నికలలో ప్రజల మన్నన వల్ల పెద్ద మెజారిటీతో గెలిచాము. ఢిల్లీలో యూపీఏలో వారు భాగస్వాములయ్యారు. వారు కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతలు స్వీకరించారు. సోనియాగాంధీ గారికి అత్యంత నమ్మకస్తుడనే భావన కూడా ప్రజలలో వచ్చేట్లుగా చంద్రశేఖర్‌రావు గారు ప్రవర్తించారు. అందుకు మా పార్టీ నాయకులందరమూ హర్షించాము. ఆనాడు మీరు కేంద్రప్రభుత్వములో ఉన్నప్పుడు ఎస్సార్సీని వేయించుకునేందుకు ఎందుకు ప్రయత్నం చేయలేదు? సబ్ కమిటీలో బిల్లును ప్రవేశపెట్టడం, వారి ప్రోత్సాహం వల్ల మాత్రమే జరిగింది అనే మాట వాస్తవం. మీరు కేంద్రపభుత్వంలో యూపీఏలో భాగస్వాములుగా ఉండి, మీరు వత్తిడి చేసి సెకండ్ ఎస్సార్సీ ద్వారా తొందరగా రిపోర్టు వచ్చే విధంగా లేక సియంపి కమిటీ ద్వారా తెలంగాణా రాబట్టుకోవడానికి ప్రయత్నం చేసి ఉంటే బాగుండేది. కానీ పార్లమెంటుకు రాజీనామా చేసి, మంత్రి పదవులకు రాజీనామా చేయడం వల్ల మీరు ఏమి సాధిస్తారు? ఇంకొక విషయాన్ని కూడా నేను ప్రజలకు చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

ప్రత్యేక తెలంగాణా అనే అంశం ఈరోజుది కాదు. ఆ అంశం టీఆర్ఎస్ వాళ్ల సొంత విషయం కాదు. ప్రత్యేక తెలంగాణా అంశం తెలంగాణా ప్రాంత ప్రజలకు సంబందించిన అంశం . దానిపై కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ గారికి, ఆనాటి హోమ్ మినిష్టర్ అద్వానీ గారికి, ఆనాటి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకూ కూడా నివేదికలు ఇవ్వడం జరిగింది. ప్రత్యేక తెలంగాణా విషయమై వివిధ రాజకీయ పార్టీల ప్రతిపాదనలు కూడా కోరటం జరిగింది. కానీ రాష్ట్ర అవతరణ, రాష్ట్ర విభజన అనే అంశాలు అంత సులువు కాదు. కేంద్రప్రభుత్వంలో యూపీఏ గవర్నమెంటు 16 పార్టీలతో ఒక కూటమిగా ఉంది. దురదృష్టవశాత్తు వారందరినీ ప్రత్యేక తెలంగాణాపై వారి వారి అభిప్రాయాలను అడిగినందుకు ఆ అంశం జాప్యానికి గురయ్యింది. పత్యేక తెలంగాణాకై కేంద్రప్రభుత్వంపై వత్తిడి చేయవలసిన అవసరం ఉంది. అది చేయకుండా ఈరోజు వారు రాజీనామా చేశారు. రాజీనామా చేయడం తప్పు అనటం లేదు. కానీ సోనియాగాంధీ గారు వారిని మోసం చేశారని, ఆమె దిష్టిబొమ్మను కాలపెట్టడం, ఆమె శవయాత్ర చేయడం లాంటి చర్యలను ఎవరు సహిస్తారు? సోనియాగాంధీ గారు ఒక్కరే తనకై తాను నిర్ణయం తీసుకుంటారా? ప్రజాస్వామ్య దేశంలో ఒక్కరే నిర్ణయాలు తీసుకోవటం సాధ్యమో, కాదో ఈ సభలోని సభ్యులందరికీ తెలుసు. సోనియాగాంధీ గారి గురించి సభ్యులు వాడిన భాష భావ్యమా? వారు లేకుండా ఉంటే మా ప్రభుత్వం వచ్చేది కాదు అన్నారు.

గత ఎన్నికలలో ఒక్క టీఆర్ఎస్ తోనే గాక ఉభయ కమ్యూనిష్టులతో కూడా మేము పొత్తు పెట్టుకున్నాము. అందరం కలిసి పోటీ చేశాము. 42 సీట్లు ఇచ్చేవరకు ఒదిలిపెట్టలేదు. కమ్యూనిష్టులు ఉన్న చోట మీరు పోటీ చేయకండి అని వారిని నేను బ్రతిమలాడాను. కానీ వారు పోటీ చేశారు. 56 సీట్లు కంటెస్ట్ చేస్తే 26 సీట్లు మాత్రమే గెలిచారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో పెద్ద మెజారిటీతో గెలిచింది. మా వల్ల మీకూ, మీ వల్ల మాకూ సహాయం జరిగింది. ప్రత్యేక తెలంగాణా అంశంపై అధ్యయనం జరుగుతోంది. కేంద్రప్రభుత్వంలోని యూపీఏ కమిటీ దృష్టిలో కూడా ఈ అంశం ఉంది. ఏ రోజూ కుడా సోనియాగాంధీ గారు, ప్రధానమంత్రిగారు కానీ తెలంగాణా ఇచ్చే ప్రసక్తేలేదని చెప్పారా? నాకు తెలిసినంత వరకు వారు ఏనాడు ప్రత్యేక తెలంగాణా ఖచ్చితంగా ఇస్తామని కానీ, ఇవ్వమని కానీ చెప్పలేదు. ఇది ఖచ్చితంగా వారి పరిశీలనలో ఉంది. మాకు ప్రత్యేక తెలంగాణాపై సానుభూతి ఉంది.

ప్రస్తుతం బీజేపీ పార్టీ వారు ప్రత్యేక తెలంగాణాకు సపోర్టు చేస్తున్నారు కానీ, ప్రణబ్ ముఖర్జీ గారికి మాత్రం లేఖను పంపలేదు. 1972లో 16 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు యునానిమస్‌గా ఈ సభకు

వచ్చారు. ఈ రోజు వారందరూ రాజీనామా చేసి వెళ్లిపోయారు. అది చాలా బాధాకరమైన విషయం . ప్రధానమంత్రిగారు, సోనియాగాంధీగారు న్యూక్లియర్ డీల్ కొరకు పూర్తిగా అనుకూలంగా ఉన్నారు. పార్లమెంటులో బిల్లును ఎందుకు పాస్ చేయడం లేదు? There are so many problems. మహిళా బిల్లును సోనియాగాంధీ గారు అంగీకరించారు. దానికి చాలా అడ్డంకులు ఉన్నాయి. ప్రత్యేక తెలంగాణా అంశాన్ని నీరుకార్చాలన్న ఉద్దేశ్యం కూడా సభలో ఎవరికీ లేదనే విషయాన్ని కూడా నేను స్పష్టంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, టీఆర్ఎస్ సభ్యులు మాట్లాడుతూ 610 జీవో ఎక్కడ అమలు జరుగుతోందని అడిగారు. 610 జీవోని పాస్ చేసింది ఒక ప్రభుత్వం. దానిని అమలు పరచవలసిన బాధ్యత మాత్రం మా ప్రభుత్వానికి వచ్చింది. 1975 నుండి 2007 వరకు అంటే 32 సంవత్సరాల రికార్డులన్నింటినీ పరిశీలించడం జరుగుతున్నది. వాస్తవంగా మా ప్రభుత్వంలోని యంత్రాంగంలో ఉన్న చిత్తశుద్ధి వలన ప్రగతి కనిపిస్తున్నది. జీవో ప్రకారం వ్యక్తులను గుర్తించడమనేది మామూలు విషయం కాదు. ఏ ప్రాంత వాసులకైనా అన్యాయం జరగకూడదనే చిత్తశుద్ధితోనే 18,000 మందిని గుర్తించి సుమారు 16,000 మందికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు కూడా మా ప్రభుత్వ హయాంలోనే ఇవ్వడం జరిగింది. మిగతా 2,000 మందికి కూడా స్కూల్ ఎడ్యుకేషన్‌లో పరీక్షలు జరిగిన అనంతరం ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు ఇవ్వడం జరుగుతుంది. హోమ్ డిపార్ట్‌మెంట్‌లో లా అండ్ ఆర్డర్ క్రమం తప్పుతుంది కనుక ట్రాన్స్‌ఫర్స్ చేయలేదు. ఈ వివరాలన్నీ వెబ్‌సైట్‌లో పెట్టాము. ఇదేమీ ఆషామాషీగా చెప్పే వ్యవహారం కాదు.
మ.12.20

ఈ రకంగా అధ్యక్షా, ఇవన్నీ జరుగుతున్నప్పుడు, ఈ రోజు ఈ రకంగా వార్నింగులు ఇవ్వడం కాని , సోనియా గాంధీగారి గురించి ఈ రకంగా మాట్లాడటం కాని, ఏదో జరిగిపోతున్నది, ఎవరో ఆపుతున్నారు అని భావించడం సరైంది కాదు. అయ్యా, మిమ్మల్ని ప్రజలు ఎన్నుకున్నారు. చంద్రశేఖర్‌గారిని అయితే ప్రజలు రెండోసారి ఎన్నుకున్నారు. మొదటిసారి లక్షా ఇరవై వేల ఓట్లు వస్తే, రెండోసారి రెండు లక్షల పై చిలుకు ఓట్లతో గెలిపించారు మీరు తెలంగాణను తీసుకుని రండని ఆయన్ని ఎన్నుకున్నారు. మీరు తీసుకుని రావలసి ఉండే. ఈ రకంగా మధ్యలో వదిలేస్తే ప్రజలు మన్నించరు. మా బాధ్యత ప్రకారం మేము మిమ్మల్ని ఎన్నుకున్నప్పుడు, అయిదు సంవత్సరాల పాటు మీరు కూడా పాజిటివ్ రోల్ ప్లే చేయవలసిన అవసరం ఉంది. త్యాగం ఏముంది అధ్యక్షా? నేను బాధతో చెపుతున్నాను వాస్తవానికి వారి రాజీనామాలు నాకేమాత్రం సంతోషంగా లేదు. నేను ఇప్పటికీ అప్పీల్ చేస్తున్నాను, if you are really committed to the cause of Telangana, please withdraw your resignations and come back to the House. మీరు కేంద్ర ప్రభుత్వంతో, మాతో పోరాడండి. ఏమి చేస్తారో చేయండి. కాని ఈ విధంగా చేయడం సరైంది కాదు. ఇది సరైన విధానం కాదు. దీని వల్ల ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు మీకు ఏ అస్త్రం అయితే ఇచ్చారో దానిని మీరు పోగొట్టుకుంటున్నారని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అదే రకంగా వారిది సింగిల్ పాయింట్ పార్టీ. వారి అజెండా, వారి మ్యానిఫెస్టో, వారి హై కమాండ్, వారి లో కమాండ్ అంతా ఇక్కడే. కాని కాంగ్రెస్ పార్టీ అలా కాదు. 120 సంవత్సరాల పైబడిన చరిత్ర గల పార్టీ. దీనికొక హై కమాండ్ ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఉన్న సమస్యల్ని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవలసి ఉంటుంది. తెలంగాణ పట్ల ఏ మాత్రం సానుభూతి లేకున్నా, ఏ రోజో చేతులేపేసే వారు.

అయితే విషయాన్ని వాస్తవికంగా పరిశీలిస్తున్నారు. ఈ సభలో లేరా అధ్యక్షా? మా ఎమ్.ఎల్.ఏ.లందరూ సంతకాలు పెట్టి ఇవ్వలేదా? ఇచ్చాం కదా ! అయితే వాళ్లు హీరోలు, మేము దద్దలమా? అయితే నాయకత్వం మీద విశ్వాసం ఉండాలి. మేము, వారూ కలిసి పోరాడినాము. మీరు సోనియా గాంధీ గారిని నమ్మి, వారి మధ్యవర్తిత్వంలో వారు చెప్పినట్లుగా వింటామన్నారు. సోనియా గాంధీగారు ఏ విషయంపైనా అయినా పూర్తిగా ఆలోచన చేసి ఒక గట్టి నిర్ణయం తీసుకుంటున్నారు. వారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలైన తర్వాత ఎన్ని మార్పులు తీసుకుని వచ్చారు అధ్యక్షా ! నేను నిర్భయంగా చెపుతున్నాను. మా పార్టీలో అయిదు సంవత్సరాలకు ముగ్గురు, నల్గురు ముఖ్యమంత్రులు అవుతుండేవారు. ఇతర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు మారుతున్నారు. ఏ రకంగా పార్టీ వ్యవహారాలు పర్యవేక్షించాలి, ఏ విధంగా వ్యవహరించాలని చెప్పి పార్టీలో ఒక డిసిప్లిన్ తీసుకుని వచ్చారు. కనుక may be, she might take little more time. ఏ నిర్ణయం తీసుకుంటుందో మాకు తెలియదు. కాని అన్నీ సమగ్రంగా పరిశీలించిన తరువాత ఖచ్చితంగా సరైన నిర్ణయం తీసుకుంటుందనే విశ్వాసం నాకు ఉంది. అయితే ప్రస్తుత సందర్భాల్లో పనులు జరుగుతున్నాయి. అభివృద్ధి జరుగుతున్నది. ఇంకా ఎక్కడైనా అభివృద్ధి జరగకుండా ఉంటే, అన్యాయం జరుగుతూ ఉంటే, చేతులు పట్టుకుని ఇక్కడ అన్యాయం జరుగుతున్నది మీరు దీన్ని రెక్టిఫై చేయాలని చెప్పే అధికారం అన్ని పార్టీల వారికి ఉంది. ఈ ప్రభుత్వం ఈనాడు అన్ని పార్టీలకు అతీతంగా నిర్ణయాలు తీసుకుని అభివృద్ధి చేస్తోంది. Saturation అధ్యక్షా. Saturation అంటే మామూలు మాట కాదు. ప్రతి ఒక్కరికి కూడా పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధి చేస్తున్న సందర్భాల్లో ఒక నాయకురాలిపైన అందులో ఒక స్త్రీ ఈ రోజు ఇంత ధైర్యంగా ఈ దేశానికి ఒక గొప్ప నాయకత్వాన్ని ఇచ్చి, ప్రజాస్వామ్యాన్ని అన్ని విధాలుగా బలపరుస్తూ పోతున్న సందర్భంలో ఈ విధంగా ఆమెను కించపరుస్తూ మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నాను. నిన్న టి.వి. చూస్తుంటే ఎంత దారుణం అధ్యక్షా? అదేమైనా న్యాయమా? ఆ నాయకురాలికే దండం పెట్టి నడిచాము కదా ! మాకు ఎలాగూ ఆమె నాయకురాలు. మీరు కూడా ఆమెను ఫాలో అయి, ఆమె చెప్పిందే వింటామన్నారు కదా ! కండువాలు మీరు వేసుకున్నారు, మేము వేసుకున్నాము. కాని మీరు రెండు వేసుకున్నారు. మేము నాలుగు వేసుకున్నాము. మేము సిపిఐ వాళ్లది వేసుకున్నాము, సిపిఎం వాళ్లది వేసుకున్నాము. నాలుగు వేసుకున్నంత మాత్రాన సందర్భాలు వస్తాయి. ఈ నల్గురు విడిపోవాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏ కోశాన లేదనే మాటను నేను ఘంటాపథంగా చెపుతున్నాను. పరిస్థితుల వల్ల ఎవరు ఎటు పోతారో తెలియదు కాని, మా తరఫున మటుకు అటువంటి రోజు రాకూడదనే కోరుకుంటున్నాము. కాబట్టి ఈ రకంగా ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం, ప్రధానంగా సోనియా గాంధీగారి మీద ఆరోపణలు చేయడం, 610 జి.ఓ. ఇంప్లిమెంట్ కావడం లేదని అనడం న్యాయం కాదు. అయితే మీది సింగిల్ పాయింట్ పార్టీ. కనుక మీరు ఒకటి కాకపోతే రెండు వేసుకుంటారు. మీరు ఏ రోజైనా రిజైన్ చేయగల్గుతారు, ఏమైనా చేయగల్గుతారు. మిమ్మల్ని అడిగే వారు ఎవరూ లేరు. అన్నంత మాత్రాన, ఒక నేషనల్ పొలిటికల్ పార్టీ పైన , ఒక గొప్ప చరిత్ర గల్గిన పార్టీ పైన, ఈ దేశంలో ఎన్నెన్నో గొప్ప నిర్ణయాలు తీసుకుని పార్టీ పైన ఆరోపణలు చేయడం మంచిది కాదు. సోనియా గాంధీగారిపైన చేసిన ఆరోపణలు ఖండించదగినవి. సంతోషం. ఈ రోజు వారి గురించి సభలో ఎక్కువగా మాట్లాడలేదు. నిన్న మటుకు చాలా ఘోరాతి ఘోరమైన రీతిలో మాట్లాడటం ప్రజలు క్షమించరు. కాంగ్రెస్ వాదుల గురించి వదిలివేయండి, ప్రజలు దాన్ని హర్షించరు అనే మాట మనవి చేస్తున్నాను. వాస్తవ పరిస్థితుల్ని మీ ముందు పెట్టాను. ఎన్ని సీట్లు కంటెస్టు చేశారు, ఎన్ని గెలిచారో అందరికీ తెలుసు. ఒకరి అవసరం ఒకరికి ఉంది. నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. పది కావాలని అన్నప్పుడు, ఒకరు 7 అయితే, ఇంకొకరు ఒకటి అయితే, మరొకరు ఒకటిన్నర అయితే, మరొకరు సగం కావొచ్చు. పది అయిన నాడే సాధిస్తామనే భావంతోనే మేము ఆనాడు టిఆర్ఎస్‌తో అలయెన్స్

పెట్టుకున్నాము. ఖచ్చితంగా సాధించాము. ఎవరినీ అగౌరవపరచాలనే భావం మాకు లేదు. ఇంకొక విషయం కూడా నేను స్పష్టంగా చెపుతున్నాను. తెలంగాణ అంశంపైన అక్కడ ఏదయితే చర్చ జరుగుతున్నదో, పరిశీలన జరుగుతున్నదో, యు.పి.ఏ. కమిటీ గాని, ఇంకొక కమిటీ అయినా గాని, ఎవరిదో ప్రమేయం ఉన్నదనుకుంటే పొరపాటు. సోనియా గాంధీగారు మాత్రం ఎవరి ప్రమేయంతోనే ఆమె తన నిర్ణయం మార్చుకుంటుందని మాత్రం నేను అనుకోవడం లేదు అధ్యక్షా. వారు ఖచ్చితంగా in depth పరిశీలన చేస్తున్నారు. ఒక నిర్ణయానికి వస్తారు. అయితే ఏ నిర్ణయానికి వస్తారో, I cannot say. నా చేతుల్లో లేదు. కాని ఎప్పటివరకైతే కాంగ్రెస్ పార్టీ లేదా యు.పి.ఏ. ప్రభుత్వం ఈ యొక్క ప్రధానమైన అంశంపైన ఒక స్పెసిఫిక్ నిర్ణయం వెల్లడించదో, అంతవరకు ఎవరి గురించి అయినా తప్పుడు మాటలు మాట్లాడటం మంచిది కాదు.

ఇందాక హరీష్‌రావుగారు మాట్లాడుతూ యూనివర్సిటీల ఏర్పాటు గురించి చెప్పారు. ఈరోజు తెలంగాణలో రెండు యూనివర్సిటీలు ఓపెన్ చేశాము. వారు తెలంగాణలో రెండే రెండు యూనివర్సిటీలు ఉన్నాయని అన్నారు. కాని వాస్తవానికి తెలంగాణ ప్రాంతంలో ఉస్మానియా, కాకతీయ, అంబేద్కర్, తెలంగాణ యూనివర్సిటీ, నల్గొండ యూనివర్సిటీలు ఉన్నాయి. అదే విధంగా జె.ఎన్.టి.యు., అగ్రికల్చరల్ యూనివర్సిటీలతోపాటు, సెంట్రల్ యూనివర్సిటీ కూడా ఉన్నాయి. ఈనాడు మా ప్రభుత్వం యూనివర్సిటీల మీద 100 కాలేజీల కంటే ఎక్కువ అఫిలియేషన్ బర్డన్ ఉండకూడదనే ఉద్దేశ్యంతో, ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీ నెలకొల్పాలనే ఆలోచన చేసింది. ఎప్పుడైనా అటువంటి ఆలోచన వచ్చిందా అధ్యక్షా? అటువంటి ఆలోచనలను ఈ ప్రభుత్వం చేసి, నిర్ణయాలు తీసుకుని, వాటి కోసం తగిన డబ్బులు కేటాయిస్తుంటే, మరి ఈ రకంగా క్రిటిసైజ్ చేయడం మంచిది కాదు. మీరు వాస్తవాలు మాట్లాడండి. ఇప్పుడే టిడిపి సభ్యులు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ సభ్యులు మాట్లాడుతూ కేవలం వాస్తవాలే పెట్టారన్నారు. పెట్టారు కదా ! అవన్నీ వాస్తవాలైతే, మీరు ప్రత్యేక తెలంగాణ కోసం నిర్ణయం చేయండి. మీరు రిజల్యూషన్ పాస్ చేయండి. అంతా వాస్తవమైతే. ఎందుకు అధ్యక్షా, ఇప్పుడు కనపడుతూనే ఉంది. రంగారెడ్డి జిల్లాలో ఒక డిగ్రీ కాలేజ్ ఏర్పాటు కోసం మొన్ననే ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించారు. అనౌన్స్ చేశారు. జి.ఓ. కూడా వెలువడింది. ఏది ఏమైనప్పటికీ, *చిత్తశుద్ధితో పర్ఫ్యూ చేసిన ప్రతి పని కూడా ఈ ప్రభుత్వంలో జరుగుతోంది అనే మాట* నేను మనవి చేస్తూ, *ఇటువంటి ఆరోపణల్ని వారు చేయడం* మంచిది కాదు. ముఖ్యమంత్రిగారిపైన అయినా, ప్రభుత్వం పైన అయినా ప్రత్యేకంగా సోనియా గాంధీగారి గురించి వారు జాగ్రత్తగా పద్ధతితో మాట్లాడితే బాగుంటుంది. ఇప్పటికి కూడా నేను ఈ సభ ద్వారా వారిని రిక్వెస్టు చేస్తున్నాను. అయిదు సంవత్సరాల కోసం ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారు. కాబట్టి మీరు మీ రాజీనామాలను విత్‌డ్రా చేసుకుని వచ్చి, ప్రజలు మీకు ఏ కర్తవ్యాన్ని అయితే నెరవేర్చమని ఓట్లు వేశారో, ప్రత్యేక తెలంగాణ కోసమే మిమ్మల్ని గెలిపించారు కాబట్టి, మీరు ఈ సభలో సభ్యులుగా ఉండి మీ ఉద్యమాన్ని కొనసాగించండి. మీరు ప్రజలకు మేలు చేసిన వారవుతారని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర శాసనసభ నుండి టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన 16 మంది శాసనసభ్యులు రాజీనామా చేయడం మా అందరికీ కూడా ఎంతో బాధ కల్గిస్తోంది. ఎన్నికల కన్నా మొదలు టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సిపిఐ, సిపిఐ(ఎం) కలిసి ఎన్నికల్లో పోటీ చేయడం జరిగింది.

మ.12 .30

ఆనాడు ప్రధానంగా రాష్ట్రంలో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి . ఒక పక్క వరస కరువులు, మరొకవైపు ఆనాడు రాష్ట్రం లో పరిపాలిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించింది . ఈ ప్రభుత్వాన్ని గద్దెదెంపాలనే ఏకైక లక్ష్యంతో ఇన్నిపార్టీలు కలిసి, అందులో ఒకపార్టీ పూర్తిగా తెలంగాణా ఏర్పాటుకు ఏర్పడ్డామని , ఇంకొకపార్టీ తెలంగాణా కావాలనీ, హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని, ఉభయ కమ్యూనిస్ట్‌లు అయితే, మేము సమైక్యాంధ్ర కోరుకుంటున్నామని, వివిధ దృక్పధాలతో ఉండి, ఆ పార్టీలంతా ఏకైక లక్ష్యంతో కలిసి పోటీచేయడం జరిగింది . ఆ పోటీద్వారా రాష్ట్రంలో అత్యధికంగా సీట్లు గెలవడం జరిగింది . దాని తరువాత దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో పార్టీ హై కమాండ్, కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీగారు ఒక నిర్ణయాన్ని ప్రకటించకముందే వూహించుకుని, మేము అనుకున్నది సాధించలేము, మాకు ఏదో అన్యాయం జరిగింది అనే దృక్పథంతో వారంతా రాజీనామా నిర్ణయం తీసుకుని, రాజీనామాలు సమర్పించడం, ఇది ఆహ్వానించదగిన పరిణామం కాదు . వాళ్ల రాజీనామాలు ఇస్తూ, నిన్నటి రోజు పార్లమెంటులో చంద్రశేఖర రావుగారితో పాటు అక్కడ వుండే నలుగురు ఎంపిలు రాజీనామాలు చేసి ఎన్ని మాటలు అన్నారు ? సోనియాగాంధీగారు ద్రోహి అన్నారు. ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారంటే వాళ్లకు మాపార్టీ నాయకురాలు సోనియాగాంధీగారు ఎంత గౌరవం ఇచ్చారంటే, స్థానికంగా ఉండే నాయకులు మేమందరం పార్టీ హై కమాండ్‌కు చెప్పడం జరిగింది . 25 అసెంబ్లీ సీట్లకంటే వారికి ఎక్కువ ఇవ్వాల్సిన అవసరం లేదు . పార్లమెంటు సీట్లు 3 కంటే ఎక్కువ ఇవ్వనవసరం లేదని చెప్పాము . అలాంటి సమయాల్లో నాయకురాలి ఆజ్ఞమేరకు వారికి 6 వ నంబరు అచ్చివచ్చిందని మాకు 42 సీట్లు కావాలని తీసుకున్నారు . దానికి ఆమె ఒప్పుకున్నారు . పార్లమెంటులో కూడా ఆరు స్థానాలు కావాలని అన్నారు . దానికి కూడా ఆమె ఒప్పుకున్నారు . ఇంత ఉదారంగా వారికి సహకరించి, గౌరవం ఇచ్చి, అడిగినన్ని సీట్లు ఇచ్చిన తరువాత 42 సీట్లు సరిపోలేదని దాదాపు 56 స్థానాలలో పోటీచేయడం జరిగింది. కమ్యూనిస్ట్‌వారు పోటీచేసిన స్థానాలలో కొన్నిచోట్ల కాంగ్రెస్‌పార్టీ అధికారికంగా నిలబెట్టిన అభ్యర్థులపైన కూడా బిఫాం ఇచ్చి, హెలికాప్టర్ తీసుకుని వెళ్లి చివరి నిముషంలో నామినేషన్ వేయించి గెలవడం జరిగింది . వాస్తవంగా అంతా సరిగా జరిగి ఉంటే, టిడిపికి తెలంగాణాలో కేవలం రెండు మూడు సీట్లు మాత్రమే వచ్చి ఉండేవి . ఆ విధంగా లేకపోవడం వలన టిడిపివారు 8, 9 స్థానాలు గెలవడం జరిగింది . అంత ఉదారంగా ఆమె వారిని ఎకామడేట్ చేసుకుని వారు అడిగినన్ని స్థానాలు ఇచ్చి అంత గౌరవించారు . దాని తరువాత దేశాస్థాయిలో కాంగ్రెస్‌పార్టీ అతి పెద్దపార్టీగా యుపిఏ ప్రభుత్వం ఏర్పడినపుడు వారు 5 మంది ఎంపిలయినా కూడా ఒకరికి క్యాబినెట్ మినిస్టర్ హోదా, మరొకరికి మినిస్టర్ ఆఫ్ స్టేట్‌గా కేంద్ర క్యాబినెట్‌లో స్థానం ఇవ్వడం జరిగిందనే మాట మనవిచేస్తున్నాను . ఆనాడు నాకు బాగా జ్ఞాపకం ఉంది . కెసిఆర్‌గారికి షిప్పింగ్ మినిస్టరుగా మొట్టమొదట ఇచ్చారు .

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మన పక్కరాష్ట్రం తమిళనాడులో డిఎంకె ఆ రాష్ట్రంలో ఉన్న అన్నిస్థానాలు గెలుచుకుంది . ఆ సందర్భంలో డిఎంకె సర్ఫేస్ ట్రాన్స్‌పోర్ట్‌లో షిప్పింగ్ మాకే కావాలి లేకపోతే వైదొలుగుతాము అనే మాట చెప్పినపుడు నేను కూడా ఢిల్లీలో వున్నాను . అప్పుడు చంద్రశేఖర రావుగారి దగ్గరకు పోయి, ఈ షిప్పింగ్ మినిస్టర్ పోర్ట్‌ఫోలియో లేకపోయినా ఇబ్బంది లేదు . అసలు మినిస్టర్‌గా

పోర్ట్‌ఫోలియో లేకపోయినా ఇబ్బందిలేదని నచ్చజెప్పి సోనియాగాంధీగారి ఇంటికి మేము వెళ్లాము . ఆరోజు మేడమ్, నాకు షిపింగ్ మినిస్టర్ అవసరం లేదు, మీరు ఏమిచ్చినా తీసుకుంటాను, పోర్ట్‌ఫోలియో లేకపోయినా ఉండడానికి సిద్ధంగా ఉన్నాననే మాట చెప్పినపుడు, ఆవిడ మాకిచ్చిన గౌరవం, ఆవిడ ఇల్లు బయటి తలుపు వరకు వచ్చి వదిలిపెట్టడం జరిగింది చంద్రశేఖర రావుగారిని, అంత గౌరవం ఇచ్చింది చంద్రశేఖర రావుగారికి అనే విషయం కూడా మనవిచేస్తున్నాను . మీకు వాస్తవంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పడడం పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలకంటే ముందు మీరు కాంగ్రెస్ హై కమాండ్‌తో గానీ, రాష్ట్రంలో ఉండే కాంగ్రెస్‌పార్టీతో గానీ, మీరు ఒప్పందం చేసుకున్నపుడు ఎందుకు మీరు ఆనాడు రాసుకున్న రిజల్యూషన్‌లో రేపు కేంద్రంలో గాని, రాష్ట్రంలో గానీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు, లేక ఆరు నెలలలో తెలంగాణా ఏర్పాటుచేయాలని ఎందుకు రాసుకోలేదని అడుగుతున్నాను . ఆ మాట ఒప్పుకుని ఉంటే కాంగ్రెస్‌పార్టీ మీతో పొత్తుకు వచ్చేది లేకుండా మీతో మాకు అక్కరలేదు అనేమాట చెప్పి వదిలివేసి పోయేది . ఆ రోజు మీకు ఎంత అభద్రతాభావం ఉందంటే కాంగ్రెస్‌పార్టీతో కలవకపోతే నాలుగు సీట్లు వస్తాయో అయిదు సీట్లు వస్తాయో మా ఉద్యమం ఏమవుతుంది, అనే భావనతో మీరు చేసుకున్న ఒప్పందాన్ని మరొకసారి చదువాల్సిన అవసరలేదు . నాకంటే ముందు మాట్లాడిన గౌరవసభ్యులు శ్రీనివాస్‌గారు చెప్పడం జరిగింది . దానిపైన మీ తరఫున మీ ఉపనాయకుడు నరేంద్రగారు సంతకం పెట్టారు . ఏముంది, దీంట్లో మీరు తెలంగాణా, విదర్భ ఈ రెండు రాష్ట్రాలు ఏర్పాటుచేయడానికి మొదటి ఎస్ఆర్‌సి రెకమండేషన్ ఉన్నా కూడా పూర్తి అనుకూలత ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాలు ఏర్పాటుచేయాలంటే అనేక సమస్యలు వస్తున్నాయి . రెండవ ఎస్ఆర్‌సి ఇవ్వాల్సిన అవసరం ఉందని సంతకం పెట్టారనే విషయం మనవిచేస్తున్నాను . ఆనాడు ఒప్పందం చేసుకున్న తరువాత యుపిఎ గవర్నమెంట్ వస్తూనే కామన్ మినిమం ప్రోగ్రాంలో మీరే ప్రయత్నం చేసి , కన్సెన్సస్ అన్నారు . ఈ ప్రజాస్వామ్యంలో ఎక్కడయినా ఏకాభిప్రాయం వస్తుందా ? ఆ రోజు మీరు ఈ కామన్ మినిమం ప్రోగ్రాంలో మెజారిటీ అభిప్రాయం అని పొందుపరచాల్సింది . ఎన్నికలకు ముందు ఒక నిర్ణీత గడువు పెట్టి రాష్ట్రంలో, కేంద్రలో కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు వస్తే తెలంగాణా ఇవ్వాలని అందులో రాసుకుంటే , తప్పకుండా మీరు అనుకున్నది సాధంచడానికి అవకాశం ఉండేది . తరువాత కామన్ మినిమం ప్రోగ్రాంలో మెజారిటీ అభిప్రాయం కూడగట్టుకోగలిగితే, తెలంగాణా ఇవ్వడానికి అనుకూలమా అని అందులో పొందుపరచవలసి ఉంది . ఏకాభిప్రాయం అని రాయించారు . ఆ విధంగా ఏకాభిప్రాయం అని కామన్ మినిమం ప్రోగ్రాంలో రాయించడం వలన సెకండ్ ఎస్ఆర్‌సి మరుగున పడిపోయింది . ఆరోజు యుపిఎ ప్రభుత్వం వస్తూనే సెకండ్ ఎస్ఆర్‌సి కానిస్టిట్యూట్ చేయించితే ఇప్పటివరకు 1, 2 రెండు సంవత్సరాలలో మొదటి ఎస్ఆర్‌సి రెకమండేషన్ తెలంగాణాకు అనుకూలంగా ఉన్నపుడు, సెకండ్ ఎస్ఆర్‌సి రెకమండేషన్ కూడా తెలంగాణాకు అనుకూలంగా ఉండి, రాష్ట్రం ఏర్పడడానికి అవకాశం ఉండేది . అన్ని అవకాశాలు చేజార్చుకుంది మీరే . ఆ విధంగా ప్రయత్నం చేయాల్సిన పరిస్థితి దిగజార్చుకుంది మీరే అనేమాట మనవిచేస్తున్నాను . ఈనాడు సీట్ల విషయానికి వస్తే మహబూబ్ నగర్‌లో 47 స్థానాలు తీసుకున్నారు . అక్కడ అతి తక్కువ సెంటిమెంట్ ఉన్న జిల్లాగా ఉంది . మీరు ఆరుస్థానాలు టిఆర్ఎస్ తరఫున తీసుకుని ఎట్లా గెలుస్తారని అనుకున్నారు పార్లమెంటు స్థానాలు 6 తీసుకున్నారు . నిజామాబాద్‌లో ఎ క్కువ సెంటిమెంట్ ఉంటే దానిని కాంగ్రెస్‌కు వదిలిపెట్టి దానికి కాంపెన్సేషన్‌గా నాగర్‌కర్నూలు స్థానం ఇవ్వడం జరిగింది . ఈ పెద్దలు సీట్లు కేటాయించేటప్పుడు సైంటిఫిక్‌గా న్యాయబద్ధంగా జరగలేదనే మాట మనవిచేస్తున్నాను .

మ.12.40

ఆ ప్రకారంగా, ఈ రోజు మహబూబ్‌నగర్‌లో 6 స్థానాలకు కంటెస్ట్ చేస్తే కేవలం ఒకరే ఒక వ్యక్తి గెలవడం జరిగింది. 4 చోట్ల కాంగ్రెస్ రెబెల్స్ గెలవడం జరిగింది. అదే విధంగా పార్లమెంట్ స్థానాలను తీసుకున్నపుడు మీరు సబ్మిట్ చేసిన బి-ఫార్మ్‌లో మీ పార్టీ గుర్తు లేకుండా బి-ఫార్మ్ సబ్మిట్ చేయడం జరిగింది. దాని వల్ల తెలంగాణా ప్రాంతంలో ఒకే ఒక తెలుగుదేశం పార్టీ ఎంపి వున్నారు. అది నాగర్ కర్నూలు నుంచి గెలవడం జరిగింది. ఇన్ని తప్పులు చేసారు మీరు. ఈనాడు మాట్లాడుతున్నారు, వారు ద్రోహి, వీరు ద్రోహి అని.

భారతీయ జనతా పార్టీ చెప్పింది, మేము అధికారంలోకి వస్తే 3 నెలల్లో తెలంగాణా ఇస్తామని. మరి మీరు కూడా పొత్తు కంటే ముందు క్లియర్‌గా ఆ మాట వ్రాసుకుని వుంటే ఈ సమస్య వుండేది కాదు. ఆనాడు ఇష్టం వచ్చినట్లుగా సీట్ల పంపకం చేసుకుని, ఇష్టం వచ్చినట్లుగా రాత పూతలు చేసుకుని, ఆనాడు ఇచ్చిన మాటకు మా పార్టీ అధినాయకురాలు కట్టుబడి వుంటే, అటువంటి వారిని ద్రోహి అనడం ఎంతవరకూ న్యాయమని అడుగుతున్నాను.

దాని తరువాత ఇంకొక విషయం . ప్రతిసారీ మీ పైన మీరే ప్రెజర్ పెంచుకోవడం జరుగుతోంది. ఇదిగో తెలంగాణా 3 నెలల్లో వస్తోంది, అదిగో తెలంగాణా 6 నెలల్లో వస్తోందని ఆ రోజు చెప్పారు. ఆ రోజున మంత్రి వర్గంలో చేరమని అడిగిన వారు లేరు, ఈ రోజు బయటకు రమ్మని అన్నవారు లేరు. దాని తరువాత పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేసారు. మళ్లీ బై ఎలక్షన్‌లో కంటెస్ట్ చేసి గెలిచారు. మళ్లీ ఈ రోజు రాజీనామా అంటున్నారు. ఆనాడు 6 మందిని మంత్రివర్గంలో చేర్చుకోవడం జరిగింది. మధ్యలో వద్దని అనుకుని బయటకు వచ్చేసారు. ఈనాడు శాసన సభ్యత్వం కూడా వద్దని, త్యాగం చేస్తున్నామని చెప్పడం జరుగుతోంది.

ఆనాడు కేంద్ర మంత్రి వర్గంలో చేరినపుడు ఎందుకు మీరు చేరుతున్నారని అడిగినపుడు, లాబీయింగ్‌కు పనికొస్తుంది, ప్రధాన మంత్రి గారిని ఎప్పుడు కలవాలనుకున్నా, సోనియా గాంధీ గారిని ఎప్పుడు కలవాలనుకున్నా, భారత రాష్ట్రపతిని ఎప్పుడు కలవాలనుకున్నా, ఈ మంత్రి పదవి ఉపయోగపడుతుందని చెప్పారు. మీరు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించి, చివరకు మీకు భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని, ఆ పార్టీ అధినాయకురాలైన సోనియా గాంధీ గారిని ధూషించడం తప్పని మనవి చేస్తున్నాను.

ఎవరు తెలంగాణాను కోరుకున్నా తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చెందాలనే భావన తప్ప, తెలంగాణా వస్తే, ముఖ్యమంత్రి పదవి వస్తుందనో, మంత్రి పదవులు వస్తాయనో లేక రాజకీయ ఉపాధి దొరుకుతుందనో, లేక ఇతర పదవులు వస్తాయనో ఆశ ఎవరికీ లేదు. ఈ ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగింది, కనీసం ప్రత్యేక రాష్ట్రమైతే తెలంగాణా అభివృద్ధి అవుతుందనే భావనతోనే తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలని కోరుకున్న వారి సంఖ్య ఆ రోజున చాలా పెద్దఎత్తున ప్రజలలో వుంది.

దేవేందర్ గౌడ్ గారు, జనార్ధన రెడ్డి గారు మంత్రులుగా వుండి ఆ రోజున ఇక్కడ కూర్చున్నారు. మేము ప్రతిపక్షంలో వుండి అక్కడ కూర్చుని మాట్లాడాము. ఆ రోజున తెలంగాణా పేరు ఎత్తడానికే చంద్రబాబునాయుడు గారు భయపడ్డారు. తెలంగాణా ప్రాంతం పేరు ఎత్తకుండా వెనుకబడ్డ ప్రాంతం, వెనుకబడ్డ ప్రాంతమని అంటారే కాని, తెలంగాణా ప్రాంతం అనడానికి కూడా సాహసం లేదు. ఇదే దేవేందర్

గౌడ్ గారు హోమ్ మినిస్టర్‌గా వున్నారు. అప్పుడప్పుడే తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యుడు ఒకరు, వరంగల్లు జిల్లాకు చెందినాయన ఒక హౌజ్ కమిటీకి చైర్మన్‌గా వుండి ఇంటెరిమ్ రిపోర్టు ఇస్తే, అందులో హోమ్ శాఖకు చెందిన 4000 మంది స్థానికేతరులు వున్నారని చెప్పినా ఒక్కరిని కూడా వెనుకకు పంపడానికి ప్రయత్నం చేయలేదు. ఆ రోజున మేము అక్కడ వుండి ఎంతో గగ్గోలు పెట్టాము.

రిపోర్టు మీ దగ్గర వుంది, శాఖ మీ చేతిలో వుంది, అధికారం మీ దగ్గర వుంది, చేసే అవకాశం మీకుంది. ఆ ఎస్ఐ లను, కానిస్టేబుల్స్‌ను, సూపర్‌న్యూమరరీ పోస్టులను క్రియేట్ చేసి పంపించాము లేక పంపిస్తాము అనే ఒక్క మాట కూడా మాట్లాడిన పాపాన పోలేదు. భారతీయ జనతా పార్టీ వారు 1997లో కాకినాడలో ఒక ఓటు, రెండు రాష్ట్రాలు అని తీర్మానం చేసారు. 1998 పార్లమెంటు ఎన్నికల మానిఫెస్టోలో చెప్పారు, ఒక ఓటు వేయండి, రెండు రాష్ట్రాలు తీసుకోండని చెప్పారు. 5 లోక్‌సభ స్థానాలను ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా గెలవడం జరిగింది.

అదే ఎన్‌డిఎ ప్రభుత్వం, అదే భారతీయ జనతా పార్టీ, అతి పెద్ద ప్రజాస్వామ్యంలో వుండే ప్రభుత్వం 2000 సంవత్సరంలో నిర్ణయం తీసుకుని 3 కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేసినపుడు మీరు అన్న నినాదం ఒక ఓటు, రెండు రాష్ట్రాలు అని మీ మానిఫెస్టోలో పెట్టిన విషయం మీకు ఎందుకు జ్ఞాపకం రాలేదని అడుగుతున్నాను. 1997లో కాని, 1998లో కాని ఆ రిజల్యూషన్ పాస్ చేసినపుడు మీరు మానిఫెస్టోలో పెట్టినపుడు తెలుగుదేశం పార్టీతో జత కట్టలేదు. అప్పుడు మీరు జత కట్టింది కమ్యూనిస్టులతో.

వాజ్‌పాయ్ గారు ఒక ఓటు తేడాతో ఓడిపోయారనే సానుభూతి వుందని, వాజ్‌పాయ్ గారితో వుంటే ఓట్లు వస్తాయనే ఉద్దేశ్యంతో కమ్యూనిస్టులను వదిలేసి భారతీయ జనతాపార్టీతో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు గారు అలయన్స్ పెట్టుకున్న సందర్భంలో, తరువాత వచ్చిన ప్రభుత్వం ఆ తీర్మానానికి తూట్లు పొడిచి, తెలంగాణా రాష్ట్రం రాకుండా చేసారు . జార్ఖండ్‌కు కొంత ఉద్యమ చరిత్ర వుంది కాని చతీస్ ఘడ్‌కు కాని, ఉత్తరాంచల్‌కు కాని అటువంటి ఉద్యమ చరిత్ర లేకుండానే, ఎవరూ అడగకుండానే ప్రత్యేక రాష్ట్రాలను ఏర్పాటు చేసి ఎంతో చరిత్ర వున్న తెలంగాణాను విస్మరించారు. ప్రతి ఒక్కరం ప్రతిపక్షంలో వున్నపుడు తెలంగాణా నినాదం అంటున్నాము. అటువంటి అభివృద్ధి నినాదాలు ఈ రోజు నిజమవుతున్నాయి.

నేను 30 సంవత్సరాల నుంచి రాజకీయాలలో వున్నాను, 3వ సారి శాసన సభ్యునిగా వున్నాను. గతంలో ఎప్పుడూ చూడని అభివృద్ధిని, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం అయితే ఏ విధంగా అభివృద్ధి జరుగాలని కోరుకున్నామో, అటువంటి అభివృద్ధిని ఇప్పుడు చూస్తున్నాము. ఎటువంటి భేదాభిప్రాయాలూ లేకుండా వెనుకబడిన ప్రాంతాలకు అత్యధిక నిధులను కేటాయిస్తూ, ఉదాహరణకు నీటి పారుదల రంగాన్ని తీసుకుంటే, మన రాష్ట్ర బడ్జెట్‌లో అత్యధిక భాగాన్ని తెలంగాణా ప్రాంతానికే వారు కేటాయించడం జరిగింది.

అదే చంద్రబాబు నాయుడు గారు, వారు ముఖ్యమంత్రిగా ఇక్కడ కూర్చున్నపుడు ఒక్కనాడూ 610 జిఓను అమలు చేస్తానని ఒక్క మాటా చెప్పిన పాపాన పోలేదు. వారి మామ గారైన ఎన్‌టి రామారావు గారు ఇచ్చిన జిఓను అమలు చేస్తామని ఒక్క మాటా చెప్పిన పాపాన పోలేదు. కాని రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వుండి, ఈ రాష్ట్రంలో వున్న మూడు ప్రాంతాలకూ ఆయన నాయకుడు. ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది, ఈ ప్రాంతంలో వుండే స్థానికేతరులను ప్రక్కకు పంపిస్తాను, సూపర్ న్యూమరరీ

పోస్టులను క్రియేట్ చేస్తాను, ఇక్కడి వారికి న్యాయం చేస్తానని శాసన సభా వేదిక మీద ధైర్యంగా చెప్పిన నాయకుడు ఆయన. పోలీసు శాఖలో దాదాపుగా 610 అమలవుతోంది, విద్యా శాఖలో కూడా అమలవుతోంది. ఒక్కొక్క శాఖలోనూ ఈ 610 జిఒ ను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ రోజు తెలంగాణా విద్యలో వెనుకబడి వుందని ఎన్నో యూనివర్సిటీలు ఇచ్చారు. ఒక ఐఐటి నిజామాబాదులో వస్తోంది. ఐఐఐటి వచ్చింది, ' బిట్స్ ' వచ్చింది. ఈ రోజు నల్గొండలో యూనివర్సిటీ ఇచ్చారు. వచ్చే సంవత్సరం మహబూబ్‌నగర్‌లో యూనివర్సిటీ వస్తోంది. ఆదిలాబాదులో మెడికల్ కాలేజ్, జెఎన్‌టియు కరీంనగర్‌లోనూ వస్తున్నాయి. బాగా వెనుకబడిన మహబూబ్‌నగర్ లాంటి జిల్లాలో 3 ప్రైవేటు యూనివర్సిటీలు ఒక ప్రభుత్వ యూనివర్సిటీ రాబోతున్నాయి. ఈ ప్రాంతం యొక్క సర్వతోముఖాభివృద్ధికి రూరల్ యూనివర్సిటీ, స్వామి రామానంద తీర్థ రూరల్ యూనివర్సిటీ పేరుతో ఈ అసెంబ్లీలోనే బిల్ రాబోతోంది.

విద్యా పరంగా కాని, నీటిపారుదల రంగంలో కాని, ఉద్యోగావకాశాలలో కాని, ఈ ప్రాంతానికి తగినంత మేలు చేయాలి, ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువగా అభివృద్ధి చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతున్నారు, తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు నేను వ్యతిరేకం కాదు, పార్టీకి హై కమాండ్ వుంది, మా పార్టీ నాయకురాలు సోనియాగాంధీ గారు తీసుకునే నిర్ణయానికి ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా కట్టుబడి వుంటాను, ఆమె తీర్పే నాకు శిరోధార్యమని ప్రతిసారీ చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అటువంటి సందర్భంలో ప్రతిదానికీ లేనిపోని వాటిని కల్పించుకుని తప్పుడు ప్రచారం చేస్తూ, మీ పైన మీరు వత్తిడి పెంచుకుంటూ అనేకమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

అందుకని నేను ఒకటే చెబుతున్నాను, దయచేసి మీరు ఇచ్చిన రాజీనామాలను మీరు ఉపసంహరించుకోండి, ప్రత్యేక తెలంగాణా గురించి పోరాటం చేయండి, అదే విధంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఒక అవకాశం వచ్చింది కాబట్టి ఆ అభివృద్ధి విషయంలో తప్పకుండా చేయి చేయి కలిపి ముందుకు పోవడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని సవినయంగా మనవి చేస్తున్నాను. సోనియా గాంధీ గారు మార్చి 14 వ తారీఖు నాడు ఆంధ్రప్రదేశ్‌లో, మన హైదరాబాదులో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వస్తున్నారు. కోస్తా ఆంధ్ర ప్రాంతంలోను, వరంగల్ ప్రాంతంలోను కొన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అదే రోజు తెలంగాణా ప్రాంతానికి సంబంధించి, మన టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు కూడా రాజీనామా చేస్తారనే ఉద్దేశ్యంతో వున్నారు. హైదరాబాదు నడిబొడ్డున దాదాపుగా 10 లక్షల మందితో ఒక సభ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు తలచిన సందర్భంలో, వారు రాజీనామా చేసారు.

మ.12.50

అటువంటి సందర్భంలో ఈ సభ బాగా ఉండదుఅనే భావనతో ఎంతో గొప్ప మనసుతో ఆవిడ వెళుతున్నారు. ఈ రోజు ఎన్ని మాటలు అన్నా, ద్రోహి అన్నా, తెలంగాణా వ్యతిరేకిఅన్నా ఆమె చాలా సానుకూలంగా, గౌరవ భావంతోనే ఉన్నారు. మనకు కావలసిన అన్ని కార్యక్రమాలు చేయాలనే మంచి ఉద్దేశ్యంతో పెద్ద హృదయంతో ముందుకు వెళుతున్నారు. అనవసరంగా ఇంకొకరి మీద నింద వేసి మనం గొప్పవారమవుతామని అనుకుంటే అది మంచి పద్ధతి కాదు. దయచేసి తమరి ద్వారా నేను వినయపూర్వకంగా, టిఆర్ఎస్., వారికి రాజీనామాలు ఉపసంహరించుకోమని కోరుతున్నాను. తెలంగాణా రాష్ట్ర

సమస్యని మన నాయకురాలు సోనియా గాంధిగారికి అప్పచెప్పాము. వారికే వదిలాము. ఆవిడ పదవీ బాధ్యత చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకూ ఏ ఒక్క చోట కూడా కాంట్రావర్షియల్ ఇష్యూ జరగలేదు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అది పెద్ద ప్రాచీన పార్టీ. గొప్ప చరిత్ర ఉన్న పార్టీ. అంటువంటి పార్టీ ఏ నిర్ణయం చేసినా చాలా సక్రమంగా ఆలోచన చేసి చేస్తుంది. అటువంటి పార్టి కాంగ్రెస్‌ది. దేశం మొత్తం పాలించిన పార్టీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమో, తెలంగాణా ప్రాంతమో నిర్ణయం చేసేటప్పుడు మిగతా రాష్ట్రాల్లో వచ్చే ఇబ్బందులు ఒకసారి చూసుకుని ఆ నిర్ణయం చేసుకునే పరిస్థితి ఉంటుంది కాబట్టి వెనకాముందూ అడుగుతున్నారు, వేరే ఉద్ధేశ్యం కాదు. దయచేసి ఈ సమస్యని హై కమాండ్‌కి మనం అప్పచెప్పాము. సోనియాగాంధిగారికి అప్పచెప్పాము. మన ముఖ్యమంత్రిగారు యు.పి.ఏ., ప్రభుత్వానికి అప్పచెప్పారు. కాంగ్రెస్‌పార్టీ హైకమాండ్‌కి అప్పచెప్పారు. వారు ఏ నిర్ణయం తీసుకున్నా నేను కట్టుబడి ఉంటానని ముఖ్యమంత్రిగారు అన్నారు. కాబట్టి దయచేసి ఆ ఇష్యూని ఆ స్థాయిలో పరిష్కరించుకోవడానికి ప్రయత్నం చేద్దాము. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిలో మనందరం పాల్గొందాము. ఎప్పుడూ రాని అవకాశం ఈ రాష్ట్రంలో రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో వెనకబడిన ప్రాంతాలవారికి న్యాయం చేసే అవకాశం వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లా చూస్తే ఎంత అభివృద్ధి జరిగిందో తెలుస్తుంది. మేము ఎప్పుడూ అనుకోలేదు. మేము చనిపోయే లోపల ఇన్ని ప్రాజెక్టులు, విద్యాలయాలు, రోడ్ ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రామ్స్, ప్రతి ఊరికి కావలసిన ఇళ్లు, పెన్షన్లు ఇప్పిస్తారని మా జీవితంలో ఎప్పుడూ అనుకోలేదు. అటువంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటే చాలా తృప్తిగా అనిపిస్తుంది. రాజకీయాలకు అర్ధం ఉందిఅని అనిపిస్తుంది. ఆ విధంగా అభివృద్ధి జరుగుతోంది. కరీంనగర్ జిల్లాలో నేను తెలుసుకున్న విషయం ఏమిటంటే, 95 శాతం అక్కడ సాగుకు అనుకూలంగా ఉండే భూములకు నీరు వస్తుంది. అంతకన్నా ఏమి ముఖ్యం. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు ఎందుకు అభివృద్ధి చెందాయంటే, అందరికన్నా ముందుగా వారు ఉన్నారంటే, 150 సంవత్సరాల క్రిందట సాగునీరు వారికి వచ్చింది. ఆ సాగునీరు తెలంగాణా ప్రాంతానికి రాలేదనే వెనకబడింది. ఈ రోజు కరీంనగర్ జిల్లా చూసినట్లయితే 95 శాతం ఇప్పుడు నీరు వస్తోంది. ఒక్క మెదక్ జిల్లాకు మాత్రమే తెలంగాణా ప్రాంతంలో నీటి వనరులు లేవు. అందుకే అక్కడ ఎక్కువగా ఇవ్వలేకపోతున్నారు. ముఖ్యమంత్రిగారు అందుకే ప్రాణహిత, చేవెళ్లలో దాదాపు రు.17,000 కోట్లతో ఆ ప్రాజెక్టులను తీసుకువచ్చి మెదక్ ప్రాంతానికి న్యాయం చేయాలనే ప్రయత్నంలో ఉన్నారు. అంత పెద్ద పెద్ద భారీ ప్రాజెక్ట్ ఈ రోజు ఎంతో కష్టపడి శ్రమకు ఓర్చి చేస్తూ ఉంటే, సహకరించవలసిన అవసరం ఉంది. తెలంగాణా అంశానికి సంబంధించి మన నాయకురాలు సోనియాగాంధిగారి నిర్ణయానికి కట్టుబడి ఉంటాము. ఆమె ఇవ్వను అన్న రోజు వారు ఒక నిర్ణయం తీసుకుంటే అప్పుడు మాకు అందరికి సమ్మతంగా ఉంటుంది. కాబట్టి వారు ఇచ్చిన రాజీనామాలను ఉపసంహరించుకోమని కోరుతూ మరొకసారి ధన్యవాదాలు తెలుపుతూ, నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఈ రోజు రాష్ట్ర శాసనసభలో మన మధ్యన ఉన్న మనలాంటి శాసనసభ్యులు 16 మంది రాజీనామా చేసి వెళ్లారు. సరే, వారు అంతా మాట్లాడారు. అనేక విషయాలు ఇక్కడ ప్రస్తావనకు తీసుకువచ్చారు. బాధతో వారి అనుభవాలు ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఆ విధంగా చేసి రాజీనామా పత్రాలను ఇక్కడ సమర్పించుకుని వెళ్లిపోయారు. మనది ప్రజాస్వామిక దేశం. ప్రజాస్వామ్యంలో ఒక ప్రాంతానికి ప్రజల తరఫున ప్రాతినిధ్యం వహించే వ్యక్తులుగా ఇక్కడకు వచ్చి నేను ఆ ప్రజానీకానికి న్యాయం చేయలేకపోతున్నానుఅనే బాధతో రాజీనామాలు ఇచ్చిన వ్యక్తులు వారి, అభిప్రాయాలను వ్యక్తం చేసారు. అప్పుడు స్పీకర్‌గారు ఛెయిర్‌లో ఉన్నప్పుడు రిక్వెస్ట్ చేశాము. ఈ విషయం

ఇంతటితోనే ఆపండి, ఫర్‌దర్‌గా వద్దు, ముందుకు తీసుకువెళ్లవద్దులనీ, వారికి మంచో, చెడో వారు బాధలో ఉన్నారు. శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి ప్రజాస్వామ వ్యవస్థలో ప్రతినిధులుగా వచ్చిన వ్యక్తులు, ఈ సభ మీద కూడా నమ్మకం లేక, మేము మోసానికి గురయ్యాము, మేము మోసం చేయబడ్డాము కాబట్టి ఈ సభలో ఉండదలచుకోలేదని చెప్పి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి వెళ్లిన తరువాత గౌరవంగా ఒక సాంప్రదాయంగానూ, సహజంగా ఇటువంటి పరిస్థితిలో అనవసరమయిన ఇతర కామెంట్స్ చేయకుండా ఇక్కడితో ముగించమని మేముచెప్పాము. ఎందుకో స్పీకర్‌గారు మంత్రులకు మాట్లాడే అవకాశం ఇస్తామన్నారు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కాబట్టి వారికి ఈఅవకాశం ఇస్తామన్నారు. కానీ శాసనసభ జరుగుతున్న తీరు నన్ను ఎంతో మనఃస్తాపానికి గురిచేసింది. ఈనాడు వారు మాట్లాడినంత వరకూ ఎప్పుడూ ఒక్క మాట కూడా చిన్నారెడ్డిగారి పేరు తీయలేదు. నేను విన్నంతవరకూ చిన్నారెడ్డిగారి పేరు తీయలేదు. కానీ వారికి ఎక్స్‌ప్లనేషన్‌కి అవకాశం ఇచ్చారు. జీవన్‌రెడ్డిగారి పేరు, మరొక ఇద్దరు మంత్రుల పేర్ల గురించి వారు చెప్పారు. చిన్నారెడ్డిగారిని వ్యక్తిగతంగా ఏమీ అనలేదు. అసలయితే న్యాయంగా చిన్నారెడ్డిగారి గురించి చాలా విషయాలు చెప్పవలసి ఉండింది. ఏ విధంగా ప్రవర్తించారు, ఎన్నికల ముందు వారి పాత్ర, తరువాత వారుమాట్లాడుతున్న తీరుతెన్నుల గురించి చెప్పాలి. ఇది తెలంగాణా ప్రాంతానికి సంబంధించింది. దుదృష్టం మా తీరు ఇది. తెలంగాణా ప్రజలకు సంబంధించి ఏ విధంగా రకరకాల విధానాలతో 50 సంవత్సరాల చరిత్ర ఇంతవరకూ కొనసాగుతోంది. ఆ చరిత్రలో ఇది మరొక పుట. శాసనసభలో జరుగుతున్న వ్యవహరిస్తున్న తప్పు తప్ప మరొకటి కాదు. చాలా జరుగుతోంది. దానిలో ఇంకో అంకం ఈ రోజు జరుగుతున్న తతంగం తప్ప మరొకటి కాదు. ఈ రోజు వారుచెబుతున్నారు. మిత్రులు ఎక్స్‌ప్లనేషన్ చేయడానికి ప్రయత్నం చేశారు. పిసిసి అధ్యక్షుడిగా వారు ఉంటే బాగుండేది. పిసిసి అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గారు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు అందరూ ఇక్కడ ఉన్నారు. వారంతా ఇంతకుముందు బాధ పడుతూ మేము మోసగించబడ్డాము. మమ్ములను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మాతో పొత్తు పెట్టుకొని తెలంగాణా ఇస్తామని అదే విధంగా మొదటి ఎస్ఆర్‌సి గౌరవిస్తామన్నారు. రెండవ ఎస్ఆర్‌సి వేస్తామన్నారు. రకరకాల అభిప్రాయాలు కలుగచేసి మనోభావాలను అర్థం చేసుకొని ముందుకు నడుస్తామన్నారు. లోపల బయట ఏమి జరిగిందో చాలా విషయాలు ప్రస్తావనకు తీసుకువచ్చారు. ఇంకొక విషయం చెప్పారు. మొత్తం కాంగ్రెస్‌పార్టీ ఈ రాష్ట్రంలో నిస్తేజంగా, నిస్సహాయంగా పడి ఉంటే, జీవచ్ఛవంలాగా పడి ఉంటే, కాంగ్రెస్ పార్టీకి మేము ఆక్సిజన్‌లాగా అయ్యి వారిని నిలబెట్టాములని వారు చెప్పింది నేను చెబుతున్నా. కావాలంటే రికార్డ్ వారిని చూసుకోమనండి. ఒక్క మాట కూడా నాది కాదు. వారు లేరు కాబట్టి వారు చెప్పింది నేను చెబుతున్నాను. వారు చెప్పలేరు కాబట్టి నేను ఈ విషయాలు చెబుతున్నాను. తెలుగుదేశ పార్టీ చేతుల్లో చావుదెబ్బలు తిని కాంగ్రెస్ పార్టీ లేవకుండా పడి ఉన్నప్పుడు మేము ఆక్సిజన్‌లా అయ్యి లేపామని వారు చెప్పారు. ఆ రోజు కాంగ్రెస్‌వారు అధికారంలోకి రాకముందు మాకు అనేక విధాలుగా వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత తీరని అన్యాయం చేస్తున్నారు. వాగ్ధానాలు మరచిపోయారు. తీరని అన్యాయం చేసి అభివృద్ధిని ఒక్క కడప జిల్లాకే పరిమితం చేశారు. అభివృద్ధి అంతా కడప జిల్లాకే చేశారని ఒక లిస్ట్‌ని వారు చదివారు.

**మ. 1.00**

బహుశా ముఖ్యమంత్రి గారు విన్నారో లేదో నాకు తెలియదు. ఇక్కడ భూములమ్మి పులివెందులలో ఖర్చు పెడుతున్నారన్న విషయాన్ని ప్రస్తావించారు. మీరు దానికి జవాబు చెప్పివుంటే సంతోషించేవాళ్లం. అది పక్కన పెట్టి ఈనాడు చిన్నారెడ్డి గారు ఉపన్యాసమిస్తున్నారు. మిగతా మిత్రులు కూడా అనాడు హోం మినిస్టర్‌గా వుండి 610 జీవో గురించి ఏమి చేశావని నన్ను ప్రశ్నించారు. మీరు ఇవ్వాళ మంత్రి గారండీ.....

You can just ask your own chairman of the committee. ఆ కమిటీ ఛైర్మన్‌గారు ఇప్పుడున్నారో లేదో! వారినే అడగండి. ఎంటైర్ ఆంధ్రప్రదేశ్‌లో వున్న డిపార్ట్‌మెంట్ల నుండి ఆ రోజు ఇన్‌ఫర్మేషన్ తెప్పించాము. నూటికి నూరు శాతం చాలా డెప్త్‌గా మనిషి మనిషి లెవెల్‌కు పోయి స్టడీ చేసిన ఏకైక డిపార్ట్‌మెంటు హోం డిపార్ట్‌మెంటు. ఆ విధంగా రిపోర్టు తెప్పించి ఇచ్చిన చరిత్ర మాకున్నది మిస్టర్ చిన్నారెడ్డి గారూ! మేం మీలాగా తప్పుడుగా రెండు విధాలుగా గంట గంటకీ ఒక తీరుగా మాట్లాడలేదు. ఇదే ముఖ్యమంత్రిని ఆ రోజు సైమన్ రెడ్డీ గో బ్యాక్ అని చెప్పిన చరిత్ర మీకున్నదండీ! మీరా ఈ రోజు మాట్లాడుతున్నది? తెలంగాణాలో అభివృద్ధి సాగుతున్నదా? ఒకవైపు ఇక్కడున్న నీళ్లను పోతిరెడ్డిపాడు నుంచి ఎత్తుకుపోతుంటే నోరెత్తజాలని నీలాంటి వాళ్లు ఈనాడు అభివృద్ధి జరుగుతున్నదని మాట్లాడడానికి మీకు మనసు ఎలా ఒప్పింది? ఈవిధంగా మాట్లాడి మీరు ఎట్లా ఆత్మవంచన చేసుకుంటున్నారో ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోండి చిన్నారెడ్డి గారూ! ఒకవైపు గోదావరి నీళ్లను మలుపుకొనిపోయి ఈ ప్రాంతాన్ని శాశ్వతంగా ఎడారిగా మార్చడానికి రాజశేఖర రెడ్డి గారు ప్రయత్నం చేస్తుంటే పదవి కోసం ఆశపడి ఈనాడు నువ్వు మేం అన్యాయం చేశామని మాట్లాడతావా? ఈ ప్రాంతపు భూములమ్మి, నీళ్లు తీసుకుపోయి ఈ ప్రాంతాన్ని ఎడారిగా తయారు చేయడానికి ప్రయత్నం చేస్తావుంటే తెలంగాణా అభివృద్ధి జరుగుతున్నదని మాట్లాడతారా? ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మీరు ఏముద్ధరించినారయ్యా? ఇవ్వాళ 610 జీవో పై మీరేం చేశారు? ఆటలాడుకున్నారు. రోజుకొక తమాషా చేసుకుంటూ మీరేం చేశారని అడుగుతున్నావు. ఆ కమిటీలో సభ్యులుగా వుండి మేం సిగ్గుపడుతున్నాము. మేమేమీ చేయలేదని మీరు చెప్పిన మాటలు ప్రజలు నమ్మారు. కాబట్టే మేం ఓడిపోయామయ్యా! ప్రజలు మమ్మల్ని ఓడించి మిమ్మల్ని గెలిపిస్తే మరి ఈ నాలుగేళ్లలో ఏమి చేశారు? ఉన్న నీళ్లను ఎత్తుకుపోవడానికి, ఉన్న భూములను అమ్ముకోవడానికి ప్రయత్నం చేశారు. ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చడానికి ప్రయత్నం చేశారు. 610 జీవోను అమలు చేయడానికి చర్యలు తీసుకున్నామని, తెలంగాణా అభివృద్ధికి అనేక రకాలుగా న్యాయం చేస్తామని ఈనాడు గొప్పగా చెప్పుకుంటున్నారు.

( కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎ. దివాకర్ రావు గారిచే అంతరాయం)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః చెప్తానయ్యా, మా పార్టీ స్టాండ్ ఏమిటో కూడా చెబుతాను....... మీపార్టీ ఒక దుర్మార్గమైన పార్టీ. మోసపూరితమైన పార్టీ. ఇదొక డ్రామా కంపెనీ పార్టీగా మారింది.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః దేవేందర్‌గౌడ్ గారూ, మీరు చైర్‌ను అడ్రెస్ చేస్తూ మాట్లాడండి..... సభ్యులు సభ్యులు మీరే మాట్లాడుకోవడం మంచి పద్ధతి కాదు......

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మేడమ్‌స్పీకర్ గారూ, తెలుగుదేశం పార్టీ నాకు రాజకీయ జీవితమిచ్చిన తల్లి లాంటిది. నాకు రాజకీయ జీవితమిచ్చిన తల్లి లాంటి పార్టీ సమస్యల్లో వుందని చెప్పి నా చేతులూ, కాళ్లూ కట్టేసుకొని మీరు చేస్తున్న తమాషాలను భరిస్తున్నాను. ఈనాడు మీ యొక్క పాపాలు చాలా మితిమీరిపోతున్నాయి. ఈ విషయాన్ని మరచిపోవద్దు. అదే పరిస్థితి వచ్చిన్నాడు కాలికి గజ్జె కట్టుకొని ఊరూరా తిరిగితే రేపు 14వ తారీఖు నాడు సోనియా గాంధి కాలు పెట్టడానికి ఏవిధంగా భయపడుతున్నదో రేపు ఇదే కాంగ్రెస్ పార్టీకి చెందిన మీ ముఖ్యమంత్రి ఏ ప్రదేశంలో కాలుపెడతాడో అది కూడా మేం చూస్తాము. రేపు తెలంగాణా ప్రజానీకం ఏం చేస్తుందో, తెలంగాణా ప్రజానీకానికి ఏవిధంగా కాంగ్రెస్‌పార్టీ ద్రోహం చేస్తున్నదో, కాంగ్రెస్ పార్టీ పుట్టిన నాటి నుంచి ఇంతవరకు తెలంగాణా ప్రజానీకానికి ఏ విధంగా ద్రోహం చేసుకుంటూ

వస్తున్నదో చెప్పి మిమ్మల్ని దోషులుగా నిలబెడతాము. ఈ శాసనసభలో కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని ఏ శాసనసభ్యుడైనా కాలు పెడితే మేం శాశ్వతంగా ఈ ప్రదేశం నుంచి, పూర్తిగా రాజకీయాల నుంచి బైటికి వెళ్లిపోతాము. రేపు మహా సంగ్రామం జరుగుతుంది. ఎవరెక్కడికి పోతారో మీరే చూస్తారు. ఆ సంగ్రామంలో ద్రోహుల సంగతిని తెలంగాణా ప్రజానీకం ఏవిధంగా తేల్చబోతున్నారో మీరే చూస్తారు. ఏదో ఆ 16 మంది మోసం చేసి వుండవచ్చు. వాళ్ల పరిస్థితి ఏమిటో వారికి ఒక ఆలోచన లేదు. ఒక ప్లాన్‌లేదు. ఒక పద్ధతి లేదు. స్వార్థంతో మీ మాటలు నమ్మి మీ జోలెలో పడివుండవచ్చు. తెలంగాణా పౌరుషం ఏమిటో ఇంతవరకు మీరు ఇంకా చూడలేదు. రేపు ఆ రుచి ఏమిటో చూస్తారు. తెలంగాణా ప్రజల అగ్నిలో మీరందరూ మాడి మసైపోతారు. ఈ విషయాన్ని మరచిపోవద్దని నేను ఒక హెచ్చరిక చేస్తున్నాను. అవహేళన చేస్తున్నారు. నగుబాట్ల క్రింద చేస్తున్నారు. పూర్తిగా పిచ్చివాళ్లనుకుంటున్నారు. దిక్కులేనివాళ్లనుకుంటున్నారు. ఆ సంగతేందో, ఈ పౌరుషమేంటో, ఇక్కడి చరిత్ర సంగతేందో ఒక్కసారి పేద జనం, అట్టడుగు జనం కళ్లు తెరిచిన్నాడు ఇలాంటి రాజశేఖర రెడ్డి గారు, కాంగ్రెస్‌పార్టీ, మీ సోనియా గాంధి మసైపోతారన్న విషయాన్ని గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్ : అధ్యక్షా, శ్రీ దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ మంచి సలహాలిస్తారని, తెలంగాణా గురించి వారి పార్టీకి ఏమి ఆలోచన వుందో తెలియజేస్తారనుకున్నాను. కాని వ్యక్తిగతంగా మాట్లాడుతూ సోనియాగాంధి గారి గురించి, రాజశేఖర రెడ్డి గారి గురించి ప్రస్తావించారు. సోనియా గాంధి గారి గురించి, రాజశేఖర రెడ్డి గారి గురించి మాట్లాడే దమ్ము, సత్తా వున్న వ్యక్తి కాదాయన. నేను నీకు ఛాలెంజ్ చేస్తున్నాను. రేపే మేడ్చల్‌లో సభ పెడతా. నీకు దమ్ముంటే ఆపి చూపించు. ఎవరికి ఛాలెంజ్ చేస్తున్నావ్? మేం కూడా తెలంగాణా గడ్డ మీద పుట్టాం. ఇట్లా ఛాలెంజ్ చేయడం మంచిది కాదు. మా సోనియా గాంధి గారి విషయం తరువాత........ నేను రేపొస్తాను. నీవు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను. నీవు ఏ ప్లేస్‌కు రమ్మంటే ఆ ప్లేస్‌కు వస్తాను. దమ్ముంటే ఆపి చూపమని గౌరవ దేవేందర్‌గౌడ్‌గారికి నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

(శ్రీ ఎన్.దివాకర్ రావ్ గారిచే అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా.......................... అంతరాయం

డా. ఎన్.జనార్ధన రెడ్డి: మేడమ్ స్పీకర్, సభను ఆర్డర్‌లో పెట్టండి. దివాకర్ రావ్ గారిని నేమ్ చేయండి మేడమ్.....

మేడమ్ డెప్యూటీ స్పీకర్: మీరందరూ గమ్మునుంటే సభ ఆర్డర్‌లో వుంటుంది. మీరు మాట్లాడండి.......

డా. ఎన్.జనార్ధన రెడ్డి: అధ్యక్షా, చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ మేం మంత్రులుగా వున్నప్పుడు తెలంగాణ విషయం మాట్లాడడానికే భయపడేవాళ్లమన్నారు. ఆ రోజు జరిగిన అభివృద్ధి విషయంలో మేం మాట్లాడడానికి సిద్ధంగా వున్నాము. నేను చిన్నా రెడ్డిగారిని ఒకటే సూటిగా అడుగుతున్నాను. ఆనాడు TRPCC చైర్మన్‌గా 42 మంది శాసనసభ్యులను తీసుకుపోయి వనపర్తిలో బహిరంగ సభ పెట్టి nothing sort of Telangana అని ముఖ్యమంత్రి గారి చలవతో 42 మంది శాసనసభ్యుల సంతకాలు పెట్టించిఢిల్లీకి తీసుకుపోయి తెలంగాణా అవసరం లేదని చెప్పిన వ్యక్తి ఈ చిన్నారెడ్డి.

మ.1.10

ఆనాడు అపోజిషన్ లీడరుగా వున్న రాజశేఖర్‌రెడ్డిగారు చేవెళ్లలో పాదయాత్ర చేస్తే నల్ల జెండాలు చూపించి ' సైమన్ గో బ్యాక్ ' అని కరపత్రాలు పంచిన ఈ చిన్నారెడ్డిగారు .... మేడమ్, మేము ఒక్కటే అడుగుతున్నాం . మీరు మూడు రంగుల జెండా ప్రక్కన తెలంగాణా జెండాను పెట్టి, ఒక వైపు భారతదేశ జెండా కోడును ఉల్లంఘించి, తెలంగాణా గుర్తును దాని మీద పెట్టి ప్రచారం చేసుకుని , టిఆర్‌యస్‌తో కలిసి ఆరోజు కండువాలు మార్చుకుని , మళ్లీ టిఆర్‌యస్ పార్టీ వాళ్లను ద్రోహులని చెబుతున్నారు. సరే, వాళ్లను విడిచిపెడితే, మీరు చేసింది ద్రోహం కాదా, ఈరోజు మీ ముఖ్యమంత్రిగారు చేసింది ద్రోహం కాదా? మీరు ఆరోజు వాళ్ల జెండాలను, వాళ్ల కండువాలను ఎందుకు వాడుకున్నారని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఈరోజు ముఖ్యమంత్రిగారి మెప్పు కోసం వీళ్లు ఎంత ప్రాధేయపడుతున్నారు మేడమ్? ఏవిధంగా కాళ్లా వేళ్లా పడి మంత్రి పదవి తెచ్చుకున్నారో మాకు తెలియదా మేడమ్? ఈరోజు ఈయనగారు చెబుతున్నారు, ఒకవేళ పొత్తు సరిగా వుంటే తెలంగాణాలో మూడు సీట్లే గెలుస్తామని. ఆపొత్తుతో గెలిచిన మీవాళ్లందరూ కూడా ఈరోజు రాజీనామాలు చేసి ధైర్యం, దమ్ముంటే మళ్లీ గెలవండి . వాళ్లు 16 మంది రాజీనామా చేశారు, మీరందరూ కూడా రాజీనామా చేసి, నిజంగా మీకు శక్తి వుంటే, మళ్లీ పోటీ చేయండి, మా శక్తిని నిరూపించడానికి మిమ్ములను ఓడించడానికి సిద్ధంగా వున్నామని తెలియజేస్తున్నాను.

మేడమ్, సెకండ్ యస్ఆర్‌సి అన్నారు, నాలుగేళ్లు గడచిపోయింది. ఇంతవరకు ప్రణబ్ ముఖర్జీ కమిటి ముందు మీ పార్టీ అభిప్రాయం ఏమిటో చెప్పలేదు. ఆ సెకండ్ యస్ఆర్‌సి ఎక్కడికి పోయింది? మేడమ్, మోసం చేయడం వీళ్లకు వెన్నతో పెట్టిన విద్య . నిరుద్యోగులకు రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. యస్సీ, యస్టీ, బిసి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. రైతులకు పన్నెండు గంటల కరెంట్ ఇస్తామన్నారు. ఆరోజు టిఆర్‌యస్ పార్టీతో తెలంగాణా తెస్తాం, ఇస్తామని చెప్పారు. ఈరోజు వాళ్లను మీరే మోసం చేసి, వాళ్లనే ద్రోహులుగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

మేడమ్, చిన్నారెడ్డిగారు మా జిల్లా ప్రాజెక్టుల గురించి చెబుతున్నారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 90 రోజుల ఫ్లడ్ డేస్, అదే పోతిరెడ్డి పాడు ప్రాజెక్టుకు 30 రోజుల ఫ్లడ్ డేస్ అని అంటున్నారు. వీళ్లకు సిగ్గు శరం వుండాలి మంత్రి వర్గంలో కొనసాగడానికి. ఏవిధంగా కొనసాగుతున్నారు ? ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని, కల్వకుర్తి ఇరిగేషన్‌లో ఇంతవరకు ఏమి చేశారని అడుగుతున్నాను. రెండున్నర లక్షల ఎకరాలకు మాత్రమే పనులు జరుగుతుంటే, దాన్ని సమీక్షించే పరిస్థితుల్లో కూడా లేరు. ఇంత దీనాతిదీనంగా వున్నారు వీళ్లు . ఒకసారి అర్థం చేసుకోవాలి, రాష్ట్రంలో తెలంగాణా డెవలప్‌మెంటును విస్మరించారు. 120 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ అని అంటున్నారు, ఆ పార్టీ వాళ్లకు Semile Atrophy వచ్చింది, ఈరోజు వాళ్ల పార్టీకి చెవులు వినబడవు, పళ్లు ఊడిపోయాయి, మొత్తం జ్ఞాపకశక్తి పోతోంది, ఏమేమి వాగ్దానాలు చేశారో వాటిని పూర్తిగా మరచిపోయారు. సియం గారిని చెప్పమనండీ, ఆయన సెకండ్ యస్ఆర్‌సి అన్నారు. First SRC ను respect చేస్తామన్నారు. ప్రణబ్ ముఖర్జీ కమిటీ ముందు ఇప్పటి వరకు మీ పార్టీ అభిప్రాయం చెప్పలేదు. ఈరోజు అంటున్నారు, సరైన టైములో సరైన నిర్ణయం తీసుకుంటామని. ఇది తప్పు, కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోంది. మీకు మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్య, పుట్టుకతో వచ్చిన విద్య . మీరు మోసంతో బతుకుతున్నారు, మోసంతో జీవిస్తున్నారు, అదే మోసంతో మీ పార్టీ నశించిపోతుందని చిన్నారెడ్డిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ యం . ఏ. గఫూర్ ః మేడమ్ స్పీకర్, మేము టిఆర్‌యస్ పార్టీ యొక్క రాజకీయ అభిప్రాయాలతో విభేదించినప్పటికీ, టిఆర్‌యస్ పార్టీ యొక్క ఎజెండాతో మేము విభేదించినప్పటికీ..... ఈరోజు వాళ్లు 16 మంది రాజీనామా చేసి పోయారు కాబట్టి, వాళ్లు కొత్త విషయాలు చెప్పిందేమీ లేదు, ఇంతకు ముందు చెప్పిందే ఈరోజు కూడా చెప్పారు, మళ్లీ దాని మీద సభలో వివరణ అనవసరం, అల్టిమేటుగా ప్రజలే తేలుస్తారు, ఎవరి రాజకీయ భవిష్యత్తు అయినా ప్రజల చేతుల్లోనే ఉంటుందని మేము చెప్పాం . అయినా సరే, గౌరవ సభాపతిగారు వివరణ పేరుతో చర్చకు పెట్టడం జరిగింది. మేము సిపియం పార్టీ తరపున చెప్పదలుచుకున్నదేమంటే, ఇది ఆవేశకావేశాలు, సవాళ్లు ప్రతి సవాళ్లకు సంబంధించి కాదు, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన సమస్య , ఇది ఒక వ్యక్తికి సంబంధించిన సమస్య కాదు . దీన్ని కేవలం ఓట్ల రాజకీయానికి, సీట్ల రాజకీయానికి పరిమితం చేస్తే రాష్ట్ర ప్రజలందరికీ అన్యాయం చేసిన వాళ్లం అవుతాం, ఏ నినాదం తీసుకుంటే ఎక్కువ ఓట్లు వస్తాయనే పద్ధతిలో ఆలోచిస్తే రాష్ట్ర భవిష్యత్తుకు నష్టం కలిగించి, రాష్ట్ర భవిష్యత్తుకు అన్యాయం చేసిన వాళ్లుగా చరిత్రలో మిగిలిపోతాం, దయచేసి దీన్ని అందరూ ఆలోచించమని మనవి చేస్తున్నాను. ఆరోజు సిపియం పార్టీ తరపున చెప్పాం, యస్, కాంగ్రెస్ పార్టీతో ఆరోజు సీట్ల సర్దుబాటు చేసుకున్నాం, పరస్పరం పోటీ నివారించుకోవాలనే ఉద్దేశ్యంతో సర్దుబాటు చేసుకున్నాం . కానీ టిఆర్‌యస్ లాంటి పార్టీతో, వారి ఏకైక ఎజెండా తెలంగాణా రాష్ట్రం అయినప్పటికీ, అటువంటి పార్టీతో సీట్ల ఒప్పందం నష్టమనే అభిప్రాయాన్ని మా పార్టీ తరపున చెప్పాం . మేడమ్, రికార్డులో స్పష్టంగా చెప్పదలుచుకున్నాం, మేము సిపియం పార్టీగా ఆరోజు టిఆర్‌యస్ పార్టీతో ఒప్పందం చేసుకోలేదు. మేము పోటీ చేసిన చోట్ల, కాంగ్రెస్ పార్టీ మమ్ములను బలపరచిన చోట్లలో టిఆర్‌యస్ వాళ్లు మాకు పోటీగా చేశారు . మాకు బలం వున్న చోట్ల, మేము వారితో పోటీ చేశాం . టిఆర్‌యస్ రాజకీయ ఎజెండా – రాష్ట్రం నుంచి ఒక ప్రాంతాన్ని విడదీయాలనే ప్రయత్నంలో వుంది, మేము భాషా ప్రయుక్త రాష్ట్రాలను నమ్ముతున్నాం, రాష్ట్రంలో ఏ ప్రాంతమైనా వెనుకబడి వుంటే మన నిధులన్నింటినీ అవసరమైతే ఆ వెనుకబడిన ప్రాంతాలకు ఖర్చు పెడదాం, మన రాష్ట్రంలో వుండే ప్రజలందరీ సమైక్యాభివృద్ధి మన లక్ష్యంగా వుండాలనే అభిప్రాయంతో ఈ రాష్ట్రాన్ని కాపాడాలనే అభిప్రాయంతో మా పార్టీ వుంది. కానీ దురదృష్టం ఏమంటే, కాంగ్రెస్ పార్టీ సీట్టే ముఖ్యమని భావించింది. కాబట్టి తెలంగాణా రాష్ట్ర సమితి గుర్తును కండువా మీద ముద్రిస్తే, ఆ కండువాను భుజాల మీద వేసుకుని ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చారు. ఈరోజు ఈ సమస్యలన్నీ ఎందుకు వస్తున్నాయి? కాంగ్రెస్ పార్టీ యొక్క వైఖరి స్పష్టంగా వుంటే ఈ సమస్య వచ్చేదే కాదన్నది మా అభిప్రాయం . ఇప్పటికైనా స్పష్టత ఏమైనా వుందా?

గౌరవనీయులు గాదె వెంకటరెడ్డిగారు మొన్న గవర్నర్‌గారి ప్రసంగం మీద మాట్లాడుతూ, ఈ రాష్ట్ర సమైక్యాభివృద్ధి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే సాధ్యమవుతుందని చెప్పారు. వెన్వెంటనే కాంగ్రెస్ పార్టీ విప్‌గా వున్న గౌరవనీయులు శ్రీధర్‌బాబుగారు లేచి, గాదె వెంకటరెడ్డిగారు చెప్పింది కేవలం ఆయన వ్యక్తిగత అభిప్రాయమే తప్ప అది పార్టీ అభిప్రాయం కాదని చెప్పారు. ఇప్పటికీ ఏమి చెబుతున్నారంటే, ఇదంతా మూటగట్టి మేము ఢిల్లీకి తీసుకెళ్లి మా అమ్మగారి చేతుల్లో పెట్టాం, ఆ అమ్మ ఏది చెబితే అది తప్ప మరొకటి లేదని అంటున్నారు. గౌరవనీయులు సోనియాగాంధీగారు మీ పార్టీ అధ్యక్షురాలు కావచ్చు, నేను కాదనడం లేదు. కానీ ఒక జాతి, ఒక రాష్ట్రాభివృద్ధి, సమైక్యతా అంశం ఇమిడి వున్న ఇంత సీరియస్ ఇష్యూపై, తెలంగాణా అంటే ఎక్కువ సీట్లు వస్తాయా, లేక సెపరేటు రాష్ట్రమంటే ఎక్కువ సీట్లు వస్తాయా అన్నదే మేము పరిశీలిస్తామనే పద్ధతిలో ఈ రాష్ట్రాన్ని దిగజార్చే పరిస్థితిలో అధికార పార్టీ వుంది. మేము చాలా బాధపడుతున్నాం . ఇటువంటి వైఖరి కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం చాలా బాధాకరం . ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేశారు, ఏమి తేల్చారు? ఆ కమిటీ సమావేశం ఎప్పుడు జరిగింది, మళ్లీ ఎప్పుడు జరుగుతుంది? ఎప్పుడు తేల్చబోతున్నారు? మీరు తేల్చదలు

చుకోలేదు. ఇప్పటికీ మీరు రెండు గుర్రాల మీద స్వారీ చేస్తున్నారు. ఒకవైపు తెలంగాణాలో తెలంగాణా తత్వాన్ని రెచ్చగొడుతున్నారు, మరొక వైపు సమైక్య ఆంధ్రను మేమే champion చేస్తున్నామని పద్ధతిలో పోతూ అక్కడా ఓట్లు వేయించుకుంటున్నారు. ఇది దుర్మార్గమైన వైఖరి, ఇది సరైనది కాదు. మేము తెలంగాణాను బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారు. తెలంగాణా ప్రాంత ప్రాజెక్టులకు కేటాయిస్తున్న డబ్బులు, ఖర్చు పెడుతున్న తీరు చాలా అన్యాయంగా వుంది. ఈరోజు మాపార్టీ నాయకత్వాన సింగూరు నుంచి కాలి నడకన వచ్చారు.

మ. 1.20

సింగూరు ప్రాజెక్ట్ మెదక్ జిల్లాలో ఉంది. అక్కడివారు, మా ప్రాంతానికి త్రాగునీరు ఇవ్వకుండా హైదరాబాదుకు తరలించుకొని వెళ్లిపోతున్నారని అంటున్నారు. హైదరాబాద్‌కి కృష్ణావాటర్ ఇచ్చి సింగూర్ వాటర్ మాకు ఇవ్వండి లేదా గోదావరి వాటర్ ఇచ్చి సింగూర్ వాటర్ మాకు ఇవ్వండని చెబుతున్నారు. ఈ విధంగా చెబుతుంటే ప్రభుత్వం వైపు నుండి స్పందన లేదు. దేవాదుల ప్రాజెక్ట్ ఏమయ్యింది? ఎంత కాలం నుండి ఆ ప్రాజెక్ట్ పని నడుస్తుంది? ఒక్క పైప్‌లైన్ మాత్రమే పనిచేస్తుంటే అది కూడా పేలుపోయిన పరిస్థితి వచ్చింది. మా పార్టీ వాళ్లు అక్కడ నుండి పాదయాత్ర చేసుకుంటూ ఇక్కడికి వచ్చారు. ఎల్లంపల్లి ఏమయ్యింది? ఇచ్చంపల్లి ఏమి అయ్యింది? దుమ్ముగూడెం ప్రాజెక్టుకు ఎంత ఖర్చుపెట్టారు? తెలంగాణాలోని ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో మేము పూర్తి చేస్తాం, ఈ రకంగా డబ్బు కేటాయిస్తామని క్లియర్ మెసేజ్ మీరు ఇవ్వకుండా, తెలంగాణా ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చెయ్యకుండా చేస్తున్నారు. ప్రాంతీయతత్వం బ్రతికే ఉండాలని మీరు కోరుకుంటున్నారు. ఆ తత్వాన్ని, మీరు ఓట్ల కోసం సొమ్ము చేసుకుంటున్నారు. ఇది చాలా అన్యాయం. ఒక తెలంగాణా ప్రాంతమే కాదు, ప్రకాశం గాని రాయలసీమలో ఉన్న కర్నూలు, అనంతపూర్, చిత్తూరు ప్రాంతాలకు సంబంధించి ఇప్పుడు కమిటీ వేస్తామని చెబుతున్నారు. ఇది చాలా అన్యాయమైన వైఖరి. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అయ్యింది. వెనుకబాటుతనాన్ని శాస్త్రీయంగా నిర్ధారించి నిధులు కేటాయించమని మేము ఆరోజు రిప్రజెంటేషన్ ఇచ్చాము. ప్రభుత్వం ఏ విధంగానూ స్పందించలేదు. ఈరోజేమో కమిటీ వేస్తామని చెబుతున్నాను. ప్రజలను మరొకసారి మోసం చెయ్యాలని చూస్తున్నారు. నిజంగా, మీకు చిత్తశుద్ధి లేదు. ఈ రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి జరగాలి. సమైక్య రాష్ట్రంలోనే ఇది సాధ్యం అవుతుంది.

అధ్యక్షా, 610 జీవోకి సంబంధించి చాలా లొసుగులు ఉన్నాయి. అసలు హౌస్ కమిటీ పనిచెయ్యడం లేదు. స్టాల్ అయ్యింది. 610 జీవోను ఇంప్లిమెంట్ చేసే జీవోను క్లియర్‌గా ఇంప్లిమెంట్ చెయ్యాలి. మేము భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కట్టుబడి ఉన్నాము. ఒక భాష మాట్లాడే ప్రజలు సమైక్య అభివృద్ధి కావాలనే అభిప్రాయంతో మేమున్నాము, మేము ఏమీ దాచుకోవడం లేదు. ప్రణబ్ ముఖర్జీ కమిటీకి కూడా ఇదే చెప్పాము. సి.పి.ఐ(యం) పార్టీ సభ్యులు అడ్డుకుంటున్నారని ఏ.ఐ.సి.సి నాయకులు అంటున్నారు. సి.పి.ఐ(యం) పార్టీ సభ్యులు ఎక్కడ అడ్డుకుంటున్నారు? మేము మొదటి నుండి ఒకటే మాట చెబుతున్నాము. తెలంగాణా రాష్ట్రం ఇవ్వాలా వద్దా అని మీరు తేల్చాలి. సెకెండ్ ఎస్.ఆర్.సి అనేది చాలా భయంకరమైనది. ఇది భారతదేశంలో సమైక్యానికి చిచ్చు పెడుతుంది. తేనె తుట్టని కదిలిస్తున్నారు. విదర్భకి సంబంధించి ఏమి చెప్పారో దాని మీద ఏమి చేస్తారో కాంగ్రెస్ పార్టీనే చెప్పాలి. మీరు దాటవేసే పద్ధతిలో ఉన్నారు. ఇది అన్యాయమైన పద్ధతి. భాషా ప్రయక్త రాష్ట్రాల ద్వారానే ఈ దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని మా సిద్ధాంతం. ఆ సిద్ధాంతానికి మేము కట్టుబడి ఉన్నాము. టి.ఆర్.ఎస్ పార్టీ రాజకీయ

విధానాన్ని బలపరుస్తున్నాము. టి.ఆర్.ఎస్ పార్టీ వాళ్లు 16 మంది శాసనసభ్యులు రాజీనామాలు చేసి బయటకి వెళ్లినప్పుడు మళ్లీ వారి గుంంచి వ్యతిరేకంగా మాట్లాడడం సబబు కాదని సవినయంగా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాము.

శ్రీ చాడా వెంకట్‌రెడ్డి : అధ్యక్షా, ఈరోజు 16 మంది టి.ఆర్.ఎస్ పార్టీ శాసనసభ్యులు రాజీనామాలు చేశారు. బహుశ : ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈ విధంగా జరగడం ఇదే మొదటిసారి అనుకుంట ! వాళ్లు రాజీనామాలు చేసి వెళ్లినతరువాత మళ్లీ కారిఫికేషన్స్‌కు అవకాశం ఇచ్చారు. మాకున్నటువంటి సందేహాలు, అనుమానాలు నివృత్తి చేసుకోడానికి, మా పార్టీ వైఖరి తెలియజేయడానికి మీరు అవకాశం ఇచ్చారు. ఈ టి.ఆర్.ఎస్ పార్టీ శాసనసభ్యుల రాజీనామాలు ఒక విధంగా బాధపెట్టాయి. ఇది దురదృష్టకరమైన సంఘటనగా నేను భావిస్తున్నారు. శ్రీ డి. శ్రీనివాస్ గారు పి.సి.సి అధ్యక్షులుగా ఉన్నారు. ఆయన మాట్లాడుతూ ఆరోజు టి.ఆర్.ఎస్ పార్టీతో చేసుకున్న ఒప్పందాల గురించి చెప్పారు. వాస్తవంగా టి.ఆర్.ఎస్ పార్టీకున్న ఏకైక ఎజెండా ''ప్రత్యేక తెలంగాణా ". ఆయన మాట్లాడుతూ వారి కండువాలు మేము వేసుకున్నాము, మా కండువాలు వారు వేసుకున్నారని అన్నారు. టి.ఆర్.ఎస్ పార్టీ వాళ్లు ప్రత్యేక తెలంగాణాకి సంబంధించిన పది జిల్లాలకు సంబంధించిన కండువా వాళ్లు కప్పుకున్నారు. ఈరోజు జరిగిన విషయం హృదయవిదారకంగా ఉంది. కాంగ్రెస్, టి.ఆర్.ఎస్ పార్టీలు ఏ విధంగా ఒప్పందాలు వేసుకున్నారు, ఏ విధమైన పొత్తులు పెట్టుకున్నారు, ఏ విధమైన వ్యూహం పన్నారు అనేటివంటి విషయాలు స్పష్టంగా చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అందరం కలిసామని వారు చెప్పారు. వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ కూడా ఒక అవగాహనకు వచ్చాయి. మేము డైరెక్ట్‌గా టి.ఆర్.ఎస్ పార్టీతో ఒప్పందం చేసుకోలేదు. టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు మా పార్టీ సభ్యుల పైన కూడా పోటీ చేశారు.

అధ్యక్షా, టి.ఆర్.ఎస్ పార్టీతో ఏ విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారో శ్రీ డి. శ్రీనివాస్ గారు చదివి వినిపించారు. మేము తెలంగాణా సెంటిమెంట్‌ను అర్థం చేసుకుంటున్నామని చెప్పడం జరిగింది. సెకెండ్ ఎస్.ఆర్.సికి సంబంధించిన విషయాలు ఆలోచిస్తున్నామని కూడా పేర్కొన్నారు. మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికి, యు.పి.ఎ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏకాభిప్రాయం ద్వారా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రణబ్‌ముఖర్జీ కమిటీ వేసిన తరువాత అందరం ఆశించాము. టి.ఆర్.ఎస్ పార్టీ పుట్టకముందే, తెలంగాణా సామాజికంగా వెనుకబడి ఉందని మా అభిప్రాయాన్ని కూడా చెప్పాము. టి.డి.పి ప్రభుత్వ హయాంలో అనేక ఉద్యమాలు కూడా చేసాము. తెలంగాణాకు సంబంధించి ప్రత్యేక ప్యాకేజీలు కావాలని, ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో నిర్మించాలని చెప్పాము. అవన్నీ అమలు కాలేదు. రీజనల్ కౌన్సిల్స్ పెట్టమని కూడా చెప్పాము. ఏమీ అమలుకాలేదు. ఇవి తెలంగాణా ప్రజల మనసులలో నాటుకుపోయాయని, అది గుర్తించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు 16 మంది రాజీనామాలు చేసి తప్పు చేశారు, పొరపాటు చేశారు, రాజీనామాలు చెయ్యడం మంచిది కాదు అని ఇక్కడ మాట్లాడడం విడ్డూరంగా, విచిత్రంగా ఉంది. వాళ్ల ఎజెండా " ప్రత్యేక తెలంగాణా ". ఇప్పటికే నాలుగు సంవత్సరాలు అయ్యింది. వాళ్లు ఏమి ఆలోచించి, ఏమి ఆశించి గెలిచారో అది నెరవేరకపోతే ప్రజల దగ్గరకు ఏ మొహం పెట్టుకొని వెళ్తారు? ప్రణబ్ ముఖర్జీ కమిటీ సమావేశమే కాదు, ఆ కమిటీ నిర్ణయాలు తెలియడం లేదు. సెకెండ్ ఎస్.ఆర్.సి అంటున్నారు. సీనియర్స్ అని జూనియర్స్ అని కాంగ్రెస్ పార్టీలోనే భిన్నాభిప్రాయాలు ఉంటాయి. అది తేల్చరు. పెండింగ్‌లో పెడతారు.

సోనియాగాంధి గారి చేతిలో ఉందని చెబుతారు. ఆమె ఎప్పుడు పెదవి విపుతుందో తెలియదు ! తెలంగాణా కోసం ఎంత కాలం వేచి చూడాలని ప్రతిఒక్కరూ చర్చించుకుంటున్నారు. అలాంటి పరిస్థితులలో తెలంగాణాకి సంబంధించిన అంశంలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానాన్ని అవలంభిస్తుంది. రెండు నాలుకల ధోరణి అవలంభిస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే రాజకీయ అవకాశవాదంగా మలచుకుంటుంది. సీనియర్స్ ఒక మాట, జూనియర్స్ మరొక మాట మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి చప్పడం లేదు. ఇతర పార్టీల వైఖరి చెప్పమంటున్నారు, వాళ్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాంచుడు ధోరణి అవలంభిస్తుంది. టి.ఆర్.ఎస్ పార్టీ శాసనసభ్యుల రాజీనామాలు సమంజసం కాదు అని మాట్లాడుతున్నారు.
మ.1.30

తెరాస సభ్యులు రాజీనామా చేసి ఉండాల్సింది కాదని అంటున్నారు. అలా అనడానికి మీకు నైతిక హక్కు ఉందా అని అడుగుతున్నాను. మీకు అలా మాట్లాడే హక్కు లేదు. ఒక రకంగా చెప్పాలంటే, నీటిపారుదలకు సంబంధించి గానీ, ఇతర విషయాలకు సంబంధించి చూస్తే ప్రాజెక్టులు నిర్మించకుండా అన్నీ పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇచ్చంపల్లి ప్రాజెక్టుగానీ, దేవాదుల ప్రాజెక్టు పనులు గానీ పూర్తి చేయడంలో విఫలమవుతున్న పరిస్థితి ఉంది. 610 జీవో గురించి చెప్పాలంటే, నీటిపారుదల శాఖలో, విద్యాశాఖలో, హోంశాఖలోని ఉద్యోగులను వారి సొంత జిల్లాలకు పంపిస్తూ జారీచేయాల్సి ఉన్నా ఇంకా ఉత్తర్వులు పెండింగ్‌లో ఉంటున్నాయి. దానితో తెలంగాణ ఉద్యోగులు, ప్రజలు ఎంతో ఆవేదన చెందుతున్నారు. అమలుచేస్తున్నట్లు చెబుతున్నారు కానీ అమలుచేయకుండా నాన్చుడు ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు. వారు ఎడ్డోళ్లు కాదు, గుడ్డివారు కాదు, తెలివితక్కువ వాళ్లు అసలే కాదు. వారికన్ని విషయాలు తెలుసు. వారికి కూడా కొంత పరిజ్ఞానం ఉంది. సాంకేతిక పరిజ్ఞానం వెల్లివిరుస్తున్న ప్రపంచంలో మనం ఉన్నాం. అలాంటి దశలో మనం వారిని ఎంతో కాలం మోసం చేయలేం. ఎంతో కాలం పెండింగ్‌లో పెట్టలేం. ప్రత్యేక తెలంగాణ అంశం కాగితాలమీద ఉంటే పనికిరాదు. వాస్తవంగా అమలుచేసే పరిస్థితి రావాలి. అందువల్ల ప్రత్యేక తెలంగాణ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటి, పరిస్థితి ఏమిటని తెలియజేయాల్సిన అవసరముంది.

నిన్న పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు రాజీనామా చేసి వస్తుంటే రాష్ట్రానికి సంబంధించిన ఎంపీలలో ఏడ్చినవారున్నారు, నవ్వినవారున్నారు, ఆవేదన పడినవారున్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు, జూనియర్లు అంటూ వారిలో వారికి విబేధాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి దశలో ఇప్పటికైనా కూడా తెలంగాణ అంశానికి సంబంధించిన సమస్య పరిష్కరించకుండా పెండింగ్‌లో ఉంచితే సుడిగుండంలోకి వెళ్లినట్లవుతుంది, అగ్ని గుండంగా మారుతుంది. రోజు రోజుకు పరిణామాలు మన చేతులు దాటిపోయే పరిస్థితి ఉంటుంది. తెలంగాణలోని ప్రజల మనోభావాలను అర్థంచేసుకొన్న పార్టీగా సీపీఐ పార్టీ ఈ విషయాన్ని వెంటనే తేల్చమని, పరిష్కరించమని ప్రభుత్వాన్ని కోరుతున్నది. లేకపోతే పరిణామాలు రోజు రోజుకీ మారతాయని మనవిచేస్తూ, సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. క్లారిఫికేషన్ వద్దని చెప్పినా, చర్చించమని గౌరవస్పీకర్‌గారు చెప్పినందువలన పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకోమని మీద్వారా తెలియపరుస్తున్నాను.

•శ్రీ గాదె వెంకటరెడ్డి(పర్చూరు): అధ్యక్షా, ఈరోజు కొన్ని ప్రధానమైన అంశాలు మీద్వారా సభ్యుల దృష్టికి తీసుకరావాలనుకుంటున్నాను. ప్రప్రథమంగా స్వాతంత్ర్యం వచ్చిన నాటికి తెలంగాణ ప్రాంతం నైజాం

• An asterisk before the name indicates confirmation by the Member.

పరిపాలనలో ఉంది. 1700 –1800 మధ్య కాలంలో కోస్తా ప్రాంతం, రాయలసీమ ప్రాంతాలు కూడా నైజాం పరిపాలన కింద ఉన్నాయనే విషయం ఒకసారి గుర్తుచేసుకోవాలి. 17వ శతాబ్దంలో ఆనాడు కోస్తా జిల్లాలకు సంబంధించినంతవరకు బ్రిటీష్‌వారు లీజుగా తీసుకున్నారు, తరువాత వారు ఆ ప్రాంతాన్ని నైజాంనుంచి కొనుగోలు చేశారు. రాయలసీమ ప్రాంతానికి సంబంధించినంతవరకు సీడెడ్ జిల్లాలను టిప్పు సుల్తానుకు ఔరంగజేబుకు మధ్య జరిగిన యుద్ధంలో బ్రిటీష్‌వారికి దానం చేయడం జరిగింది.

మరో విషయమేమంటే తెలుగు భాష మాట్లాడేవారు ఆంధ్ర ప్రాంతంలోనే కాకాండా కర్ణాటకులో, తమిళనాడులో, ఒరిస్సాలో, నైజాం పాలనలోని హైదరాబాదులో ఉన్నారు. ఈ సందర్భంలో మీకు ఒక్క మాట మనవిచేయాలి. మొట్టమొదటినుంచి తెలుగు భాష మాట్లాడే ప్రజానీకం అంతా ఒకచోట ఉండాలనే నినాదం ముందుగా తెలంగాణలో వచ్చిందని కూడా మనవిచేస్తున్నాను.

1913లో బాపట్లలో మొదటి ఆంధ్ర మహాసభ జరిగింది. ఆ సభలో తెలుగు భాష మాట్లాడేవారందరూ కూడా ఒక రాష్ట్రంగా ఉండాలనే నిర్ణయం చేశారు. అంతకంటె ముందుగా భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుచేయాలనే తలంపు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీర్మానం చేశారు. 1929–30లో భాషా ప్రయుక్త రాష్ట్రాల వల్ల బాగా ఉపయోగం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఆలోచించింది. గతంలో ఇవన్నీ జరిగాయి. తెలుగువారంతా ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ విశాలంధ్ర కావాలని చేసిన నినాదం ఆంధ్ర ప్రాంతంలో కంటె తెలంగాణ ప్రాంతంలో బాగా మారుమోగిందనే విషయంలో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీగారు 1972లో చెప్పడం జరిగిందని తెలియజేస్తున్నాను. మాడపాటి హనుమంతరావుగారు, బూర్గుల రామకృ ష్ణారావుగారు, స్వామి రామానంద తీర్థగార్లు తెలంగాణ ప్రాంతంలో ఆంధ్రా సొసైటీ ఏర్పాటు చేసిన విషయం మీకు జ్ఞాపకం చేస్తున్నాను. వారందరూ కూడా విశాలాంధ్ర రాష్ట్రం కావాలని పట్టుపట్టారు. వారే కాదు కమ్యూనిస్టులు ఉద్యమంచేసిన విషయం కూడా అందరం గుర్తుచేసుకోవాలి. ఇప్పుడు సీపీఐ తమ అభిప్రాయం మార్చుకోవచ్చు కానీ అప్పటి కమ్యూనిస్టులు విశాలాంధ్ర కావాలనే నినాదంతో ఆంధ్ర ప్రాంతం, తెలంగాణా ప్రాంతం కలసిపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా అవతరించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటై ఇప్పటికి యాభై రెండు సంవత్సరాలు అయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్నో ఉద్యమాలు వచ్చాయి. అందులో మొట్టమొదటగా 1968–69లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా కావాలని ఉద్యమం వచ్చింది. ఈ సందర్భంగా ఇంకొక విషయం కూడా గుర్తు చేయాలి. విశాలాంధ్ర ఏర్పాటుచేయడానికి అప్పటి తెలంగాణలోని హైదరాబాదు రాష్ట్రంలోని 132 మంది శాసన సభ్యుల్లో 103 మంది అనుకూలంగా ఓటువేశారని మనవిచేస్తున్నాను. ఆ సందర్భంలో బూర్గుల రామకృష్ణారావుగారు, మాడపాటి హనుమంతరావుగారు చేసిన ప్రసంగాలు మీరొకసారి చూడండి. వారి ఉపన్యాసాలలోని భావాలేమిటో అర్థం చేసుకోండని చెప్పక తప్పదు. విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పడింది అంటే తెలంగాణ ప్రాంతానికి వ్యతిరేకంగా ఏర్పడింది కాదు. ఆనాటి హైదరాబాదు రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని కూడా గుర్తుచేస్తున్నాను. ఇప్పటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి యాభై రెండు సంవత్సరాలు అయింది.

తెలంగాణ ప్రాంతం అభివద్ధి చెందిందా లేదా అనే ప్రశ్న వచ్చినపుడు రాజేశ్వరరావుగారికి ఒక విషయం గుర్తుచేస్తున్నాను. ప్రత్యేక తెలంగాణ వచ్చినపుడు తెలంగాణ ప్రాంతంలోని నిధులన్నీ తీసుకెళ్లి ఆంధ్ర ప్రాంతంలో ఖర్చుపెడుతున్నారని ఒక వాదన లేవదీశారు. బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా

అప్పటి కేంద్ర ప్రభుత్వం జస్టిస్ భార్గవ కమీషన్‌ను వేశారు. భార్గవ కమీషన్ ఏమి చెప్పారో ఒకసారి మీకు గుర్తుచేస్తాను. తెలంగాణ ప్రాంతం బాగా వెనుకబడింది కాబట్టి, ఈ ప్రాంత అభివృద్ధికి ఎక్కువ నిధులు ఖర్చుపెట్టాల్సిన అవసరముందని, కావున అదనపు నిధులు ఇవ్వాలని చెప్పారు. తెలంగాణ ప్రాంతం అభివద్ధి చెందాలని కోరారు. తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ ఖర్చుపెడితే ఆంధ్ర ప్రాంతంవారు కానీ, రాయలసీమ ప్రాంతంవారు గానీ వ్యతిరేకించే స్థితిలో లేరు.

1994-99 మధ్య కాలంలో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని, ఆ విషయమై సభలో చర్చించాలని నిర్ణయించుకొని, ఆ చర్చను సభలో నేనే ప్రారంభించారు. వెనుకబడ్డ ప్రాంతాల గురించి ప్రత్యేకంగా తెలంగాణలోని వెనుకబాటుతనాన్ని గురించి చర్చ వచ్చింది. అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పుడు కాంగ్రెస్ పార్టీలు సభ్యులు ఇరవై ఆరు మంది మాత్రమే ఉన్నారు. ఆ సందర్భంగా కమ్యూనిస్టులు కూడా మాట్లాడారు. నేను ఒక విషయాన్ని మనవిచేస్తున్నాను. తెలంగాణ ప్రాంతం నిజంగా వెనుకబడి ఉండాలనే అపోహ కొంతమందిలో ఉంది. కరీంనగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గురించి ఇంతకు ముందే గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి చిన్నారెడ్డిగారు మాట్లాడారు. అందువలన ఇప్పటికైనా ఆంధ్ర ప్రాంతం కంటె తెలంగాణ ప్రాంతంలో పావలా ఎక్కువ ఖర్చుపెట్టండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అందరం కలిసి ఉండాలనే తాపత్రయం మాకు ఉందనే విషయం మరచిపోవద్దని మనవిచేస్తున్నాను.

ప్రాంతీయతత్వం గురించి కానీ, కులతత్వం గురించి గానీ, భాష విషయంలో గానీ ఉద్రేకపూరిత ఉపన్యాసాలు, ప్రసంగాలు చేసి, ప్రజల్ని రెచ్చగొట్టినట్లయితే ప్రజలు సులభంగా ఆకర్షితులవుతారు. ఆంధ్ర ప్రాంతంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు సుప్రీంకోర్టు తీర్పును ఆధారంచేసుకొని ముల్కీ నిబంధనలు పైనాల్టి అని పి.వి. చెప్పారు. అప్పుడు ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యేకాంధ్ర ఉద్యమం వచ్చింది. తెలంగాణ ప్రాంతంలో కూడా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఆ రెండు ఉద్యమాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు చేసిన ఫార్ములా ఆరు సూత్రాల పథకం. పెద్ద మనుషుల ఒప్పందం గురించి, అప్పటి భారత ప్రధాని 1972 ఆగస్టులో పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాన్ని ఒకసారి మనమందరం గుర్తుచేసుకోవాలని మనవిచేస్తున్నాను.
మ.1.40

ఆనాడు ఇందిరా గాంధీగారు ఒక్కటే చెప్పారు. Backwardness is not the criteria for creation of a new State. People are demanding for creation of new States with four or five districts ఈ విధంగా చేస్తే దేశం చివరికి చిన్నాభిన్నం అవుతుంది. 595 సంస్థానాలు ఆనాడు బ్రిటీష్ వారు ఇచ్చారు. ఆ విధమైన పరిస్థితి రాకుండా చూడాలని ఆనాడు ఇందిరా గాంధీ గారు చెప్పారు. అందుకనే ఆమె ప్రత్యేక రాష్ట్రానికి అంగీకరించలేదు, అభివృద్ధి జరిగింది. ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు వచ్చిన తరువాత , ప్రాజెక్టుల విషయంలో గానీ, రోడ్ల విషయంలో గానీ, పరిశ్రమల విషయంలో గానీ అన్ని ప్రాంతాల్లో శ్రద్ధ చూపించి తెలంగాణా ప్రాంతం అభివృద్ధి జరగాలని తెలియచేసినందుకు మేము ఎవరం బాధపడడం లేదు, మేమందరం సపోర్ట్ చేస్తున్నామనే మాట మీకందరకీ మనవి చేస్తున్నాను. అంతే కాదు 610 జీఓ వచ్చింది. 1985 లో 610 జీఓ వచ్చింది. ఆనాడు ఉన్న ఇరిగేషన్‌కు సంబంధించి 610 జీఓ రావడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం గిర్‌గ్లానీ కమీషన్ చేసింది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్లకు లోబడి నిర్ణయం అమలు జరపాలని అనుకొన్నప్పటికి కూడా తెలంగాణా ప్రాంత ఉద్యోగస్థులకు అన్యాయం జరుగుతుంది కాబట్టి దీన్ని

సరిదిద్దాలని నిర్ణయం చేసి, 1975 నుంచి తెలంగాణా ప్రాంత ఉద్యోగస్థులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దింది. 1985 లో 610 జీఓ ఇస్తే ఇంత వరకు దాన్ని పరిష్కారం చేయకపోతే చిత్తశుద్ధితోటి, పట్టుదల తోటి 610 జీఓను అమలు చేయాలని నిర్ణయం చేసి అమలు పరుస్తున్నటువంటి రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వాన్ని జీఓను అమలు చేయలేదు, చిత్తశుద్ధి లేదు అని మాట్లాడటం ధర్మం కాదని మీ కందరకు మనవి చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది, హైదరాబాద్ కేపిటల్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడేటప్పుడు ఎంత జనాభా ఉన్నది? ఈనాడు ఎంత జనాభా ఉన్నదో ఒక్కసారి ఆలోచించమని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం ఎనిమిదిన్నర కోట్ల మంది జనాభా ఉంటే మూడు కోట్ల ముప్పై లక్షల మంది జనాభా హైదరాబాదుతో కలిపి తెలంగాణలో ఉన్నారు. కాబట్టి 5 కోట్ల 20 లక్షల మంది అటు రాయలసీమ ప్రాంతంలో గానీ, కోస్తా ప్రాంతంలోగాని ఉన్నారు. వీరందరి అభిప్రాయాలు తెలుసు కోకుండా మేము విడిపోతాం, మీ అభిప్రాయాలు మాకు అక్కర లేదు, రాష్ట్రం ఏర్పడి 50 సంవత్సరములు అయిన తరువాత మాది మాకు ఇచ్చేయండి, మీరు వెళ్లిపోండి అనే వాదన ఎంత వరకు సమంజసం? అందువలన వారి యొక్క మనోభావాలు మనం కూడా దృష్టిలో పెట్టుకొని ఆలోచించవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

టిఆర్ఎస్ పార్టీ సభ్యులు రాజీనామాలు చేశారు. రాజీనామాలు చేసినందుకు మా పార్టీ సభ్యులు శ్రీనివాస్‌గారు, చిన్నారెడ్డి గారు చెప్పారు. మా పార్టీ తరుపున బాధపడ్తున్నాం, మీ నిర్ణయాన్ని వాపసు తీసుకోండి, మనమంతా కలసి ప్రయాణం చేశాము. సిపిఐ, సిపిఎమ్, టిఆర్ఎస్‌లతో కలసి ప్రయాణం చేసామని ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. వారి నిర్ణయాన్ని వాపసు తీసుకోమని చెప్పారు, దాన్ని మేమందరం పరిపూర్ణంగా సమర్ధిస్తున్నామనే మాటను మనవి చేస్తున్నాను. కానీ ఒక్క విషయం మాత్రం మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఒప్పందాలను గురించి చెప్పారు. ఆనాడు కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న ఒప్పందం గురించి చెప్పారు. దాని ప్రకారం ఫజల్ ఆలి కమీషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం విదర్భ విషయం గానీ, తెలంగాణా విషయం గానీ పరిష్కారం కావాలంటే the only solution is to have a second SRC. That is the gist of the resolution. That is the Agreement that has been reached between TRS and Congress and that was signed by both the Parties. అయితే నేను ఫోన్‌లో సరిగా వినలేదు, ఇప్పుడు మాట్లాడితే నరేంద్ర గారు చెప్పారు అని చంద్రశేఖర్‌రావు గారు మాట్లాడటం ఎంత వరకు సమంజసమైన మాట అని మనవి చేస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ ఈ సందర్భంగా ఎలక్షన్స్ జరిగినాయి. 25 సీట్లిస్తే సరిపోతుందని శ్రీ చిన్నారెడ్డి గారు చెప్పారు. కానీ 42 సీట్లు కన్సిడర్ చేశారు. అటు CPI,CPM, TRS అందరమూ కలసి సీట్లు సర్దుబాటు చేసుకొని పోటీచేశాము. ప్రజా వ్యతిరేకమైనటువంటి తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఓడించాలనే ఉద్దేశంతో అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. కానీ అగ్రిమెంటుకు భిన్నంగా TRS పార్టీ 56 స్థానాల్లో పోటీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేను ఒక చిన్న విషయం మనవి చేయదలచుకున్నాను. CPI, CPM కమ్యూనిస్టు పార్టీల సిద్ధాంతం ఏమిటంటే సమైక్య రాష్ట్రం కావాలని వారి సిద్ధాంతం. కానీ పోటీ చేసిన టిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు దక్కలేదు, we should not forget about that. కొన్ని సీట్లలో డిపాజిట్లు కూడా పోగొట్టుకోవడం జరిగిందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. చిన్నారెడ్డి గారు చెప్పని విషయం ఒకటి ఉంది. 11 సీట్లల్లో ఏదైతే తెలుగుదేశం పార్టీ తెలంగాణాలో గెలిచిందో, వాటిలో దాదాపు 9 సీట్లు టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా గెలిచిందనే విషయాన్ని మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. కానీ తెలుగుదేశం పార్టీ సమైక్య రాష్ట్రం కావాలని అంటున్నది. టిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం కావాలని అంటున్నది. కమ్యూనిస్టు పార్టీలు సమైక్య రాష్ట్రం కావాలని అంటున్నాయి. ఆ పార్టీల మీద పోటీ చేసి

డిపాజిట్లు కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీ ఈ విషయాన్ని ఆలోచించకుండా మాకు ప్రజా బలం ఉంది, ప్రజలంతా తెలంగాణా కావాలని కోరుకుంటున్నారనే మాట అనడం ఎంత వరకు సమంజసమో ఆలోచించమంటున్నాను గానీ నేను వేరే విధంగా చెప్పడం లేదు.

తరువాత జిల్లా పరిషత్తు ఎన్నికలు జరిగాయి, మున్సిపాలిటీ ఎన్నికలు జరిగాయి. టిఆర్ఎస్ పరిస్థితి ఏమిటో నేను చెప్పనవసరం లేదు. AICC సెక్రటరీ దల్బీర్‌సింగ్ ఒకసారి వచ్చారు. తెలంగాణా ప్రాంతంలోని అన్నీ జిల్లాలలో ఆయన పర్యటించారు. ఇక్కడ ఉన్న పెద్దలకు ఆ విషయం గుర్తుందో లేదో, నేను జ్ఞాపకం చేస్తున్నాను. ఆయన ఒక రిపోర్టు సబ్‌మిట్ చేశారు. ఎక్కడికెళ్లినా సర్పంచులు గానీ, జిల్లాపరిషత్తు మెంబర్లు గానీ, జిల్లా పరిషత్తు ఛైర్మన్లు గానీ తెలంగాణా కావాలని ఆనాడు డిమాండ్ లేదు, అడగలేదనే మాట ఆయన రిపోర్టు రాసారనే మాటను నేను మనవి చేస్తున్నాను. ఆనాడు సత్యనారాయణ రావు గారు, పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉంటే నేను వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నాను. ఆయన కూడా మాట్లాడారు, ఏమయ్యా పంచాయతీ రాజ్ మీటింగులు పెట్టాము, కానీ ఎవరూ కూడా ప్రత్యేక తెలంగాణా కావాలని అడుగలేదు, ఏమిటి ఈ విచిత్రము? నాకు తెలంగాణా కావాలని మనస్సులో ఉన్నప్పటికీ వీరెవరూ అడగడం లేదేంటని అన్నారనే విషయం కూడా నేను మనవి చేస్తున్నాను.

కానీ దురదృష్టవశాత్తూ కొన్ని ప్రత్యేక కారణాల వలన కరీంనగర్‌కు బై ఎలక్షన్స్ రావడం జరిగింది. కరీంనగర్‌కు బై ఎలక్షన్స్ వచ్చిన తరువాత ఏ విధంగా ఓటింగ్ జరిగింది? ఎలా కాంగ్రెస్ వాళ్లు ఉన్నారు? ఎలా తెలుగుదేశం వాళ్లు ఉన్నారు? ఎలా టీఆర్ఎస్ వాళ్లు ఉన్నారు? అని పూర్తి వివరాలలోకి నేను పోదలచుకోవట్లేదు. దురదృష్టవశాత్తూ రెండు లక్షల ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అంత మాత్రాన తెలంగాణా ప్రాంత ప్రజానీకం అంతా సెంటిమెంటు పేరు తోటి ఈ రాష్ట్ర విభజన కావాలని కోరుకుంటున్నారనే వాదన ఎంత వరకు సమంజసం? అనే విషయాన్ని ఆలోచించవలసిందిగా కోరుచున్నాను. మేమంటున్నాము 1969 లో ఆంధ్రప్రదేశ్ లో ఆంధ్ర ప్రాంతం ప్రత్యేకం కావాలని. అలాగే తెలంగాణా ప్రాంతం వారికి తెలంగాణా రాష్ట్రం కావాలనే సెంటిమెంట్ చాలా బలంగా ఉంది. అంటే సెంటిమెంటు పేరు ఒక్క బై ఎలక్షన్స్‌లో మెజారిటీ వచ్చిందనే పాయింటుతోటి ఈనాడు తెలంగాణా ప్రాంతం అంతా కూడా సెంటిమెంటు బాగా ఉంది, సెంటిమెంటు తోటి రాష్ట్రాలు ఏర్పాటు చేయాలనే వాదన ఎంత వరకు న్యాయం? రాయలసీమ వాళ్లు సెంటిమెంటు పేరుతోటి మాకు రాష్ట్రం కావాలని అంటున్నారు. నిన్న ఓవైసీ గారు కూడా హైదరాబాదు స్టేట్ గురించి చెప్పారు. ఉత్తరాంధ్ర వాళ్లు ప్రత్యేక రాష్ట్రం కావాలంటున్నారు. సర్కార్లు కావాలంటున్నారు. సెంటిమెంటు అనే పేరుతోటి ఈ రాష్ట్ర విభజన జరిగితే ఈ రాష్ట్రమే కాదు, దేశంలోని అనేక ప్రాంతాల్లో సెంటిమెంటు మాకు కావాలని, రెండు జిల్లాల వారు, మూడు జిల్లాల వారు, నాలుగు జిల్లాల వారు మాకు రాష్ట్రాలు కావాలి ప్రత్యేక రాష్ట్రం చేయమంటే ఈ దేశం పరిస్థితి ఏమవుతుందో ఏ విధంగా న్నాభిన్నమవుతుందో ఆలోచించవలసిన అౌసరం ఉంది. బ్రిటీష్‌వారు 595 సంస్థానాలు పెట్టిన పరిస్థితి పునరావృతమవుతుంది.

అందువలన నేను మనవి చేసేదేమంటే ప్రత్యేక రాష్ట్రాలు కావాలని ఎందుకు కోరుకుంటున్నారో కారణాలు వేరు కావచ్చు. Sentiment should not be the criteria for creation of a new State - అనే మాట నా అభిప్రాయం. కొంత మంది డిఫర్ కావచ్చు అయినప్పటికీ that is the only thing which we can make it clear అనే మాటను మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇంకొక విషయం ఏమిటంటే డీలిమిటేషన్ అయిపోయింది. అంతకు ముందు 107 స్థానాలు తెలంగాణా ప్రాంతంలో ఉండేవి. 187 స్థానాలు

ఆంధ్ర ప్రాంతంలో ఉండేవి. కానీ డీలిమిటేషన్ అయిన తరువాత 119 స్థానాలు తెలంగాణాకు వచ్చాయి. ఆంధ్ర ప్రాంతంలో తగ్గిపోయింది. 12 స్థానాలు తగ్గిపోతే వాటిలో కోస్తా జిల్లాలో 11 స్థానాలు తగ్గిపోగా, రాయలసీమలో ఒక స్థానం తగ్గిపోయింది. ఆ 12 స్థానాలు కూడా హైదరాబాదు లో రెండు స్థానాలు పెరిగితే, రంగారెడ్డిలో 8 స్థానాలు, అంటే హైదరాబాదు, రంగారెడ్డి కలిపి 10 స్థానాలు పెరిగాయనే విషయం మనం మరచి పోకూడదు. అది కూడా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జనాభా వలన, కేవలం తెలంగాణా ప్రాంతం నుంచి వచ్చిన జనాభా మాత్రమే కాదు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన ప్రజానీకం కూడా ఇక్కడ సెటిల్ అయ్యారు. ఇక్కడ స్థానాలు ఏర్పాటు చేసుకున్నారు. స్థానాలు ఏర్పాటు చేసుకొని వివాహాలు చేసుకున్నారు, ఆంధ్రప్రాంతానికి, తెలంగాణా ప్రాంతానికి బంధం బాగా పెరిగిపోయింది.

మ. 1.50

వివాహాలు జరుపుకున్నారు, చేసుకుంటున్నారు. ఇప్పుడు ఆంధ్రా ప్రాంతానికి, తెలంగాణా ప్రాంతానికి బంధం బాగా పెరిగిపోయింది, మరి వాళ్ల పరిస్థితి ఏమిటి? సేఫ్టీ ఏమిటనే విషయాలు వచ్చినపుడు బాంబే చూడండి ఈనాడు. రాజ్ థాకరే... ఆయన తండ్రి ఇంకొకరున్నారు, ఆయనేమంటున్నారు? క్విట్ బాంబే అంటున్నారు. ఆ క్విట్ బాంబే అనే స్లోగన్ ఎంతవరకు న్యాయమనే మాట మీకు మనవి చేస్తున్నాను. అంటే ఇతర ప్రాంతాల వారు ఎవరూ కూడా బాంబేలో వుండటానికి వీల్లేదన్నమాట. బాంబే బాగా డెవలప్ అయ్యింది. అంటే బాంబే ఎట్లా డెవలప్ అయ్యిందండీ?

(ముంబాయి అంటూ కొంతమంది అధికార పక్ష సభ్యులు గుర్తు చేసారు.)

అందువల్ల ముంబాయి ఎట్లా డెవలప్ అయ్యిందండీ? Is it only because of the efforts of Mumbai people and Maharashtra people. It is the effort of all people of various parts of the country. They assembled there. They developed Bombay. Now, they want all these people to quit Mumbai. Is this justified అనే విషయాన్ని కూడా ఒకసారి ఆలోచించాలని కూడా నేను మనవి చేస్తున్నాను. ఇక్కడ కూడా, ఈ హైదరాబాదు పట్టణంలో వున్నటువంటి ప్రజానీకం అయ్యా మీరెళ్లిపొండి, మీరు ఇక్కడ పనికిరారు అని అంటే ఆ పరిస్థితి రాకూడదు. ఆ స్లోగన్ మంచిది కాదు, ఆ ఆలోచనా విధానం మంచిది కాదు. Sons of the soil అనే మూమెంట్ ఇదివరకు ముంబాయిలో తీసుకువచ్చారు, అది ఫెయిల్ అయ్యింది. ఆ పద్ధతిని ఇప్పుడు కొత్త థాకరే వచ్చారు, రాజ్ థాకరేనా ఎవరు? ఆయన పెట్టాడు. అటువంటి ఆలోచనా విధానం ఏదైతే వుందో, అది మంచిది కాదనే మాట మీకు మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయం కూడా మనం ఆలోచించుకోవాల్సిన అవసరముంది. ట్యాక్సులున్నాయి. ట్యాక్సులు అమలయిన తరువాత భారతదేశం మొత్తం మీద కొన్ని లక్షలకోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రవేశపెడితే అందులో లక్ష కోట్లు డిఫెన్స్‌కే ఎలాట్ చేసారు. ఎవరి డబ్బయ్యా ఇది? కాబట్టి మాకు ముంబాయిలో ఇంత ఆదాయం వుంది, హైదరాబాదులో ఇంత ఆదాయం వుంది, లేకపోతే మద్రాసులో ఇంత ఆదాయం వుంది, కనుక మా డబ్బు మాకు ఖర్చు పెట్టాల్సిందేను, మీరు వేరే చోట ఖర్చుపెట్టడానికి వీల్లేదు అంటే ఎక్కడ నుంచి తీసుకొచ్చి పెట్టింది ఈ డబ్బంతా. ఇది సమగ్ర భారతదేశం. ఈ సమగ్ర భారతదేశంలో ఎక్కడైనా కొన్ని రైళ్లు వెయ్యాల్సి వస్తే, కొన్ని చోట్ల విమానాశ్రయాలు కట్టవలసి వస్తే, డిఫెన్స్‌కు ఖర్చు పెట్టవలసి వస్తే ఇదంతా కూడా ప్రజలకు సంబంధించిన సమస్యలు కాబట్టి, ఒక ప్రాంతం డబ్బు, ఒక ప్రాంతం అని చెప్పి మాట్లాడటం, మరి ఆ మాటల్లో కూడా దోపిడి అని మాట్లాడటం మంచిది కాదు. ఎవరు ఎవర్ని దోపిడీ చేసారండీ? నాకర్థం కావటం

లేదు. ఈనాడు దోపిడీ అనే పదాలు, దగా అనే పదాలు, మోసం చేసారు అనే పదాలు వాడితే ఎంతవరకు న్యాయం, ఎంతవరకు ధర్మం? ఈ ప్రజానీకం అంత మాట్లాడినంత మాత్రాన, రెచ్చగొట్టినంత మాత్రాన అంత తెలివి తక్కువగా లేరని నేను అనుకుంటున్నాను. ఏదేమైనా భాష కూడా కొంచెం నేర్చుకోవాల్సిన అవసరం వుందని మీకు మనవి చేస్తున్నాను. మరణ శాసనం కాంగ్రెసుకు అంటున్నారు. భారతదేశంలో ఎన్నో సంవత్సరాలుగా వున్నటువంటి కాంగ్రెసు పార్టీకి మరణ శాసనం అంటున్నారు. ఏదో ప్రాంతీయ పార్టీకి ఏదో నాలుగు సీట్లున్నాయి, పది సీట్లు వస్తాయి అనే పాయింట్‌తో మరణ శాసనం, సోనియా గాంధీ గారిని ఇప్పుడే తిట్టి మనం పొరపాటు పడ్డామని నేను మనవి చేస్తున్నాను. The speeches made by Sri K. Chandra Sekhar Rao before coming to the agreement should also be kept in mind. ఆనాడు కూడా సోనియా గాంధీ గారిని గురించి మాట్లాడినాడు. కానీ సోనియా గాంధీ గారు పెద్ద హృదయంతో, కాంగ్రెసు పార్టీ పెద్ద హృదయంతో, మంచి మనస్సుతో షేక్‌హ్యాండ్ ఇచ్చి చేస్తే, అయిన తరువాత కొన్నాళ్లు క్యాబినెట్‌లో వున్నప్పుడేమో సోనియా గాంధీ గారి గురించి ఏం మాట్లాడలేదు, క్యాబినెట్ పోయిన తరువాత ఈనాడు మాట్లాడుతున్న పద్ధతులు, వ్యవహారం ఆలోచిస్తే బాగా లేదనే మాట మీ అందరికీ కూడా మనవి చేస్తున్నాను.

అంతేకాదు, హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి క్యాపిటల్. ఒకసారి బిజెపి పార్టీ వారి వ్యవహారం కూడా ఈ సందర్భంగా ఆలోచించుకోవాల్సిన అవసరం మనకుంది. కాకినాడలో తీర్మానం చేసారు, రెండు రాష్ట్రాలు కావాలని తీర్మానం చేసారు. తీర్మానం చేసి వెనక్కు తగ్గినారు. తరువాత ఎన్‌డిఏ గవర్నమెంట్ వచ్చింది. ఎన్‌డిఏ గవర్నమెంట్‌లో తెలుగుదేశంతో సంబంధాలు పెట్టుకోవాలన్నారు. తెలుగుదేశంతో సంబంధాలు పెట్టుకొని పోటీ చేసారు. తెలుగుదేశం యొక్క సిద్ధాంతమేమిటయ్యా అంటే, ఇంటిగ్రేటెడ్ స్టేట్. కాబట్టి అప్పుడు ఈ ప్రత్యేక రాష్ట్రం విషయం గాని, దాని విషయం ప్రస్తావనే చేయలేకపోయినారనే విషయాన్ని మీకు జ్ఞాపకం చేస్తున్నాను. అద్వానీ గారు చెప్పిన విషయము. మీకొకసారి జ్ఞాపకం చేస్తున్నాను. హైదరాబాదులోనో ఎప్పుడో చెప్పారాయన. జార్కండ్ రాష్ట్రం ఏర్పడినా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రం ఏర్పడినా, ఉత్తరాంచల్ రాష్ట్రం ఏర్పడినా వాళ్లకు క్యాపిటల్ లేదెక్కడా. విడిపోయినారు. ఇక్కడ క్యాపిటల్ వుండి కూడా సెపరేట్ రాష్ట్రం కావాలని కోరుకోవడం ఎంతవరకు సమంజసం అనే విషయం కూడా అద్వానీగారు చెప్పారనే విషయం మీకొకసారి జ్ఞాపకం చేస్తున్నాను. పూర్వ చరిత్ర జ్ఞాపకం చేస్తున్నాను తప్పితే, దీని విషయం కూడా ఆలోచించమని మనవిచేస్తున్నాను. అటువంటి బిజెపి పార్టీ, ఈనాడు మళ్లా తెలంగాణ రాష్ట్రం కావాలని కోరుకొనుట అవకాశవాదానికి నిదర్శనము. తెలుగుదేశం పార్టీ, సిపిఐ, సిపిఎంను దగ్గరకు చేర్చుకోవాలని ప్రయత్నం చేస్తుంది పాపం. సెపరేట్ రాష్ట్రం కావాలని మేము కోరుకోవడం లేదు, సమంజసం అనేటువంటిది వాళ్ల యొక్క పాలసీ. మాది బి.ఎల్. పాలసీ కాదు. వాళ్లది బిఎల్ పాలసీ అని చెప్పక తప్పదని మీ అందరికీ మనవి చేస్తున్నాను. మరి సిపిఐ పార్టీకి సంబంధించినంతవరకు ఎందుకు మార్చుకున్నారో మాకు తెలియదు గాని, ఇప్పటికైనా సరే ముఖ్యమంత్రి గారు గాని, మా వాళ్లందరూ కూడా చెబుతున్నారు, అయ్యా మనమందరం కూడా కలిసుందాం రండి, ఏవైనా అభిప్రాయ భేధాలు గాని, అభివృద్ధి కార్యక్రమాల్లో గాని, మా విధానాల్లో గాని ఏవైనా లోపాలు వుంటే మనం మాట్లాడుకుందాం, చేద్దాం, మళ్లీ కలిసి ప్రయాణం చేద్దాం అనే భావనతో ముఖ్యమంత్రిగారు గాని, మా పార్టీ వాళ్లు గాని ఆలోచిస్తున్నారు. ఇంకా టిఆర్ఎస్ కూడా అనుకున్న ప్రకారం సక్రమంగా వస్తే వారిని కూడా కలుపుకుపోవాలన్న ఆలోచన వున్న పార్టీ ఇది. జాతీయ దృక్పథం, All India Party. ఈ జాతీయ పార్టీ ఏదో సంకుచిత భావాలతో, ఏదో ఒక్క రాష్ట్రానికి సంబంధించిన ప్రాంతీయ పార్టీ కాదు అనే మాట మీ అందరికీ మనవి చేస్తున్నాను.

సెకండ్ ఎస్.ఆర్.సి. మా సిద్ధాంతం అని అన్నాము. తెలంగాణ కాంగ్రెసువాదులంతా కూడా, శాసన సభ్యులందరూ కూడా అడిగితే, సోనియా గాంధీ గారికి కూడా మెమొరాండం ఇస్తే వారు ప్రణబ్ ముఖర్జీ కమిటీ

వేసినారు. ప్రణబ్ ముఖర్జీ కమిటి ఒక తీర్మానం చేసి ఒక నిర్ణయానికి వచ్చింది. ఏంటయ్యా అంటే, భారతదేశంలో వున్న పార్టీలలో మనది ఆల్ ఇండియా పార్టీ, వివిధ రాష్ట్రాల్లో వున్నవారందరూ చాలా రాష్ట్రాలు కావాలని కోరుకుంటున్నారు, కాబట్టి ఏదో ఒక్క రాష్ట్రానికి పరిమితం కాకుండా, ఇన్ని భావాలను, వాళ్ల మనస్సులను, వాళ్ల విషయాలను కూడా దృష్టిలో పెట్టుకుని చేయాలంటే the only solution is the Second SRC అని కాంగ్రెసు పార్టీ తీర్మానం పాస్ చేసిందనే మాట మీకు మనవి చేస్తున్నాను. కాంగ్రెసు పార్టీ తీర్మానం పాస్ చేసిన తరువాత మరి మా వాళ్లు కూడా కొంతమంది సెకండ్ ఎస్.ఆర్.సి. వెయ్యాలనంటే, అట్లాగే కమ్యూనిస్టు పార్టీ వాళ్లు గాని, వీళ్లు గాని, సెకండ్ ఎస్.ఆర్.సి. గాని వేస్తే ఇది మంచిది కాదనే అభిప్రాయం వ్యక్తం చేయడం కూడా జరిగింది. కానీ సెకండ్ ఎస్.ఆర్.సి.ని, టి.ఆర్.ఎస్. వాళ్లు మా గవర్నమెంట్‌లో చేరిన తరువాత చాలా తొందరగా పరిష్కారం చేసుకోవాలనే అభిప్రాయంతో కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో అన్ని పార్టీల యూపిఏ పార్టీల భిప్రాయాలు, దేశంలోని పార్టీల యొక్క అభిప్రాయాలు తీసుకుని దయచేసి కమిటీ వేయండని చెప్పిందెవరంటే టిఆర్ఎస్ వాళ్లే. ఎప్పుడూ కూడా సెకండ్ ఎస్ఆర్సికి కాలం గడవడానికి, ఆలస్యం కావడానికి కారణభూతులెవరైనా వున్నారంటే అది టిఆర్ఎస్ పార్టీ అనే మాట మీ అందరికి మనవి చేస్తున్నాను.

ఇందాక ఒక విషయంలో మన చిన్నారెడ్డి గారు చెప్పినారు, వారిని అప్రిషియేట్ చేస్తున్నాను. అదే వాదనతో, సెకండ్ ఎస్అర్సి అనే పాయింట్ మీద నిలబడి వున్నట్లైతే సెకండ్ ఎస్ఆర్సి వేసే వాళ్లు, ఎప్పుడో ఈ సమస్య పరిష్కారం అయ్యేది. అవునో, కాదో తేలిపోయేదనే విషయం కూడా చెప్పడం జరిగింది. కాబట్టి ఈ తెలంగాణ రాష్ట్ర మేదైనా వచ్చేదుంటే, ఏదైనా ఆలోచన హైకమాండ్ వాళ్లకు వుంటే, ఏదైనా సెకండ్ ఎస్.ఆర్.సి. మొదటల్లోనే వేసినట్లైతే, ఈ సమస్య పరిష్కారం అయ్యేది గాని, ఇప్పటిదాకా సెకండ్ ఎస్.ఆర్.సి. వద్దని మీరే మాట్లాడారు, ప్రణబ్ ముఖర్జీ కమిటీ కావాలని టి.ఆర్.ఎస్. చెప్పారు, ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేసారు. కానీ, ఇంకా ఏదో చెబుతున్నారు, అన్ని పార్టీలవాళ్లేదో ఒప్పుకున్నారంట, మరి ఈ రోజు కాంగ్రెసు పార్టీ దానికి స్టాండ్ చెప్పలేదు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. రఘువంశ్ ప్రసాద్ సింగ్ కమిటిలో మెంబరుగా వున్నాడు. రఘువంశ్ ప్రసాద్ సింగ్ చెప్పిన మాటలు ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను మీకు. అధ్యక్షా, ఇంతవరకు 70 మంది పార్లమెంటు సభ్యులు మాత్రమే వ్రాతపూర్వకంగా మాకమిటీకి ఇచ్చినారు గాని, మిగిలిన వారెవ్వరూ వ్రాతపూర్వకంగా ఇవ్వలేదని చెబుతూ ఒకసారి ఆయన స్టేట్ మెంట్ కూడా ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం అంటున్నారు వారు. అసలు శాసన సభతో మాకు సంబంధం లేదు, తెలంగాణ ఇచ్చేందుకు రాజశేఖర్‌రెడ్డి అడ్డువస్తున్నాడు, మాకు తీర్మానం పాస్ చేయించండనే పద్ధతి కూడా వాళ్లంతట వాళ్లు పెట్టుకున్నారు. రఘువంశ్ ప్రసాద్ సింగ్ గారు కానివ్వండి, ఆర్టికల్ 3 ప్రకారం ఒక రాష్ట్రం ఏర్పాటు చేలన్నా, ఒక రాష్ట్రం విడిపోవాలన్నా శాసన సభ తీర్మానం అత్యవసరం, చాలా ఎస్సెన్షియల్ అనే మాట మీ అందరికీ మనవి చేస్తున్నాను. అది లేకుండా, ఇది లేకుండా తెలంగాణా ఇచ్చేయ్యండి అనే పద్ధతిలో మాట్లాడితే , డివైడ్ చేయండి ఈ స్టేట్‌ని అనే మాట మాట్లాడితే రాష్ట్రాన్ని అంత సబబుగా వుండదనే మాట మీకందరికీ కూడా మనవి చేస్తున్నాను.

ఇదిగాక ఈ మధ్య ఒవైసీ గారు కూడా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారనే మాట మనవి చేస్తున్నాను. ఇవన్నీ వున్నాయి. అందువల్ల ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఇతర ప్రాంతాల ప్రజానీకం అంటే 5 కోట్ల 30 లక్షల మంది ప్రజానీకం యొక్క అభిప్రాయాలను, హైదరాబాదు, దాని చుట్టుపక్కల వున్నటువంటి ప్రజల అభిప్రాయాలు దృష్టిలో పెట్టుకుని ఏ రకంగా హైదరాబాదు పట్టణం డెవలప్ అయ్యింది అనేది చూడాలి. ఇంకకటి కూడా చెబుతున్నారు ట్యాక్స్ సిట్యువేషన్ అంటున్నారు. కొన్ని డైరెక్ట్‌గా హైదరాబాదు సిటి వారు, హైదరాబాదు సిటీలోనే ఆయా జిల్లాల వారూ కట్టే పరిస్థితులు కూడా వున్నాయని మీకు మనవి చేస్తున్నాను. ఏవిధంగా

ఆదాయాలు వున్నాయి? ఏవిధంగా వచ్చింది ఈ రాష్ట్రం యొక్క పరిస్థితి? ఆనాడు వున్న పరిస్థితి ఏమిటి? ఈ నాడు వున్న పరిస్థితి ఏమిటి? ఆదాయాలు కూడా తెలంగాణా ప్రాంత జిల్లాల నుంచి వున్నది, లేకపోతే ఆంధ్ర ప్రాంత జిల్లాల నుంచి వున్నది, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి గ్రేటర్ హైదరాబాదు పేరుతో వసూలు చేస్తున్న డబ్బెంత వున్నది? ఇవన్నీ మీరు లెక్కలు తేల్చుకోండని మనవి చేస్తున్నాను. మేము ఈ హైదరాబాదులో గాని, తెలంగాణ ప్రాంతంలో గాని డబ్బు ఏదైతే వుందో దాన్నేదో మేము దోచుకుంటున్నామని, మా ప్రాంతానికి ఖర్చుపెడుతున్నామని మాట్లాడుతున్నారు, అది తప్పని కూడా మీకందరికీ మనవి చేస్తున్నాను.
మ. 2.00

శ్రీ గాదె వెంకటరెడ్డి : పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విషయానికి వస్తే బచావత్ అవార్డు ప్రకారం 34 టి.ఎమ్.సిలు రాయలసీమ కరవు ప్రాంతానికి వచ్చాయి. 840 ఫీట్లు పైన సర్‌ప్లస్ వాటర్ వస్తే లిమిటెడ్ టైమ్‌లో మేము వాడుకుంటామంటే మీరంతా దోపిడీ చేస్తున్నారు అన్నారు. ఎక్కడో మహారాష్ట్రలో గోదావరినది పుట్టింది. ఎన్నో ఉపనదులు ప్రాణహిత, శబరి, ఇంద్రావతి, వరద ఈ నదులన్నీ గోదావరిలో కలుస్తాయి. అయితే ఈ గోదావరి నీళ్లను దోచుకుంటున్నారు, భూములను దోచుకుంటున్నారు , కృష్ణా జలాలను దోచుకుంటున్నారుఅని తెలుగుదేశం వాళ్లు మాట్లాడుతుంటే నాకు అర్థం కాకుండా ఉంది. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ నాలుగు సంవత్సరాలలో తెలంగాణా ప్రాంతానికి ఎంత డబ్బు ఖర్చు పెట్టారు అని అడగండి చెబుతాము అంతేకానీ, ఊరికే ఎంతసేపూ అభివృద్ధి జరగలేదు, మా ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది అనడం భావ్యం కాదు. ఆ ప్రాంతాలలో రోడ్లు లేవు, ప్రాజెక్టులు లేవు అభివృద్ధి లేదు కాబట్టే తెలంగాణా వాదమనేది వచ్చింది అని చెబుతున్నారు. అది నిజం కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 50 సంవత్సరాలలో తెలంగాణాలో అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దేవాదుల, ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులు చేపట్టారు. అయితే దీనిపై మీకు ఒక విషయం జ్ఞాపకం చేస్తున్నాను, అదేమిటంటే గోదావరి నీళ్లు లిఫ్ట్‌ల ద్వారా పంపడం జరుగుతుంది కానీ, డైరెక్ట్‌గా నీరు వచ్చే పరిస్థితి లేదు. తెలంగాణా ప్రాంతమంతా గోదావరి నదికి అప్‌లో ఉంది. లిఫ్ట్ ద్వారా అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఏదో కొద్దిగా సాంకేతికమైన లోపం వస్తే ఇంకేముంది దేవాదుల పని ఐపోయింది అన్నారు. చేవెళ్ల ప్రాజెక్టు తో రంగారెడ్డి జిల్లా, మెదక్ జిల్లాలకు నీటి సౌకర్యం కలుగజేయాలనే ఆలోచన ఎప్పుడైనా తెలుగుదేశం పార్టీవారికి వచ్చిందా ? తెలంగాణా ప్రాంతానికి ఏం చెయ్యాలి అని ఆలోచించిన పాపాన పోయారా? ఇప్పుడు అంతా కూడా అమ్మో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిపోయింది, గోదావరి నీళ్లు దోచుకుంటున్నారు, కృష్ణా నీళ్లు దోచుకుంటున్నారు అంటున్నారు. ఇవన్నీ ప్రజలకు ఉన్న విషయాలు చెప్పి మీ వాదన వినిపిస్తే బాగుంటుంది కానీ, ప్రజలను రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేస్తే అది జరిగేపని కాదని మనవి చేస్తున్నాను. consensus రావడానికి ఈ నాడు యు.పి.ఏ ప్రభుత్వం కారణం. ఈ వ్యవహారం మొత్తం సోనియాగాంధీ గారి చేతిలో పెట్టలేదు. దీనికి కాంగ్రెస్ హై కమాండ్ ఉన్నది, కోర్ కమిటీ ఉన్నది అందులో ప్రణబ్ ముఖర్జీ ఉన్నారు, అర్జున్ సింగ్ ఉన్నారు. ఏది ఏమైనా ఈ హై కమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ వాళ్లమంతా నిర్ణయించుకున్నాం. At an appropriate time, the issue will be settled అనే మాట హై కమాండ్ వారు చెప్పారు, వీరప్పమొయిలీ గారు చెప్పారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు. I would like to request all our Congress Party Members also. Let us be united. Let us not distract the things. Let us not encourage TRS people who are propogating false ideas in the State అనే మాటను మనవి చేస్తున్నాను. సోనియాగాంధీ గారి మీద, కాంగ్రెస్ హై కమాండ్ మీద ప్రతి వాళ్లకి నమ్మకం ఉంది. అందరం యునైటెడ్ గా ఉందామని మనవి చేసుకుంటున్నాను. కాంగ్రెస్ వాదులందరూ కూడా ఆంధ్రరాష్ట్రంలో ఒకే మాట మాట్లాడుతున్నారనే ఇంప్రెషన్

క్రియేట్ చెయ్యకపోతే వాళ్లు advantage పొందుతారని, మన పేరును ఉపయోగించుకొని ఈ నాడు వారు దేశమంతటా ప్రచారం చేస్తున్నారని మీకు మనవి చేస్తున్నాను. అది కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో గనక విభజన జరిగితే ఒక రాష్ట్రంతో ఆగుతుందని నేను అనుకోను, మిగతా ప్రాంతాలవాళ్లు కూడా ప్రత్యేక రాష్ట్రాలు కావాలంటారు. అయితే కొంతమంది తెలంగాణా లీడర్లు గానీ, తెలంగాణా ప్రజానీకం గానీ ఏమిటయ్యా ఇదంతా మా ఉద్యమాన్ని చెడగొట్టడానికి చెబుతున్నారు. Sentiment is there in certain parts of the State and they want a separate State. How can you ignore their sentiment? Whether to remain as an integrated State or to divide the State into four or five States. Ultimately, this will not be development in all regions. That is my intention. అందువల్ల ఈ విషయం కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. తెలుగాణా లో వెనుకబడిన ప్రాంతాలలో గానీ ఇతర వెనుకబడిన ప్రాంతాలలో అభివృద్ధికి గానీ మనం ఒక legalగా Constitutional Authority ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు దానికి కొన్ని అధికారాలు ఇద్దాము, ఈ ప్రాంతానికి ఇంత ఖర్చు పెట్టాలి, ఆ ప్రాంతంలో ఇంత ఖర్చు పెట్టాలి అని మాట్లాడుతున్నారు. అందరు ఆలోచించండి, అందరు చర్చించండి. నా అభిప్రాయం ఏమిటంటే that is the only solution to develop backward areas. అన్ని పార్టీల వాళ్లు దీనిని దృష్టిలో పెట్టుకొని ఒక statutary authority to develop the State in various regions ఏర్పాటు చెయ్యడానికి ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. దానికి అందరూ సహకరించండి. అందరం కలిసి ఉందాం . అవసరం వచ్చినప్పుడు appropriate time లో కాంగ్రెస్ హై కమాండ్‌వాళ్లు గనక తెలంగాణా ఇస్తామని అంటే nobody can stop it. That is all we have to keep in mind అనే విషయం మీకు మనవి చేస్తున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : త్వరగా ముగించండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి : ఈ అభివృద్ధి కార్యక్రమాలలో అందరం కలిసి, అందరి భాగస్వామ్యంతో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కలిసి పని చేద్దామని మనవి చేస్తున్నాను. భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసింది. పొట్టి శ్రీ రాములుగారి ఆత్మ బలిదానంతో భాషాప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదికన అంధ్రరాష్ట్రం ఏర్పడింది. ఒక ప్రాంతానికి వచ్చాము, ఇంటిగ్రేటెడ్ స్టేట్ అయింది. ఇప్పుడు తెలంగాణా అనే ప్రత్యేక నినాదంతో అనేక విధాలుగా సంస్కృతులలో తేడా అంటున్నారు, విడిపోదామంటున్నారు. అలా కాకుండా అంతా కలిసి ఉందాం కలిసి ప్రయాణం చేద్దాం, ఈ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్య క్రమాలలో మీరందరూ కూడా సహకరించండి, తెలంగాణా ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేద్దామని చెబుతూ ఈ అవకాశం ఇచ్చిన మేడమ్ స్పీకరు గారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల): మేడమ్, నేను గాదె వెంకటరెడ్డిగారి ఉపన్యాసాన్ని సంపూర్ణంగా, శ్రద్ధగా విన్నాను. వారు ఈ నాడు మిత్రులు టి. ఆర్. ఎస్. సభ్యులు రాజీనామా చేసిన సందర్భంగా జరుగుతున్న అభిప్రాయాలకు సమాధానంగా చెప్పారా? లేక ఇది తెలంగాణా ప్రాంతం యొక్క వెనుకబాటు తనానికి కారణాలుగాని ఆ వెనుక బాటుతనానికి కారణంగా ఏర్పడినటువంటి సెంటిమెంట్ లాంటి దాన్ని పరిష్కరించడానికి, తొలగించడానికి గత 50 సంవత్సరాలుగా చేసిన ప్రయత్నాల గురించి జరిగిన చర్చా? అయితే ఈ చర్చ సుదీర్ఘంగా జరగాలని కోరుకుంటున్నాను. ఆనాడు పెద్ద మనుషుల ఒప్పందం మొదలుకొని ఆల్ పార్టీ ఒప్పందంపై సంతకాలు చేసిన వాళ్లల్లో నేనొక్కడినే శాసనసభలో మిగిలి ఉన్నాను. ఆ సంతకాలు చేసిన పత్రాలేమిటి? తరువాత జరిగిన కార్యక్రమాలేమిటి? ఎప్పుడెప్పుడు తెలంగాణా సమస్య ఉత్పన్నం

చేయబడింది, ఎప్పుడెప్పుడు దానిని పరిష్కరించడానికి ప్రయత్నాలు జరిగాయి?ఇవాళ ఇప్పటివరకు దానిపైన దయచేసి తమరు అంగీకరించి శాసనసభలో ఒకటి కాదు రెండు రోజులు సుదీర్ఘమైన చర్చకు అనుమతి కావాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేడమ్, ఈ రోజు రాష్ట్ర చరిత్రలో 16 మంది శాసన సభ్యులు రాజీనామా చెయ్యడం నాకు తెలిసినంతవరకు మొదటిసారి . వారు రాజీనామ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని పదే పదే అన్నారు. కాంగ్రెసు పార్టీ వారు 2004 లో కండువాలు మార్చుకొన్నది, ఎన్నికల ఒప్పందం కుదుర్చుకుని మోసం చేసిందని టి.ఆర్.ఎస్. సభ్యులు అన్నారు. నేను దీనితో ఏకీభవించడం లేదు అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందనడంలో అర్థం లేదు. ఇది తప్పు. కొత్తగా కాంగ్రెసు పార్టీ మోసం చేసిందనడంలో అర్థం లేదు. మోసం చెయ్యడం కాంగ్రెస్ పార్టీ యొక్క నైజం . ప్రజలను వెన్నుపోటు పొడవడం కాంగ్రెసు పార్టీ వాళ్లకు వెన్నతో పెట్టిన విద్య. ఉద్యమాలను లేవనెత్తడము, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టడము, వెన్నుపోటు పొడవడం, కండువాలు మార్చుకోవడం వారికలవాటు. ప్రపంచంలో ఎన్నో రకాల భాషలున్నాయి, తెలుగు భాషలో కూడా మోసం, దగా వంటి అర్థాలు వచ్చే పదాలు అనేకం ఉన్నాయి.
మ.2.10

అన్ని పదాలకు ,అన్ని రకాలు మోసాలకు, అన్ని రకాల ద్రోహిని, అన్నీ రకాల దగాలకు, వెన్నుపోటు పొడవటం, అన్యాయాలు, అక్రమాలు, కాంగ్రేస్ పార్టీకి వర్తిస్తాయి. వాళ్లు కొత్తగా మోసం చేసింది ఈ నడుమ ఏదైతే ఉన్నదో అని చాలా చిన్న పదం అని చెప్పి నేను ఈ సందర్భంగా వాడుతున్నాను. ఆ రోజు ఎన్నికల ముందు శ్రీమతి సోనియాగాంధీగారు కండువా మార్చుకున్నారని టిఆర్ఎస్ సభ్యులు రాజినామా చేస్తూ చెప్పారు. ఈ రోజు తెలంగాణా ఎందుకు నేను ఉన్నాను కదా, నా పాలన స్వర్ణయుగం కదా అనే మాట గౌరవ ముఖ్యమంత్రిగారు అంటున్నారు. అసలు తెలంగాణా ప్రాంతం ఈ 4 సంవత్సరాలలో చాలా అభివృద్ధి చెందింది కాబట్టి ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని చెప్పారు. మరో దిక్కు ఏమంటున్నారు మాదేమి ఉన్నది సోనియాగాంధీగారు ఏది చెబితే అది మాకు శిరోధార్యం వారి నిర్ణయంపైనే ఈ తెలంగాణా భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని పేర్కొన్నారు. ఇది తెలంగాణా ప్రజలను అవమానం చేయడమే. 3 1/2 కోట్ల మంది ప్రజలయొక్క భవిష్యత్తు ఆ రోజు కాంగ్రేస్ పార్టీ, రాష్ట్ర పార్టీకి సంబంధంలేదు అది సోనియాగాంధీగారికి వదిలివేశాము, ఆల్ ఇండియా పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి వదిలివేశామని ఈరోజు మాట్లాడుతున్నారు. డి.శ్రీనివాస్‌గారి ఫోటో వున్నది, గులాంనబీ అజాద్‌గారి ఫోటో వున్నది,కె.సి.గారు ఉన్నారు, కండవాలు మార్చుకున్నప్పుడు టిఆర్ఎస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు ఈ విషయాలు మీకు తెలియవా? గత 60 సంవత్సరాల నుంచి చేసిన మోసాన్ని మళ్లీ చేయకుండా కొత్త రకాలుగా మోసాలు చేస్తూ ప్రజలను వెన్నుపోటుపొడుస్తూ ఈ రోజు డి.శ్రీనివాస్‌గారు మంత్రి అయ్యారు, చిన్నారెడ్డిగారు మంత్రి అయ్యారు. వీరు ఇద్దరు మంత్రులు అయ్యారు కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి తెలంగాణా అవసరం లేదు. ఇది స్వర్ణయుగం వచ్చింది ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారు అని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఒక్క దిక్కుచెబుతూ ఈ రోజు చట్టబద్ధమైన సంస్థను నేను తీసుకొని వస్తున్నాను. నాపాలనాలో అంతా అభివృద్ధి జరిగిపోయింది ప్రజలు సంతోషంగా ఉన్నారు అని ఈ రోజు చెబుతున్నారు. తెలంగాణా శుద్ధ దండుగ అనే విధంగా ముఖ్యమంత్రిగారు మొన్న ప్రకటన చేశారు. అన్ని వర్గాల ప్రజలు మహిళలు, వృద్ధులు, రైతులు, కార్మికులు, కర్షకులు అందరు కూడా చాలా సంతోషంగా ఉన్నారు తెలంగాణా అవసరం లేదని చెప్పారు. ఎన్నో కమిటిలు వేశారు, గత 60 సంవత్సరాలలో ఎన్నో నివేదికలు తీసుకొచ్చారు. ఎన్నోసార్లు ఉద్యమాలు చేపట్టారు.

జై ఆంధ్ర ఉద్యమం పేరిట మీ పార్టీ నాయకులు అనేక రకాలుగా ఉద్యమాలు చేపట్టారు. జై తెలంగాణా పేరుతో మీ పార్టీకి చెందిన నాయకులు ఉద్యమాలు చేయించారు. ఆ ఉద్యమాలలో అధికారంలో వున్నప్పుడు తుపాకులతోటి చంపివేశారు. 450 మంది ఒక్క తెలంగాణా ఉద్యమంలో చనిపోయినటువంటి వాళ్లు ఉన్నారు. జై ఆంధ్ర ఉద్యమంలో ఎంతోమందిని చంపివేశారు. అక్కడ కూడా ఉద్యమాన్ని చేపట్టింది మీరే కదా? చివరికి రెండు ప్రాంతాలకు సంబంధించినటువంటి ప్రజలను మోసం చేసి మరి ఉద్యమాన్ని నీరు గార్చింది కాంగ్రేస్ పార్టీ కాదా అని నేను అడుగుతున్నాను. ఎన్నోసార్లు ప్రజలను రెచ్చగొట్టి మమ్ములను అంటున్నారు ఒక ఓటుకి రెండు రాష్ట్రాలని, నిజంగా మా పార్టీకి ఒక్క ఓటు రెండు రాష్ట్రాలకు అన్నప్పుడు మాకు ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లో అధికారం ఇచ్చినట్లయితే మేము తప్పకుండా తెలంగాణా తెచ్చేటటువంటి వాళ్లం . కాని దురదృష్టవశాత్తు తెలంగాణా ప్రజలు ఆ రోజు కనీసం మేము ఇచ్చిన పిలుపుకు స్పందించలేదు. కాబట్టి ఆ రోజు తెలంగాణా ఇవ్వలేకపోయాము. ఈ రోజు అంటున్నాను మేము అధికారంలోకి వస్తే తెలంగాణా ప్రజల మద్దతు కోరుతున్నాము. తప్పకుండా మేము అద్వానిగారి నాయకత్వంలో 2009లో ఢిల్లీలో అధికారంలోకి వస్తాము. మీరు మోసం చేశారు కాబట్టి తెలంగాణా ప్రజలను వెన్నుపోటుపొడిచారు కాబట్టి మేము అధికారంలోకి వస్తాము తెలంగాణా ఇస్తామని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇప్పుడు తెలంగాణా అవసరం లేదని అంటున్నారు. ఆ రోజు టిఆర్ఎస్ వాళ్లను యుపిఎలో ఎందుకు చేర్చుకున్నారు?

(అంతరాయం)

ఒకసారి రూలింగ్ పార్టీ వాళ్లను కంట్రోల్ చేయండి . నేను ఒక్క సభ్యుడనే ఈ రకంగా అడ్డంపడడం తెలంగాణా ప్రజలను ఏ రకంగా మీరు అన్యాయాలకు అక్రమాలకు గురి చేశారో, ఇప్పుడు నా వెంటపడతావున్నారో వారే సాక్షి అని చెప్పి నేను కోరుతున్నాను. నన్ను మాట్లాడనీయకుండా అడ్డుకొంటున్నారే గత 60 సంవత్సరాలుగా తెలంగాణా ప్రజలను ఏ రకంగా మోసం చేసి దగా చేస్తున్నారో ఈ సభే సాక్షి .

మీరు తెలంగాణా అవసరం లేదు అనుకున్నటువంటి వారు ఎందుకు కండువాలను మార్చుకున్నారు? ఎందుకు సీట్ల ఒప్పందం చేసుకున్నారు? ఎందుకు కేంద్ర మంత్రివర్గంలో టిఆర్స్ వాళ్లను చేర్చుకున్నారు? టిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక తెలంగాణా ఆలోచన ఉన్నటువంటి పార్టీ రాజశేఖరరెడ్డిగారు ఎందుకు మంత్రివర్గంలో చేర్చుకున్నారు? ఈయొక్క పవిత్రమైన అసెంబ్లీలో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినటువంటి టిఆర్ఎస్‌కి చెందినటువంటి వ్యక్తులకు మంత్రి పదవులు ఇచ్చి ఈ అసెంబ్లీలో ఎందుకు కూర్చోపెట్టారు? అప్పుడు తెలియదా మీకు టిఆర్ఎస్ ఎందుకు పుట్టిందనేది? అప్పుడు మీకు తెలియదా టిఆర్ఎస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు? ఈ రోజు ప్రణబ్‌ముఖర్జీగారి కమిటీని ఎందుకు ఏర్పాటు చేశారు? అన్ని పార్టీల అభిప్రాయాలు ఎందుకు అడిగారు? తెలంగాణా ఇస్తున్నట్టు బిజెపి ఒక్కటే అభిప్రాయం చెప్పలేదు తెలంగాణా ఆగిపోయినట్లు, దిగ్విజయ్‌సింగ్, ప్రణబ్‌ముఖర్జీగారు ఎందుకు స్టేట్‌మెంట్లు ఇచ్చారు? చివరికి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గం తీర్మానం చేసి మేము తెలంగాణాకు సిద్దంగా ఉన్నాము మీరు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టండి బేషరుతుగా మేము మద్దతు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నాము అని తరువాత ఎందుకు ప్లేటు ఫిరాయించారు? రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణా సమస్యను ఎందుకు పెట్టారు? ఈ రోజు తెలంగాణా వద్దు మేము ప్రత్యేక చట్టం తీసుకొని వస్తామని ఈ స్వర్ణయుగంలో తెలంగాణా అవసరం లేదని చెప్పడం ఇది ఎవర్ని మోసం చేస్తున్నారో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు కాంగ్రేస్ పార్టీని మీరు విమర్శిస్తున్నారని అంటున్నారు. కాంగ్రేస్ పార్టీకి అధ్యక్షురాలు ఎవరు? సోనియాగాంధీగారు కదా కాంగ్రేస్ పార్టి మోసం చేస్తున్నప్పుడు కాంగ్రేస్ అధ్యక్షురాలు సోనియా గాంధీగారికి బాధ్యత లేదా అని నేను

అడుగుతున్నాను. తెలంగాణాకు సానుకూలంగా ఉన్నాము అన్న పార్టీ కాంగ్రేస్ పార్టీ కాదా? బిజెపి అభిప్రాయం చెప్పడంలేదు కాబట్టి తెలంగాణా ఇవ్వలేకపోతున్నామని చెప్పింది కాంగ్రేస్ పార్టీ కా దా? ఈ రోజు పార్లమెంటులో తీర్మానం చేయండి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నటువంటి బిజెపి, మేము తెలంగాణాకు సపోర్టు చేస్తామని చెప్పాము. మేమే కాదు, ఈ రోజు ఎంఎస్ఆర్, కేశవరావు, కాకాగారు, గోవర్ధనరెడ్డిగారు, వాళ్లు ఏమి మాట్లాడుతున్నారు? మా విషయం ప్రక్కన పెట్టండి. నిన్న మధుయాష్కి, పార్లమెంటులో ఎందుకు కళ్ల నీళ్లు పెట్టుకున్నారు? అది చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను. మీ పార్టీ నాయకులు మీరు మోసం చేశారని మీ వాళ్లు బహిరంగంగా స్టేటుమెంట్సు ఇస్తూవుంటే మీరు మమ్ములను అంటున్నారు. ఈ చిన్నారెడ్డిగారు ఏమి మాట్లాడుతున్నారు? లగడపాటి ఏమి మాట్లాడుతున్నారు? ఈ రోజు దివాకరరెడ్డిగారు సపరేట్ చేస్తే కర్నాటకు పోతామంటున్నారు. హైద్రాబాదు మాకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కాంగ్రేస్ పార్టీ నగర అధ్యక్షులు అంటున్నారు. రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కావాలని ఒకరు అంటున్నారు. కాంగ్రేస్ పార్టీ నాయకులు ఎన్నో రకాలు ప్రాంతీయ విబేధాలు ఏర్పాటు చేస్తున్నారు, అని సజీవ సాక్షులుగా ఈ రోజు పత్రికల్లో వస్తున్నాయి. ఈరోజు రెండవ ఎస్ఆర్సి అనే అటువంటి పార్టీ 4 సంవత్సరాలుగా ఎందుకు రెండవ ఎస్ఆర్సి ఏర్పాటు చేయలేకపోయారు?

మ.2.20

మీరు ఎందుకు సెకండ్ ఎస్సార్సీ ఏర్పాటు చేయలేక పోయారు? 4 సంవత్సరాలు అయిపోయింది. ఎన్నికలు రేపో, మాపో వున్నాయని అంటున్నారు ఇంకా సెకండ్ ఎస్సార్సీ, సెకండ్ ఎస్సార్సీ అని అంటున్నారు టిఆర్యస్‌తో కలువక ముందు సెకండ్ ఎస్సార్సీ అని మీకు తెలియదా? టిఆర్యస్‌తో కలువక ముందు ప్రత్యేక తెలంగాణ ఇవ్వాలని మీకు తెలువదా? ఈ రోజు 4 సంవత్సరాల తర్వాత కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు, ఎక్కడ ఏర్పాటు చేసిన ఎస్సార్సీ అక్కడ వదలి వేసి, ఈ రోజు ఈ రకంగా మాట్లాడిన రోజు గాదె వెంకట రెడ్డి గారు కొత్త కోణంతో మాట్లాడారు. కోస్తా ప్రజలు ఏమి అయిపోతారు? నేను గాదె వెంకట రెడ్డి గారికి చెబుతున్నాను. మీ కాంగ్రెసు పార్టీ నాయకులు రెచ్చగొట్టకుంటే చాలు. ఇక్కడ కోస్తా ప్రజలకు ఏ రకమైనటువంటి ప్రమాదం లేదు. 50 శాతం పైగా మన తెలుగు ప్రజలు బెంగుళూర్‌లో వున్నప్పుడు, లక్షలాది మంది చెన్నైలో వున్నప్పుడు, లక్షలాది మంది ఢిల్లీలో వున్నప్పుడు, అనేక హిందీ మాట్లాడే ప్రజలకు అనేక రాష్ట్రాలు వున్నప్పుడు, తెలుగు మాట్లాడేటువంటి ప్రజలకు రెండు రాష్ట్రాలు వుంటే తప్పు ఏమిటి? అక్కడ వున్న వారు ఇక్కడ నివసిస్తే తప్పు ఏమిటి? కోస్తాకు సంబంధించినటువంటి ప్రజలు ఇక్కడ వ్యాపారం చేస్తే తప్పు ఏమిటి? కోస్తాలో నివసించేటువంటి ప్రజలు ఈ హైదరాబాద్ నగరంలో వుంటే నష్టం ఏమిటి? కాబట్టి, ఈ సందర్భంలో నేను కోరుతున్నాను. మీరు ఏ రకంగా కోస్తా ప్రజలను భయపెట్టించాల్సిన అవసరం లేదు. వీరు భయపెట్టించినంత మాత్రన కోస్తా ప్రజలు భయపడరు. వారు హైదరాబాద్ నగరంలోనే వుంటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలోనే వుంటారు. ఇక్కడే వ్యాపారము చేస్తారు. ఇక్కడే చదువుకుంటారు. మీరు ఎవరూ భయపడవలసిన అవసరం లేదు. వాళ్లను భయపెట్టించాల్సిన అవసరం లేదని నేను గాదె వెంకట రెడ్డి గారికి చెప్పుతున్నాను. అదే విధంగా అధ్యక్షా, ప్రత్యేక రాష్ట్రం కావాలని అనుకుంటున్నాము తప్ప ఏ ఇతర జిల్లాలలో వాళ్లు, ఇతర రాష్ట్రాల వాళ్లు, ఎక్కడ కూడా ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. వారికి అండగా మేము వున్నామని ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ రోజు పెద్ద హృదయంతో, మా సోనియా గాంధీ గారు చెప్పారు. మా సోనియా గాంధీ గారు టిఆర్యస్ పార్టీతో కలుపుకొని పోయారని చెప్పుతున్నారు. నేను ఈ సందర్భంగా సోనియా గాంధీ గారికి చెప్పుతున్నాను. పెద్ద హృదయంతో తెలంగాణ రాష్ట్రం ఇవ్వవలసిందిగా నేను మిమ్ములనందరినీ కోరుతున్నాను. మొండి వైఖరిని

విడనాల్సిందీగా కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాను. గత 4 సంవత్సరాలుగా తెలంగాణ విషయంలో ఏమి జరుగుతుంది? ఏమి జరిగింది? పూర్తి స్థాయిలో ఈ అసెంబ్లీలో చర్చకు పెట్టాలని నేను అడుగుతున్నాను. అధ్యక్షా, ఈ రోజు నేను ఒకటే కోరుతున్నాను. ఈ రోజు తెలంగాణకు సంబంధించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యే విషయంలో కాంగ్రెసు పార్టీ ఈ రోజు వరకు కూడా తన వైఖరి చెప్ప లేదు. ముఖ్య మంత్రి గారు ఒక స్టేట్మెంట్ ఇచ్చారు, గాదె వెంకట రెడ్డి గారు ఒక స్టేట్మెంట్, దివాకర్ రెడ్డి గారు ఒక స్టేట్మెంట్, చిన్నా రెడ్డి గారు ఎన్నికలకు ముందు ఒక స్టేట్మెంట్, ఎన్నికలు అయిన తర్వాత ఒక స్టేట్మెంట్, చాలా సంతోషం. చిన్నా రెడ్డి గారు మంత్రి అయిన తర్వాత తెలంగాణ విషయం మాట్లాడ లేదు. ఈ రోజు టియర్యస్ పార్టీ వారు బయటకు పోయిన తర్వాత మొదటి సారి ఆయన మాట్లాడారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు కాంగ్రెసు పార్టీ యంయల్ఏలు అందరూ కూడా సెప్రేట్ ఫోరం పెట్టుకొని ఢిల్లీకి వెళ్లి, జిల్లాలు తిరిగి మేము అధికారంలోకి వస్తే రెండవ రోజే తెలంగాణ ఇస్తామని చెప్పి ప్రచారం చేసుకున్నటువంటి మీరు మరి ఎందుకు తెలంగాణ ఇవ్వడం లేదని నేను అడుగుతున్నాను. కాబట్టి మీ ద్వారా నేను ఈ యొక్క శాసన సభను, కాంగ్రెసు పార్టీని కోరుతున్నాను. తెలంగాణకు సంబంధించి ఎక్కువ రోజులు మీరు మోసం చేయలేరు. తెలంగాణకు సంబంధించి ఎక్కువ రోజులు మీరు ప్రజలను దగా చేయలేరు. ఎక్కువ రోజులు మీరు చీల్చ లేరు. ప్రాంతీయ విభేదాలను సృష్టించ లేరు. ఈ రోజు తెలంగాణ వెనుకబడి వున్నదంటే కాంగ్రెసు పార్టీయే కారణం. ఎంత మంది నాయకులు మంత్రులు అయ్యారు? ఎంత మంది నాయకులు కాంగ్రెసు పార్టీ ఉద్యమాలకు నేతృత్వం వహించారు? ఎంత మంది నాయకులు జయతీ ఘోష్ ఉద్యమాలకు నేతృత్వం వహించారు? తెలంగాణ విషయంలో కాంగ్రెసు పార్టీ ఇతర పార్టీల వారిని విమర్శించేటువంటి నైతిక హక్కు లేదు, లేదు. మీకు ఏ మాత్రమైనా నైతిక బాధ్యత వుంటే, మీకు ఏ మాత్రమైనా ప్రాంతీయ విభేదాలకు సంబంధించి ప్రాంతీయ సమస్యలు సమసి పోవాలని కోరుకుంటే, మీరు తెలంగాణ ఇవ్వండి. లేదంటే మీరు ఏ టిఆర్యస్తో కలిసి పోటి చేశారో, ఈ రోజు ఆ టిఆర్యస్ వాళ్లు ఒక నైతికమైన సవాలు మీ ముందు పెట్టారు. మేము కాంగ్రెసు పార్టీతో కలిసి, కండువాలు మార్చుకొని మేము ఎన్నికలలో పోటీ చేశాము. కాబట్టి మేము యంయల్ఏలుగా వుండము. మేము ఎంపీలుగా వుండమని ఈ రోజు రాజీనామా చేశారు. మీకు చీము నెత్తురు వుంటే కాంగ్రెసు పార్టీని రాజీనామా చేయవలసిందిగా, ఎన్నికలకు సిద్ధం కావల్సిందిగా కోరుతున్నాను. కండువాలు మార్చుకున్నటు మీకు ఈ అసెంబ్లీలో ముఖ్య మంత్రిగా, మంత్రులుగా, శాసన సభ్యులుగా వుండేటటువంటి అధికారం ఈ శాసన సభలో మీకు లేదు. మీరు ఏ మాత్రంగా నైతిక హక్కుల మీద గౌరవం వుంటే రాజీనామా చేయావల్సిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు)ః అధ్యక్షా, ఈ రోజు ఒక విషయం మనందరం కూడా ఆలోచన చేయాలి. ఎందుకంటే చాలా మంది పెద్దలు మాట్లాడారు. ఈనాడు ప్రజలు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే కాంగ్రెసు పార్టీ ఎన్నికల కోసం కండువాలు మార్చుకుంది, కలిసి ఎన్నికలలో పోటీ చేసింది మీరు. ముందు కాంగ్రెసు పార్టీ యొక్క అభిప్రాయం ఏమిటనేది చెప్పే సత్తా మీకు లేదు. అటువంటప్పుడు మీరా మమ్ములను ప్రశ్నించేది? మమ్ములను ప్రశ్నించే నైతిక హక్కు మీకు లేదు. కలిసి కండువాలు మార్చుకొని ఎన్నికలలో పోటీ చేసి అధికార పీఠాన్ని ఎక్కి, ఇంతవరకు మీ అభిప్రాయం చెప్పే సత్తా లేని మీకు మమ్ములను ప్రశ్నించే నైతిక హక్కు లేదని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ రోజు కాంగ్రెసు పార్టీ అధ్యక్షా, ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలను మోసం చేసిన ఎన్నో సందర్భాలు వున్నాయి. దానిలో రాజ శేఖర్ రెడ్డి గారు అంతకంటే ఒక అడుగు ముందుకు వేశారు. ఎన్నికల ముందు స్వార్ధ ప్రయోజనాల కోసం ఒక మాట చెబుతావు. ఎన్నికల తర్వాత ఒక

మాట చెబుతాను. ఎవరిది స్వార్థమో బాగా చెప్పారు. చిన్నా రెడ్డి గారు చెప్పాలి. ఇందాక మా నాగం జనార్దన్ రెడ్డి గారు చెప్పారు. సైమన్ గో బ్యాక్ అనే నినాదాలు ఇచ్చారంటా. ఆ సైమన్ ఎవరో ఆయనే చెప్పాలి. అధ్యక్షా,

మేడమ్ డిప్యూటీ స్పీకర్: మీరు మాట్లాడాలని, అవకాశం అడిగారు. ఇచ్చాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అది కాదు. మేడమ్ హౌజ్ ఆర్డర్‌లో వున్నదా మేడమ్? డిస్టర్బ్ చేస్తున్నారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: ఈ ప్రక్క కూడా అలాగే ఉంటుంది. ఆ ప్రక్క కూడా అలానే వుంటుంది. కాబట్టి మీరు మాట్లాడండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అధ్యక్షా, ఈనాడు కాంగ్రెసు పార్టీ సిడబ్ల్యుసీలో తీర్మానం చేశారు. సెకండ్ ఎస్సార్సీ వేస్తామని తీర్మానం చేశారు. అదే విధంగా ఇన్ని సంవత్సరాలు అయింది. ఆ సెకండ్ ఎస్సార్సీ ఎక్కడ వుంది? ఏమిటి? ఎందుకు వేయలేదనేది నేను ప్రశ్నిస్తున్నాను.
మ.2.30

కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యుసీలో రెండవ ఎస్సార్సీ వేస్తామని తీర్మానం చేశారు. కానీ ఇన్ని సంవత్సరాలు గడచినా ఇప్పటి వరకు రెండవ ఎస్సార్సీ ఎందుకు వేయలేదు? తర్వాత ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేసి, అన్ని పార్టీల అభిప్రాయాలను తెలుపమని అడిగితే, అన్ని పార్టీల వారు వారి వారి అభిప్రాయాలు తెలియచేశారు. ప్రణబ్ ముఖర్జీ గారు కాంగ్రెస్ పార్టీలోనే సీనియర్ నాయకులు. ఆయన నేతృత్వంలో ఒక కమిటీ వేసి కూడా ఇప్పటివరకు మీ ఆలోచనా విధానం ఏమిటి? మీరు ఇప్పటివరకు సమాధానం చెప్పక పోవడానికి కారణం ఏమిటి అని నేను అడుగుతున్నాను. ఎలక్షన్స్ ముందు కలసి పోటీ చేశారు. కండువాలు మార్చుకున్నారు. మీటింగులు పెట్టారు. దీని లక్ష్యం తెలుగుదేశం పార్టీని, చంద్రబాబునాయుడు గార్ని ఓడించడం కాంగ్రెస్ పార్టీ ఒక్కదాని వల్ల కాదు కాబట్టి ఆ రోజు తమ యొక్క రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్ని వేషాలు వేయాలో అన్ని వేషాలూ వేసి చివరికి నక్సలైట్ల సహకారాన్ని కూడా తీసుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ సభ్యులను ఏ విధంగా మోసం చేస్తున్నారో ప్రజలు చూస్తున్నారు.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీవారు ప్రాంతాలను, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెపుతున్నారు. గతంలో ఈ రాష్ట్రంలో కనిపించినంత అభివృద్ధి ఎక్కడా లేదనే విధంగా మాట్లాడుతున్నారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో ఈ రాష్ట్రంలో ఏ అభివృద్ధి జరగలేదని, గత మూడు, నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రం చాలా అభివృద్ధిని సాధించిందని, దానిని చూడడానికి రెండు కళ్లూ చాలడం లేదని చెపుతున్నారు. అభివృద్ధి రాష్ట్రంలో లేదు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులలో ఉంది. ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిగారు, వారి బంధువులు, వారి సన్ని హితుల అభివృద్ధి తప్పితే రాష్ట్రంలో ఏ ప్రాంతాలూ కూడా అభివృద్ధి చెందలేదని నేను తెలియచేస్తు న్నాను.

తాము పులిచింతల ప్రాజెక్టు కడతామని చెప్పి నాలుగు సంవత్సరాలు అయ్యింది. ఆ ప్రాజెక్టు మీద ఖర్చు పెట్టిన పైకం, ఈ రోజు వరకు అయిన పనులు చూస్తే, కేవలం 15 శాతం కూడా మించని పనులు కనిపిస్తున్నాయి. రూ.40 కోట్లు కంటే కూడా ఖర్చు పెట్టని పరిస్థితి. మేము ప్రతిపక్షంలో ఉండి కూడా ఆ

ప్రాజెక్టు పూర్తి కావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం . అందుకు మా సహాయసహకారాలు కూడా ఉంటాయి అంటే ఆ ప్రాజెక్టు పనులు నత్త నడకన నడుస్తున్నాయి. అదే విధంగా పోతిరెడ్డిపాడుకు సంబంధించిన పనులు తొందరగా పూర్తిచేయాలని వేము ఈ సభలో డిమాండ్ చేశాం . అయ్యా, ఈ రాష్ట్రంలో ఒక సమగ్ర జల విధానం కావాలి అంటే దాన్ని ఏకపక్షంగా తీసుకొని పోతిరెడ్డిపాడు పనులు మొదలు పెట్టారు.

మేడం డెప్యూటీ స్పీకర్: నరేంద్రగారూ, మీ ప్రసంగాన్ని ఐదు నిముషాలలో ముగించండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్: రాత్రింబవళ్లు అక్కడ పనులు జరుగుతాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ ఆయకట్టు కింద 22 లక్షల ఎకరాలు సాగవుతోంది. ఐదు జిల్లాల్లోని రైతాంగం ఆదారపడి ఉన్న నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులకు నష్టం జరిగే విధంగా పోతిరెడ్డిపాడు పనులు జరుగుతూ ఉంటే కనీసం కాంగ్రెస్ పార్టీలోని ఒక్క శాసన సభ్యుడైనా మాట్లాడాడా? అదేమంటే ప్రయోజనాలు దెబ్బతినవని చెపుతున్నారు.

ఒక్క పులిచింతల ప్రాంతాలకి సంబందించిన ప్రాజెక్టులు తప్పితే ఆంధ్ర, రాయలసీమలలో ఏమి పనులు జరుగుతున్నాయి? గోదావరి డెల్టా కోసం రూ.1,400 కోట్లు అన్నారు. బడ్జెట్లో కేటాయింపులు 50 కోట్లు ఇచ్చారు. అలాగే కృష్ణా డెల్టా రూ.4,500 కోట్లు అన్నారు. పెన్నార్ డెల్టా అన్నారు. ఈ డెల్టాల యొక్క ఆధునీకరణ కోసం ఈ బడ్జెట్లో కేటాయించిన కేటాయింపులు చూస్తే కేవలం రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారు. అదే ఇడుపులపాడు మీదుగా వెళ్లే రైల్వేలైనుకు రాష్ట్రప్రభుత్వం 500 కోట్ల రూపాయల రాష్ట్ర నిధులిచ్చి, రూ.1000 కోట్లు కేటాయించారు. ఈ డెల్టా ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులన్నింటికీ కేటాయించిన మొత్తం మీ రైల్వేలైన్కు కేటాయించడం జరిగింది. ఇవ్వాళ ఎస్ఈఇడ్ బెల్టు పేరుతో కాకినాడ మరియు ఇతర ప్రాంతాలలో పేద రైతుల భూములను లాక్కుంటున్నారు.

ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందనే కనికట్టు చేసే విధంగా ప్రవర్తిస్తున్నారు తప్పితే ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదని నేను తెలియచేస్తు న్నాను. సోమశిల ప్రాజెక్టు క్రింద ఉన్న 2,00,061 ఎకరాల మీద రైతాంగం ఆధారపడితే, ఆ ప్రాజెక్టులోని 1.4 టీఎంసీల నీటిని , రూ.3,500 కోట్లు_ రఘురామ్ సిమెట్స్కో, బ్రహ్మణి సిమెంట్స్కో నీళ్లు ఇచ్చే విధంగా నీటిని వెనక్కి తీసుకువెళ్లే ప్రక్రియ చేస్తున్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధి ఇదేనా? ఈ యొక్క ప్రాంతీయ విభేదాలకి ఆజ్యం పోసింది డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారే. ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ హక్కుల కొరకు ఉద్యమం చేశారు. చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రాంతీయ వాదాన్ని ముందుకు తీసుకువచ్చి తను ముఖ్యమంత్రి కావాలనేది విధిగా పెట్టుకొని విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నం ఇప్పటి ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. ఇవ్వాళ ప్రాంతాల మధ్య నీటి విభేదాలు సృష్టిస్తున్నారు. ఈ విధంగా ఈ రాష్ట్రంలో ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి తమ అధికార పబ్బం గడుపుకొనే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం, రాజశేఖర్ రెడ్డిగారు చేస్తున్నారు. గతంలో టిఆర్ఎస్ సభ్యులకు ప్రత్యేక తెలంగాణ ఇస్తామని చెప్పి, ఈనాడు ఏ విధంగా అయితే తెలంగాణా అభివృద్ధి చేస్తున్నామని వారిని మోసం చేస్తున్నారో, రేపు ఆంధ్రాప్రాంతంలో కూడా అదే విధంగా మేం మాత్రమే పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నామని చెబుతారు. మేము చేసినంతగా ఎవరూ చేయలేరని చెపుతున్నారు. ఈ రాష్ట్రంలో ఏ ప్రాంతం, గ్రామమైనా గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తప్పితే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి ఏమీ లేదని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం స్వార్థ ప్రయోజనాలే ఆలంబనగా, తమ యొక్క అధికారమే లక్ష్యంగా పెట్టుకొన్నది.

అందుకోసం ప్రాంతీయ విబేధాలు రెచ్చగొట్టడం కావచ్చు, మనుషుల ప్రాణాలే కావచ్చు, జల వివాదాలే కావచ్చు. తమ యొక్క అధికారపీఠాన్ని నిలుపుకొనే విధంగా చేసే చర్యల వల్ల రాష్ట్రం ఒక మహా సంగ్రామంగా మారే పరిస్థితులు వస్తున్నాయి. దానికి పూర్తి బాద్యత కాంగ్రెస్ పార్టీదే. రాజశేఖరరెడ్డి గారిదే అని తెలియచేస్తున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, రాజ్యాంగ బద్ధంగా ఐదు సంవత్సరాల కొరకు ఎంపిక అయిన టీఆర్ఎస్ శాసనసభ్యులు, ప్రజల్లో వారిపై వ్యక్తమవుతున్నటువంటి వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ప్రజానీకానికి ఏ విధంగా సన్నిహితులవుతాము అనే భావనతో, రాజకీయ దృక్పథంతో వారు రాజీనామా చేయడానికి తలబెట్టి ఉండవచ్చు. కాని ఒక రాజకీయ పార్టీగా రాజీనామా చేయడం వారి అభిప్రాయం అయినప్పటికీ దానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని ఆరోపణ చేయడం దురదృష్టకరం. వారితో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది కాబట్టి మా అజెండాను తు.చ. తప్పకుండా అమలు చేయవలసిన బాధ్యత మాపై ఉంది అనే విధంగా వాళ్లు ప్రసంగించారు. గతంలో 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల ముందు వాస్తవంగా కూడా తెలంగాణా ప్రాంతం సంక్షోభానికి గురవుతోందని, అభివృద్ధిలోనూ, సంక్షేమంలోనూ కూడా వెనుకబాటు తనాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయితే బాగుంటుందనే భానతో ఆనాటి కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావాలని ఆశించారు.
మ.2.40

కాని 2004 ఎన్నికల కంటే పూర్వం ఆనాడు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ మేము ప్రతిపక్షంలో ఉన్నాము. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కూడా, ఒక బాధ్యత గల రాజకీయ పార్టీగా వాస్తవ దృక్పథంతో నిర్మాణాత్మకంగా ఈవేళ ఒక ప్రాంతీయ పార్టీ ప్రత్యేక రాష్ట్రం కావాలని భావిస్తున్నప్పుడు, ఆ సమస్య పరిష్కారానికి ఒక మార్గం అన్వేషించాలి, ఆ మార్గం ఏదయితే ఉందో రెండవ రాష్ట్ర పునర్విభజన కమీషన్ మార్గమయితే, ఈవేళ ఈ సమస్యను ఏ విధంగా పరిష్కరించుకోగల్గుతామనే భావనతో, ఆనాడు ఎన్‌డిపిఏ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీర్మానం చేసి, దానికనుగుణంగా యావత్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి చెందిన మేమంతా దానికి అంగీకరించి 2004వ సంవత్సరపు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సమస్యను మేము రెండో ఎస్సీఆర్సీ ద్వారా పరిష్కరించుకుంటామని వేము ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టుకోవడమే కాదు, మేము ప్రజల ముందుకు పోయాము. ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ప్రతిపక్షాల ఓట్లు చీలకూడదనే భావంతో మేము ఒకవైపు కమ్యూనిస్టు పార్టీ మిత్రులతోనూ, అదే విధంగా టి.ఆర్.ఎస్.తోనూ ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోవడానికి మేము సంసిద్ధత వ్యక్తం చేయడం జరిగింది. అప్పుడు సిపిఐ(ఎం)పార్టీకి చెందిన గఫూర్‌గారు కూడా ఉన్నారు. వారు విశాలాంధ్ర దృక్పథంతో వారు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తూ వారు కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకుంటే, టి.ఆర్. ఎస్. అప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమస్య పరిష్కారానికి ఇది జాతీయ స్థాయిలో పరిష్కరించబడవలసిన సమస్య కాబట్టి మొదటి ఎస్ఆర్‌సి గౌరవిస్తూ కూడా, రెండవ ఎస్ఆర్సీసి ద్వారా ఈ సమస్యను మేము పరిష్కరించుకుంటామని లిఖితపూర్వకంగా ఎన్నికల ఒప్పందం కుదుర్చుకుని, మేము ప్రజల ముందుకు పోవడం జరిగింది. దయచేసి మీరు దీన్ని గమనించాలి. 2004 ఎన్నికల కంటే ముందు గాని, ఈనాడు గాని వేము ఎక్కడైనా ఒక్క పల్లెతు మాట గనుక మాలో విభేదం ఉన్నట్లయితే, మేము దేనికైనా సిద్ధం అధ్యక్షా. వారు అవకాశవాదంతో కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల్లో ఒప్పందం కుదుర్చుకోవాలనే ఏకైక లక్ష్యంగా పెట్టుకుని రెండవ ఎస్సాఆర్సీకి ఒప్పుకుని, మేము ఒక వైపు కమ్యూనిస్టు సోదరులతో ఒప్పందాన్ని కుదుర్చుకుంటున్న పరిస్థితుల్లో మీరు మరోవైపు రెండవ ఎస్సాఆర్సీకి అంగీకరిస్తూ మాతో లిఖితపూర్వకమైన

ఒప్పందం కుదుర్చుకుని  ఎన్నికల్లో పోటీ చేసి,  ఈవేళ పరిస్థితి ఏమిటి అధ్యక్షా?   ఆనాటి ఎన్నికల ఒప్పందంలో వీరు అంటారు  మేము  గులాబి రంగు జండా కప్పుకున్నామని.   ఎవరు ఎవరి జండా కప్పుకున్నారు అధ్యక్షా? ఎన్నికల్లో   ఏ పార్టీలు అయినా మిత్రపక్షాలై పోటీ చేస్తుంటే,  ఒకరి  జండా ఒకరు కప్పుకోవడం ఆనవాయితీ. కిషన్‌రెడ్డిగారూ ఏదో మాట్లాడుతున్నారు.  ఏమయ్యా, నువ్వు తెలుగుదేశం   పార్టీతో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకున్న నాడు  నువ్వు తెలుగుదేశం పార్టీ జండా కప్పుకున్నావా  లేదా?  మీ తోటి సభ్యుల్ని అడగండి. మేము నల్గొండ జిల్లాకు వెళ్లినపుడు కమ్యూనిస్టు జండా కప్పుకున్నాము.  అదే విధంగా కమ్యూనిస్టు సోదరులు మా కాంగ్రెస్ జండా కప్పుకున్నారు.   నేను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జగిత్యాలలో 2004 సం.లో ఎన్నికలో పోటీ చేసే సందర్భంగా నామినేషన్ వేసే సమయంలో  టి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులైన చంద్రశేఖర్‌గారు ఒక మిత్రపక్ష పార్టీ అధ్యక్షులుగా పాల్గొన్నారు.  ఆనాడు పెద్దలు రత్నాకరరావుగారు, శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు.  ఆ విధంగా ఆ నామినేషన్ కార్యక్రమంలో వారు పాల్గొని, వారి గులాబీ రంగు జండాను నాపైన కప్పితే, నేను వెను వెంటనే **spontaneous** గా   నా  మూడు రంగుల కండువాను తీసి చంద్రశేఖర్‌రావుగారి మీద వేయడం జరిగింది. కాబట్టి ఎవరు ఎవరి జండా వేసుకుని గెలిచారు అధ్యక్షా?  ఎన్నికల ఒప్పందంలో భాగంగా నువ్వు 42 స్థానాలకు పోటీ చేసి, ఎన్నికల  ఒప్పందానికి భిన్నంగా మరో 14 స్థానాల్లో  అంటే మొత్తం 56 స్థానాల్లో పోటీ చేస్తే,  నువ్వు గెలిచింది ఎన్ని?   26 స్థానాలు.  యావత్  తెలంగాణ ప్రాంతంలో  మేము  పోటీ  చేసిన  స్థానాల్లో  రెండు స్థానాలు తప్ప అన్ని స్థానాలు గెలిచాము.....

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మరి ఈ స్థానాలు ఎవరి ప్రభావంతో గెలిచాము అధ్యక్షా?  దయచేసి మీరు దీన్ని గమనించండి.  ఎవరి కండువాతో ఎవరు గెలిచారు చెప్పమనండి అధ్యక్షా?   మిత్రులు దేవేందర్ గౌడ్‌గారు, జనార్ధనరెడ్డిగారు బాగా ఎగిరెగిరి మాట్లాడుతున్నారు.  ఆనాడు  మీ  మీద మా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే పోటీ చేసి ఉండి ఉంటే,  మీరు ఈనాడు ఈ హౌజ్‌లో అడుగు పెట్టి ఉండగలిగే వారా అని అడుగుతున్నాను.......

(తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అంతరాయం, అభ్యంతరం)

డా.ఎన్. జనార్దన రెడ్డి : మేడమ్, మా పేరు తీసుకుని ఛాలెంజ్ చేస్తున్నారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : పేరు తీసినప్పుడల్లా మాట్లాడలని లేదండీ.  కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, వారు ఛాలెంజ్ చేసి మాట్లాడుతున్నారు.  మాకు అవకాశం ఇవ్వండి.

(కాంగ్రెస్ నుండి అభ్యంతరం)

మేడమ్  డిప్యూటీ స్పీకర్ : ఇక్కడ చాలాసార్లు పేరు తీస్తారు.  తీసినప్పుడల్లా మాట్లాడాలని లేదు. మీరు తీస్తున్నారు, వాళ్లు తీస్తున్నారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి : ఈనాడు తెలంగాణ రాష్ట్ర సమితి  తెలంగాణపై  వారి ఒక్కరికే ప్రేమ ఉన్నట్లుగా మాట్లాడుతూ,  ఈనాడు  తెలంగాణలో  సోనియా  గాంధీ  కాలు  పెట్టగలరా,  రాజశేఖర్  రెడ్డిగారు  కాలు పెట్టగల్గుతారా  అని  ప్రశ్నిస్తున్నారు.   కాని  తెలంగాణా  నడిగడ్డపై  పుట్టిన   మీరు  తెలంగాణా  ద్రోహులు  అని చెపుతున్నాను.  ఆనాడు మేము టి.ఆర్.ఎస్.తో  ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల మీ పై కాంగ్రెస్‌పార్టీ

అభ్యర్థుల్ని నిలబెట్టలేకపోవడంతో ఈనాడు మీరు ఇక్కడకు వచ్చి కూర్చొన్నారు. జనార్దనరెడ్డి, నువ్వు లేస్తున్నావయ్యా. నీకు పోటీగా తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి కూడా లేకుంటే, సీట్ల కేటాయింపుల ఒప్పందంలో భాగంగా టిఆర్ఎస్‌కు సీటు కేటాయించబడితే, మా అభ్యర్థిని అరువు ఇచ్చి, నీ మీద పోటి పెడితే, నీ మెజార్టీ ఎంతనయ్యా? 1300 ఓట్ల మెజార్టీ. నువ్వా మాట్లాడేది? ఇవ్వాళ తెలంగాణ ప్రాంతంలో .......

(శ్రీ టి. దేవేందర్ గౌడ్ నుండి అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మీరు కూడా అప్పుడు నాలుగైదు సార్లు వాళ్ల పేర్లు తీశారు. మీరు మాట్లాడినపుడు ఆ ప్రక్క నుండి పేరు తీశారు, ఈ పక్క నుండి పేరు తీశారు. వెంట వెంటనే మీరు కౌంటరు ఇచ్చుకోవాలంటే ఎలా? సరే మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్‌గారూ, జీవన్ రెడ్డిగారు ఒక అనుభవం గల వ్యక్తి. సరే వాళ్లు అనలైజ్ చేసుకుంటూ చెపుతున్నారు. నా మీద కనుక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పెట్టి ఉంటే, వాళ్లు గెలిచి ఉండే వారంట. నేను కొత్తగా ఎన్నికల్లో నిలబడలేదు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నికల్లో నేను మొట్టమొదటిసారిగా 1994 సం.లో పోటీ చేసి 55 వేల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించాను. ఆ తర్వాత రాష్ట్రంలో ఎవరూ గెలవని విధంగా 75 వేల ఓట్ల అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీద గెలిచాను. మొన్న కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉండి ఉంటే, లక్ష పైన ఓట్లతో గెలిచి ఉండేవాడిని. మొన్న లోకల్ బాడీస్ ఎన్నికలు జరిగాయి కదా ! నా నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో అయిదు జెడ్‌పిటిసి స్థానాలు గెలిచామయ్యా ! ...

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : మళ్లీ ఉపన్యాసాలెందుకు? మీకు ఇచ్చాను. కాని మీరు మళ్లీ రెచ్చగొట్టుకుంటున్నారు. దేవేందర్ గౌడ్‌గారూ మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇవ్వాళ మిత్రుడు జీవన్‌రెడ్డిగారు ఉన్నారు. ఛాలెంజ్ చేద్దాము బ్రదర్. మేము తెలంగాణ ప్రాంతం నుండి పది మంది శాసనసభ్యులం గెలిచాము తెలుగుదేశం పార్టీ తరఫున. We will tender resignation now itself. మీ దగ్గర ఉన్న మీ ఎమ్.ఎల్.ఏ.ల చేత కూడా రిజైన్ చేయించండి. ఎన్నికలకు పోదాం. మళ్లీ జనరల్ ఎలక్షన్లకు ముందే ఎంత మంది మళ్లీ ఈ హౌజ్‌లో ఎంటర్ అవుతారో చూద్దాం. నేను కట్టుబడి ఉన్నాను. మీరు చేయండి 40 మంది ఉన్నారో, 50 మంది ఉన్నారో. లేకపోతే, వారిలో నుండి మీరు పది మంది శాసనసభ్యుల్ని choose చేసుకోండి. నీ పది మందిని నువ్వు ఎంచుకో, నా పది మందిని నేను ఎంచుకుంటా. పది మందికి పది మందే సరిపోతారు. పది మందిలో ఒక్కడైనా తిరిగి ఎన్నికైతే, నేను మళ్లీ ఈ హౌజ్‌లోకి రాను. రాజకీయాల నుండి వెళ్లిపోతాను అని ఛాలెంజ్ చేస్తున్నాను. You accept it. నువ్వు నన్నంటున్నావా ఈవేళ. దిక్కు దివాణాం లేకుండా పోతారు మీరంతా. ఓ.కే. ఇప్పుడే రిజైన్ చేద్దాం. ఇప్పుడే ప్రజల ముందుకు పోదాం. ఒక్కడంటే ఒక్కడు గెలిచినా మళ్లీ ఈ హౌజ్‌లోకి రాను. నేను లక్ష కంటే తక్కువ మెజార్టీతో గెలిస్తే, నేను హౌజ్‌కు రాను. లేదూ, you choose your ten members మేం మాత్రం పది మందిమి రిజైన్ చేస్తాము....

శ్రీ టి. జీవన్ రెడ్డి : వాస్తవాలు మాట్లాడుతుంటే, ఇంత ఉలుకెందుకయ్యా? సభ్యులు మాట్లాడే ముందు దయచేసి వాస్తవాలు గమనించాలి....

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : జీవన్‌రెడ్డిగారూ, ఒక నిమిషం ఉండండి. మీరిద్దరే మాట్లాడుకుంటే ఎట్లా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేము పది మంది రిజైన్ చేస్తాము. బై ఎలక్షన్స్ పెట్టండి.

(అంతరాయం)

మ . 2 . 50

శ్రీ టి . జీవన్‌రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు వాస్తవాలు మాట్లాడుతుంటే ఇంత ఉలుకు ఎందుకు ? దయచేసి సభ్యులు మాట్లాడేముందు భాషణు గురించి జాగ్రత్త తీసుకోవాలి . సభ్యులు మాట్లాడేముందు సబ్జక్టు మీ ఒక్కరికే తెలుసని అనుకుంటే పొరబాటు అని తెలియజేస్తున్నాను . మీరు ఏ విధమైన భాషను ప్రయోగిస్తారో మేము కూడా ఆ విధమైన భాషను ప్రయోగించవలసి వస్తుందని తెలియజేస్తున్నాను . నాలుగురోజులు ఆగండి . ఎన్నికలు రాబోతున్నాయి, మీబలమెంతో, మా బలమెంతో తేలిపోతుందని తెలియజేస్తున్నాను . రేపు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు వస్తునాయి . మీబలం ఎంతో, మా బలం ఎంతో తేలుతుంది .

మేడమ్ డెప్యూటి స్పీకర్ : జీవన్‌రెడ్డిగారూ, మీరు ఇటు ఛైర్‌ను చూచి మాట్లాడండి . మీరిద్దరూ ఎదురెదురు జవాబులు చెప్పుకోకండి .

శ్రీ టి . జీవన్ రెడ్డి : 2004 ఎన్నికలలో మీరు గెలిచిన స్థానాలు ఎన్ని ? కేవలం టిఆర్‌ఎస్ అభ్యర్థులు నిలబడి పోటీచేసి ఓడిపోయినస్థానాలు మినహా రెండుస్థానాల్లో ఒకటి చొప్పదండి నియోజకవర్గంలో అక్కడ టిఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ఒప్పందానికి భిన్నంగా పోటీచేయడం వలన మేము ఆ స్థానాన్ని కోల్పోయాము . మహబూబా బాద్‌లో మాపార్టీ అభ్యర్థి తిరుగుబాటు చేయడం వలన ఆ స్థానాన్ని కోల్పోయాము . ఈ రెండు స్థానాలు మినహా యావత్ తెలంగాణాలో కాంగ్రెస్ పోటీచేసిన స్థానాలలో మేము గెలిచాము . వాస్తవాలు మాసిపోవు . అసలు విషయం టిఆర్‌ఎస్ మీద పోతున్నది . వాస్తవాలు మాట్లాడుకుందాము . మీరు అది వదిలివేసి మామీద ఏదో సంభాషిస్తాము అనుకుంటే మేము అంతకంటె ఎక్కువ మాట్లాడుతాము . చంద్రశేఖర రావు గారు, ఆయన కండువాతో మేము గెలిచామా ? కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 7 అసెంబ్లీస్థానాలు ఉంటే మూడు స్థానాలలో ఎన్నికల ఒప్పందంలో భాగంగా మూడు స్థానాలలో పోటీచేసి ఒకస్థానంలో గెలిచి రెండుస్థానాలు కోల్పోయారు . ఎన్నికల ఒప్పందానికి భిన్నంగా మూడు స్థానాలలో పోటీచేశారు . కరీంనగర్, చొప్పదండి, బుగ్గారం, బుగ్గారంలో అధికారికంగా బిఫాం ఇవ్వకున్నా కూడా తిరుగుబాటు అభ్యర్థిని ఆయన సమర్థించారు . మీరు పోటిచేసిన ఆరుస్థానాలలో మీరు గెలిచింది ఒకటి . ఈరోజు టిఆర్‌ఎస్ వలన కాంగ్రెస్ గెలిచిందా ? కాంగ్రెస్ వలన టిఆర్‌స్ గెలిచిందా ? వాస్తవాలు గమనించండి . మీరు మంత్రివర్గంలో చేరారు . తెలంగాణా గురించి ప్రయత్నం చేయండి సంతోషం . ఒక పార్లమెంటు సభ్యుడిగా నిన్ను ఎన్నుకున్న ప్రజానీకానికి సేవ చేయాలనే భావన నీకు ఉండాలా వద్దా ? ఒక్కసారి కాదు ఇనిసార్లు నిన్ను కరీంనగర్ ప్రజలు గెలిపించారే ? మిత్రులు హరీష్‌రావు గారు కడప నియోజకవర్గానికి రైల్వేలైన్ వేస్తున్నారని అన్నారు . లాలూప్రసాద్ యాదవ్‌గారు మీ మిత్రుడు అని చెబుతున్నారు . అనుకూలంగా ఒప్పందం ఇచ్చారని చెబుతావు . కరీంనగర్‌కు వచ్చి రైల్‌కు

పచ్చజెండా ఊపుతావు. మనోహరాబాద్ రైల్వే లైన్ అంటావు, జగిత్యాల నిజామాబాద్ రైల్వేలైన్ అంటావు ఏమయింది ? ఒక పార్లమెంటు సభ్యునిగా నిన్ను ఎన్నుకున్న ప్రజానీకానికి, వెనుకబాటు తనానికి గురయ్యారనే భావన కలిగింది, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుని పోవడానికి రైల్వేలైన్‌కు కావలసిన నిధులు కేటాయింపజేసుకోవలసిన బాధ్యత నీపైన లేదా ? నేను సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నాను. రేపు అధికారానికి వస్తే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని అంటాడు. చాలా సంతోషం. కాంగ్రెస్ ఇదివరకే ఒక దళితుడిని చేసింది. దళితులకు బలహీన వర్గాలకు పెద్దపీట వేయడంలో మా కాంగ్రెస్‌పార్టీ ఎవరికీ తీసిపోమని మనవిచేస్తున్నాను. మా ముస్లిం సోదరులు ఉన్నారు, ఉప ముఖ్యమంత్రిని చేస్తానని అన్నావు, చాలా సంతోషం నాయనా ? కాని 42స్థానాల్లో పోటీచేస్తే ఒక్క ముస్లిం సోదరుడు దొరకలేదా ? 14 సీట్లు ఎన్నికల ఒప్పందానికి భిన్నంగా నిలబడ్డారు. .............

جناب ٹی جیون ریڈی: ٹی آر ایس نے اسمبلی کے 56 سیٹوں کے لئے مقابلہ کیا لیکن ایک مسلمان کو بھی ایم ایل اے نہیں بنا سکے۔ اس کے باوجود بھی وہ مسلمانوں کے ساتھ انصاف کی بات کرتے ہیں اور کہتے ہیں کہ ہم مسلمان کو ڈپٹی سی ایم کا پوسٹ دیتے ہیں۔

బలహీనవర్గాల గురించి మాట్లాడుతున్నారు. ఆరుమంది సభ్యులను మంత్రివర్గంలో నువ్వు చేరిస్తే కనీసం శాసనసభ్యుడు కూడా కాని నీ అల్లుడికి పట్టం కట్టుకున్నావు. కనీసం ఒక్క బలహీనవర్గాల వారు దొరకలేదు. మా మిత్రుడు ఈటెల రాజేందర్ బలహీనవర్గాలకు చెందినవ్యక్తి. మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహించడానికి అర్హుడు కాదా ? మిత్రుడు పద్మారావుగారు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహించడానికి అర్హుడు కాదు. కేవలం హరీష్‌రావుగారు నీ అల్లుడు కావడంతో శాసనసభ్యుడు కానప్పటికీ నువ్వు మంత్రివర్గంలో అవకాశం కల్పించావు. ఇదా సామాజిక న్యాయం ? నువ్వు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తావు, ముస్లింలకు పెద్దపీట వేస్తావు. నువ్వు చెప్పింది మేము వినాలి. ఇది తెలంగాణా రాష్ట్ర సమితి నిజరూపం. వాస్తవంగా తెలంగాణా ప్రాంతం వివక్షకు గురైయింది అనే భావన మీకు కలిగింది. ఈ ప్రాంతానికి న్యాయం జరగాలంటే పూర్తిగా ప్రత్యేక రాష్ట్ర ఏకైక లక్ష్యం అని భావించాము. మేము ఆనాడు కూడా కాంగ్రెస్‌పార్టీ అధిష్టానానికి వాస్తవ దృక్పథంతో, నిర్మాణాత్మకంగా రెండవ ఎస్ఆర్‌సి అని ఎప్పుడు పేర్కొనడం జరిగిందో మేమంతా దానికి అంగీకరించి ఎన్నికలకు ముందుకు పోవడం జరిగింది. దానికి కారణం ఎవరు అధ్యక్షా ? ఈ తెలుగుదేశం పార్టీ కాదా ? 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో మేము చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టులు ఆనాడు మీరుచేస్తే ఇటువంటి పరిస్థితి ఉత్పన్నం అయ్యేదా ? మిత్రులు మన గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడుగారు ఇక్కడే వున్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికల సందర్భంగా హెలికాప్టర్ మీద, ముందు ఎల్లంపల్లి అనుకున్నారు, అది ఎక్కడకు పోయిందో, దేవాదులకు పోయి శంకుస్థాపన చేశారు. సరే పోనీ ఎట్లానో ఇస్తున్నారు, మా ప్రాంతం బాగుపడుతుందని మేము భావించితే, నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంది మీరు చేసింది ఏమిటి ? మొబిలైజెషన్ ఎడ్వాన్స్ మినహా మీరు చేసింది ఏమీ లేదు. ఒక్కరూపాయి కూడా ఖర్చుపెట్టారా ? లెక్కచూపించండి. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసుకోవడమే కాదు, రేపు రాబోయే వర్షాకాలంలో యావత్ తెలంగాణా ప్రాంతానికి

నీరు అందించబోతున్నది అని నేను గర్వంగా తెలియజెస్తున్నాను . మిత్రుడు దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతారు, ఏమయిందయ్యా మీ గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీ ? కనీసం మీట్ అయిందా ? ఈ రోజు వృధాపోతున్న గోదావరి జలాలను ఏవిధంగా యుటిలైజేషన్‌లోకి తీసుకుని రావాలి . ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి మొదటిదశలో ఎన్‌టిపిసి నీరు ఇచ్చి 7 టిఎంసి నీరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఆదాచేసి కరీంనగర్ జిల్లా ఎగువప్రాంతానికి నీరు అందించబోతున్నామని గర్వంగా తెలియజేస్తున్నాను . ఎల్లంపల్లి ప్రాజెక్టు గురించి మీకు తెలియదా ? ఈరోజు మాట్లాడుతున్నారు . వరదనీటి కాలువ, నువ్వు 9 సంవత్సరాలు అధికారంలో ఉండి నాలుగు కిలోమీటర్ల కాలువ త్రవ్వితే నాలుగు సంవత్సరాలలో వరదనీటి కాలువ పూర్తిచేసుకుని దేవుని దయవలన రేపు రాబోయే వర్షాకాలంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండి మీకు వరదవస్తే గోదావరి వరదనీటి కాలువలో ప్రవహించి మిడ్‌మానేరు ద్వారా ఎల్ అండ్ టికి నీరు రాబోతున్న మాట వాస్తవం అవునా కాదా కావాలంటే చాడా వెంకట రెడ్డిగారిని అడగండి . మీరు సభలో మాట్లాడండి మాకు అభ్యంతరం లేదు . ముఖ్యమంత్రిగారు బ్రహ్మాండంగా చేస్తున్నారు . మా గోదావరి రిజర్వాయరు, తోటపల్లి రిజర్వాయరు కడుతున్నారు, మేము కలలో కూడా వూహించలేదు . అంత బ్రహ్మాండంగా చేస్తున్నారని మాకంటే పెద్దగా కొనియాడారే . ఈరోజు మీరు మాట్లాడుతున్నారు . పెద్దలు రాజేశ్వర రావుగారు అంటే గౌరవం ఉంది . వారు మా తండ్రిగారితో సమానం . వారు స్వయంగా సిరిసిల్ల, వేములవాడలలో చెప్పారు . నేను ఈ ఎల్లంపల్లి ప్రాజెక్టు వాటర్ మా ప్రాంతానికి తరలించబడుతుందని నేను వూహించలేదు అని చెప్పారు . నేను సంతోషపడుతున్నాను . పార్టీ ఏదన్నా రాజశేఖర రెడ్డిగారు ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టి నేను వారిని అభినందిస్తున్నానని పెద్దలు రాజేశ్వర రావుగారు చెప్పారా లేదా ? కెసిఆర్‌గారు ఈ రోజు సభలో లేకపోవచ్చు . టిఆర్ఎస్ సభ్యులు సభలో లేకపోవచ్చు . తెలంగాణాలో చేపడుతున్న అభివృద్ధి ఇది మా పౌరహక్కు, వాస్తవంగా తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చెందుతున్నది, ప్రాధాన్యతతో జరుగుతున్నది అని నేను చెప్పలేదు . కెసిఆర్ చెప్పారు . కావాలంటే రికార్డులు పేపర్లు తీయండి . అభివృద్ధ తెలంగాణాలో ఏదయితే జరుగుతోందో ఇది మా పౌరహక్కు . అభివృద్ధి జరుగుతోంది . అయినప్పటికీ ఒక తెలంగాణావాదిగా తెలంగాణా నా జన్మహక్కు అని ఆయన మాట్లాడారు . ఈరోజు మీరు విభేదిస్తున్నారు . తెలంగాణా నా జన్మహక్కు, పార్టీ సిద్ధాంతం నువ్వు కొట్లాడుకో, వద్దని అనడంలేదు, తెలంగాణాకు నువ్వు ఎంతచేశావో, మేము ఎంతచేశామో అది ప్రజలముందు ఉంది, మేము కాదని అనడంలేదు కేంద్రంలో కార్మికశాఖ మంత్రిగా కనీసం కరీంనగర్‌జిల్లా బీడీ కార్మికులు, ఆడబిడ్డల పిల్లల స్కాలర్‌షిప్స్ ఇప్పించలేని దౌర్భాగ్యుడు కెసిఆర్ అని తెలియజేస్తున్నాను . ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు ఆస్కార్ ఫెర్నాండెజ్ గారితో మాట్లాడి నిలిచిపోయిన బీడీ కార్మికుల ఉపకార వేతనాలు ఇప్పించి బీడీ కార్మికులను ఆదుకున్న ఘనత మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారికి దక్కుతుందని తెలియజేస్తున్నాను .

మ.3.00

ఈవాళ బీడీ కట్టలపై పుర్రె గుర్తు గురించి అందరూ మాట్లాడుతున్నారు. ఇది ఎవరి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టబడింది ? ఆనాడు ఎన్‌డిఏ ప్రభుత్వం లేదా ? ఎన్‌డిఏ టిడిపికి మిత్ర పక్షం కాదా ? దానిని అమలు చేయడంలో టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.సి.ఆర్. కార్మిక శాఖా మంత్రిగా వున్నపుడు అది జారీ చేయబడలేదా ? ఈనాడు ముఖ్యమంత్రి గారు ఒక బాధ్యత కలిగిన నాయకుడిగా, తెలంగాణా ప్రాంతంలో

ఆడ పిల్లలు బీడీ పరిశ్రమపై ఆధారపడి వున్నారని దృష్టిలో వుంచుకుని, ఇది రాజకీయం కాకుండా ప్రతిపక్ష నాయకుడిని, ఉపనాయకుడిని వెంట తీసుకుని ప్రధాన మంత్రి గారి దగ్గరికి వెళ్లి, వారికి నివేదించి, పుర్రె గుర్తును తొలగింపజేయడం జరిగింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వారి కండిషన్లకు అనుగుణంగా ఒక చిన్న గుర్తు వుండి వుండవచ్చు. It has been reduced to 30%.

బీడీ కార్మికుల పిల్లలకు, బీడీ కార్మికుల సంక్షేమార్థం మా ప్రభుత్వం చేసిన కార్యక్రమమిది. ఇది వాస్తవం. వాస్తవాలు ఈ విధంగా వుంటే, మేము చేసిన దానిని మీరు వక్రీకరించడం కరెక్ట్ కాదు. నువ్వు రాజీనామా చేసుకుంటే చేసుకో. ప్రజలు వున్నారు. కరీంనగర్ పార్లమెంట్ ఉప ఎన్నికలో మేము గెలిచామని ఆయన అంటున్నాడు. అసలు కరీంనగర్ పార్లమెంటరీ ఉపఎన్నిక ఏ సందర్భంగా ఏర్పడింది ? Yes, it is our mistake. మా పార్టీ వారి పొరపాటుతో, మేము ప్రవోక్ చేయడం వల్ల కెసిఆర్‌కు మార్గం సుగమం చేసి, అంత వరకూ ఆయన చేసిన పాపాలను పోగొట్టే విధంగా ప్రజలలో ఆయనకు సానుభూతి కలిగే విధంగా చేసి, ఆయనకు ఒక మార్గాన్ని చూపెట్టడం జరిగింది. అటువంటి కరీంనగర్ పార్లమెంటరీ ఉప ఎన్నికలో నేను గెలిచాను అంటే, ఒ.కె., సంతోషం . కాని కల్వకుర్తి జడ్‌పిటిసి ఏమైంది ? బిజినేపల్లి ఏమైంది ? ఆదిలాబాదు ఎంపిటిసి ఏమైంది ? TRS went to Third place and Congress won the seat. వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అవి డిస్పెల్ అయ్యాయి. ఇవి వాస్తవాలు.

ప్రజలలో వ్యక్తం అవుతున్న వ్యతిరేకతను దృష్టిలో వుంచుకుని ఇదంతా చేస్తున్నారు. నీకు ప్రజా తీర్పే కావాలి. అందరమూ కూడా ప్రజల తీర్పునే స్వీకరిస్తాము. రేపు గ్రేటర్ హైదరాబాదు ఎన్నికలు జరగబోతున్నాయి. ఇంత ఉరుకులాట ఎందుకు ? నేను రాజీనామా పెడుతున్నాను, ఎలక్షన్లు పెట్టమంటే, ఎన్నికలు పెట్టడం మీ చేతిలో వుందా, మా చేతిలో వుందా ? అది ఎలక్షన్ కమిషన్ చేతిలో వుంది. We are for it. ప్రజాస్వామ్య యుతంగా పోటీ చేయడం మా బాధ్యత, గెలవడం, ఓడడం అన్నది మన అదృష్టం . రేపు గ్రేటర్ హైదరాబాదుకు ఇంకొక 2 మాసాలలో ఎన్నికలు వున్నాయి. డీ లిమిటేషన్ పేరిట హైదరాబాదు 23 స్థానాలకు విస్తరించబడుతుంది. రేపు తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే ఆ రాష్ట్రానికి క్యాపిటల్‌గా వుండాల్సిన ప్రాంతం హైదరాబాదు. 23 స్థానాలకు ఎంపిక జరుగుతూ వుంటే, నువ్వు వేచి చూడకుండా పోతానంటే ఎట్లా ?

గ్రేటర్ హైదరాబాదు తీర్పు ఏమి వస్తుందో, ఏమవుతుందో గమనిద్దామని అంటే, 22 శాతం, 23 శాతం శాసన సభా స్థానాలకు ఎన్నిక జరుగుతూ వుంటే ఈ విధంగా చేయడం, వాస్తవాలను కప్పిపుచ్చడం ప్రెజర్ టాక్టిక్స్. పాపం జయశంకర్ గారు అమాయకుడు. వీరికి ఒక అమాయకుడు దొరికాడు. ఏమైనా అంటే కాళ్ల మీద పడతాడు. ఆయన మా సిద్ధాంత కర్త అంటే, దానికే ఆయన పొంగిపోతాడు. మరి అటువంటి సిద్ధాంత కర్తకు పార్లమెంటు స్థానానికి పోటీ చేసే అర్హత లేదా ? సిద్ధిపేటకు నీ అల్లుడ్ని పెట్టుకుని గెలిపించుకున్నావు. మరి జయశంకర్ గారిని గెలిపించి, మంత్రి పదవి ఇచ్చి సేవ చెయ్యి. ఆయన బలహీన వర్గాల నుంచి వచ్చినాయనే కదా.

ఎన్నికలు వచ్చినపుడల్లా నీకు నీ అల్లుడు కావాలి, బావమరది కావాలి, ఇప్పుడు కొత్తగా ఇంకొకడు గుర్తుకొచ్చాడు, నీ కొడుకు ఎన్ఆర్ఐ క్రింద దిగుమతి అయ్యాడు. వీరా తెలంగాణా కావాలని కోరుకున్నది. ఏ భూస్వాముల పరిపాలన నుంచి విముక్తి కావాలని ఆనాడు నిజామ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసి ఏదయితే సాధించుకున్నామో, ఇప్పుడు మళ్లీ నీకు సేవ చేయడం కోసమా తెలంగాణా ? మాకు తెలంగాణా కావలసిన

అవసరం వచ్చినపుడు దళితులు, బలహీన వర్గాల వారు పరిపాలించే తెలంగాణా కావాలని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను.

( డా.ఎన్. జనార్ధనరెడ్డిచే అంతరాయం )

ఎవరూ అవసరం లేదు. అధ్యక్షా, మా మిత్రులు జనార్ధన రెడ్డి గారు నాకు చాలా దగ్గర మిత్రులు, పాత మిత్రులు. పాపం, పెండ్లి పత్రికలో ' జై తెలంగాణా ' అని వేయించుకున్నాడు. ఏమైందండీ మీ తెలంగాణా ? ఈయన తెలంగాణా వాదా ? పోతిరెడ్డిపాడు 30 రోజుల వరద, కల్వకుర్తి 90 రోజుల వరద. పోతిరెడ్డిపాడు పూర్తిగా వరదపై ఆధారపడి గ్రావిటీతో ప్రవహించే కాల్వ. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్. వాటర్‌ను బాగా తోడడం ద్వారా కల్వకుర్తి ప్రాజక్ట్ ఆపరేట్ చేయడం జరుగుతోంది. ఇంత మాట్లాడుతున్నావు కదా, కల్వకుర్తి ప్రాజక్టును ఎందుకు చేపట్టలేదు ? మీ నాయకుడు మహబూబ్‌నగర్‌ను దత్తత తీసుకున్నాడు కదా, మరి మీ బీమా ప్రాజక్ట్ ఏమైంది, నెట్టెంపాడు ప్రాజక్ట్ ఏమైంది, కల్వకుర్తి ప్రాజక్ట్ ఏమైంది ?

( అంతరాయం )

అధ్యక్షా, వాస్తవంగా మహబూబ్‌నగర్ యావత్ తెలంగాణా ప్రాంతంలోనే వెనుకబడిన జిల్లా. ఎప్పుడూ వలసలకు ఆలవాలమైన జిల్లా. ఆ జిల్లాకు ప్రాధాన్యమిచ్చే విధంగా, పూర్తిగా లిఫ్ట్‌పై ఆధారపడిన ప్రాజక్ట్ అయినప్పటికీ కూడా వాటికి అత్యధిక స్థాయిలో కేటాయింపులు చేసి, ప్రాజక్టులను పూర్తి చేయడమే కాదు, ఇజిఎస్ పథకాన్ని చేపట్టి మహబూబ్‌నగర్ జిల్లాలో గతంలో వలసలపై ఆధారపడిన వ్యవసాయ కూలీలందరికీ స్థానికంగా పని కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇది వాస్తవమా, కాదా అనేది చెప్పండి.

దేవేందర్ గౌడ్‌గారు మా మిత్రులు. ప్రాణహిత అంటారు ఆయన. నేను పాదయాత్ర చేసాను, మీ సిఎం గారు చెప్పినట్లుగా ఇంకా పనులు మొదలు కావడంలేదని అంటారు. రాజశేఖర రెడ్డి గారు ప్రాణహిత గురించి ఆలోచన చేయకముందే నువ్వు 5 సంవత్సరాలు అధికారంలో వున్నావు, మంత్రిగా వున్నావు. గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీలో కాని, ఏ విధంగా అయినా కాని, వృధాగా పోతున్న ప్రాణహిత నీటిని మళ్లింపు చేసి, ఎల్లంపల్లి ద్వారా, మిడ్ మానేరు ద్వారా ప్రవహింపజేసి, యావత్ ఆంధ్ర దేశాన్ని సస్యశ్యామలం చేసే విధంగా చేవెళ్ల వరకూ నీరందించే విధంగా అవకాశం వుందనే భావన నీకు ఏనాడైనా కలిగిందా ?

అసలు ప్రాజక్టులు కడితే తెలుస్తుంది. మీరు కట్టరు. కట్టేవాళ్లను నాలుగేళ్లయింది, ఇంకా ఏమీ కాలేదు, నీరు రాలేదని అంటారు. నాలుగేళ్లకే నీళ్లు వస్తాయా ? ఒక్క ప్రాజక్టు నిర్మాణం చేస్తే తెలుస్తుంది. ఎల్లంపల్లి ప్రాజక్ట్ ఫస్ట్ ఫేజ్ 2008 చివరి నాటికి పూర్తి చేసి, ఎన్‌టిపిసికి 7 టిఎంసిల నీటిని ఇవ్వబోతున్నాము. వరద నీటి కాల్వకు సంబంధించి, దేవుని దయవల్ల శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ ఓవర్‌ఫ్లో అయితే, ఆ కాల్వ నిండా ప్రవహింప జేస్తాము. మరి మీరు మిడ్ మానేరు ప్రాజక్ట్ గురించి ఎప్పుడైనా ఆలోచన చేసారా ?

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

బాబ్లీ ప్రాజక్ట్ సంగతి తెలుసు. 3 టిఎంసిల నీటికి సంబంధించింది. ఏ రకంగా మీరు సుప్రీం కోర్టులో కేసు వేసారో తెలుసు. బాబ్లీ ప్రాజక్ట్ మీద రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, మేము సొంతంగా వకీలును పెడతాము, ఈ తెలంగాణా ప్రాంతాన్ని పరిరక్షించడం కేవలం మాతోనే సాధ్యమవుతుందని అన్నారు. మా వకీలుకు చిత్తశుద్ధి లేదు, పోనీ మీ వకీలుకు చిత్తశుద్ధి వుందా, ఆయన ఏమి చేసాడని అడుగుతున్నాను. ఏమి

చెబుతావయ్యా నువ్వు. చాలు, ఆనాడు టిఆర్ఎస్ అభ్యర్థి పోటీగా లేకుండా వుంటే నువ్వు ఇక్కడకు వచ్చి వుండేవాడివి కాదు.

యాదగిరి రెడ్డికి అసెంబ్లీకి టికెట్ ఇచ్చి వుంటే నీ సంగతి తెలిసి వుండేది. నువ్వు మాట్లాడతావా ? నల్గొండలో ఫ్లోరైడ్ గురించి చెప్పారు. అది వాస్తవం . నల్గొండలో అందరూ ఫ్లోరైడ్ బాధితులు. మీరు 9 సంవత్సరాలు అధికారంలో వున్నారే, నల్గొండ జిల్లా వాస్తవ్యులకు ఫ్లోరైడ్ నుంచి విముక్తి కలిగించాలని ఎప్పుడైనా ఆలోచన చేసారా ? ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో రు.400 కోట్లు వెచ్చించి నల్గొండ జిల్లాలో సగం జిల్లా పైన ఫ్లోరైడ్ పీడితులను విముక్తులను చేసిన ఘనత రాజశేఖర రెడ్డి గారికే దక్కింది.

అట్లాగే నిజామాబాదు వుంది. గుత్ప, ఆలీసాగర్ వున్నాయి. నిజాంసాగర్ ఎండిపోయింది. ఏ విధంగా సప్లిమెంట్ చేయాలి ? ఏ విధంగా నిజామాబాదు రైతులను ఆదుకోవాలి ? మేము ప్రాజక్టులను నిర్మాణం చేసి నీటిని ఇస్తున్నాము అంటున్నాము.
మ.3.10

ఏ జిల్లాను తీసుకున్నా దేవేందర్‌గౌడ్‌గారిని చూసినా, యస్., ఈ రోజు తెలుగుదేశం పార్టీ కబంధ హస్తాల్లో వారు నలిగిపోతున్నారు. వారి వాస్తవ భావాలు వారు వ్యక్తం చేయలేకపోతున్నారు. నేను అంగీకరిస్తాను. తెలంగాణా ప్రాంతం ఏ విధంగా వివక్షకు గురి అయిందో గతంలో వారిపాలకులు ఏ విధంగా ఉన్నారో, అది వారు మాట్లాడలేకపోతున్నారు. తెలుగుదేశం పార్టీ కబంధ హస్తాల్లో నలిగిపోతున్నారు. వారు బయట పడితే మేము సంతోషపడతాము. దేవేందర్‌గౌడ్‌గారు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లావారు. ఔటర్ రింగ్‌రోడ్, తెలంగాణా ఏమి కావాలో అది అవుతుంది చూద్దాము. హైదరాబాద్ రాష్ట్ర రాజధానిగా ఉండడం ఎవరికి గర్వ కారణం? ఆంధ్రాకి గర్వ కారణమా? హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు రాష్ట్ర రాజధాని పరిధిలో ఉంటే, ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణంతో సరిహద్దు జిల్లాలు అయిన మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్ మూడు జిల్లాల్లో కూడా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోకి వచ్చి ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా గుర్తింపు పొందుతున్న విషయం వాస్తవం అవునా, కాదా? ఇది డెవలప్‌మెంట్ అవునా, కాదా. భూములు పెరిగాయి, పెరిగాయి అంటే ఏమిటి? ఏమి చేస్తున్నారు? భూములు అంటే ఏమిటి? రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు దళితులకు బలహీన వర్గాలకు గృహ నిర్మాణం చేస్తున్నారు. వారి హయాంలో రు.6,000 సబ్సిడీ ఇస్తే, రు.6,000లకు తోడు హడ్కో మాఫీ చేసే విధంగా రు.3,000 సబ్సిడీతో గృహ నిర్మాణ కార్యక్రమం చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారికే దక్కింది.

( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానం వహించారు )

ఉపాధి రంగానికి సంబంధించి 610 జి.ఓ., చెబుతున్నారు. చంద్రశేఖరరావుగారు రాజకీయ జీవితం 1985లో ప్రారంభమయింది. అప్పుడు ఆయన ఎంఎల్ఏ అయ్యారు. 610 జీ.ఓ జారీచేసింది 1985లో. 1999లో వారి సావాసంతో (టిడిపిని చూపిస్తూ) ఎంఎల్ఏగా ఉన్నారు. మంత్రిగా కూడా ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో సర్వాధిపత్యం ఆయనే చేశారు. ఒక్క రోజు అయినా మాట్లాడారా? 15సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ పాలనలో వివిధ హోదాల్లో ఉంటూ, పదవిని అనుభవిస్తూ ఉంటే ఏ తెలంగాణా ప్రాంతం ఉపాధి రంగంలో వివక్షతకు గురయిందో, దానిని అప్పుడు పరిశీలించలేదు. తెలంగాణా ప్రాంతానికి రావలసిన ఉద్యోగాలు ఇతర ప్రాంత వాసులు తీసుకువెళుతున్నారని ఇప్పుడు భావించారు అప్పుడు ఒక్క నాడు కూడా వారు మాట్లాడారా? 1985లో పెద్ద మనిసి ఎన్‌టిఆర్ ఉన్నప్పుడు ఆయన ఉత్తర్వు జారీ చేశారు. కాని సాధారణంగా

ఎవరయితే ఉత్తర్వులు జారీ చేస్తారో, ఉత్తర్వులు అమలుచేయాలనే సంకల్పం సదరు ప్రభుత్వానికి ఉంటుంది. 1985లో ఉత్తర్వులు జారీ చేసి దిగిపోయినా ఆ ప్రభుత్వానికి అమలు చేయాలని గుర్తుకు రాలేదు. 1999 తరువాత మేము ఎప్పుడయితే తెలంగాణా వివక్షతకు గురి అవుతోందని భావించామో, అప్పుడు 610 జీ.ఓ అమలు చేయాలని గళం ఎత్తడం జరిగింది. కమిటి వేసి నేను అమలు చేయడానికి ప్రయత్నం చేశానంటే ఎలా? ఆ ఘనత డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిదే. 1985లో జారీ చేయబడిన ఉత్తర్వులు అమలుచేయాలని తలపెట్టిన మొట్టమొదటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు. ఏ ప్రాంతమయినా కానివ్వండి, తెలంగాణా ప్రాంతానికి పెద్ద పీట వేస్తున్నారు. మేము వెనకబడి ఉన్నాము. ఇతర ప్రాంతాలను వెనకబడే విధంగా చేయడం మా ఉద్దేశ్యం కాదు. పోతిరెడ్డిపాడు గురించి మాట్లాడారు. కృష్ణానదిలో సర్‌ప్లస్ వరదనీరు పోతూ ఉంటే దానిని మళ్లింప చేసి రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాలలో వెనకబడిన జిల్లాలకు నీరు తీసుకువెళ్లాలనే భావన తప్పు కాదు. గోదావరిలో వరద నీరు పోతున్న జలాలను పోలవరం ప్రాజెక్ట్ ద్వారా నీటిని నిలువ చేసి ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో కానివ్వండి, స్టెబిలైజేషన్ కానివ్వండి, నూతన ఆయకట్టు కానివ్వండి, విశాఖపట్టణానికి త్రాగునీటికి సంబంధించి పోలవరం నిర్మిణం చేపడితే వారికి అది తప్పుగా కనబడుతుందా? మా మిత్రులు పులిచింతల గురించి మాట్లాడారు. కోస్తా వారు మాకు సోదరులు. ఏ విధంగా తెలంగాణా ప్రాంతాలు గతంలో వివక్షతకు గురి కావడం జరిగిందో అలా కాకూడదని, ఈ రోజు రాష్ట్రంలో ఇతర ప్రాంతాలవారు వివక్షతకు గురి కాకూడదనే భావనతో, సంకల్పంతో ఒక వైపు తెలంగాణాకి ప్రాధాన్యతను ఇస్తూ, దానితోబాటు ఇంకా వెనకబడిన జిల్లాలలో, రాయలసీమ, ఉత్తరాంధ్ర కానివ్వండి, వారికి కావలసిన సౌకర్యాలు చేపట్టడం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతున్నాము. ఇందులో తప్పు కనబడుతుందా? దయచేసి తెలంగాణా సెన్సిటివ్ ఇష్యూ. వాస్తవంగా 1969 నుండి ఈ సమస్య రగులుతోంది. ఆంధ్ర రాష్ట్రం ఉన్నప్పటి నుండి నలుగుతోంది. ఒకవిధంగా పాలకులే బాధ్యులు. రాజశేఖరరెడ్డిగారు 1999లో ముఖ్యమంత్రి అయి ఉంటే, ఈ రోజు తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు, నాలుగు సంవత్సరాల ముందు నుండే చేసి ఉండే వారు సమస్య వచ్చేది కాదు. ఈ రోజు ఏదయితే ఉందో 1999కన్నా ముందు ఎన్‌టిఆర్‌ను దించి చంద్రబాదబునాయుడు ముఖ్యమంత్రి అయినారు. 1999లో ఈయన స్వయంగా గెలిచి వచ్చారు. మనిషిలో ఒక ధీమా. ఈనాడు ఎన్‌టిఆర్ ఎవరు? ఎన్‌టిఆర్ లేరు. రెండు రూపాయిల కిలో బియ్యం తీసిపారేసారు. మధ్యపాన నిషేధం ఎత్తివేశారు. ఎన్‌టిఆర్ పోయారు, మధ్యపాన నిషేధం తీసివేశారు. పెద్ద మనిషి రెండు రూపాయలకి కిలో బియ్యం ఇస్తామన్నారు. 1994లో కేవలం మూడు నినాదాలతో అధికారంలోకి వచ్చారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, రు.50లకు హెచ్.పి., మధ్యపాన నిషేధం ఈ మూడు నినాదాలతో వారు 1994 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చారు. రామారావుగారిని దించేశారు. అది వారి అంతర్గత వ్యవహారం. దాని గురించి పోదలచుకోలేదు. మన విధానాలు ఏమి చేశారు? ఈ రోజు నూతన విధానాలు ఏమిటి? అది ఎవరు ప్రవేశపెట్టినా, ఆ విధానం ప్రజాహిత కార్యక్రమము అయితే ప్రజా సంక్షేమం కోసం ఆ కార్యక్రమాన్ని అమలుచేయాలనే నిర్ణయం ఉంటుంది. అందుకే రెండు రూపాయలకి కిలో బియ్యం పథకం మేము ఇప్పుడు తెప్పించబోతున్నామని గర్వంగా చెబుతున్నాను. మాకు భేషజాలు లేవు. ఎన్‌టిఆర్ పెట్టిన పథకం. ఎవరోమాట్లాడుతూ, ఈ రోజు ఆ పథకం వల్ల ఎన్‌టిఆర్‌ని గుర్తుకు తెచ్చుకుంటారని అన్నారు. అవును, ఎన్.టి.ఆర్ పెద్ద మనిషి, మంచి పని చేశారు. చనిపోయే వరకూ ఆ పథకం అమలు చేసి ఉంటే బాగుండేది. మామని ఎందుకు గుర్తు చేయాలని మామని కాదని అల్లుడు ఆ పథకం రద్దు చేశారు. వారి ఫోటోను కూడా తీయించారు. రాష్ట్రంలో అభివృద్ధికి సంబంధించి, తెలలంగాణా అభివృద్ధికి సంబంధించి, సంక్షేమానికి సంబంధించి, సాగునీటి రంగానికి సంబంధించి, విద్యా రంగానికి సంబంధించి, ఉపాధి రంగానికి సంబంధించి పథకాలు అంటున్నాము. మిత్రులు హరీష్‌రావు అన్నీ కూడా కడపలో చేసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కడప భాగస్వామ్యం కాదా?

ముఖ్యమంత్రిగారు కడపకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కడపని బాగు చేయవలసిన బాధ్యత ఆయనకు లేదా? వారు కడపని బాగు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు. నిన్నటి వరకూ వివక్షతకు గురైన తెలంగాణా ప్రాంతాన్ని వారు ఏమి చేశారు ( తెలుగుదేశం పార్టీని చూపిస్తూ) జెఎన్‌టియు కళాశాలని ముఖ్యమంత్రిగారు పెట్టారు. మాకూ ఒక కాలేజ్ ఇచ్చారు. మేము కళాశాల ప్రారంభించాము. నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. వారు మెడికల్ కాలేజీలు పెట్టారు. ఆదిలాబాద్ వెనకబడిన ప్రాంతం. వైద్యం అక్కడ ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వ రంగంలో కళాశాల ఇచ్చారు. ఐఐటి తెలంగాణా ప్రాంతంలో నెలకొల్పిన ఘనత రాజశేఖరరెడ్డిగారికి దక్కింది. ఐఐటి, బాసర సరస్వతీ దేవస్థానం వద్ద చేపట్టాలని రెచ్చగొట్టారు. ఐఐటి పోయిందని అన్నారు. మన తెలంగాణాలోనే ఉంది. ఎక్కడికీ పోలేదు, రాయలసీమకో, కడపకో పోలేదు. తెలంగాణాలో ఉంది. ఐఐఐటి ఉంది. ఏ రంగంలో చూసినా , కూడా నేను వాస్తవాలు తెలియచేస్తున్నాను. సంతోష పడదాము. అవకాశ వాదం కాదు. కిషన్ రెడ్డిగారు మాట్లాడారు. రెండు రాష్ట్రాల్లో ఒకే ఒటు వారిది. కేంద్రంలోవారు వచ్చారు. పరిపాలనకు అవకాశం వస్తే అప్పుడు న్యాయం చేయకుంటే వారు ఎప్పుడు చేస్తారు?

**మ. 3.20**

అడిగింది ఒక్క రాష్ట్రమైతే మీరు అదనంగా రెండు రాష్ట్రాలివ్వడం ద్వారా మీరుమొత్తం మూడు రాష్ట్రాలిచ్చారు. మరి మీరు అప్పట్లో ప్రజానీకానికి మాటిచ్చి నిలుపుకోలేకపోయారు. ఆద్వానీ గారు హైదరాబాదుకు వచ్చినప్పుడు ఒకసారి ప్రెస్ మీట్ పెట్టినప్పుడు పక్కనే యూనియన్ మినిస్టర్ బండారు దత్తాత్రేయ గారు మరియు మిత్రులు విద్యాసాగర్ రావు గారు కూడా వున్నారు. ఆ ప్రెస్ మీట్‌లో మన ప్రెస్ మిత్రులు రెండవ ఎస్ఆర్‌సి మీద మీరెందుకు స్పందించడం లేదని అడిగితే అసలు ఆంధ్ర రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదే తెలంగాణాలో వున్నప్పుడు ఇక తెలంగాణా ప్రాంతానికి వేరే రాష్ట్రం అవసరమేముందని చెప్పిన మాట వాస్తవం అవునా కాదా చెప్పాలని కోరుతున్నాను. మొన్నామధ్య వెంకయ్యనాయుడు గారు 540 పార్లమెంటు స్థానాలకు గాను కనీసం 300 స్థానాలు వస్తే కాని మేము తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యలేమని అన్నారా లేదా? ఇప్పుడు యుపిఏ ప్రభుత్వంలో Congress Party on its own is not in a position to take any decision. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని తెలంగాణా ప్రజలు కోరుతున్నా ఇతర ప్రాంత వాస్తవ్యుల విశ్వాసం తీసుకొని వారి మనోభావాలు దెబ్బతినకుండా మాత్రమే ఈ సమస్యను పరిష్కరించుకోగలుగుతాము. కాంగ్రెస్ పార్టీ ఒక జాతీయ పార్టీ. భారత దేశ ఐక్యతను కాపాడడానికి చివరికి ప్రాణాలను త్యాగం చేసిన ఘనత ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీకి వుంది. కేవలం అధికారమే మా పార్టీ లక్ష్యం కాదు. అధికారం కోసమే అలా చేసివుంటే మా పరిస్థితి వేరేగా వుండేది. స్వర్గీయ ఇందిరా గాంధి గారు ప్రధాన మంత్రిగా వున్నప్పుడు ఖలిస్తాన్ ఉగ్రవాదులు బలితీసుకున్న పరిస్థితుల్లో కూడా నా ప్రాణం పోయినా ఫరవా లేదు. నా చివరి రక్తపు బొట్టు కూడా ఈ జాతి ఐక్యతకు పాటుపడాలని భారత దేశ ఐక్యత కోసం ప్రాణాలొదిలిన మహా నేత. అదేవిధంగా రాజీవ్‌గాంధీగారు ప్రతిపక్షనాయకునిగా వున్న సందర్భంలో, కులాల పేరుతో, మతాల పేరుతో జాతి ఐక్యతను చీల్చే ప్రయత్నం చేసినప్పుడు యావత్‌భారతమంతా సద్భావనా యాత్ర చేపట్టి భారత దేశంలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ సోదరులని చాటిచెప్పేవిధంగా జాతిని ఐక్యం చేసిన ఘనత రాజీవ్‌గాంధీగారికే దక్కుతుంది. వాస్తవాలు ఇవి అధ్యక్షా....... మీరు టిఆర్ఎస్ మాటలకు లొంగిపోయి ఇవ్వాళ మాట్లాడుతున్నారు.

(తెలుగుదేశం పార్టీ నుంచి అంతరాయం)

ఈ మధ్య మీరు కూడా యుఎన్‌పిఎ అనే పార్టీతో జత కట్టారు. మీ యుఎన్‌పిఎ పార్టీలోని అమర్ సింగ్‌గారు చిన్న రాష్ట్రాలకు మేం వ్యతిరేకమని చెప్పారు. మీరు టిఆర్ఎస్‌తో జత కడతామంటే మీరే ఆలోచించుకోండి. ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మనం ముందుకు పోవాలి. ఇవ్వాళ ఉచిత విద్యుత్‌కు సంబంధించి మన రాష్ట్రంలో మొత్తం 28 లక్షల విద్యుత్ కనెక్షన్లుంటే అందులో తెలంగాణా ప్రాంతంలోనే 18 లక్షల విద్యుత్ కనెక్షన్లున్నాయి. అంటే ఉచిత విద్యుత్ కనెక్షన్ల వల్ల అత్యధిక లాభం పొందుతున్న వారు మా తెలంగాణా ప్రాంతం వారు కాదా అని నేనడుగుతున్నాను. గత సంవత్సరంలో యావదాంధ్ర దేశంలో అత్యధికంగా వరిని ఉత్పత్తి చేసిన జిల్లా కరీంనగర్ జిల్లా. కరీంనగర్ జిల్లాలో గత సంవత్సరం తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల వరిని ఉత్పత్తి చేసి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను అధిగమించి మేం ముందుకుపోయాము. ఇది మా తెలంగాణా జిల్లా యొక్క ఘనత కాదా అని నేనడుగుతున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

టిఆర్ఎస్ సోదరులు రాజీనామా చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని నేను భావిస్తున్నాను. ఇవ్వాళ ప్రజానీకం ఐదు సంవత్సరాల కోసం తమ ప్రతినిధిగా ఒక అభ్యర్థిని ఎన్నుకుంటారు. వాళ్ల ప్రత్యేక తెలంగాణా అన్నది ఒక అంశం. ఎస్...... దాని కొరకు నువ్వు ప్రయత్నం చెయ్యి. At the same time, తెలంగాణా ప్రాంతం ఎంత వివక్షతకు గురయ్యిందో ఆ తెలంగాణా ప్రాంత అభివృద్ధి కొరకు, దానిని సస్యశామలం చేయడానికి పాటు పడాల్సిన బాధ్యత మీ పైన వుందా లేదా? బండిని తన గమ్యం చేరకుండానే మార్గమధ్యలో వదిలేసినట్లుంది టిఆర్ఎస్ పరిస్థితి. మీకు ప్రజాభిప్రాయమే కావాలంటే రేపు గ్రేటర్ హైదరాబాదు ఎన్నికలొస్తాయి. అప్పుడు తెలుసుకోవచ్చు. లేదూ..... సాధారణ ఎన్నికల్లోనే తేల్చుకుంటామంటే కూడా ఒక సంవత్సరంలో సాధారణ ఎన్నికలు కూడా వస్తాయి. అప్పుడు తెలుసుకొవచ్చు. సాధారణ ఎన్నికలు రాబోతున్నతరుణంలో ఈ నాలుగేళ్లలో మీరు చేసిన పాపాలన్నీ కొట్టుకుపోవాలి కాబట్టి రాజీనామా చేస్తే సానుభూతి వస్తుందని ఇలా చేశారు. అయినా ఇది ప్రధాన ప్రతిపక్షనాయకుల పుణ్యం. 1999లోనే ఆయనకు మంత్రివర్గంలో అవకాశమిచ్చివుంటే ఈ లొల్లి వుండేది కాదు కదా! ఆయనకు అవకాశమివ్వకుండా విజయరామారావు గారికి అవకాశమిచ్చినందుకు నన్ను అవసరానికి ఉపయోగించుకొని అవసరం తీరాక ఇట్లా చేస్తావా, నీ సంగతి చూస్తానని ఆయన ఇట్లా చేయడం జరిగింది. అసలు 1999లోనే చంద్ర శేఖర్ రావు గారికి మంత్రి పదవి ఇచ్చివున్నట్లయితే ఆయనబైటికి వచ్చేవారు కాదు కదా! ఇవ్వాళ ప్రతి దానికి ప్రతి ఒకరు తెలంగాణా గురించే మాట్లాడుతున్నారు. ఇది తెలంగాణా దురదృష్టం. ఏదో రాజశేఖర రెడ్డి గారి పుణ్యమా అని అభివృద్ధి విషయంలో నాలుగడుగులు ముందుకుపోతున్న దశలో కాళ్లకు కట్టెలు అడ్డం పెట్టినట్లు చేయవద్దని మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సమస్య ప్రస్తుతం యుపిఎ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ముందున్నది. కాంగ్రెస్ అధిష్టాన వర్గం రెండవ ఎస్ఆర్‌సి ద్వారానా లేక వివిధ రాజకీయ పార్టీల ఏకాభిప్రాయ సాధన ద్వారానా అన్న విషయాన్ని పరిశీలిస్తున్నది. ఈ లోగా అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రాంతం యొక్క అభివృద్ధికి అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేవిధంగా మేం చేపట్టే ప్రాజెక్టుల ద్వారా మరియు వివిధ రంగాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఈ తెలంగాణా ప్రాంతాన్ని కాస్త బ్రతకనివ్వమని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్‌చైర్మన్‌: జనార్ధన రెడ్డి గారూ, పర్సనల్‌ అలిగేషన్స్‌ చేయకుండా మాట్లాడండి.......

డా. ఎన్‌.జనార్ధన రెడ్డి: అధ్యక్షా, 2004లో ఒక జంట ప్రేమించుకున్నారుఎన్నో బాసలు చేసుకున్నారు. ఎన్నో వాగ్దానాలు చేసుకున్నారు. కాపురం ఎట్లా నడుపుకోవాలన్న దాని గురించి ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. రాతకోతలు పూర్తి చేసుకున్నారు. తరువాత వాళ్ల కాపురంలో కలహాలు ప్రారంభమయ్యాయి. విడాకుల వరకు వెళ్లారు. ఇప్పుడు వాళ్ల విడాకుల కేసు కోర్టులో వుంది. విడాకులకు వెళ్లిన భార్యాభర్త ఏం చెప్పుకుంటారు అధ్యక్షా, భార్య తనతో సరిగా కాపురం చేయడం లేదని భర్త అంటాడు. భర్త తనను సరిగా చూడడం లేదని, హింసిస్తున్నాడని, గృహ హింసకు గురిం చేస్తున్నాడని భార్య అంటుంది.

మ.3.30

సార్‌, నా personal explanation ఇచ్చుకుంటున్నాను. I have not taken anything. నన్ను ఛాలెంజ్‌ చేశారు. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఏమి ఛాలెంజ్‌ చేశారు సార్‌? నాకు కేవలం ఐదు నిముషాల సమయం ఇవ్వండి, ఎక్కువ వద్దు . ఈరోజు టిఆర్‌యస్‌ వాళ్లు – కాంగ్రెస్‌ పార్టీ మోసం చేసిందని, ద్రోహం చేసిందంటూ ప్రజా కోర్టుకు వెళ్లారు. వాళ్లు వాళ్లు కొట్లాడుకుంటే మాకేమి సంబంధం సార్‌? మామీద ఎందుకు పడుతున్నారు? నేను 1449 ఓట్లతో గెలిచానంట . 1983 లో 53 ఓట్ల తేడాతో నేను ఓడిపో యాను. నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. నా మీద పోటీ చేసిన వ్యక్తి గతంలో మా టిడిపికి చెందిన ఎంపిపి . తర్వాత అతనికి కాంగ్రెస్‌ పార్టీ నుంచి టికెట్‌ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయాడు. తర్వాత మొన్న మళ్లీ కాంగ్రెస్‌ పార్టీ టిక్కెట్టు ఇవ్వలేదు. టిఆర్‌యస్‌ పార్టీ నుంచి పోటీ చేశాడు. సిపిఐ, సిపియం, బిజెపి మొత్తం పోటీ చేసినా , గాలి పూర్తిగా నాకు వ్యతిరేకంగా వీస్తున్నా 1449 ఓట్లతో గెలిచాను.

CHAIRMAN : Janardhan Reddy garu, that is enough. you have to co-operate , let the House run in a proper manner. You cannot argue like this for every single point. You have already conveyed your point. మీరు నాలుగు పేపర్లు చేతిలో పట్టుకుని వున్నారు, ఇప్పుడు ఆ నాలుగు పేపర్లు చదువుతారా మీరు?

డాక్టర్‌ నాగం జనార్ధన్‌ రెడ్డి : సార్‌, మా మిత్రుడు మాట్లాడుతూ బిజినేపల్లి విషయం ఎత్తారు. బిజినే పల్లిలో ఎవరెవరు సార్‌ కాంగ్రెస్‌పార్టీకి సపోర్టు చేసింది? సిపిఐ, సిపియం, బిజెపి, యంఆర్‌పియస్‌, బియస్‌పి, ఇన్ని పార్టీలు ఏకమైతే రెండు వందల ఓట్ల తేడాతో మేము ఓడిపోయాం . ఈరోజు కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. సార్‌, ప్రాజెక్టులు మేము ప్రారంభించాం, టెండర్లు మేము పిలిచాం, పనులు మేము ప్రారంభించాం . వీళ్లు అనవసరంగా క్రెడిట్‌ తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. మూడేళ్లలో ప్రాజె క్టులు పూర్తి చేస్తామన్నారు. రూ. 1500 కోట్లతో రెండున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని, తర్వాత దానికి 90 వేల ఎకరాలు కలిపి, 3.40 లక్షల ఎకరాలకంటూ మరో రూ. 1500 కోట్లు అదనంగా చేర్చి, మొత్తం రూ. 3వేల కోట్లు పెట్టి ఈరోజు సబ్‌ కాంట్రాక్టర్లను పెట్టి దోచుకతింటున్నారు.

CHAIRMAN : You cannot continue like this. I don't allow this. Kishan reddy garu, kindly speak.

శ్రీ జి. కిషన్‌ రెడ్డి : సార్‌, జీవన్‌రెడ్డిగారు తెలంగాణా విషయంపై మాట్లాడుతూ, మాకు మూడు వందల సీట్లు వస్తే తెలంగాణా ఇస్తామని వెంకయ్యనాయుడుగారు చెప్పారని అన్నారు. అవును, మాకు మెజా

రిటీ వచ్చినట్లయితే తప్పకుండా మేము తెలంగాణా రాష్ట్రం ఇస్తామని వెంకయ్యనాయుడుగారు చాలా స్పష్టంగా చెప్పారు. మరి మెజారిటీ లేకుండా తెలంగాణా ఏరకంగా ఇస్తారో జీవన్‌రెడ్డిగారు చెప్పాలని కోరుతున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డిగారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. )

CHAIRMAN : I cannot allow his speech. Don't you want the House run ? Janardhan Reddy garu, please, co-operate. You have been given opportunity. You are going into many details. For every single point, you are trying to make counter allegations. How does it possible ? చెప్పండి. మీకు టైము కేటాయించినపుడు విని యోగించుకోండి, లేకపోతే ఏమి ఉపయోగం ? మీ నాయకుడు మాట్లాడుతున్నారు, దయచేసి కూర్చోండి.

శ్రీ యన్ . చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ హౌస్‌లో ఒక సాంప్రదాయం ఉందండీ. ఎప్పుడైతే పేర్లు తీసుకుని ఎటాక్ చేస్తారో అప్పుడు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవడానికి అవకాశం వుంది. మీరు లేనపుడు డెప్యూటీ స్పీకర్ ఆవిధంగా అవకాశం ఇస్తామన్నారు. దయాకర్‌రావు, జనార్ధన్‌రెడ్డిగారి పేర్లు వాళ్లు తీసుకున్నారు, ఎలా ఓడిపోయారో చెబుతూ చాలా పర్సనల్‌గా ఎటాక్ చేశారు. మీరు రికార్డు ఒకసారి చూడండి. కాబట్టి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవడానికి వాళ్లకు అవకాశం వుంది . దయచేసి వారిద్దరికి అవకాశం ఇవ్వండి, రెండు నిముషాలలో పూర్తి చేస్తారు, తర్వాత నేను మాట్లాడుతాను.

CHAIRMAN : This is the third time Mr. Janardhan reddy is interrupting. I have given him opportunity. He cannot make a speech like that.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : సార్, ఈ హౌస్‌లో అందరూ వున్నారు. జీవన్‌రెడ్డిగారికి ఎంత టైము ఇచ్చారో చూశాం . ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా విమర్శలు చేయడానికి, ఎటాక్ చేయడానికి ఆయనకు అవకాశం ఇచ్చి, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవడానికి వీళ్లకు టైమెందుకు ఇవ్వరు? అదేమీ లేకుండా హౌస్‌ను రన్ చేసుకుంటామంటే మాకేమీ అవసరం లేదు.

ఛైర్మన్ : మీకు కూడా సమయం ఇస్తున్నామండీ. Next speaker is Mr. Chandrababu Naidu garu. Chandrababu Naidu garu, you are being given time.

శ్రీ యన్ . చంద్రబాబు నాయుడు : స్పీకర్‌గారూ, ఈ హౌస్‌లో మేము కూడా వున్నాం . రూలింగ్ పార్టీ వాళ్లు మమ్ములను తిడితే తిట్టించుకోవడానికి కాదు మేము ఇక్కడ కూర్చుంటోంది. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవడానికి కూడా మీరు అవకాశం ఇవ్వరా?

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కోసమే ఐదు గంటల నుంచీ చర్చ జరుగుతోంది. మా మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులన్నీ ప్రారంభించింది మేము . ప్రాజెక్టులు ప్రారంభించి టెండర్లు పిలిచింది మేము . ఆరోజు కల్వకుర్తి, బీమా మొత్తం పనులన్నీ మేమే ప్రారంభించాం . ఈరోజు వీళ్లు విపరీతంగా వ్యాల్యూ పెంచేశారు. ఇది కాంట్రాక్టర్లకు ఉపయోగపడుతుందే తప్ప మరొకటి కాదు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి ఒక్క బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కూడా లేకుండా ఎలా నీళ్లు ఇస్తారో చెప్పాలని

ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రెండో విషయం – కల్వకుర్తి ప్రాజెక్టుకులో ఎన్నో అక్రమాలు, అక్కడ జరుగుతున్న అవినీతి గురించి ఇదే సభలో చర్చించాం , విచారణకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటుకు ఇచ్చారు. అవన్నీ కూడా నిరూపించబడ్డాయి. విజిలెన్స్ రిపోర్టు కూడా ఇచ్చారు. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, భూముల విషయం ప్రస్తావించారు. నిజాం కాలంలో, ఆనాడున్న బూర్గుల రామకృష్ణారావు, ఆనాడున్న కాసు బ్రహ్మానందరెడ్డిగారు, నీలం సంజీవరెడ్డిగారు, అంజయ్యగారు, ఇంత మంది ముఖ్యమంత్రులు, పోనీ మీ ఫాదర్ నాదెండ్ల భాస్కరరావుగారు వున్నపుడు, యన్.టి. రామారావుగారున్నపుడు రక్షించబడిన భూములు , ఈ రోజు వాటిని రక్షించలేకపోతున్నాం, ఆక్రమించుకుంటున్నారని చెబుతూ వేలం పెడుతున్నారు ఈ ముఖ్య మంత్రిగారు . దాన్ని కూడా గొప్పగా చెప్పుకునే పరిస్థితికి వచ్చారు వీళ్లు .

ము.3.40

దాని గురించి కూడా గొప్పలు చెప్పుకునే కార్యక్రమం చేస్తున్నారు. ఇవ్వాళ మీరు .....

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఇ. దయాకర్ రావు(వర్ధన్నపేట): అధ్యక్షా, చిన్నా రెడ్డి గారు నా నియోజకవర్గం గురించి మాట్లాడారు. నా నియోజకవర్గం గురించి చిన్నారెడ్డి గారికి తెలుసా? మా మీద మూడు సార్లు పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థికి పోటీ కోసం నేరుగా వచ్చారు. ఆమె భర్త జెడ్.పి.టి.సిగా పోటీ చేశారు. నాలుగింటిలో ఒక్కటి కూడా గెలవలేదు. మీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏ విధంగా ఓడిపోయారో తెలుసుకోండి. నేను నాలుగు సార్లు జెడ్.పి.టి.సిని గెలిపించుకున్నాను. నలభై రెండు వేల ఓట్ల లీడ్‌తో, మంచి మెజారిటీతో గెలిచాను. అది గుర్తుపెట్టుకో చిన్నారెడ్డి! నేను రిజైన్ చేస్తాను, నీకు దమ్ముంటే నువ్వు కూడా రిజైన్ చెయ్యి. మంత్రి పదివి ఇవ్వడంతో ................

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు నా పేరు తీసారు. వరదకాలువకు సంబంధించి, ప్రాజెక్టులకు సంబంధించి ముఖ్యమంత్రి గారిని బయట పొగిడారు, ఇక్కడ విమర్శిస్తున్నారని జీవన్‌రెడ్డి గారు నన్ను అన్నారు. మేము బయట ఏమి మాట్లాడుతున్నామో ఇక్కడ కూడా అదే మాట్లాడుతున్నాము. ప్రత్యేక తెలంగాణా మీద స్పష్టమైన వైఖరి తెలియజేయమన్నాము. దానికి ఎందుకు ఆయన బెంబేలెత్తిపోతున్నాడో నాకు అర్థం కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ నాన్చుడు ధోరణితో ఉంది, ఎందుకు పెండింగ్ పెడుతుందని అన్నాము. ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం బాగా పనిచేస్తుందని మేము చెబుతున్నాము. మా అభిప్రాయంలో వేరే ఉద్దేశ్యం లేదని చెబుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ దేశంలోగాని, రాష్ట్రంలో గాని సంక్షోభం వస్తే దానికి బాధ్యత వహించవలసింది కాంగ్రెస్ పార్టీనే! మీరు స్వార్థపూరిత నిర్ణయాలు తీసుకున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం అంతా చేస్తున్నారు. ప్రతి సమస్య జటిలమైనదంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ.

అధ్యక్షా, వీళ్లకు అధికారం కావాలి. అధికారాన్ని అడ్డం పెట్టుకొని డబ్బులు సంపాదించాలి. అధికారాన్ని ఎప్పటికీ కాపాడుకోవాలని, దీనికోసం ఎలాంటి అరాచకాలైనా చేస్తారు, అఘాయిత్యాలైనా చేస్తారు. అది ఈ కేసులో కూడా ప్రూవ్ అయ్యిందని నేను మీ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, తెలుగు వారి అభివృద్ధి కోసం, సంక్షేమ కోసం, తెలుగు వారి ఐక్యత కోసం, తెలుగు వారి పేరుప్రఖ్యాతుల కోసం, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పెంచడం కోసం తెలుగుదేశం పార్టీ వచ్చింది. ఈరోజు వాళ్లు ఇన్ని విషయాలు మాట్లాడుతున్నారే ....

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఈరోజు నేను చెప్పే విషయాలు వింటే, మీరు ఎక్కడికి వెళ్లారో అర్థం అవుతుంది.

అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో, వెనుకబడిన ప్రాంతాలలో ఏ గ్రామంలో అయినా సరే స్కూల్ బిల్డింగ్స్ కట్టినా, అభివృద్ధి కార్యక్రమాలు చేసినా , వాటర్ స్కీమ్స్ పెట్టినా, రోడ్లు వేసినా, సబ్ స్టేషన్స్ పెట్టించినా, కడపలో ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టించినా అవన్నీ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయి. ఈ హౌస్ నుండి ఇప్పుడే వెళ్దాము. తెలంగాణా ప్రాంతంలోని ఒక మండలానికి వెళ్దాము. మీరు ఏమి చేశారో, మేము ఏమి చేశామో అక్కడి ప్రజలను అడుగుదాము. వాళ్లే చెబుతారు. ధైర్యం ఉంటే రండి. మేము ఈ విషయంలో చాలాసార్లు ఛాలెంజ్ చేసాము. మేము బయట కూడా చెప్పాము. ఏ ప్రాంతానికి ఎవరు అభివృద్ధి కార్యక్రమాలు చేశారో మేము నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాము, చర్చకు రమ్మంటే, కాంగ్రెస్ పార్టీ వారు ఎప్పుడూ చర్చకు రాలేదు. 1995-2003 వరకూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మొత్తం పది జిల్లాలను అభివృద్ధి చేస్తే, వాటిలో ఏడు జిల్లాలు తెలంగాణా జిల్లాలు ఉన్నాయి. మొదట స్థానంలో హైదరాబాద్, రెండవ స్థానంలో రంగారెడ్డి, మూడవ స్థానంలో మెదక్, నాల్గవ స్థానంలో మహబూబ్‌నగర్, అయిదవ స్థానంలో వెస్ట్ గోదావరి, ఆరవ స్థానంలో ఈస్ట్ గోదావరి, ఏడవ స్థానంలో వరంగల్, ఎనిమిదవ స్థానంలో అదిలాబాద్, తొమ్మిదవ స్థానంలో కడప, పదవ స్థానంలో ప్రకాశం జిల్లాలు ఉన్నాయి. ఈ విధంగా మేము పది జిల్లాల అభివృద్ధికి పాటుపడ్డాము. తెలంగాణా ప్రాంతంలోని పది జిల్లాలలో ఆరు జిల్లాలు బాగా అభివృద్ధి చెందాయి. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ప్రపంచంలోనే పేరు వచ్చిందంటే అది తెలుగుదేశం పార్టీ వల్ల తప్ప మీరు వెలగబెట్టింది ఏమి లేదు. బాంబ్ బ్లాస్ట్స్‌కి, అరాచకాలకి, భూకబ్జాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పేరు వచ్చిన పరిస్థితిని మీరు తీసుకొచ్చారు. ఆరోజు ఎన్.టి. రామారావు గారు 610 G.O ఇచ్చారు. గిర్‌గ్లాని కమీషన్‌ను వేసింది తెలుగుదేశం పార్టీ. మొత్తం ఐడెంటిఫై చేసింది తెలుగుదేశం పార్టీ. ఈ నాలుగు సంవత్సరాలలో మీరు ఏమి చేశారని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నా దగ్గరకు రోశయ్య గారు వచ్చి ఈ విషయంలో ఏమి చేస్తే బాగుంటుందని అడిగారు. నేను ఆ రోజు చెప్పాను. అన్ని రాజకీయపార్టీలతో కమిటీ వెయ్యండి, మీరు ఏమాత్రం వెయిట్ చెయ్యకండి, ఎప్పటికప్పుడు అందరూ ఒప్పుకొని అమలు చెయ్యండి, ఆమోదించండి, దీనివల్ల కొంతవరకూ ఉపయోగపడుతుంది, ఎలాంటి సమస్యలు రావని చెప్పాము.

మ.3.50

ఇప్పుడు జీవన్‌రెడ్డిగారు మాట్లాడారు. జీవన్‌రెడ్డిగారూ, ఎస్సారెస్పీ ఎవరు చేశారు? 1405 కోట్ల రూపాయలతో ఎస్సారెస్పీని ఆధునీకరించిది ఎవరు? తెలుగుదేశం పార్టీనే అభివృద్ధి చేసింది. తెలంగాణకు రెండు మెడికల్ కళాశాలలు మంజూరు చేశాం. కరీంనగర్ జిల్లాలో రోడ్లు అభివృద్ధి చేశాం. కరీంనగర్ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయంటే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయి. తెలంగాణలోనే కాక ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. పుష్కర, తాటిపూడి, గుండ్లకమ్మ, తెలుగు గంగ, కేసీ కెనాల్, దేవాదుల, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, భీమ, మాధవరెడ్డి కెనాల్ ఎప్పుడు ప్రారంభమైనాయి?

తెలుగుదేశం ప్రభుత్వకాలంలోనే జరిగినాయి. ఎస్సారెస్పీ వరద కాలువలు కూడా తెలుగుదేశంలోనే ప్రారంభమైనాయి.

గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో కృష్ణా జలాలను ఉపయోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే ఎన్టీ రామారావుగారు మొట్టమొదటిసారిగా కృష్ణా జలాలను పూర్తిగా ఉపయోగించుకొనే హక్కు మన రాష్ట్రానికి ఉందని, ఆ నీటిని ఉపయోగించుకొంటామని అంటే ఇప్పటి ముఖ్యమంత్రిగారు అప్పుడు ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉండి ఎన్నో అభ్యంతరాలు చేశారు. అప్పుడు ఎన్టీరామారావుగారు మిగులు జలాలు ఇస్తామంటే కాదు మాకు నికర జలాలు కావాలని ఆందోళన చేశారు. మిగులు జలాలు ఇస్తామన్నా కూడా నికర జలాలు కావాలని అడ్డంపడి ప్రాజెక్టు నిర్మాణం జరగకుండా కృషి చేసినది మీరు కాదా అని అడుగుతున్నాను. ఈరోజు మీరు ఏమి చేస్తున్నారని, చేశారని అడుగుతున్నాను. ఈ పాపానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిగారిదే.

ఎందుకంటే అప్పుడు ఎన్టీరామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ ఉద్యమాన్ని ప్రారంభించిందీ, ప్రోత్సహించింది మీరు కాదా అని అడుగుతున్నాను. 1982 నుంచి 1989 వరకు ముఖ్యమంత్రిగా ఉంటే, ఆయనను ఏవిధంగానూ ఓడించలేమనే భయంతో రీజనల్ సెంటిమెంట్ తీసుకొన్ని రాయలసీమ యాజిటేషన్‌ను తీసుకొచ్చారు. ప్రాంతీయతత్వం తీసుకొచ్చి రాయలసీమ ఐక్య కార్యాచరణ వేదిక పెట్టి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుగారిని సెక్రటేరియట్ లోపలకు వెళ్లకుండా అడ్డంపడిన ఘనత ఈనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారిది.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఆ తరువాత కూడా విశ్వప్రయత్నాలు చేశారు.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎన్.దివాకరరావు నుంచి అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు శ్రీ ఎన్.దివాకరరావుతో వాగ్వివాదానికి దిగారు)

ఛైర్మన్: దివాకరరావుగారూ, మీరు కూర్చోండి. Chandrababu Naidu garu, Please continue it.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎన్.దివాకరరావు నుంచి అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి ముందుకు వచ్చారు)

శ్రీ ఎం .ఏ.గఫూర్: అధ్య క్షా, దివాకరరావుగారికి మైక్ ఇవ్వండి.

శ్రీ డి.నరేంద్రకుమార్: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ప్రసంగిస్తున్న సమయంలో అధికారపక్ష సభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారు. వారు చేయవచ్చా? ముఖ్యమంత్రిగారు చూస్తూ నవ్వుతున్నారు.

CHAIRMAN: The Chair can only request all the Members to maintain restraint. I can only request all the Members to maintain restraint. Please sit down.

శ్రీ ఇ.దయాకరరావు: అధ్యక్షా, మీరు మేం మైక్ అడిగితే ఇవ్వరు.

శ్రీ ఎన్.దివాకరరావుః పైస్రాయ్ హోటల్లో * ★★ఎవరు విసిరారో అందరికి తెలుసు.

CHAIRMAN: It will not go into the record.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, వారేమైనా మాట్లాడతామంటే మీరు వారిని చెప్పనివ్వండి. నేను తరువాత మాట్లాడతాను. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా అధికారంలో ఉంటే ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట మాట్లాడుతుంది. అధికారంలో ఉంటే ఒకటి, అధికారంలో లేకపోతే మరొకటి చెప్పడం వారికి అలవాటు. అందుకని కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనపుడు అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీ రామారావుగారిని ఓడించలేమనే భయంతో, పిరికితనంతో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేశారు. కానీ వారు ఆ విషయంలో సఫలీకృతం కాలేకపోయారు. వారు ప్రాంతీయతత్వాన్ని కాకుండా, మత విద్వేషాలను కూడా రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి కోసం ఎన్నోసార్లు ప్రయత్నంచేశారు. 1995 నుంచి 2004 వరకు అనగా నేను ముఖ్యమంత్రి అయిన తరువాత మరలా తెలంగాణ ఆందోళన ప్రారంభించింది మీరు కాదా అని అడుగుతున్నాను. అప్పుడు ఇదే ముఖ్యమంత్రిగారు చేశారని నేను చెప్పడం కాదు, వారి పార్టీవారే చెప్పారు. ఇదే ముఖ్యమంత్రిగారు సోనియాగాంధీగారు హైదరాబాదు వస్తే ఎమ్మెల్యేలను తీసుకొని వెళ్లి ఆమెకు రిప్రెజెంటేషన్ ఇప్పించారు. ఈ విషయం నేను చెబుతున్నది కాదు. వారి పార్టీవారు చెప్పారు.

(శ్రీ జి.చిన్నారెడ్డినుంచి అంతరాయం)

ఆయన విషయం కూడా నేను చెబుతాను.

CHAIRMAN: I will give you an opportunity. Please sit down Chinna Reddy Garu.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, 1999లో వీరికి అధికారం రాదనే భావంతో హైదరాబాదు వచ్చి లేక్‌వ్యూ అతిథిగృహంలో బసచేసిన శ్రీమతి సోనియా గాంధీగారి వద్దకు తీసుకెళ్లి ఒక మెమొరాండం ఇప్పిస్తే అప్పుడు ఆమె మాట్లాడుతూ నేను ఏమి చేయగలుగుతానని చెప్పారు. ఆ తరువాత మరలా ఇదే ముఖ్యమంత్రిగారు ఆయా శాసనసభ్యులకు ఢిల్లీలో శ్రీమతి సోనియా గాంధీగారి వద్ద అపాయింట్‌మెంట్ ఇప్పించి వారితో కల్పించారు. ఇటీవల ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్ ఎంపీ శ్రీ వెంకటస్వామిగారి ఇంటికి వెళ్లినపుడు ముఖ్యమంత్రిగారిని గతంలో పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన ఎం. సత్యనారాయణరావుగారు అడిగారు. ఆరోజు చిన్నారెడ్డిగారు నా ప్రమేయం లేకుండా మీరు చెప్పారని చెప్పి శ్రీమతి సోనియా గాంధీ గారిని కలిశారు, నేను ఆయనను అడిగితే మీరు చెప్పారని, తెలంగాణ అంశాన్ని కూడా పెట్టి సోనియాగాంధీగారికి ఇచ్చామని చాలా స్పష్టంగా ఆయన చెప్పారు. దానపైన ముఖ్యమంత్రిగారు ఏమీ మాట్లాడలేకపోయారు. ఇది నేను చెప్పింది కాదు. అటువంటివి ప్రారంభించింది మీరు కాదా? మీరు చేస్తే వచ్చింది కాదా అని చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

DR.G. CHINNA REDDY: Sir.

CHAIRMAN: Chandra Babu Naidu Garu, Let the Minister clarify.

---

* Expunged as order by the Chair

SRI NARA CHANDRABABU NAIDU: No, I am not yielding. నేను మాట్లాడే సమయంలో ఇతరులకు అవకాశం ఇవ్వడం ఏమిటి? ఈ విధంగా రిమోట్ కంట్రోల్ ఏమిటండీ. మీరు స్వతంత్రంగా యాక్ట్ చేయాలి.

ఛైర్మన్: మీరు అన్న రూలే ఇక్కడ అప్లై కావాలి కదా. You do not have to get excited. You have named him three times. Rule should apply to everybody. You were insisting that he should be given opportunity for personal explanation. How can you say that now? What is this?

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి లేచి ముందుకు వచ్చారు)

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఈ రోజు ప్రతిపక్షనాయకులుగా ఉండి అవకాశం వచ్చినపుడు అబద్ధాలు చెప్తారని నేను ఊహించలేదు.

(తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వచ్చారు)

సా.4.00

CHAIRMAN: Same rules apply to everybody. మీకొక రూల్, వాళ్లకొక రూల్ కాదు కదా? I have given opportunity to Members. సుబ్బారాయుడు గారు మూడు సార్లు మీరన్నారు, అందుకని ఇచ్చాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని ఛైర్మన్‌తో వాగ్వాదం చేశారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

కూర్చోండి. Please sit down. Should the House go on or not? Do not insist like that. Please sit down. దయచేసి కూర్చోండి.

(ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు క్లారిఫికేషన్ కోసం మధ్యలో మాకు అవకాశం ఇస్తారా? అని టిడిపి సభ్యులు ఛైర్మన్‌తో వాగ్వాదానికి దిగారు.)

Please sit down. Same rule applies to everybody. Let the House go on. This is not good.

(INTERRUPTIONS)

Many times, you were given opportunity.

SRI AKBARUDDIN OWAISI(Chandrayana Gutta) : What is this happening Sir? Where is the House going to?

CHAIRMAN: An opportunity was given for his personal explanation.

SRI AKBARUDDIN OWAISI: TRS people came here; submitted their resignations and went away. We are sitting here watching like spectators. Whatever they wanted to say, they said and left. According to their convenience, they are running the

House.  Yes, this is a very bad precedent. This is very wrong. It is already 4.00 p.m. Sir, you please adjourn the House and take it up tomorrow. Now, it is going on and on and on. Where is this House leading to?

CHAIRMAN: With the cooperation of the Members, we will be able to complete quickly. We will finish quickly. An opportunity was given for personal explanation. An opportunity was given by the Hon'ble Speaker for personal explanation. Please cooperate. We will finish as soon as we can.

SRI AKBARUDDIN OWAISI: Was this issue listed in the agenda Sir? Is it the decision taken in the BAC meeting? Where is the agenda? I feel just like throwing it away. Where is this House going to? What is happening over here Sir? URDU
Do it tomorrow. Today, minorities demands are listed. Today was my turn. URDU. Why do you prepare this agenda Sir? Are we following the agenda? Was it there listed in the agenda? This is wrong. This is absolutely wrong.

CHAIRMAN: Do not do that. The House has to run. Please sit down. We will try to wind it up as soon as we can. The Chair has given a ruling that opportunity is given for the Members for personal explanation. So, please cooperate. An opportunity was given to the Minister for personal explanation.

(INTERRUPTIONS CONTINUED)

It is an issue of 16 Members having resigned today. The Chair has decided to give an opportunity for personal explanation. Now, please sit down.

SRI AKBARUDDIN OWAISI: We are sitting here for hours and hours. Right from 10.00 a.m., we are discussing this.

CHAIRMAN: We are concluding.

SRI AKBARUDDIN OWAISI: Almost six hours Sir.

CHAIRMAN: I assure you that we will conclude quickly. Please sit down.

SRI AKBARUDDIN OWAISI: It is nothing but wasting the time of the House.

డా.జి.చిన్నారెడ్డి : సార్, 2000 సంవత్సరంలో సోనియాగాంధీ గారు హైదరాబాదుకు వచ్చినప్పుడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో తెలంగాణా ప్రాంతం నుంచి ఉన్న 41 మంది శాసన సభ్యులము, తెలంగాణా ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నది, ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు ఏవీ జరగడం లేదు, ఇక్కడ కావలసిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలపైన ఒక మెమరాండం ఇస్తామని ఆనాడు సీఎల్పీ నాయకుడుగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి గారి వద్ద నుంచి అనుమతి తీసుకోవడం జరిగింది. దాని తరువాత అదే సందర్భంలో ఉత్తర భారతదేశంలో మూడు కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆనాడు అధికారంలో ఉన్న NDA ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెడితే, అప్పుడు ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు కూడా మద్దతు తెలిపిన సందర్భంలో అక్కడ మూడు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. చాలా కాలంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పడాలనే కోరిక ఇక్కడి ప్రజలకు ఉంది, అలాంటి సందర్భంలో తెలంగాణా అభివృద్ధి అంశం మీద మేము అనుమతి తీసుకోవడం జరిగింది.

(శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డిచే సభకు అంతరాయం)

కానీ ఉత్తర భారతదేశంలో ఏర్పడిన ఆ మూడు రాష్ట్రాల స్ఫూర్తిని తీసుకొని మా అంతట మేము తెలంగాణా అంశాన్ని కూడా అందులో చేర్పించడం జరిగింది తప్ప, రాజశేఖర్‌రెడ్డి గారు మాతో ఏదో చెప్పిచేయించారని గౌరవ ప్రతిపక్ష నాయకులు అనడం తప్పనే మాటను మీకు మనవి చేస్తున్నాను. నేను రాజశేఖర్‌రెడ్డి గారికి సన్నిహితంగా ఉండే వాడిని, తెలంగాణా అంశం పైన మెమరాండం ఇవ్వడం వలన నేను వారికి దూరమయ్యాను. ఒకవేళ రాజశేఖర్ రెడ్డి గారు మాతోటి మెమరాండం ఇప్పించి ఉంటే నేను వారికి ఇంకా దగ్గరయ్యే వాడినే తప్ప దూరమయ్యేవాడిని కాను.

అందువలన, మాటి మాటికి తప్పుడు అభియోగం చేయవద్దు, తప్పుడు అభియోగాలు చేసే ఆరు నెలలు జైలు శిక్ష పడ్డది, ఈసారి ఆరు సంవత్సరాలు పడడం ఖాయమనే మాటను కూడా నేను మనవి చేస్తున్నాను. (నాగం జనార్ధన్‌రెడ్డి గారి వైపు చేయి చూపించారు)

SRI N.JANARDHANA REDDY: Is this the way to run the House?

CHAIRMAN: Let us not add anything more to that. N.Janardhana Reddy Garu, you do not want an opportunity being given to your leader. Is that what you want?

SRI N.JANARDHANA REDDY: Yes Sir. I want to clarify. I have to give explanation.

CHAIRMAN: First you sit down. I am not allowing you. ఆయన కూర్చుంటారు మీరు కానివ్వండి చంద్రబాబు నాయుడు గారు. You continue your speech.

సా. 4.10

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, 5 నిమిషాలు సమయం ఇవ్వండి సార్.

CHAIRMAN : I have given an opportunity. No........, Please sit down.

డా. నాగం జనార్ధన రెడ్డి : సార్, చేయి చూపించి మాట్లాడారు సార్.

CHAIRMAN : మీరు కూర్చోండి, I am not giving you the mike. మీరు దయచేసి కూర్చోండి. Chandrababu Naidu garu....

డా. నాగం జనార్ధన రెడ్డి : సార్, ఒక్క నిమిషం నేను మాట్లాడతాను, లేదంటే నేను కూడా రాంగ్‌గా మాట్లాడవలసి వుంటుంది. కరెక్ట్ కాదు సార్, కాబట్టి you must permit me Sir.

CHAIRMAN: There is no Question, Chandra Babu Naidu garu...

DR. NAGAM JANARDHAN REDDY: You must permit me Sir.

CHAIRMAN : No Question, No....No...

(అంతరాయం )

CHAIRMAN: Janardhana Reddy garu... will you listen to me for a minute. I am not giving you the mike. Please sit down. Yes, Chandra Babu Naidu garu, would you like to speak? Janardhan Reddy garu, I will not give the mike.

డా. నాగం జనార్ధన రెడ్డి : సార్, ఐతే సభ క్లోజ్ చేసుకోండి సార్.

CHAIRMAN : Chandra Babu Naidu garu would you like to continue....

డా. నాగం జనార్ధనరెడ్డి : రూల్ 284 క్రింద నాకు హక్కు వుంది, ఆ హక్కుల క్రింద అవకాశం ఇవ్వక పోతే నేను ధర్నా చేస్తా సార్.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వచ్చి డా. నాగం జనార్ధనరెడ్డి గారికి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

ఛైర్మన్ : జనార్ధనరెడ్డి గారిని ఆయన ఏమీ అన్లేదు. That was not on record.

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి : సార్ అది రికార్డెడ్, ఆయన అన్నాడు. మీరు ఇందాక చిన్నారెడ్డి గారికి ఇచ్చారు. పర్సనల్ ఎక్స్ప్లనేషన్ అని....

ఛైర్మన్ : అన్లేదు, please sit down.

DR. NAGAM JANARDHAN REDDY : Sir, he was pointing at me. ఇంకెందుకు సార్... మేం సభ్యులుగా వుండి. ఆయన చేయి పెట్టి చూపించాడు సార్.

CHAIRMAN : I am once again advising you, please sit down.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, వారి స్పీచ్ అయిపోయిన తరువాత అయినా ఇస్తారా?

CHAIRMAN: Please sit down. The House has to run with the cooperation of all the Members, not just one Member. మీరు దయచేసి కూర్చోండి. Chandra Babu Naidu garu... please wind up.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులచే సభకు అంతరాయం )

శ్రీ జి. చిన్నారెడ్డి : మేమూ అపోజిషన్లో వున్నప్పుడు ఈ మాదిరి ఎప్పుడూ చేయలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధికారంలో వున్నప్పుడు మేము ఈ మాదిరి ఎప్పుడూ చేయలేదయ్యా. గృహహింసలు ఇవన్నీ ఎవరూ చేయలేదు.

(అంతరాయం )

అధ్యక్షా, ఈ రోజు మీరు చూస్తే వీళ్లు ఎంత మాట్లాడుతున్నారంటే ధైర్యానికి కూడా నేను మెచ్చుకున్నాను, ఈ రోజు ఒక మంత్రి మాట్లాడుతున్నాడు విపరీతంగా మాట్లాడుతున్నారు. ఇప్పుడే ఒవైసీ గారు చూపించారు. ఈ పుస్తకానికి (చేతిలో వున్న ఒక పుస్తకాన్ని చూపించారు) Memorandum was submited on 21st September, 2000. 41 మంది ఎం.ఎల్.ఏ.లు President of India, Sri K. R. Narayanan కు ఇచ్చారు. అది కూడా అధ్యక్షా, స్పీకరు గారు ఇక్కడ లేరు గాని, వారు దీనికి FOREWORD వ్రాశారు. వారు వ్రాస్తూ, seperation will work party line - K. R. Suresh Reddy అని వుంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని): సార్, క్రానికల్‌లో వచ్చింది సార్, దానికి రాశారు అంటే మేమేం చేస్తాం సార్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఫోటోలు చూడయ్యా, మీరు వేసుకున్నది . ఇది ఎవరి ఫోటో అయ్యా? ఈ ఫోటో ఎవరిదో చూడండి, ఎవరి ఫోటోనో మీరు చూడండి, 41 మందిలో మీరు కూడా సంతకం పెట్టారు. దీంట్లో సంతకం పెట్టిన వారిలో, ఈ రోజు 12 మంది మంత్రులున్నారు. స్పీకరు గారు వున్నారు, అదే మాదిరిగా విప్‌లు వున్నారు. అధ్యక్షా, ఈ రోజు ఇక్కడ వీరావేశంతో ఒక్కొక్కరూ మాట్లాడుతున్నారు. మొన్ననే అన్నారు ఆయన పక్కనే వున్న ( శ్రీ డి. శ్రీధర్‌బాబు గారి పక్కన కూర్చున్నారు) శంకర్‌రావు గారు ఆ రోజు అన్నారు. ముఖ్యమంత్రిగారికి తెలిసే మేము సంతకాలు పెట్టాము. ఈ విషయం ముఖ్యమంత్రి గారికి తెలుసని చాలా స్పష్టంగా చెప్పారు. అధ్యక్షా, ఇంకొక విషయం ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రిగారు చెప్పారు. 15.02.2008 లో ముఖ్యమంత్రి గారు చెప్పింది, ఈ విషయం నాకేమాత్రం తెలియదు, ప్రత్యేక తెలంగాణ వుందో, లేదో కూడా తెలియదు అని వీరు మాట్లాడారు. 15.02.2008 న అధ్యక్షా, ఎవరైతే ఆ రోజు మెమొరాండం తయారు చేయించారో కెప్టెన్ పాండురంగారెడ్డి గారు ఆయన చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారికే లెటర్ వ్రాశారు, మీకు చెప్పే ఇది చేసామని వారికే లెటర్ వ్రాశారు. మీరు తప్పుడు సమాచారం ఇచ్చి, రాష్ట్ర ప్రజలను ఆందోళనలో పెట్టలేరు, ప్రజలను మీరు మోసం చేయలేరు, ఇవన్నీ కూడా 2000 సంవత్సరం నాటికి జరిగినవి. అప్పుడు ఈ టిఆర్ఎస్ రాలేదు. చంద్రశేఖర్ రావు గారు రాజీనామా చేయలేదు. ఎందుకంటే వీళ్లకు బాగా అర్థమయ్యింది, వీళ్లకు అధికారం రాదని, అధికారం రాకపోతే ఇంక ఎటూ వుండలేం కాబట్టి , అధికారం కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టింది ఈ కాంగ్రెసు పార్టీ, ఈ ముఖ్యమంత్రి తప్ప ఇంకొకరు కాదు అధ్యక్షా. ఈ మెమొరాండం చూసిన తరువాత దీంట్లో ఏవిధంగా సంతకాలు పెట్టారో, ఏం చేసారో ప్రజలకు ఎక్స్‌ప్లనేషన్ మీరిచ్చుకోవాలి. ఈ రోజు ఇక్కడ మాత్రం వీరావేశంతో ఒకరిపైన ఒకరు మాట్లాడుతూ, ఏదో వీళ్లు చాలా పవిత్రంగా వున్నామని, లేకపోతే చాలా బ్రహ్మాండంగా వున్నామని ఈ రోజు మంత్రి పదవుల కోసం పోటీపడి మాట్లాడే పరిస్థితి వచ్చింది, ఇది మంచిది కాదు. అదేమాదిరిగా అధ్యక్షా, ఇదే హౌస్‌లో మీరు చూస్తే ముఖ్యమంత్రిగారు ఎన్నిసార్లు వాళ్ల ముఖ్యమంత్రుల్ని, అధికారం కోసం ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు ఏమైనా చేస్తారనేదానికి ఒక ఉదాహరణ అధ్యక్షా. సాక్షాత్తూ, వాళ్ల పార్టీ ప్రధానమంత్రి, మంత్రులు వాళ్లందరూ వుంటే చెప్పులేయించారు.

(ఈ సందర్భంలో షేమ్, షేమ్ అంటూ తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు అన్నారు. )

ఇదే హౌస్‌లో చెప్పారు. వారు చెప్పింది ఆ రోజు మంత్రిగా మైసూరా రెడ్డిగారి పైన వేసామే తప్ప, ప్రధానమంత్రి గారిపైన కాదని చెప్పే పరిస్థితి వచ్చింది. హోం మినిస్టరు గారు సాక్షాత్తూ హోం మినిస్టరు గారు. నేను ఎందుకు చెబుతున్నానంటే ఈ రోజు రాష్ట్రంలో ఏవిధంగా పరిస్థితులు జరుగుతున్నాయి, ఏవిధంగా ఈ రాష్ట్రంలో అధికారం కోసం ఏమైనా చేస్తారనేదానికి ఉదాహరణ మాత్రమే అధ్యక్షా. ఇదే హౌస్‌లో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, ఈ యొక్క ఓల్డ్‌సిటీలో జరిగినదంతా మా పార్టీ వాళ్లే చేసారు తప్ప, అది కూడా ఈనాటి ముఖ్యమంత్రి గారి పేరు చెప్పి కడప నుంచి వేరే చోట నుంచి మనుషుల్ని తీసుకువచ్చి, పాతబస్తీలో కూడా మత కలహాలు సృష్టించారు, కావాలని చెప్పి చేసారని వారి ముఖ్యమంత్రే మాట్లాడే పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే మీరు అధికారం కోసం ఏమైనా చేస్తారనే దానికి ఇది ఉదాహరణ మాత్రమే. నేను అడుగుతున్నాను ఈ రోజు, అందరికీ చెప్తాం, ఇక్కడున్న వాళ్లందరికీ చెప్తాం, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు, లా అండ్ ఆర్డర్ సమస్య క్రియేట్ చేస్తారు, ఎలాంటి వారితో

అయినా పొత్తులు పెట్టుకుంటారు, చాలా దారుణంగా ప్రయత్నం చేసే పరిస్థితి వచ్చింది. 2004లో వీళ్లు ఎవరితో పొత్తులు పెట్టుకొన్నారు? కాంగ్రెసు పార్టీ, టిఆర్ఎస్‌తో పెట్టుకున్నారు. వాళ్లు అదే చెప్పారు. Almost all, మీరు deathbed మీద వుంటే, మీకు ఆక్సిజన్ ఇచ్చి, మిమ్మల్ని బ్రతికించి, మేం పైకి లేపాం అని టిఆర్ఎస్ చెప్పే పరిస్థితి మేం చెప్పడం లేదు. ఆ రోజు మీకు తెలియదా అని అడుగుతున్నాను. ఆ రోజు వారు చాలా స్పష్టంగా వున్నారు. ఆ రోజు కూడా మీరు చూస్తే, 2000 సంవత్సరంలో వీళ్లు కావాలని మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారు. ఆ రోజు వీళ్లకు అధికారం రాదనే ఉద్దేశంతోనే ఇవన్నీ చేసారు. సరే టిఆర్ఎస్ అధ్యక్షుడిని చూస్తే మా దగ్గరే పని చేసాడు, ఆయనకు మంత్రి పదవి రాకపోయేటప్పటికి ఆయన పొయ్యాడు. ఎప్పుడు పోయారు 2001 ఏప్రిల్‌లో వెళ్లారు. అంటే అంతకుమునుపే వీళ్లు సోనియాగాంధీ గారి దగ్గరకు పంపించడం, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా దగ్గరకు పంపించడం, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం కోసం ఏమేం చేయాలో అన్నీ చేసారు అధ్యక్షా. నేనడుగుతున్నాను ఆ రోజు మీకు తెలియదా? ఎందుకు టిఆర్ఎస్ తో మీరు అవకాశ వాద రాజకీయానికి పొత్తు పెట్టుకున్నారని అడుగుతున్నాను. ఆ రోజు మేం చెప్పాం. అధికారం ముఖ్యం కాదు, మేం ఒక పద్ధతి ప్రకారం పొయ్యాం. కానీ, మీరు మాత్రం అధికారం కావాలి కాబట్టి, ఏ విధంగా వచ్చినా పరవాలేదు కాబట్టి టిఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకున్నారు, కావాలని చెప్పి అధికారం కోసం ఈ పని చేసారు. అంతేకాదు అధ్యక్షా, ఇంతకుమునుపే గఫూర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు.

సా. 4.20

ఇంతకు ముందే గఫూర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. మేము టి. ఆర్.ఎస్.తో పోటీ పడ్డప్పుడు, మీరు పొత్తు పెట్టుకున్నారు. వీళ్లతోనే కాదు నక్సలైట్లతో పొత్తు పెట్టుకున్నపార్టీ మీది. ఆ నాడు ఇదే హౌస్‌లో సాక్షాత్తు ఆ నాటి మీ పి.సి.సి. అధ్యక్షులే చెప్పారు నక్సలైట్లే మమ్మల్ని గెలిపించారని. మా వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని నక్సలైట్లు చెప్పే పరిస్థితి వచ్చింది. వాళ్లని కూడా మోసం చేశారు. మీరెంత ఘనులంటే ఒక్క టి.ఆర్.ఎస్ వాళ్లనే కాదు నక్సలైట్లని, ఉద్యోగస్థులని, కమ్యూనిస్టుపార్టీ వారిని అందరినీ మోసం చేశారు. మోసం చేసే నైజం మీదని , రాజకీయం కోసం మీరు ఏమైనా చేస్తారని ప్రూవ్ అయింది.

(తెలుగుదేశం పార్టీ వాళ్లు బల్లలు చరిచారు.)

ఎన్నికలప్పుడు కాశ్మీర్ నుండి గులామ్‌నబీ ఆజాద్ వచ్చారు. ఆ రోజు వీళ్లు సాక్షాత్తు టి. ఆర్.ఎస్. నాయకుల ఇళ్లకు పోయి మొత్తం అండర్‌స్టాండింగ్ పెట్టుకున్నారు. ఆ రోజు పెద్దగా పొగిడారు. ఎన్నికల రోజున తెలంగాణా ప్రాంతానికి ముఖ్యమంత్రిగారు వెడితే "సైమన్ గో బ్యాక్" అని నినాదాలు చేసిన వ్యక్తులు ఈ రోజు గొప్పగా పొగుడుతుంటే చాలా ఆశ్చర్యంగా ఉంది. ఒకరిమీద ఒకరు పోటీపడి పొగిడే పరిస్థితికి వచ్చారు. ఆ రోజు గులాంనబీ ఆజాద్ మొదటి కృష్ణుడుగా వచ్చారు, డ్రామా ప్రకారం ఎన్నికలు నడిపించారు. తరువాత రెండవ కృష్ణుడుగా దిగ్విజయ్‌సింగ్ వచ్చి ఆయన నడిపించారు. నిన్న వీరప్ప మొయిలీ వచ్చారు. ఈ సమస్యలన్నింటికి కారణం మీరు. మీరే కావాలని సమస్యలని క్రియేట్ చేసి శాంతియుతంగా ఉండాల్సిన రాష్ట్రానికి చిచ్చు పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేస్తున్నాను. మీకు రాజకీయంగా లబ్ధి కావాలి, అధికారాలు కావాలి, అధికారం కోసం ఎవరితోనైనా పొత్తులు పెట్టుకుంటారు, ఎవరితోనైనా విభేదిస్తారు, ఏమైనా మాట్లాడతారు. హౌస్‌లో ఒకటి మాట్లాడతారు, బయట ఒకటి మాట్లాడతారు. బాబ్లీ పైన ప్రాజెక్టులు కడదామని మేము ఎన్నో ఆందోళనలు చేస్తే , కనీసం ఆ ప్రాజెక్టు నిలపలేకుండా ఈ ప్రాంతంలో ఏదో పెద్దగా చేసేశామని మీరు మాట్లాడుతున్నారు. ఆ రోజు కేంద్రంలో మీ ప్రభుత్వముంది, రాష్ట్రంలో మీ ప్రభుత్వముంది, మహారాష్ట్రలో మీ ప్రభుత్వముంది. కనీసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం అన్యాయం జరుగుతుంటే ఒక్క మాట మీరు

మాట్లాడలేకపోయారు. మహారాష్ట్రలో ఇంకా 11 ప్రాజెక్టులు కడుతున్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడరు, కేంద్రంలో ఉండే ప్రధానమంత్రి, వాటర్ రిసోర్సు మినిస్టరు కూడా ఏమీ మాట్లాడరు. మీకు ఏ మాత్రమన్నా అభిమానం ఉంటే ఎందుకు ఆ ప్రాజెక్టును నిలుపలేకపోయారు. ఇప్పటికైనా సరే ఈ వెనుకబడిన ప్రాంతాలకు మీరు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు ఎంత అవకాశవాది అంటే ఆయన ఇదే హౌస్‌లో అన్నారు – " కొన్నేళ్లుగా కాశ్మీర్ సమస్య ఉంది , తెలంగాణా సమస్య అలానే ఉంది, సమస్య అలా ఉండగానే అభివృద్ధి కోసం భారత్, పాకిస్థాన్ ఎలా కృషి చేస్తాయో మనం కూడా అదే మాదిరిగా కృషి చేస్తామని" మాట్లాడారు. చేసింది మీరు, మళ్లా నేనేమీ అనలేదని ఢిల్లీ వెళ్లి తెలంగాణా సమస్యని కాశ్మీర్ సమస్యతో ముడి పెట్టలేదని అన్నారు. రికార్డులు ఉన్నాయి, మీ వాయిస్ ఉంది, మీ వీడియో ఉంది ఒకసారి చూసుకుంటే మీకే అర్థమవుతుంది. ఎప్పుడైనా తప్పు జరిగితే దానిని హుందాగా ఒప్పుకుంటే మీకు గౌరవంగా ఉంటుంది గానీ, దానిని ఏ విధంగా ఎదురుదాడి చెయ్యాలా అని మీరు ఆలోచించే పరిస్థితి వస్తోంది. ఇది మంచి పద్ధతి కాదని మీకు తెలియజేసుకుంటున్నాను. ఒక ఇంటర్వ్యూలో చెప్పారు – తెలంగాణా పై మా అంతట మేము ఎలాంటి నిర్ణయం తీసుకోలేము, సోనియా గాంధీగారు కూడా ఇప్పుడేం చెయ్యలేరు. వచ్చే ఎన్నికలైన తరువాత దాని విషయం చూస్తామంటారు. ఇంకొక రోజు అంతా సోనియా గాంధీగారికి వదిలి పెట్టాము వారే చూస్తారంటారు. ఒకప్పుడు ఇది సాధ్యం కాదంటారు, మరొకప్పుడు సోనియాగాంధీకి వదిలి పెట్టామంటారు. ఇవన్నీ కూడా మీరు కావాలని చేసినటువంటివి. మొన్న లోకల్ బాడీ ఎన్నికలలో ఒంటరిగా వెళ్లినప్పుడు మీ పరిస్థితి ఏమైందో మీరే చూశారు. తెలంగాణాలో మా దేవేందర్ గౌడ్ గారిని, జనార్దన్ రెడ్డిగారిని, దయాకర్‌రావుగారిని ఛాలెంజ్ చేస్తున్నారు. ఇప్పుడు చెబుతున్నాను మీకు ధైర్యం ఉంటే ఇప్పుడు రాజీనామా చేసి ఈ రోజు ఎన్నికలకు పొండి, మళ్లా గెలిచి వచ్చి మాట్లాడండి మేము ఒప్పుకుంటాము తప్ప ఊరికే మాయ మాటలు మాట్లాడడం కరక్ట్ కాదు. ధైర్యం ఉంటే ఇప్పుడు మాట్లాడిన వాళ్లందరూ ఇప్పుడే రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లండి. ఈ రోజు సమస్య ఈ విధంగా ఉంటే మీరు టి. ఆర్. ఎస్. వాళ్లు కలిసి పోటీ చేశారు. మీరందరూ కలిసి పోటీ చేసి కామన్ గా వాగ్దానాలు ఇచ్చారు. ఊరుఊరుకీ పోయి చెప్పుకున్నారు మేము కలిసి పోటీ చేస్తున్నాం, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని . వీళ్ల కండువా వాళ్లు, వాళ్ల కండువా వీళ్లు మార్చుకున్నారు. అదే విధంగా డెత్ బెడ్ మీద ఉంటే ఆక్సిజన్ ఇచ్చి కాపాడాము, ఇప్పుడు మాకు అన్యాయం చేశారని వాళ్లు మాట్లాడుతున్నారు. మీరిద్దరూ ప్రేమించుకున్నారు, పెళ్లి చేసుకున్నారు, ఇప్పుడు విడాకులు ఇచ్చారు. ఎందుకిచ్చారో మీరు చెప్పుకోవాలి. మమ్మల్ని మోసం చేశారని అని వాళ్లు రీజన్స్ చెబుతున్నారు.

ఛైర్మన్ : త్వరగా కంప్లీట్ చెయ్యండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : వాళ్లే కాదు నక్సలైట్లు కూడా చెబుతున్నారు మమ్మల్ని నమ్మించి మోసం చేశారని.

( ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో పెద్దగా ఏమో చేశామని చెప్పుకుంటున్నారు. ఈ రోజు జలయజ్ఞం వల్ల ఏదో బ్రహ్మాండంగా ఫలితాలు వచ్చాయని చెప్పుకుంటున్నారు. ఈ రోజు రాష్ట్రంలో సంపద సృష్టించడానికి నాంది పలికింది, ఫౌండేషన్ వేసింది తెలుగుదే శం పార్టీ అని భారతదేశానికే కాదు ప్రపంచం మొత్తానికే తెలుసు. మానవ వనరుల విషయంలో గానీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ విషయంలో గానీ, పవర్ విషయంలో గానీ రిఫామ్స్ తెచ్చి గట్టిగా కృషిచేసింది తెలుగుదేశం పార్టీయే అని చెబుతున్నాను. ఈ

రోజు మీరు ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో ధన యజ్ఞం చేస్తున్నారు. నిన్ననే మేము వెళ్లి చూశాము – ఎన్నో వేల కోట్ల విలువ చేసే ప్రభుత్వ ఆస్థులని throwaway price కి ఇస్తున్నారు. మీమీద ఈ ప్రాంతం వారికి కోపం రావడానికి ప్రధానమైన కారణం పేదవాళ్ల దగ్గర భూములు కొట్టేసి కోటీశ్వరులకు అప్పజెపుతున్నారు. కోట్ల రూపాయలు లూటీ చేస్తున్నారు. మీరు చూస్తే ఒక పక్కన ఎకరం రు.22 కోట్లకు ఆక్షన్ వేస్తే దాని పక్కనే ఎకరం కోటి 50 లక్షలకు ఇచ్చారు. కావాలంటే ఒక ఎన్క్వైరీ కమీషన్ వెయ్యండి మీరు ఎంత దగా చేశారో, ప్రజలకు ఎన్ని వేల కోట్ల రూపాయల నష్టం వచ్చిందో మేము ఎస్టాబ్లిష్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాం. ఏ ప్రాంతంలోనైనా భూములుంటే ఆ భూములు ఆ ప్రాంత ప్రయోజనాలకి తోడ్పడాలి. ఎక్కడైనా మైన్ ఉంటే ఆ ప్రాంతం అభివృద్ధి కావాలి, ఇంకెక్కడైనా టెంపుల్ ఉంటే దాని పరిసర ప్రాంతాలు అభివృద్ధి కావాలి. స్థానిక వనరులను, స్థానిక అభివృద్ధి కోసం ఉపయోగించి తరువాత మీరు ఏం చేసినా ఫరవాలేదు. మీకు అధికారం ఉండవచ్చు. మేమేమీ చెయ్యలేదని మీరు ఎగతాళి చెయ్యవచ్చు. మీ మాదిరిగా బరితెగించి మేము ఎప్పుడూ చెయ్యలేదు. ఎప్పుడు చూసినా పులివెందులలోనే అభివృద్ధి జరగాలి. మూడువేల ఐదువందల కోట్ల రూపాయల లిఫ్ట్ ఇరిగేషన్ అక్కడే పెట్టాలి. మీ ప్రాజెక్టుకోసం సోమశిల నుండి మూడు వేల కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి తీసుకుపోవాలి. మైనింగ్ విషయం గురించి భూములను అమ్మవలసిన పని లేదని మంత్రిగారికి చెప్పాము, ఫైనాన్స్ మినిస్టరుగారికి చెప్పాము. భూములను పేదవాళ్లకి ఇద్దాము. మైనింగ్ లాభాలని, మైనింగ్‌లో వచ్చినటువంటి సెస్‌ని మనం తీసుకుందాం అంటే గెలాక్సీ గ్రానైట్‌లో సుమారు రు.45 వేల రూపాయలు క్యూబిక్ మీటరు ఉంటే రు.4 వేల రూపాయలకు ఇచ్చారు. ఎస్.ఇ.జడ్.లు కూడా పెద్ద ఫార్సు అధ్యక్షా. ఓబులాపురం మైన్ అయితే పెద్ద ఎత్తున దోపిడీ. ప్రజలలో ఒక అపోహ ఉంది. మీకు అధికారం కావాలి. అధికారం కోసం మీరేమైనా చేస్తారు. ప్రాంతీయ విద్వేషాలని రెచ్చగొడతారు, ఇంకొకపక్క ఎవరితోనైనా పొత్తులు పెట్టుకొంటారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరినైనా మోసం చేస్తారు. దాంట్లో మీరు ప్రసిద్ధులు.
సా.4.30

అందుకనే ముఖ్యమంత్రిగారిని నేను అడుగుతున్నాను. నేను చెప్పినవి అన్ని కూడా మీరు చేశారని చరిత్రలో ఉన్నాయి. ఆ విధంగా మీరు చేశారు కాబట్టే ఈ రోజు రాష్ట్రానికి ఈ దుర్దశ పట్టింది. ఈ రాష్ట్రం ఈ మాదిరిగా తయారు అయినది. దానికి ప్రధాన కారణం ఈ ముఖ్యమంత్రిగారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు నాటకాలు ఆడడం కరెక్టు కాదు. మీరు అధికారంలోకి రానప్పుడు రాష్ట్రంలో మతాల పేరట ప్రజలను రెచ్చగొట్టారు. ముఖ్యంగా ప్రాంతాలపేరిట రెచ్చగొట్టింది ప్రధానంగా ఈ ముఖ్యమంత్రిగారే, దానికి సమాధానం ముఖ్యమంత్రిగారు చెప్పాలని మీ ద్వారా సభకు విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

చైర్మన్: చిన్నారెడ్డిగారు ఫర్వాలేదు మీరు కూర్చోండి. ముఖ్యమంత్రిగారు,

(అంతరాయం)

చైర్మన్: ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు ప్లీజ్ సిట్‌డౌన్,

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నో వే, నో వే, నోవే

చైర్మన్: జనార్దనరెడ్డిగారు ప్లీజ్ సిట్ డౌన్

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఏమిటి ఇది?

చైర్మన్: జనార్ధనరెడ్డిగారు మీరు కూర్చోండి, లేదండి, కూర్చోండి. I have already told you. Please sit down. Janardhan Reddy Garu, I have told you sufficient number of times that on this occasion, I am not going to give you the mike. Please sit down. I once again advise the Members to please sit down. ప్రతి సందర్భంలో మీరు ఇట్లా చేయలేరు దయచేసి మీరు కూర్చోండి. You have been given sufficient time for personal explanations. ప్రతి స్టేట్‌మెంటుకు మీరు కూడా దానికి స్పందించాలంటే అది కరెక్టు కాదు. దయచేసి కూర్చోండి. చంద్రబాబు నాయుడుగారు ప్లీజ్ అడ్వైజ్ మెంబర్సు it is unfair. Please advise your Members. This is not correct. Please sit down. You cannot go on like this all the time. ప్రతి సందర్భంలో ఇట్లా చెప్పడం కరెక్టు కాదు, కూర్చోండి I have given you sufficient time. Three times you have interrupted. It cannot go on like this. Please sit down.

(అంతరాయం)

CHAIRMAN: I have given. జనార్ధనరెడ్డిగారు నేను ఇవ్వను కూర్చోండి దయచేసి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మరొకసారి కూడా అపీలు చేస్తున్నాను నేను కూడా, మీరు ఒక్కరే మాట్లాడే అలవాటు లేదు. మీ నాయకుల పట్ల గౌరవ వుండదు, ఉపనాయకుల పట్ల గౌరవం వుండదు. అడ్డుగోలుగా నిల్చోవడం, మీఇష్టం వచ్చినట్లు మాట్లాడడం అందరికి తెలుసు, తెలియంది ఎవరికి.

## ప్రభుత్వ తీర్మానము

### 1. తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి సస్పెన్షన్ గురించి

SRI K. ROSAIAH: Speaker sir, I beg to move:

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member named by the Hon'ble Speaker be suspended from the service of the House for today.

Sri Nagam Janardhan Reddy,

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the Member named above be suspended from the service of the House for today.

Sri Nagam Janardhan Reddy,

(PAUSE)

The motion was carried and the Member named was suspended from the service of the House for today.

MR. SPEAKER: I request the Hon'ble Member, who is named and suspended from the service of the House to kindly leave the House.

(At that stage, with the permission of the Hon'ble Speaker cleared the suspended Member from the House)

(At that juncture, the Hon'ble Member belonging to T.D.P. Legislature Party rushed to the Podium protesting against suspension of Sri Nagam Janardhan Reddy,)

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, సభని సవ్యంగా నడుపుకుందాము, నడుపుకోవడానికి ఎవరైతే అడ్డం వస్తున్నారో వాళ్లని విధిలేక తప్పని పరిస్థితులలో బయటకు పంపవలసి వస్తుంది. పంపడమే సంతోషం కాదు. ఇందాక నుంచి చూస్తున్నాము, ముఖ్యమంత్రిగారు మాట్లాడనేలేదు. ఎవరు మాట్లాడుతున్నప్పటికి కూడా వారు అడ్డం వస్తున్నారు. వారి నేమ్ చెప్పకుండానే నా పేరు తీసుకున్నారు అంటారు. మీరు రికార్డులో ఉన్నారు, మీరు కూర్చొనే ఉన్నారు. కనుక కార్యక్రమాలు నిర్వహించడం వారికి, ఎవరికి అంగీకారంగా లేదు. కాబట్టి అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారు ఒక్కరే అనుకున్నాము. మిగిలిన వారికి కూడా సభ నడపడం ఇష్టం లేదు. కాబట్టి తమరు అనుమతి ఇస్తే వారిని కూడా నేమ్ చేసి పంపించేస్తాము.

CHAIRMAN: I am requesting once again. Please leave the House. The motion is already moved and carried. You have suspended from the service of the House. Please leave the House. Yanamala Ramakrishnudu Garu you advise your Member.

సా. 4.40

SRI K.ROSAIAH: Suspended Member Houseలో కూర్చొని వుంటే Chair direction misused చేసి కూర్చొని వుంటే సభ orderలో వున్నట్లుగానే చంద్రబాబు నాయుడు గారు భావించవచ్చా? మీరు advice చేయండి. మీరు కావాలంటే వారిని పంపించి తర్వాత చెప్పండి. అవసరం అయితే Suspension withdraw చేసుకోవచ్చు. అంతేగాని ఆయన ఇక్కడనే కూర్చొని నేను defy చేస్తానంటే, ఇది ఎక్కడి సంస్కారం అండీ?

MR.CHAIRMAN: I am not going to give the mike to Janardhan Reddy. Janardhana Reddy Garu, please leave the House. I am advising you once again please leave the House.

(INTERRUPTION)

(At that stage Dr.Janardhan Reddy, left the House)

## 2. తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి సస్పెన్షన్ గురించి

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today.

Sarvasri/ Smt.
1. N..Amarnatha Reddy.
2. K.Atchannaidu
3. Ch. Babu Ramesh
4. Karanam Balarama Krishna Murthy
5. Nara Chandrababu Naidu
6. Errabelli .Dayakar Rao
7. T.Devender Goud
8. B.C.Govindappa
9. K.Harishwar Reddy
10. K.Jogulu
11. K. Kala Venkata Rao
12. L. Lalitha Kumari
13. Vem.Narender Reddy
14. D. Narendra Kumar
15. Yanamala Ramakrishnudu
16. P.Ranganayakulu
17. Ch. Satyanarayana Murthy
18. G.Sayanna
19. Kothapalli P.Subbarayudu
20. P. Sujata
21. D.Uma Maheswara Rao

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the Members named be suspended from the service of the House for today.

Sarvasri/ Smt.
1. N..Amarnatha Reddy.
2. K.Atchannaidu
3. Ch. Babu Ramesh
4. Karanam Balarama Krishna Murthy
5. Nara Chandrababu Naidu
6. Errabelli .Dayakar Rao
7. T.Devender Goud
8. B.C.Govindappa
9. K.Harishwar Reddy
10. K.Jogulu
11. K. Kala Venkata Rao
12. L. Lalitha Kumari
13. Vem.Narender Reddy
14. D. Narendra Kumar
15. Yanamala Ramakrishnudu
16. P.Ranganayakulu
17. Ch. Satyanarayana Murthy
18. G.Sayanna

19. Kothapalli P.Subbarayudu
20. P. Sujata
21. D.Uma Maheswara Rao

(PAUSE)

The motion was adopted and the Members named were suspended from the service of the House for today.

I request the Hon'ble Members, who were named and suspended from the service of the House to kindly leave the House.

( At that juncture, the Hon'ble Members b elonging to T.D.P. Legislature Party rushed to the Podium protesting against suspension of the Hon'ble Members)

(At that stage, with the permission of the Hon'ble Speaker marshals cleared the suspended Member from the House)

(INTERRUPTION )

CHAIRMAN: Owaisi Shab why don't you listen to me? Please sit down. చాడ వెంకట రెడ్డి గారు ఒక నిమిషం కూర్చోండి.

( INTERRUPTIONS)

MR.CHAIRMAN: The motion moved against above named Members, and they were suspended for one day. I once again advise the Members to please leave the House. Please sit down. Why do not you listen to me? The Leader of the House has begun to speak. Let him continue the speech.

SRI AKBARUDDIN OWAISI: If any political party Member suspended, the leader should be given an opportunity in that regard. But, you have not given any choice.

MR.CHAIRMAN: When we are here in the Chair , we are guided by certain situations and the situation was such that we could not give any opportunity. So, please sit down. Owaisi Saab, I think I would expect you to be little more supportive to the Chair, at that point of time I had given enough opportunity.

( INTERRUPTIONS )

SRI K.ROSAIAH: Sri Akbaruddin Owaisi, can you kindly listen to me? I am not preparing the agenda. I have neither not included anything nor I have excluded anything. The agenda will be issued by the Speaker's Office. Nobody should object to it. They are objecting. They are not allowing the House to run.

## సభా కార్యక్రమము
## (టి.ఆర్.ఎస్. సభ్యుల రాజీనామాలను గురించి)

SRI N.KIRAN KUMAR REDDY : Sir, after sixteen Members belonging to TRS party have resigned from the House, every one has spoken. The Leader of the Opposition gave his opinion. You mean to say the Leader of the House wants to express his opinion? It is very unfortunate. After discussion of so many hours, when the Leader of the House gets up and it is intentionally being done by the Telugu Desam Party. తెలుగు దేశం పార్టీ ఒక పద్ధతి ప్రకారం Leader of the Houseను మాట్లాడనీయకుండా చేస్తామంటే you are supporting such a behavior I am sorry about it. We cannot tolerate it. Let

them go. We do not care. But, the Leader of the House has to conclude the discussion and he will conclude it.

SRI AKBARUDDIN OWAISI: Whenever you want to run the House you are running the House. Whenever you want to suspend, you are suspending the Members. You are not giving us any opportunity to speak.

SRI N. KIRAN KUMAR REDDY: The House runs by its majority. You are five or six people. It dosen't matter to us.

MR.CHAIRMAN: Kiran Kumar Reddy Garu, Please sit down.

SRI K.ROSAIAH: Akbaruddin Owaisi, kindly have patience. Here I have been requesting them time and again to come under control of the House and to allow the proceedings to go on. Whether it is there in the agenda or not. This is going on from the beginning. I came at 4.15 or 4.30 P.M. So, I was kind to see the House still discussing without any reply. So to bring the House in order, as a Minister for Legislative affairs, I have moved the Resolution. It is not a pleasure to me to send them out. How many times the Chairman requested a particular Member not to disturb the House.

SRI AKBARUDDIN OWAISI: You have not given time to us. We also wanted to appeal.

SRI K.ROSAIAH: I am sorry, you ought to have taken time. That is not my fault.

సా.4.50

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, సభలో ఈ రోజు ఉదయం నుంచీ నిజంగా చాలా విషయాలు జరిగాయి. I am feeling bad about it. నేను ఉదయం నుంచి ఇంత వరకు ఒక్క మాట కూడా మాట్లాడ లేదు. ఉదయం నుంచి సభలో జరిగిన ప్రోసిడింగ్స్ పూర్తిగా చూశాను. అందరూ మాట్లాడిన తర్వాత, మరలా చంద్రబాబు నాయుడు గారు నేను మాట్లాడాలన్నారు. ఇంత మంది మాట్లాడిన తర్వాత ప్రతిపక్ష నాయకుడికి అవకాశం ఇవ్వకపోతే బాగుండదని, ఆయనకు మీరు అవకాశం ఇచ్చారు. ఆయన మాట్లాడిన తర్వాత చివరిగా నాకు మాట్లాడానికి అవకాశం ఇచ్చినప్పుడు గౌరవ సభ్యులు జనార్దన్ రెడ్డి గారు కేవలం It looks like a strategy గా వాళ్లు మాట్లాడేది మాట్లాడతారు. నేను ఏదైనా సభ ద్వారా ప్రపంచానికి చెప్పుకోవాలనే ప్రయత్నం చేస్తే, దానిని ఆపుతారు. This has been their strategy right through. ఇది ఈ ఒక్క రోజే కాదు. ఈ మధ్య కాలంలో strategy గా చేస్తున్నారు. What else the majority in the House can do other than to bring the House to the order. దీనికి సంబంధించి ఏ విధంగానైనా ఒక సభ్యుడిని గాని, ఎవ్వరినైనా, ఎప్పుడైనా, సస్పెండ్ చేయవలసి వచ్చినప్పుడు వెంటనే సస్పెండ్ చేయరు. అందరు ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం తీసుకోవాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటీ లో మాట్లాడుకోవడం జరిగిందని, గౌరవనీయులు అక్బర్ గారు అన్నారు. రోశయ్య గారూ, అందుకు సంబంధించిన వివరణ మీరు ఇస్తారా?

శ్రీ కె.రోశయ్యః బిజినెస్ అడ్వయిజరీ కమిటీలు చాలాసార్లు అఫీషియల్‌గా జరిగినవి ఉన్నాయి. సభలో అంతరాయం వస్తే కన్సల్టేషన్స్‌కు పిలిచినవి కూడా ఉన్నాయి. కొన్ని ప్రత్యేకమైన అంశాల మీద సభ గందరగోళంగా ఉంటే, పెద్దల అభిప్రాయం కూడా తీసుకోవడు జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: Was mike given to me? Speaker Sir, I was not given a mike.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: Akbar garu, we will leave it there. I, I am hear to say that I am very very sad about it. అధ్యక్షా,ఈరోజు 16 మంది టిఆర్ఎస్ సభ్యులు రాజీనామా చేయడం జరిగింది. అందుకు నేను చాలా చింతిస్తున్నాను. 16 మంది గౌరవసభ్యులను వారి వారి నియోజక వర్గాలకు సంబంధించిన ప్రజలు ఎన్నుకొని శాసనసభకు పంపడం జరుగుతుంది. ప్రజాసామ్యంలో ఈ శాసనసభకు ఎన్నికై రావడం చాలా గౌరవప్రదమైన అంశము. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఎన్నికలు జరుగుతాయి. ఈ ఐదు సంవత్సరాలు కూడా ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి మా ప్రతినిధిగా మిమ్ములను ఎన్నుకొని, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పంపుతున్నామని ప్రజలు పంపిన తర్వాత, సభకు పంపబడ్డ ప్రతినిధి తన బాధ్యతను పూర్తిగా నిర్వహించకుండా, ఏదో ఒక ప్రబలమైన కారణం వల్ల ఆ బాధ్యతను మధ్యలో విరమించుకోవటం బాధాకరమైన విషయం .

(Interruptions from Sri M.A.Gafoor)

No, I am not yielding Gafoor please. ప్రజాస్వామ్యంలో ఇది జరగకూడని సంఘటన. ఈ సంఘటన గురించి ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరూ బాధ పడవలసిన విషయం. ఏదో ఒక ప్రధానమైన అంశం పైన నిన్న ఢిల్లీలో, ఈరోజు ఇక్కడ రాజీనామాలు చేసినప్పుడు, వారు కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని గురించి చాలా రకాలుగా మాట్లాడటం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని, ఈ సభలో లేని అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలి గురించి మాట్లాడుతూ మోసమని, ద్రోహమని అన్నారు. సభలో నిన్న, ఈరోజూ కూడా ఇదే విధమైన సమస్య. నేను సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. మా పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ గారు ఈ సభలో లేనప్పుడు, ఆమెను గురించి మాట్లాడితే జవాబు చెప్పవలసిన అవసరం మాపై తప్పని సరిగా ఉంటుంది. మా పార్టీని కాని, మా ప్రభుత్వాన్ని కాని ప్రస్తావించినపుడు మేము తగు విధమైన క్లారిఫికేషన్ ఇచ్చి అంతకు ముందు మాట్లాడిన వారి యొక్క పాయింట్స్‌ని, మా పాయింట్ ఆఫ్ వ్యూలో తప్పని సరిగా రికార్డు చేయవలసిన అవసరం ఉంటుంది. ఆ భావనతో స్పీకర్ గారు క్లారిఫై చేయాడానికి మాకు అవకాశం ఇచ్చారు. తర్వాత మిగిలిన ప్రతిపక్ష నాయకులని కూడా మాట్లాడమని కోరారు.

అధ్యక్షా, నేను సభలో ఒక విషయాన్ని మనవి చేయవలసి ఉంది. సోనియాగాంధీ గారు మాపార్టీ అధ్యక్షురాలు. నిజంగా సోనియాగాంధీ గారి గురించి ఇక్కడ మాట్లాడవలసి వస్తే, సమకాలీన రాజకీయ వేత్తలు, సోనియాగాంధీ గారి కంటే విశ్వసనీయత ఉన్నవారు, సోనియాగాంధీ గారి కంటే త్యాగనిరతి ఉన్న వారు మరొకరు లేరంటే అది ఏమాత్రం అతిశయోక్తి కాదు. 2004 సంవత్సరం ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఉచితంగా కరెంటు ఇస్తామని ప్రజలకు వాగ్దానం చేసే ప్రక్రియలో, ఈ రాష్ట్రంలో మేము విడుదల చేసే మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ అనగా పార్టీ అధిష్టానవర్గం దగ్గర క్లియరెన్స్ కోసం ఢిల్లీకి వెళ్లినప్పుడు బాగా నిష్ణాతులైన ఆర్థిక శాస్త్రవేత్తలందరూ కూడా మా మేనిఫెస్టోను గమనించారు. గమనించి హై కమాండ్‌లోని అధికారులు చాలా మంది గట్టిగా చెప్పడమేమిటంటే ఇదివరలో ఉచిత కరెంటు ఇవ్వడమనే వాగ్దానాన్ని కొన్ని రాష్ట్రాలు నిలబెట్టుకోలేకపోయాయని చెప్పారు. పంజాబ్, మహారాష్ట్ర, తమిళనాడులలో కూడా ఉచిత కరెంటు ఇస్తామని వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలను నిలబెట్టుకోలేనటువంటి పరిస్థితి వచ్చింది.

తమిళనాడులో కూడా చాలా తక్కువ మందికి అంటే కేవలం 4 నుంచి 5 లక్షల మందికే ఉచిత కరెంటు ఇస్తున్నారు. మీరు 25 లక్షల పంప్‌సెట్లకు ఉచితంగా కరెంటు ఇస్తామని మాట చెప్పినా నిలబెట్టుకోలేరని అన్నారు.

సా.5.00

దయచేసి, ఈ వాగ్దానాన్ని చేయద్దు అని మా మీద చాలా గట్టిగా ఒత్తిడి తీసుకుని వచ్చారు. కాని అధ్యక్షా, మేము అప్పుడు కాదు, కూడదు, మేము తప్పనిసరిగా ఇస్తాము, దీనికి సంబంధించి మేము ఆదాయ వనరులు, ఖర్చులన్నీ కూడా లెక్క వేసుకుని చెపుతున్నామని చాలా గట్టిగా insist చేశాము. మా రాష్ట్రంలో ప్రత్యేకమైన పరిస్థితులున్నాయి, మా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, ఆ ఆత్మహత్యలను తగ్గించుకోవాలంటే, వారిపైన ఉన్న భారాన్ని తగ్గించుకోవాలి. మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి చెందిన రైతులు బోర్లు, బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటారు, బోర్లు, బావులు మీద వ్యవసాయం చేసుకునే తెలంగాణ ప్రాంతం తర్వాత, రాయలసీమలో బోర్లు, బావులు ఎక్కువుగా ఉన్నాయి, ఇవి బాగా వెనుకబడ్డ ప్రాంతాలు, తప్పనిసరిగా ఇది కావాలి, చేయాలి ఇక్కడి రైతాంగం శ్రేయస్సు దృష్ట్యా అని చాలా గట్టిగా అన్నప్పుడు, ముగింపుగా, ముక్తాయింపుగా సోనియా గాంధీగారు అన్నారు--మీరు కాదు కూడదు అని ఇంత గట్టిగా అడుగుతున్నారు కాబట్టి దీన్ని ఒప్పుకుంటాము, కాని ఒకసారి వాగ్దానం చేసిన తర్వాత, ఎంత వ్యయ ప్రయాస అయినా కూడా మనం అధికారంలో ఉన్నంత కాలం మనం ఇవ్వకపోతే ప్రజల్ని మోసగించినట్లవుతుంది, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల్ని మోసం చేయకూడదు, చేసిన వాగ్దానాన్ని ఎంత కష్టమైనా నిలబెట్టుకోగలమనే సంపూర్ణ విశ్వాసం మీకు ఉంటేనే అటువంటి వాగ్దానం చేయండి -- అని చెప్పారు. అధ్యక్షా, ఈవేళ మేమంతా గర్వపడుతున్నాము మాకు అటువంటి నాయకురాలు ఉన్నందుకు. ఎంత కష్టమైనా గాని, చెప్పిన మాట నిలబెట్టుకోండి, తప్పనిసరిగా నిలబెట్టుకోవలసిన అవసరం ఉందని చెప్పే నాయకురాలు ఉన్నందుకు మేము గర్వపడుతున్నాను.....

శ్రీ జి. కిషన్ రెడ్డి : ప్రణబ్ ముఖర్జీ కమిటీ గురించి చెప్పండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఎందుకు తొందరపడుతున్నావు కిషన్?

శ్రీ జి. కిషన్ రెడ్డి : నాలుగు సంవత్సరాలైపోయింది కదా సార్?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఇది మర్యాద కాదు. నేను ప్రణబ్ ముఖర్జీ కమిటీ గురించి చెపుతా, అద్వానీ గురించి చెపుతాను. తొందర ఎందుకు పడుతున్నావు? మీ అద్వానీ విషయం చెప్పకపోతే అడుగు. ఒక ఓటు రెండు రాష్ట్రాల గురించి కూడా చెపుతాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అయిపోయింది. ఇంకేమిచెపుతారు మీరు?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఎవరికి అయిపోయిందో, ఎవరికి అవలేదో కాలమే తేలుస్తుంది. నువ్వు చాలా చిన్నవాడివి. *నా కంటే కనీసం 20,25 సంవత్సరాలు చిన్నవాడివి. నువ్వు అంత తొందర పడి*

మాట్లాడకు. అంత మంచిది కాదు ఆరోగ్యానికి. నేను మాట్లాడింది నాకు తెలుసు. అంత చెవిలో పువ్వులు పెట్టుకుని లేము ఇక్కడ.

అధ్యక్షా, ఏదో ఒక విధంగా మమ్మల్ని డిస్టబ్ చేయాలని వారి భావన. కొంచెం విను. చాలా రోజులు రాజకీయాల్లో ఉండవలసిన వాడివి.

అధ్యక్షా, ఒకటి మనవి చేయాలి. నిజంగానే ఎప్పుడైనా కూడా ఒక జాతీయ స్థాయి నాయకుల్లో ఏ ఒక్కరిలో అయినా ఏ పార్టీకి సంబంధించిన నాయకుల్లో అయినా పెద్ద పెద్ద నాయకుల్లో ప్రతి ఒక్కరిలో కొన్ని ప్రధానమైన గుణాలు కనపడతాయి. నేను జాతీయ స్థాయి నాయకులతో బాగా దగ్గరగా ఉన్న వారు ఇద్దరు. ఒకరు రాజీవ్ గాంధీగారు, ఇంకొకరు సోనియా గాంధీగారు. రాజీవ్‌గాంధీగారిలో నాకు ప్రధానంగా కనపడిన గుణం ఏమిటంటే love and affection. తన దగ్గర ఉన్న వాళ్లను బాగా ప్రేమించేవాడు. సోనియా గాంధీగారిలో నాకు ప్రధానంగా కనపడిన గుణం ఏమిటంటే, విశ్వసనీయత, త్యాగనిరతి. అధ్యక్షా, త్యాగాల గురించి చెప్పాలంటే, ఎంత detached look అంటే ఆమెకు, ఏదైనా ఒక సమస్య వచ్చినపుడు నిజంగా 2004వ సంవత్సరానికి సంబంధించి ఎన్నికల్లో ......

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ రోజు త్యాగాలు చేసింది టిఆర్ఎస్. దాని గురించి చెప్పండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఉండవయ్యా ! ఎందుకు తొందర పడుతున్నావు ? 2004వ సంవత్సరానికి సంబంధించిన ఎన్నికల్లో అది కేవలం సోనియాగాంధీగారి ఎన్నిక విజయం. సోనియా గాంధీగారి పార్టీకి లేకపోతే, ఆ పార్టీతో అసోసియేటెడ్‌గా ఉన్న పార్టీలకు కావలసినంత మెజార్టీ రాకపోయినా, ఈ దేశంలో సెక్యులరిజాన్ని నిలబెట్టడం కోసమై కమ్యూనిస్టులు ఆమెకు మద్ధతు ఇచ్చే ప్రక్రియలో ముందుకు వచ్చారు. మొత్తం మీద 2004 వ సం.లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన మంత్రి కావడానికి పూర్తిగా అర్హురాలు సోనియాగాంధీగారు. అధ్యక్షా, ప్రధాన మంత్రి కావడానికి పూర్తి అర్హతలు సాధించుకుని యు.పి.ఏ. ఛైర్‌పర్సన్‌గా ఆమె ఎంపిక కాబడిన తర్వాత కూడా, ఎవరో ఒకరు వారి పార్టీకి చెందిన అఫిలీయెటెడ్ మెంబరు కాని ఇంకొరు కాని..... చెప్పాలా కిషన్?

శ్రీ జి. కిషన్ రెడ్డి : చెప్పండి. భయేమేముంది?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఎవరో ఒకరు. ఆమె nationality గురించి ప్రశ్నిస్తే, ఆమె ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. ఆమె nationality గురించి ప్రశ్నించడం భారత జాతికే అవమానం, భారత జాతిలోని మహిళకు మరింత అవమానం.

(శ్రీ జి. కిషన్ రెడ్డి నుండి తిరిగి అంతరాయం)

ఊరుకోవయ్యా పెద్ద మనిషి . ఊరుకో. దాదాపు 40 సంవత్సరాల క్రితం రాజీవ్‌గాంధీగారిని పెళ్లాడిన ఆమె ........

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఇటలీ దేశస్థురాలు కాదా ఆమె?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అయితే ఏమిటయ్యా? సోనియాగాంధీగారు ఇటలీ దేశస్థురాలైతే, దాని గురించి మేము గర్వంగా ఉన్నాం కాని, అదేమి తప్పు కాదే ! ఆ లెక్కన అద్వానీ ఎక్కడి నుంచి వచ్చాడయ్యా? పాకిస్థాన్ నుండి కాదా? ఏం మాట్లాడుతున్నావు నువ్వు. ఊరుకో. ఊరుకో పెద్ద మనిషి. కొంచెమైనా బుద్ధి ఉండాలి మాట్లాడే వాళ్లకు....

శ్రీ జి. కిషన్ రెడ్డి : మీకూ ఉండాలి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఆపు. ఏమిటా మాటలు? ఏం మాట్లాడుతున్నావు? వద్దు వద్దు అని చెపుతుంటే, అర్థమే కాదా?

(అంతరాయం)

ఇది పద్ధతా? నేను మాట్లాడుతున్నంత సేపూ ఇంటరప్షనేనా? అసెంబ్లీలో పద్ధతి ఇదేనా? ఇదేనా నేర్చుకోవలసింది. కూర్చో. ఏమైనా అర్థం ఉండాలి.

(అంతరాయం)

అధ్యక్షా, నిజంగా 40 సంవత్సరాల క్రితం సోనియా గాంధీగారు రాజీవ్‌గాంధీగారిని పెళ్లాడిన తర్వాత, ఒక పూర్తి స్థాయి హైందవ యువతిగా ఏ ఒక్క విషయంలో అయినా, ఏ ఒక్క చోట అయినా ఇంత న్న వల్లెత్తు మాట *అయినా ఎవరినీ అనకుండా వ్యవహరించిన* విషయం మొత్తం భారతదేశానికి తెలుసు అధ్యక్షా.....

(అధికారపక్ష సభ్యుల నుండి హర్షాతిరేకం)

భర్త చనిపోయిన తర్వాత, అంటే చంపబడిన తర్వాత, మామూలు చావు కాదు అధ్యక్షా, ఎంతో భయంకరమైన పరిస్థితుల్లో భర్త చనిపోయాడు. మానవ బాంబు రాజీవ్‌గాంధీగారిని పేల్చివేస్తే, శవాన్ని చూసి గుర్తు పట్టలేక, ఆయన వేసుకున్న షూ చూసి గుర్తు పట్టవలసిన పరిస్థితుల్లో చనిపోయిన రాజీవ్‌గాంధీగారి అంత్యక్రియలు జరిపిన తర్వాత, నిజంగా ఆ రోజు ఆమె కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కావాలని ఏకగ్రీవంగా అడిగింది. ఆ రోజు ఎన్నికల మధ్యలో ఉన్నాము. ఎవరికైనా అర్థం అవుతుంది. ఎన్నికల తర్వాత ఎవరైతే అప్పటివరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉంటారో, వారు ప్రధానమంత్రి కావడానికి పూర్తిగా అవకాశాలు ఉంటాయనే విషయం అందరికీ తెలుసు. ఆరోజు యావత్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆమెను అడిగింది. ఆమెకు ఉన్న శోకాన్ని పక్కకు పెట్టి దేశం కోసమై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కావాలని అడిగింది.

సా . 5 . 10

ఆరోజు ఉన్న పరిస్థితులలో తన పిల్లలను చూసుకోవడం ఒక హైందవస్త్రీగా మొదటి కర్తవ్యం అని చిన్నవయసులో ఉన్న పిల్లలను చూసుకోవడం ఒక ప్రాధాన్యతగా భావించి ఆ రోజు తనకు అవకాశం ఉన్నా ప్రధానమంత్రి పదవి మొదటిసారిగా త్యాగం చేసింది . రెండవసారి మళ్లీ 2004 లో తన ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగి పూర్తిగా తనకు పూర్తిస్థాయి అర్హతలతో తనకు రావడానికి అవకాశం ఉన్నా , ప్రధాని పదవి రెండవసారి త్యాగం చేసింది . భారతదేశంలో కాదు . ఈ ప్రపంచంలో ఏ ఒక్క ఇతరదేశంలో నయినా రెండుసార్లు దేశానికి సంబంధించిన అత్యున్నత రాజకీయ పదవి త్యాగం చేసినవారు మరొకరు ఎవరన్నా ఉంటే దయచేసి చెప్పండి . జ్యోతిబసు లాంటివారు ఏదో

భారతీయ జనతాపార్టీకి సంబంధించిన వారు ఏదో అవాకులు చెవాకులు పేలితే మీరు పట్టించుకోకండి, మీకు పూర్తి అర్హతులున్నాయని జ్యోతిబసు లాంటి సీనియర్ కమ్యూనిస్ నాయకులు చెప్పినా, ఒక డిటాచ్డ్ గా ఉండి, ఒకసారి ఒకటి అనుకుంటే , ఇది నాకు అవసరం లేదు , నన్ను ఎవరూ విమర్శించకూడదు అని అనుకుంటే ఒక విమర్శ వచ్చినపుడు వద్దు అనుకున్నపుడు, నిజంగానే వద్దు అనుకుంటారు . అటువంటి సోనియాగాంధీగారి గురించి ద్రోహి, తీవ్రమైన ద్రోహం చేసింది, మోసం చేసింది అని మాట్లాడడం ఏమన్నా సమంజసమా ? మళ్లీ ఒకసారి యుపిఎ ఛైర్‌పర్సన్‌గా ఉన్నపుడు ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్‌గా ఉండడం తప్పు అని ఎవరో అన్నారు . చాలా మందిపైన ఆరోపణలు వచ్చినా కూడా లోకసభ సభ్యత్వానికి రాజీనామా చేసింది కేవలం సోనియాగాంధీగారు మాత్రమే . ఎవరు ఏమన్నాగానీ సోనియాగాంధీగారు మాటపైన, మాటమీద నిలబడడం పైన అత్యంత నమ్మకమైన సోనియాగాంధీగారి పైన నిన్న ఈ రోజు అనవసరమైన నిందారోపణలు చేయడం చాలా బాధాకరం . కాంగ్రెస్‌పార్టీకి సంబంధించి వాళ్లుగా మాకు బాధ కలుగుతున్నది . ఆమె తెలిసినవారికి కోట్లాది మంది ప్రజలకు బాధ కలుగుతున్నది . భారతదేశంలో ఒక మహిళ అంతస్థాయికి ఎదిగితే, అటువంటి మహిళపైన ఇంత అన్యాయమైన మాటలు మాట్లాడుతుంటే చాలా బాధపడాల్సిన అవసరం ఉంది . టిఆర్ఎస్ వారు మేము కలిసినపుడు వేరే సందర్భాలలో జరిగిన కొన్ని ప్రధానమైన సంఘటనలు వివరిస్తాను .

ఇంతకుముందే చాలా విశదంగా చిన్నారెడ్డిగారు చెప్పారు . 1999వ సంవత్సరంలో 91 మంది శాసనసభ్యులు కాంగ్రెస్ శాసనసభ పక్షానికి ఎన్నికైన తరువాత , కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నపుడు సంవత్సరం తరువాత అనుకుంటాను, సోనియాగాంధీగారు ఇక్కడకు వచ్చినపుడు చిన్నారెడ్డిగారు, ఇంకా కొంతమంది తెలంగాణాకు సంబంధించి శాసనసభ్యులు లక్ష్మయ్యగారు, శంకర రావుగారు, ఇంద్రకరణ్ రెడ్డి, ఇంకా కొంతమంది శాసనసభ్యులు తెలంగాణాకు సంబంధించిన వెనుకబడిన తనానికి సంబంధించి సోనియాగాంధీగారికి ప్రత్యేకంగా ఒక మెమొరాండం ఇస్తామని అడిగారు . నేను ఇవ్వండి అని చెప్పాను . చిన్నారెడ్డిగారు డ్రాఫ్ట్ చేయించారు . అప్పుడు కూడా క్లారిఫై చేశారు . ఇంతకుముందు మూడు రాష్ట్రాలు భారతదేశంలో బిజెపి ఇచ్చింది కాబట్టి బిజెపి అక్కడ మూడు రాష్ట్రాలు చేసినప్పుడు ఇక్కడ మరొక రాష్ట్రం చేయడానికి అవకాశం ఎందుకు తీసుకురాకూడదనే ఉద్దేశ్యంతో నాకు తెలియకుండా ఇన్‌కార్పొరేట్ చేశారు . ఈ పాయింట్ చేద్దామా వద్దా అని నన్ను ముందు అడగలేదు . డెవలప్‌మెంట్ అని అడిగారు . కానీ ఆ పాయింట్ ఇన్‌కార్పొరేట్ చేశారు . ఈ విధంగా చేశారు అని చెప్పి లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లో సోనియాగాంధీగారికి రిప్రజెంటేషన్ ఇవ్వడానికి 5, 6 నిముషాల ముందు తెలిసింది . నాకు ముందే ఎందుకు చెప్పలేదు అని వారిని అడిగి, అయినా కూడా మాపార్టీ అధ్యక్షులు గారికి ఏదన్నా ఒక విషయం వెళ్లి చెప్పాలని అనుకుంటే, వారికి ఆలోచన ఉంటే నేను అడ్డుపడాల్సిన విషయం కూడా ఏమీలేదని అనిపించింది . సోనియాగాంధీగారికి ముందే చెప్పాను, అమ్మా, మీకు ఇచ్చే రిప్రజెంటేషన్‌లో ఈ పాయింట్ కూడా ఉండబోతున్నది మీరు ఆలోచించుకుని రెస్పాండ్ కావాలని ఆమెకు చెప్పాను . తరువాత వాళ్లంతా వెళ్లి రిప్రజెంటేషన్ ఇచ్చారు . ఇచ్చిన తరువాత దానికి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి అంటే, అంతకుముందు 9 సంవత్సరాలు తీవ్రమైన కరువు, అందులో 7 సంవత్సరాలు భయంకరమైన కరువు . 1, 2 సంవత్సరాలు సక్రమంగా వర్షాలు పడాయి . ఒకవైపు కరువు . అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో కొంచెం సేద్యపు నీటిరంగాన్ని పట్టించుకోకపోవడం , ఇటువంటి బ్యాక్‌గ్రౌండ్‌లో

తెలంగాణా ప్రాంతానికి సంబంధించి 41 మంది శాసనసభ్యులు రిప్రజెంటేషన్ ఇవ్వడమే కాదు . నిజంగా అటువంటి పరిస్థితులు కొనసాగితే తెలంగాణా అభివృద్ధి చెందదేమోనని భయపడి, కనీసం ఈ పరిస్థితిని కొంత ముందుకు తీసుకుని పోవడానికి, సెకండ్ ఎస్ఆర్సి వేస్తే బాగుంటుందని మావాళ్లే అడిగారు . చిన్నారెడ్డి, గోవర్ధన్ రెడ్డి గార్లు ఒకటి రెండుసార్లు హై కమాండ్ దగ్గరకు పోయి అడిగారు . నన్ను కూడా హై కమాండ్‌కు చెప్పమని అడిగారు . సెకండ్ ఎస్ఆర్సి వేసే విషయంలో ముందుచూపుతో ఆలోచన చేయాల్సిన అవసరం ఉంటుంది . ఏదన్నా ఒక సమస్య వచ్చినపుడు ఇది తెలంగాణాను సెపరేట్ చేస్తే బాగుంటుందని మా శాసనసభ్యులు అడుగుతున్నారు . అది అవసరం లేదని మరి కొంతమంది అభిప్రాయంలో ఉంది . కానీ నేను శాసనసభలో కాంగ్రెస్‌పార్టీ పక్ష నాయకుడుగా ఎటువంటి సమస్య వచ్చినా ఏదన్నా మధ్యవర్తి దగ్గరకు పోతే సమస్య తీరుతుంది, మంచి పరిష్కారం వస్తుందని నాకు కూడా అనిపించింది . రెండు గ్రామాలలో పక్క పక్క పొలాలున్నవాళ్లకు ఏదన్నా సమస్య వస్తే లోకల్‌గా మెజిస్ట్రేట్ దగ్గరకో మరెక్కడికో, ఒక పెద్ద మనిషి దగ్గరకు పోయి, సమస్యను పరిష్కరించమని అప్పగిస్తాము . వారు చెప్పినమేరకు పోవడానికి ప్రయత్నం చేస్తాము . లేదు రెండు పార్టీలలో ఒకరికి వారు చెప్పింది ఇష్టం లేకపోతే హైకోర్టుకు అపీల్‌కు పోతారు . ఇది ప్రజాస్వామ్యంలో, చట్టప్రకారరగా, న్యాయ ప్రకారంగా జరగవలసిన పరిస్థితి, ఆ విధంగా మేము కూడా సెకండ్ ఎస్ఆర్సి వేసే విషయంలో అభ్యంతరం చెప్పవద్దని మాపార్టీ శాసనసభ్యులు అడిగితే మేము కూడా అభ్యంతరం చెప్పలేదు . చేయాలని అన్నాము . సెకండ్ ఎస్ఆర్సి వరకు జడ్జిని వేసే విషయంలో వేసి చూడనివ్వండి, నిజంగా డెవలప్‌మెంట్‌కు ప్రత్యేక తెలంగాణా కావడం అవసరమా లేదా అనే అన్ని విషయాలు గమనించి మంచి చెడు అన్ని విషయాలు ఆలోచన చేస్తారు . రాష్ట్రానికి సంబంధించిన చరిత్ర ఏమిటి , ఇంతకుముందు జరిగింది ఏమిటి ? ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి ? గడచిన 50, 60 సంవత్సరాల నుండి పరిస్థితి ఏమిటి మంచి చెడులు అన్నీ విచారణ చేసి ఒక నిర్ణయానికి వస్తారు . అనే ఉద్దేశ్యంతో మేము కూడా న్నాము . దానిపైన 2001 లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానించింది . ఆ వర్కింగ్ కమిటీ తీర్మానంలో చాలా క్లియర్‌గా తీర్మానం ఇట్లా ఉంది .

" While respecting the reports of the first States Reorganization Commission, the Congress Party notes that there are many valid reasons for formation of separate states in Vidharba and Telangana. However, the reorganization of the existing states raises a large number of issues. The Congress Party feels that the whole matter could be best addressed by another States Reorganization Commission to look into all the issues involved. "

సా. 5.20

అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ఒక రిజల్యూషన్‌ను చేసింది. ఆ రోజున అంటే 2001లో మేము అధికారంలో లేము, ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో వుంది. కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్షంగా ఈ రిజల్యూషన్‌ను పంపించి, దీని మీద తగు విధమైన చర్యను తీసుకోమని కోరడం జరిగింది. దానికి జవాబుగా కేంద్రంలో అధికారంలో వున్న ఎన్‌డిఎ ప్రభుత్వం నుంచి అద్వానీ గారి సంతకంతో ఒక ఉత్తరం వచ్చింది. ఏమంటే, మేము సెకండ్ ఎస్ ఆర్ సి ని వేసి మళ్లీ ఈ పాండోరాస్ బాక్స్‌ను ఓపెన్ చేసే ఉద్దేశ్యంలో లేము అని. నాకు కరెక్ట్‌గా వెర్బాటమ్‌గా ఆ లెటర్‌లో వున్నది సరిగా గుర్తు లేదు కాని, we are not for it. అనేది క్లియర్‌గా ఉత్తరం వ్రాయడం జరిగింది.

దానిని రీఇటరేట్ చేస్తూ అద్వానీ గారు హోమ్ మినిస్టర్‌గా హైదరాబాదుకు వచ్చినపుడు, ఇంతకు ముందే ఎవరో చెప్పారు, ఒక వైపున విద్యాసాగర రావు గారు, మరొక వైపున దత్తాత్రేయ గారు అటు, ఇటు వున్నపుడు ప్రెస్ వారు ఈ సమస్య గురించి అడిగినపుడు ఆయన చతీస్‌ఘడ్, ఉత్తరాఖండ్, లేకపోతే జార్ఖండ్ అనే మూడు కొత్త రాష్ట్రాలు వచ్చాయంటే, అక్కడ వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక రాష్ట్రం వచ్చింది తప్ప, ఇక్కడ హైదరాబాదు తెలంగాణాలో వుంది, ఒక ప్రాంతం ప్రత్యేకమైన రాష్ట్రంగా స్టేట్ క్యాపిటల్‌తో సహా ఏర్పడిన పరిస్థితి భారత దేశంలో ఎక్కడా లేదు కాబట్టి ఇది జరగదు అనే పద్ధతిలో జవాబు చెప్పారు.

అధ్యక్షా, మీరు గమనించండి, అంతకు ముందు కాకినాడలో 1998 పార్లమెంటు ఎన్నికల కంటే ముందు, 1997లో భారతీయ జనతా పార్టీ జాతీయ సమావేశం జరిగినపుడు, ఆ జాతీయ సమావేశంలో ఒక రిజల్యూషన్‌ను పాస్ చేసారు. ఒక ఓటుకు రెండు రాష్ట్రాలు ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను రెండు గా విభజిస్తాము, మాకు ఓటు వేయండని బిజెపి వారు అన్నారు. ఆ తరువాత వారి మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ ఇక్కడ అధికారంలోకి వచ్చింది, కేంద్రంలో వారు అధికారంలోకి వచ్చారు. మరి వారు ఒక ఓటుకు రెండు రాష్ట్రాలు అన్నపుడు, ఆ విధంగా చేయలేదు.

కనీసం కాంగ్రెస్ పార్టీ స్టేట్స్ రీఆర్గనైజేషన్ కమిషన్‌ను వేయండని అంటే, దానికీ ఒప్పుకోలేదు, హైదరాబాదుకు వచ్చినపుడు అడిగితే నిర్ద్వంద్వంగా కాదని అన్నారు. ఈ రోజు మళ్లీ భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువస్తే ప్రత్యేక తెలంగాణా ఇస్తామని వారు అంటున్నారు. 3 నెలల్లో అధికారరలోకి వస్తే, 3 నెలలలోనే ఇస్తామని అంటున్నారు. మళ్లీ 300 సీట్లు వస్తే ఇస్తామని అంటున్నారు.

అధ్యక్షా, ఈ విధమైన బ్యాక్‌గ్రౌండ్‌లో, 2004వ సంవత్సరంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ ఒక ఎన్నికల ప్రణాళికను ఇచ్చింది. ఆ ప్రణాళికలో కూడా నిర్ద్వంద్వంగా కాంగ్రెస్ పార్టీ చెప్పింది ఏమిటంటే తెలంగాణా అంశం మీద 2004 ఎన్నికల ప్రణాళికలో మాట్లాడుతూ, " తెలంగాణా ప్రాంతం ప్రజల పెరిగిపోతున్న ఆశలు, ఆకాంక్షలను, ఉద్వేగాన్ని, కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తోంది. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ఈ అంశాన్ని సునిసితంగా గుర్తించింది. రాష్ట్రాల పునర్వ్యవస్తీకరణ మొదటి కమిషన్ నివేదికను గౌరవిస్తూనే విదర్భ, తెలంగాణాలలో ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు అనేక సకారణాలు వున్నాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అయితే రాష్ట్రంలో పునర్వ్యవస్తీకరణ అనేక సమస్యలను లేవనెత్తుతుంది. ఇందులో ఇమిడి వున్న సమస్యలను పరిశీలించి ఈ అంశాన్ని నిర్ధారించడానికి రాష్ట్రంలో పునర్వ్యవస్తీకరణకు రెండవ కమీషన్‌ను వేయాల్సిన అవసరం వుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. "

ఇది మా ఎన్నికల ప్రణాళిక. ఎన్నికల ప్రణాళికను చేసుకుంటున్న సందర్భంలోనే మేము టిఆర్ఎస్‌కు కొంత దగ్గర కావడం జరిగింది. ఒక వైపున టిఆర్ఎస్, మేము కలిసి ఎన్నికలలో పోటీ చేయాలని ఒక అవగాహనకు వచ్చాము. మరొక వైపున సిపిఐ, సిపిఎం లతో సెపరేట్‌గా అవగాహనకు వచ్చాము. ఆ విధమైన అవగాహనకు టిఆర్ఎస్‌తో వస్తున్న సందర్భంలో కూడా ఇంతకు ముందు శ్రీనివాస్ గారు విశదంగా దాని గురించి చెప్పారు, ఈ వర్కింగ్ కమిటీ రిజల్యూషన్‌లో పెట్టిన విషయం – టిఆర్ఎస్‌కు సంబంధించిన ఎజండా సెపరేట్ స్టేట్ గురించి అడుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అది కొత్తేమీ కాదు.

కాని, ఆ ఎన్నికలలో సెకండ్ ఎస్ఆర్సి ద్వారానే ఇది సాధించుకోడానికి అవకాశం వుందని వారు ఒక భావనకు వచ్చారు. వారు మా భావనకు వచ్చి, అందరం కలసి, మాట్లాడుకున్న తరువాత మా వర్కింగ్ కమిటీ రిజల్యూషన్‌ను నరేంద్ర గారు చూసి ఒప్పుకుని సంతకం పెట్టారు. On behalf of T.R.S. Party, Sri Narendra has signed it. సంతకం పెట్టే ముందు వారి పార్టీ అధ్యక్షులు కె.సి.ఆర్. గారితో మాట్లాడి, చదివి వినిపించి, సంతకం పెట్టడం జరిగింది. నరేంద్ర గారు చదివి సంతకం పెట్టిన లెటర్ కూడా యధాతథంగా చదివి వినిపిస్తాను. ఇది ఆయన స్టేట్‌మెంట్. అంటే వర్కింగ్ కమిటీ రిజల్యూషన్‌ను ఇన్‌కార్పొరేట్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ రిజల్యూషన్ మీద "we accept this content" అని నరేంద్ర సంతకం పెట్టారు. బ్రాకెట్‌లో టిఆర్ఎస్ అని కూడా వ్రాసారు.

"While respecting the report of the first States Reorganization Commission, the Congress Party notes that there are many valid reasons for formation of separate states in Vidharba and Telangana. However, the reorganization of the existing states raises a large number of issues. The Congress Party feels that the whole matter could be best addressed by another States Reorganization Commission to look into all the issues involved."

ఇది నరేంద్ర గారు సంతకం పెట్టిన స్టేట్‌మెంట్. దీని గురించి మళ్లీ నరేంద్ర గారు ఈ మధ్యనే ఒక క్లారిఫికేషన్‌ను ఇవ్వడం జరిగింది. నరేంద్ర గారు చదివి వినిపించానన్న ఒప్పంద పత్రాన్ని చదవలేదని కెసిఆర్ చెప్పడం కూడా జరిగింది. '' కాంగ్రెస్‌తో ఒప్పందం ముసాయిదా పత్రంపై సంతకం చేసిన రోజున నేను క్యాసెట్ రికార్డింగ్‌తో తీరిక లేకుండా వున్నాను, రాత్రి 3 గంటల వరకూ స్టుడియోలో వుండాల్సి వచ్చింది, ఒప్పందంపై సంతకం చేయడానికి తీరిక లేకపోతే నరేంద్ర నన్ను ఫోన్‌లో సంప్రతించడానికి ప్రయత్నించారు. నేను దొరకలేదు. దాంతో నేను పూర్తిగా చదవలేకపోయాను. నేను చదవలేకపోయినా నరేంద్ర మా పార్టీ తరపున సంతకం చేసారు. ఏది ఏమైనా సాంకేతిక కారణాలతో నమ్మక ద్రోహానికి పాల్పడడం సరియైంది కాదు. '' ఆంధ్ర జ్యోతి, జనవరి 12, 2008 లో ఈ స్టేట్‌మెంట్ వచ్చింది.

దాని ప్రక్కనే నరేంద్ర గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. '' ఆ రోజున కెసిఆర్ హైదరాబాదులోనే వున్నారు. నేను ' ఎందుకన్నా, మీరు పోయి రండి ' అని నేను అన్నాను. కాని వారు నాతోపాటు కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ కెవి రాజేశ్వర రావును పంపించారు. ఆ రోజు ఆయన బిజీగా లేరు, నాతో టచ్‌లో వున్నారు. ఒప్పందపు ముసాయిదాలో వున్న ప్రతి అక్షరాన్నీ ఫోన్‌లో చదివి వినిపించిన తరువాత, ఆయన అంగీకరించిన తరువాత సంతకం చేసాను. ఇందుకు వ్యక్తిగత హోదాలో కాకుండా పార్టీ పరంగా వెళ్లాను. అయినా ఆ ఒప్పందంలో ఎటువంటి తప్పూ లేదని '' నరేంద్ర గారు అంటారు. I am only trying to prove the point that - కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా ఒక పద్ధతిగానే పోయింది తప్ప, ఏ ఒక్క చోటా, ఏ ఒక్కరినీ మోసం చేయాలనే ఉద్దేశ్యం మాకు ఎప్పుడూ లేదు. వర్కింగ్ కమిటీ రిజల్యూషన్ 2001 సంవత్సరంలో వచ్చినా కూడా 2004 సంవత్సరం ఎన్నికల కంటే ముందు – అసలు ఎన్నికల మానిఫెస్టో అంటే ఏమిటి ? ప్రజలలోకి వెళ్లి, మేము అధికారంలోకి వస్తే మీకు ఇది చేస్తానని ఒక వాగ్దానం ఇవ్వడం . ఆ వాగ్దానాన్ని బేస్ చేసుకుని మాకు ఓట్లు వేయమని అడగడం .

సా.5.30

అదే విధమైన వాగ్దానాలతో ఆ విధమయిన అండర్‌స్టాండింగ్‌తో టిఆర్‌ఎస్‌తో తెలంగాణా ఇష్యూలో అయ్యాము. వారి కండువాలు మేము వేసుకోవచ్చు. మా కండువాలు వారు వేసుకోవచ్చు. అలాగే మా కండువాలు కమ్యూనిష్టువారు వేసుకోవచ్చు. వారి కండువాలు మేము వేసుకోవచ్చు. ఒకరికి ఒకరు బలంగా ఉన్నాము. వారికి మేము, మాకు వారు . వారికి మా బలం ఉంది. మాకు టిఆర్‌ఎస్‌వారి బలం ఉంది. మ్యూచువల్ కోఆపరేషన్ ఉంది. ఆ విధంగా ఉన్నాము తప్ప కండువాల విషయంలో క్లారిటి లేకుండా వేసుకోలేదు. మేము కమ్యూనిష్టులతో మొట్టమొదటగా ఈ ఎలక్షన్స్‌లో కలిసి ఉన్నాము. 2004 ఎన్నికల్లో ఉభయ కమ్యూనిష్టులు మాకు దగ్గర కావడం జరిగింది. బహుశా, నాలుగైదు దశాబ్దాలు పూర్తిగా దూరంగా ఉన్నాము. కానీ ఎందుకు దగ్గరకు వచ్చాము? ఆ రోజు కమ్యూనిస్ట్‌లకు, మాకు విబేధాలు ఎన్ని ఉన్నా సెక్యులరిజం అనే కామనాలిటి ఒకటి ఉంది. అప్పుడు తెలుగుదేశం పార్టీ, బి.జె.పి కలిసి పోరాడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ పూర్తిగా సెక్యులరిజంను పక్కన పెట్టిందనే ఉద్ధేశ్యం అందరికీ ఉంటుందికదా. సెక్యూలరిజంను పూర్తిగా పక్కన పెట్టారు. కాబట్టి వారు అవకాశవాదులయ్యారు. తప్పకుండా ఆ రెండు కాంబినేషన్స్ కొట్టాలని అంటే, కమ్యూనిస్టులు, మేము దగ్గరకు రావాలని కమ్యూనిష్టులకూ, మాకు అనిపించింది. టిఆర్‌ఎస్‌కి కూడా సెక్యూలరిజం కాకుండా తెలంగాణా సాధించుకోవాలంటే, సెకండ్ ఎస్‌ఆర్‌సి ద్వారా సాధించుకుంటామని వారు మాతో ముందుకు వచ్చారు. ఆ విధంగా కామనాలిటితో ముందుకు రావడం జరిగింది. అది అవకాశవాదం కాదు. ఆ రోజు తెలుగుదేశం ఇంటిగ్రేషన్ అన్నది. సెకండ్ ఎస్‌ఆర్‌సి ద్వారా ఈ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయాలని కాంగ్రెస్ పార్టీ లైన్ తీసుకుంది. ఇది అవకాశవాదం కాదు. ఎన్నికలు అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ, కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత సెకండ్ ఎస్‌ఆర్‌సి చాలా ఆలస్యం అవుతుందని, ఏ విధమయిన రిపోర్ట్ ఇస్తుందో తెలియదని ఏదో ఒక విధంగా అన్ని పార్టీలు ఒక ఆలోచనకువచ్చి తెలంగాణాని ఇప్పించే ప్రయత్నం చేస్తే బాగా ఉంటుందని అనుకున్నారు. నాకు తెలిసినంతవరకూ టిఆర్‌ఎస్ అధ్యక్షుడు, మా పార్టీ అధిష్టానవర్గాన్ని అడిగి కామన్ మినిమం ప్రోగ్రామ్‌లో అందరూ ఆలోచన చేసుకొని దీనికి సంబంధించి ప్రతి ఒక్కరితో మాట్లాడి, అందరిని ఒక ఏకాభిప్రాయానికి తీసుకువచ్చి దీనిని ఒక పద్ధతిగా చేసుకుంటే బాగుంటుందని అనుకొని నేషనల్ కామన్ మినిమం ప్రోగ్రామ్ 2004లో తెలంగాణా అంశానికి సంబంధించి ఒక మాట వ్రాశారు. The UPA Government will consider the demand for formation of a Telangana State at an appropriate time after due consultation and consensus. మరొకసారి చెప్తాను.The UPA Government will consider the demand for formation of a Telangana State at an appropriate time after due consultation and consensus.The formation of State will be considered at an appropriate time after due consultation and consensus. అంటే అందరితో కన్‌సల్ట్ చేసి ఒక అభిప్రాయానికి తీసుకువచ్చిన తరువాత, తెలంగాణా ఇవ్వడం అనేది కన్సిడర్ చేస్తామని అన్నారు. దాదాపు అదే విధంగా ప్రెసిడెన్షియల్ అడ్రస్‌లో చెప్పడం జరిగింది. The Government will consider the demand for formation of a Telangana State at an appropriate time after due consultation and consensus.అందరితో మాట్లాడి, అందరిని ఒక అభిప్రాయానికి తీసుకువచ్చి చేద్దామనేదే అభిప్రాయం. అటువంటి పరిస్థితిలో ప్రణవ్ ముఖర్జీగారు ఒక కమీషన్ వేయడం జరిగింది. అందరితో మాట్లాడడం జరిగింది. ఆ కమిటిలో ఎంత మంది తెలంగాణా సెపరేట్‌గా ఇవ్వమని చెప్పారో ఇందాకే గౌరవ సభ్యులు శ్రీ రఘువంశ ప్రసాద్‌గారు చెప్పారు. 75 మంది సభ్యులు తెలంగాణా ఇవ్వవచ్చునని వ్రాసి ఇచ్చారు. ఇతరపార్టీల వారు అభిప్రాయాలు ఇవ్వలేదు. మనకు తెలిపి, తెలుగుదేశం, బి.జే.పి ఇవ్వలేదు. కొన్ని పార్టీలువద్దుఅని ఓపెన్‌గా చెప్పాయి. అటువంటి పరిస్థితిలో ఈ

మారెన్, కమిటి నుండి తొలగడం జరిగింది. వారు మంత్రివర్గం నుండి తొలగడం జరిగింది. కమిటి ఎక్కువగా మాట్లాడడానికి అవకాశం లేకుండా ఉండింది. ఆ ప్రయత్నం చేస్తూనే ఉంది. ఇంత గంభీరమయిన సమస్య. సమయం పడుతుంది. సోనియాగాంధి గారు మరొక సందర్భంలో 25 సెప్టెంబరు, 2006న నైనిటాల్‌లో సి.యం కాన్ఫరెన్స్‌లో ప్రెస్‌వారు అడిగితే చెప్పడం జరిగింది. అప్పుడు చంద్రశేఖర్‌గారు కరీంనగర్ కి సంబంధించి మొదటిసారి రాజీనామ చేశారు. Rejecting the charge that the Congress led United Progressive Alliance Government had deceived the Telangana and the people of the region, Congress President Sonia Gandhi said that so far there was no consensus in the Coalition on the issue of separate Telangana. Mrs. Gandhi who is also the Chairperson of the UPA said that Common Minimum Programme clearly stated that the consensus has to be arrived at. She said that both Prime Minister Manmohan Singh and Defence Minister Pranab Mukherjee were discussing the issue with the leaders of allies. So far, we have not been able to arrive at consensus and we are still committed to find out a consensus. అప్పుడు ఆమె కూడా అన్నారు. The issue is very much open. We are trying to get consensus. We are not able to get. ఇది ఒక్కటే కాదు. చాలా చాలా విషయాలు యుపిఏ ప్రభుత్వం చేయాలని చేయాలేదు. ఒక్క తెలంగాణా అంశం మాత్రమే కాదు. ఉదాహరణకి మహిళా బిల్లు. మహిళలకు రిజర్వేషన్ ఇప్పించాలనే ఆ బిల్లుని చాలా సీరియస్‌గా గట్టిగా అనుకున్నా కావలసిన మెజరిటి లేదు. యుపిఏ ప్రభుత్వం అంటే మన ఇష్టం వచ్చినట్లుగా అవకాశం ఉండదు. మిగిలిన అన్ని పార్టీలను కలుపుకొని చేయాలి. ఏ ఒక్క పార్టీ ఒప్పుకోకున్నా వీలు కాదు. ఆ బిల్లు చేయలేదు. అక్కడ ఉన్నది యుపిఏ ప్రభుత్వం. మొన్ననే రైల్వే బడ్జట్ విషయంలో చూసాము. నిజంగా రాష్ట్రానికి జరగవలసిన మేలు జరగలేదు. నేను చెప్పవలసిన అవసరం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. ఏదో ఒక్క డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన వ్యక్తి ఉంటే, ఆ మంత్రి ఎవరైనా కూడా, దానిని తన స్వంత రాజ్యమని అనుకుంటారు. వారికి కావలసిన చోట చేస్తారు. వారిది మాత్రం చేస్తారు. దేశం మొత్తం చేయాలనే ఆలోచన వారికి తెలియడం లేదు. అది సమస్య. ఇది కొత్త కాదు. కేరళలో గడచిన 20,30 సంవత్సరాలూ ఇదే సమస్య. కాంగ్రెస్ కొయలేషన్ అయినా, కమ్యూనిస్ట్ కొయలేషన్ అయినా ఇదే పరిస్థితి. ఎవరికి సంబంధించిన పోర్ట్‌ఫోలియో వారిది. ఈ రోజు మహారాష్ట్ర కొయలేషన్‌లో అదే పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితిలో అణు ఒప్పందానికి సంబంధించిన అంశం చూస్తే తెలుస్తుంది. దేశానికి సంబంధించి చాలా ముఖ్యమయిన అంశం. దేశ ప్రయోజనాలు భావి తరాల వారికి మంచి చేకూరుస్తుందని చాలా గట్టిగా కాంగ్రెస్‌పార్టీ భావిస్తుంది.

( సభ్యులు శ్రీ ఎం.ఏ. గఫూర్‌గారు ఈ సందర్భంగా నవ్వారు )

అదిగో, అక్కడ గఫూర్‌గారు నవ్వుతున్నారు. కమ్యూనిస్టులు అనుకూలించడం లేదు. కాబట్టి చేయలేకుండా ఉన్నాము, ఏమి చేద్దాము? ఈ రోజు గఫూర్‌గారు మాట్లాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని ఇక్కడ గట్టిగా చెప్పారు. ఏచూరి గారు, రాఘవులుగారు చెబుతున్నారు. ఇది కేవలం ఒక సోనియాగాంధిగారి చేతుల్లో లేదు. సోనియా గాంధి అన్ని పార్టీలతో, స్టేట్ హోల్డర్స్ అందరితో మాట్లాడవలసిన అవసరం ఉంది. మిగిలిన రాష్ట్రాలలో దీనికి సంబంధించిన సమస్యలు, మంచి చెడ్డలు అన్నీ గమనించవలసిన అవసరం ఉంది. ఈ సమస్య గంభీరమయింది కాబట్టి వెంటనే పరిష్కారం రాలేకుండా ఉంది.

**సా. 5.40**

అధ్యక్షా, పరిష్కారం చేయగలిగివుండి చేయకుండా పోయే సమస్యే లేదు. ఇవ్వాళ్లికివ్వాళ మీరు చేస్తారా లేదా అంటే కష్టంగా వుందన్న విషయాన్ని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, మీరు గమనించాలి. సోనియా

గాంధీగారు దీనిని నిర్ణయించాలి లేకపోతే కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం నిర్ణయించాలని మా కంటే ముందు మా లెక్క ప్రకారం అయితే ఎన్నికలు అయిపోతూనే సెకండ్ ఎస్ఆర్సిని వేసివుంటే ఇప్పటికి ఎస్ఆర్సి రిపోర్టు వచ్చివుండేదేమో! జనరల్గా మూడు, నాలుగు సంవత్సరాల్లో ఎస్ఆర్సి రిపోర్టు వస్తుంది. ఇంతకుముందు 1953లో ఫస్ట్ ఎస్ఆర్సి రిపోర్టు రెండు, మూడేళ్లలో వచ్చింది. అట్లాగే మనం అధికారంలోకి వచ్చిన వెంటనేసెకండ్ ఎస్ఆర్సిని వేసివుంటేఈ పాటికి రిపోర్టు వచ్చేదేమో. తప్పకుండా వచేది అధ్యక్షా. ఆరోజు మేం రెండవ ఎస్ఆర్సి వేయటానికి సిద్ధమైతే టిఆర్ఎస్ వాళ్లే వద్దు అందరి ఆలోచనలు తీసుకుందాము అందరి కాన్సెన్సస్ తీసుకునే ప్రయత్నం చేద్దామని చాలా గట్టిగా అన్నారు. కాబట్టి ఈ సమస్య ఎట్లా తేలేది? కాబట్టి ఆ సమస్య అట్లానే వుండిపోయింది. ప్రణబ్ ముఖర్జీ కమిటీ కూడా అట్లాగే వుంది. అధ్యక్షా, నేను ఒకటే మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఏమన్నదో మాకే తెలియకుండా టిఆర్ఎస్ వారు వారంతట వారే ముందుగా అనౌన్స్ చేసే వాళ్లు. కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఇట్లా అన్నదని చంద్ర శేఖర్ రావు గారే ఒక్కోసారి ముందుగా చెప్పేవారు. అధ్యక్షా అలాంటి సందర్భాలలో నేను కాంగ్రెస్ పార్టీలో వున్నానా లేక వాళ్లు కాంగ్రెస్ పార్టీలో వున్నారా అన్న అనుమానం కలిగేది. కొన్ని సందర్భాలలో ఇక్కడ మీ అవసరం లేదు మేం ఢిల్లీలోనే చూసుకుంటామనేవారు. అట్లాగే ఈ సమస్య ఎప్పటికప్పుడు తీరుద్దామనుకుంటే..... 610 జివో ఇంప్లిమెంటేషన్ మేం మొదలుపెట్టే ప్రయత్నం చేస్తే ఇక తెలంగాణా వస్తుంది కాబట్టి, అసలు 610 జివో అవసరం లేదు. దాని గురించి మరచిపోండి అన్నారు. నేనైతే మరలా మనవిచేస్తున్నాను.

టీఆర్ఎస్ పార్టీ సోనియా గాంధీ నిర్ణయానికో, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికో వదలివేయమన్నారు. బయటి పార్టీవారే అలా అన్నారు కాబట్టి మేం కాదని చెప్పడం మర్యాదగా ఉండదు కదా! అందుకే ఆ మాట కూడా చెప్పలేకపోయాం . అటువంటి పరిస్థితుల్లో చంద్రశేఖర్రావుగారు అంతకు ముందు కేంద్ర ప్రభుత్వానికి రాజీనామాచేసి కరీంనగర్ ఉప ఎన్నికలో తాను రాజీనామా చేసిన కారణాన్ని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఆయన ఈ అంశాన్ని కేంద్రం తొందరగా తేల్చడంలేదని రాజీనామా చేశారు. రాజీనామా చేసిన తరువాత He wanted to prove a point which he has proved. నేను కాదనడంలేదు. ఎన్నికల్లో చంద్రశేఖరరావు గారు ఓడిపోతే తెలంగాణ వాదమే పూర్తిగా మసకబారుతుందనే భావం కలగజేశాడు. He has made a point and proved that, that sort of sentiment is there in a particular area. నేను కాదనడంలేదు. అది ఈరోజు కూడా తెలంగాణ సెంటిమెంట్ లేదని ఎవరూ అనడంలేదు. It is very much there. తెలంగాణ సమస్య తీర్చడానికి చాలా చాలా సమస్యలున్నాయి. తెలంగాణ సమస్య సెంటిమెంట్తో ముడిపడి ఉన్నదంటే మిగిలిన సెంటిమెంటు విషయాలు కూడా చూడవలసిన అవసరముంది. మిగిలిన పార్టీలతో మాట్లాడవలసిన అవసరముంది. But, still Congreee is saying that the issue is very much open. We are trying to arrive at consensus. The Pranab Mukherjee Committee is very much in existence. అనే మాట అంటున్నాం. ఇది తప్పా ? ఇది దాటవేయడమో, మోసం చేయడమో, దగా చేయడమో కాదు. అటువంటి అవసరం కాంగ్రెస్ పార్టీకి లేదు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా అటువంటి ఆలోచన చేయదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎటువంటి గడ్డి కరవదు అని చరిత్ర రుజువు చేసింది. కాశ్మీరు ఎన్నికల్లో ఫరూక్ అబ్దుల్లా అధికారంలోకి వస్తాడని తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను నిర్వహించింది. అలాగే పంజాబులో బర్నాలా ప్రభుత్వం వస్తుందని తెలిసినా రాజీవ్గాంధీగారు ఎన్నికలు నిర్వహించారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ది పొందడంకోసం సిద్ధాంతాలకు రాజీపడలేదు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మహాత్మాగాంధీగారి లాంటి మహా నాయకులను పోగొట్టుకున్నాం. సిద్ధాంతాలకోసం అలాంటి మహానాయకులను పోగొట్టుకున్నాం తప్ప, సిద్ధాంతాలతో కాంగ్రెస్

పార్టీ ఎప్పుడూ రాజీపడలేదు. లౌకికవాదంకోసం దేశాన్ని అవిచ్ఛిన్నంగా, అఖండ భారతదేశంగా ఉండడంకోసం మహానాయకుల ప్రాణాలు కోల్పోయిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. అటువంటి కాంగ్రెస్ పార్టీకి ఎవరినైనా మోసం చేయాలనే, ద్రోహం చేయాలనే ఉద్దేశం ఉంటుందా? అలాంటి కాంగ్రెస్ నాయకత్వం ప్రతి విషయంలోనూ.........

(అంతరాయం)

చంద్రబాబు నాయుడుగారు నాగురించి చెప్పిన విషయాలగురించి మాట్లాడవద్దని అనుకుంటున్నాను. నేను మత కల్లోలాలు రెచ్చగొట్టేవాడినా? మనుషుల ప్రాణాలు తీసేవాడినా? అని ఆయన మాట్లాడిన విషయాలు ప్రజలందరికీ తెలుసు. అందునా, చంద్రబాబునాయుడుగారు సభలో లేనపుడు, వారి గురించి మాట్లాడదలచుకోలేదు. ఈ రోజు ఉదయాన్నుంచి తెరాస సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సక్రమంగా జరగడంలేదని చెప్పారు. అభివృద్ధి అంతా కేవలం పులివెందులకో, కడపకో పరిమితమైపోతుందని అన్నారు. రాష్ట్రం అంటే కేవలం పులివెందులనో, లేక కడపనో అని ముఖ్యమంత్రి అనుకుంటున్నారని అన్నారు. పులివెందుల రాష్ట్రంలో ఒక భాగం అవునో, కాదో వారు మాట్లాడిన విషయాలగురించి నేను మాట్లాడదలచుకోలేదు. ఇక ఉద్యోగాల సంగతి మాట్లాడారు. రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఎక్కడిచ్చారని అడిగారు? రాష్ట్రంలో ప్రతి ఖాళీని భర్తీచేస్తున్నాం . ఇప్పటికి దాదాపు యాభై వేల ఖాళీలను భర్తీచేశాం . మేం అధికారంలోకి వచ్చిన తరువాత 37,000 మంది పోలీసు కానిస్టేబుళ్లను రిక్రూట్ చేసే ప్రక్రియ మొదలైంది. దాదాపు ఇరవై వేల టీచరు పోస్టులు రిక్రూట్‌చేసే ప్రక్రియ కూడా మొదలవుతుంది. గత సంవత్సరం కన్నా ముందు సంవత్సరం 17 వేల మందిని నియమించాం . గ్రూప్ -1, మరియు గ్రూప్-2 ఉద్యోగాల నియామకం చాలా రోజులనుంచి మానేశారు. మేం వాటి నియామకాలు చేపట్టడం జరిగింది. 2000 మంది డాక్టర్లను, 1500 మంది వెటర్నరీ డాక్టర్లను, ఆరు వేల మంది నర్సులను, ఇరవై ఐదువేల మంది ఆదర్శ రైతులను నియమించాం. ఇంకా ఇరవై ఐదు వేల మందిని నియమించబోతున్నాం. ప్రతి చోట ఉపాధికల్పన విషయంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలో ఖాళీలు భర్తీచేస్తున్నాం . ప్రస్తుత సంవత్సరంలో మార్చి నెలాఖరుకు దాదాపు నాలుగు లక్షల మందికి ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్ అంటే చిన్న ఉద్యోగాలు మొదలుకొని, పెద్ద ఉద్యోగాల వరకు, ఐటీ, బీపీఓ, సర్వీస్ రంగాలకు సంబంధించి ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం కనీసం పది లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం . రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నది.

నీటిపారుదల ప్రాజెక్టులన్నీ తామే ప్రారంభించామని ప్రధాన ప్రతిపక్ష నాయకులన్నారు. వారు మొదలుపెట్టారా, మేం మొదలుపెట్టామా అనే విషయాన్ని వారి విజ్ఞతకే వదలివేస్తున్నాను. దాని గురించి ప్రజలే నిర్ణయిస్తారని తెలియజేస్తున్నాను. కానీ టీఆర్ఎస్ సభ్యులు కానీ, మరొకరు కానీ మాట్లాడుతూ ఉన్న డబ్బు అంతా కడప జిల్లాలోనూ, రాయలసీమలోని జిల్లాల్లోనూ ఖర్చుపెడుతున్నామని మాట్లాడుతున్నారు. ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించి ఒక ఉదాహరణ మటుకే చెబుతాను. కొత్త ప్రాజెక్టులపైన ఇరిగేషన్ శాఖలో ఈ నాలుగు సంవత్సరాల్లో మేం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.23,545 కోట్లు ఖర్చు అయింది. అందులో తెలంగాణ ప్రాంతానికి రూ.11,776 కోట్లు అంటే యాభై శాతం ఖర్చు అయింది. తెలంగాణ జనాభాను తీసుకున్నట్లయితే కేవలం ముప్పై నుంచి నలభై శాతం మాత్రమే ఉంది. మేం యాభై శాతం ఖర్చు పెట్టాం . మేం తెలంగాణాకు ఏమైనా తక్కువ చేశామా అని గమనించాలని కోరుతున్నాను. ఒకవేళ ఏ ఒక్కరైనా అలా అనుకుంటే I am only telling the facts. అందుకే దానికోసం ఒక స్టాట్యూటరీబాడీని

ఏర్పాటుచేయబోతున్నాం . ఆ బాడీకి సంబంధించి ఈ ఈ సమావేశాలలోపు చర్చకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం .

సా.5.50

That can go on forever as long as the State exists. It can be a Statutory Body exactly like Finance Commission in Government of India. Government of India లో ఫైనాన్స్ కమిషన్ అని ఒకటి ఉంటుంది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి constitute చేయబడుతుంది. ఈ ఫైనాన్స్ కమిషన్ different States కు సంబంధించి developmental indexes ను గమనించి, కేంద్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఏవిధంగా devolve కావాలి, ఏఏ ప్రాంతాలకు devolve కావాలనే విషయాన్ని చూస్తుంది. Bombay gets highest income for the Government of India. But per capita తీసుకుంటే Assam and North Eastern States get the highest per capita benefit from the Government of India. Bombay కు సంబంధించిన వాళ్లు గానీ, మహారాష్ట్రకు చెందిన వాళ్లు గానీ, మహారాష్ట్రలో ఎక్కువ ఆదాయం వస్తుంది, దీన్ని తీసుకెళ్లి అస్సాంలో లేదా నార్త్ ఈస్టర్న్ స్టేట్లలో ఖర్చు పెడితే ఎలా అని అనడం భావ్యం కాదు. We are a country, Country అన్నపుడు సమతుల అభివృద్ధి అన్ని చోట్లా జరగాలన్నది తప్పకుండా ఉండాలి. ఏ ఒక్క ప్రాంతమైనా, ఏ ఒక్క జిల్లా అయినా సమాన నిష్ప త్తిలో అభివృద్ధి జరగకపోతే, జరపవలసిన అవసరం తప్పకుండా వుంది. ఆవిధమైన అభివృద్ధి జరగకపోతే, disparities అలా కంటిన్యూ అయితే ఆ heart burn ఉంటుంది, కడుపులో మంట ఉంటుంది. కడుపులో మంట ఉంటే రకరకాలైన ఆలోచనలు చేస్తారు. కొన్ని చోట్ల తీవ్రవాదం వైపు మొగ్గు చూపుతారు, మరొక విధ మైన ఆలోచనలు చేస్తారు. ఒక సంఘం కానీ, ఒక కమ్యూనిటీ గానీ, ఒక క్యాస్ట్ గానీ, ఒక క్రీడ్ గానీ వెనుక బాటుతనంలో ఉంటే , ఏదో ఒక రకంగా ఆ వెనుకబాటుతనాన్ని రూపుమాపవలసిన అవసరం నాగరిక సమాజం మీద వుంది, నాగరిక ప్రభుత్వం మీద వుంది. ఆవిధంగా చేయడం బాగానే ఉన్నదని మేము అను కుంటున్నాం . అందరికీ అనుకూలంగా, ఇంపుగా ఫైనాన్స్ కమిషన్‌లా ఒక Statutory Authority ను ఏర్పాటు చేయాలన్నది మా ఆలోచన . కేంద్రానికి సంబంధించి in fact, Finance Commission also suggests ways and means to increase the revenues of the Government of India. అలాగే రాష్ట్రానికి సంబంధించిన రెవెన్యూస్‌ను ఏవిధంగా increase చేయాలనే విషయంలో ఈ అథారిటీ సూచి స్తుంది. ఇటువంటి Statutory Committee లో న్యాయ కోవిదులను తీసుకురావచ్చు, ఆర్థిక శాస్త్రవేత్తలను తీసుకరావచ్చు, సాంఘికపరమైన విషయాలను ఆలోచన చేసే సామాజిక శాస్త్రవేత్తలను తీసుకొని రావచ్చు . మిగిలిన ప్రాంతాలకు సంబంధించిన వాళ్లను, మిగతా రాష్ట్రాలకు సంబంధించిన వాళ్లను కూడా తీసుకరావచ్చు . అందులో ఇబ్బందేమీ లేదు. ఆవిధంగా ఒక మంచి Statutory Body ను తీసుకొని వచ్చి అన్ని ప్రాంతాలకు సంబంధించి, అన్ని జిల్లాలకు సంబంధించి సమతులాభివృద్ధి కోసం ప్రత్యేకమైన పద్ధతుల్లో కృషి చేస్తే బాగుంటుందన్నది మా ఆలోచన . We will bring that as a discussion item before the end of this Session.

అధ్యక్షా, వింటుంటే చాలా బాధాకరంగా ఉంటోంది. మమ్మల్నంటే పడతాం, ఎందుకంటే మాకు అలవా టైపోయింది. ఎంత బాగా పని చేసినా కూడా ప్రతిపక్షాలు, మరీ ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షానికి రోజూ అదే

పని . అప్పుడప్పుడు మా కమ్యూనిస్ట్ మిత్రులు కూడా అంటుంటారు, టిఆర్‌యస్ వాళ్లు ఇప్పుడు దూరం అయ్యారు గానీ, అప్పుడప్పుడు వాళ్లు కూడా అంటుంటారు. మమ్మల్నంటే అన్నారు గానీ, ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారిని, సోనియాగాంధీగారిని , కాంగ్రెస్ పార్టీని – మోసం చేశారని, అన్యాయం చేశారని మాట్లాడడం ఏమాత్రం పద్ధతిగా లేదు. దయచేసి ఇప్పటికైనా కోరుతున్నాను, స్పీకర్‌గారికి కూడా మనవి చేస్తున్నాను. మళ్లీ ఒకసారి వాళ్లను పిలిచి అడగండి, ఈరోజే వారి రాజీనామాలు ఒప్పుకోవలసిన పని లేదు. సాయంత్రానికో, రాత్రికో మళ్లీ ఒకసారి వారిని పిలిచి, మా అందరి తరఫున, ఈ సభ తరఫున వారిని రిక్వెస్ట్ చేయండి, kindly do not go on with your desire or inclination. Let us all work together. అన్ని ప్రాంతాలకు సంబంధించి సమతులాభివృద్ధిని సాదిద్దాం . తెలంగాణాకు సంబంధించి, మీ ఆలోచన విధానం గురించి, కాంగ్రెస్ అధిష్టాన వర్గం వాళ్లు ఇంకా ఆలోచన చేస్తూనే వున్నారు. Common Minimum Programme లో గానీ, లేకపోతే సోనియాగాంధీగారు చెప్పింది గానీ at an appropriate time, appropriate decision will be taken అని చెప్పారు కాబట్టి ఇంతలోపు తొందరపడకండి, మీరే ఒక జడ్జి అనుకున్న వారిని ఓపిక లేక చేశారనే పేరు మాకొద్దు . కొంత ఓపిగ్గా వుండి, రాష్ట్రం యొక్క సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం .ఏ . గఫూర్ : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి అంశం చెప్పారు, సభలో లేని వాళ్ల గురించి మాట్లాడడం మంచిది కాదని అన్నారు, అందుకు నేను వారిని అభినందిస్తున్నాను. కానీ ముఖ్యమైన ఒక అంశం మీద మాత్రం ఇంతవరకూ స్పష్టత రావడం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా వీరప్ప మొయిలీ వచ్చిన తర్వాత, ఆయన హైదరాబాదుకు వచ్చిన సందర్భంలో ఒక ఎనౌన్స్‌మెంటు చేశారు, Second SRC కి పోతున్నామని. మళ్లీ మూడు, నాలుగు రోజుల తర్వాత, ఎఐసిసి వాళ్లు చెప్పారో, ఎవరు చెప్పారో మాకు తెలియదు గానీ, అటువంటి ఆలోచన మాకు లేదని అన్నారు. ఈ సభలో కూడా – ఒకవైపు సమైక్య వాదాన్ని సమర్థిస్తూ మాట్లాడుతున్నారు, ఇంకొక వైపు ప్రాంతీయ వాదాన్ని సమర్థిస్తూ మాట్లాడుతున్నారు. మిమ్ములను ఎలా అర్థం చేసుకోవాలో మాకైతే తోచడం లేదు. ఇప్పటికైనా ఒక స్పష్టత వచ్చేలా మాట్లాడండి. మీది ఒక పెద్ద జాతీయ పార్టీ . ఒక జాతీయ పార్టీ, ఒక ఖచ్చితమైన వైఖరి తీసుకోకుండా, జనాలను సందిగ్ధంలో పెట్టి, రాష్ట్రంలో ఒక నమ్మకం లేనటువంటి పరిస్థితిని తీసుకొస్తున్నారు. ఏమిటి, కాంగ్రెస్ పార్టీ విధానమేంటో అర్థం కాని పరిస్థితి అని ప్రజలు అనుకుంటున్నారు కాబట్టి తొందరగా స్పష్టత వచ్చేలా నిర్ణయం తీసుకుంటారా లేక ఎలక్షన్స్ వరకు కూడా ఇలానే ఉంటుందని చెబుతారా?

తెలంగాణాలో 40 శాతం జనాభా వున్నప్పటికీ మేము 50 శాతం నిధులను ఇరిగేషన్‌లో ఖర్చు పెడుతున్నామని చెప్పారు. మంచిదే, అయితే ఒక అపప్రద లేక ఒక ప్రచారం లేదా వాస్తవంలో అంకెలు కూడా చూపిస్తున్నాయి , గోదావరి నది మీద నిర్మించే ప్రాజెక్టుల పనులు చాలా స్లో గా నడుస్తున్నాయి, తెలంగాణా ప్రాజెక్టులు స్లో గా నడుస్తున్నాయి, అందులో ప్రత్యేకించి ఎల్లంపల్లి, దేవాదుల గానీ, ఇవి చాలా కాలం క్రింద రావలసి వుండె, రాలేదు. ఖమ్మం జిల్లాకు ఉపయోగపడే దుమ్ముగూడెం ప్రాజెక్టుకు ప్రభుత్వం డబ్బులు ఖర్చు పెట్ట లేదని అంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేసేదేమంటే, తెలంగాణా అభివృద్ధికి మీరు మరిన్ని ఎక్కువ నిధులు ఖర్చు పెట్టండి, గోదావరి మీద ప్రాజెక్టులను టైమ్‌బౌండ్ ప్రోగ్రాము క్రింద పెట్టి మీరే స్వయంగా రెవ్యూ చేయండి. తద్వారా రాష్ట్రంలో వెనుకబాటుతనాన్ని నిర్మూలించడానికి ప్రత్యేక కృషి చేస్తే ఆటోమేటిక్‌గా సెంటిమెంట్స్ కూడా పోతాయి. ఆవిధంగా సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భావన వస్తుంది. సాగర్

మీద ఎత్తిపోతలను గవర్నమెంటు తరపున నిర్వహించండి. తెలంగాణా ప్రాజెక్టులను పూర్తి చేయండి, నిధులు ఇక్కడ ఎక్కువ ఖర్చు చేయండి, తెలంగాణా ఉపాధికి కృషి చేయండని కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సుదీర్ఘంగా చాలా అంశాలు ప్రస్తావించారు. రాజీనామాలు చేసిన టిఆర్‌యస్ సభ్యులను అప్పీల్ చేయమన్నారు. సరే, అప్పీల్ చేస్తే వాళ్లు వస్తారా రారా అన్నది వాళ్లిష్టం, మనం చెప్పలేం . వారి ఏకైక ఎజెండా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం అని మనం ప్రత్యేకంగా చెప్పన క్కర్లేదు. అది అందరికీ తెలిసిందే. నేను మొన్న క్లారిఫికేషన్స్ సందర్భంలో కూడా చెప్పడం జరిగింది. ఇక్కడ మన రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణా విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయని, రెండు ధోర ణులు కనబడుతున్నాయని చెప్పడం జరిగింది. ఒకటి – సమైక్య వాదం , రెండు – ప్రత్యేక వాదం . ప్రత్యేక వాదంలో మళ్లీ రెండు అంశాలు వున్నాయి, ఒకటి – అభివృద్ధితో కూడిన తెలంగాణా కావాలా, రెండు – ప్రత్యేక తెలంగాణా కావాలా అనే భావన వుంది. అందువల్ల మీ పార్టీ నుంచి ఈ విషయంపై స్పష్టమైన అభిప్రాయం వుంటే బాగుంటుందన్నది మా సూచన .

ప్రాజెక్టుల విషయానికి సంబంధించి, ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి అవి నడుస్తూనే వున్నాయి. అందులో గోదావరి నది మీద కట్టే ప్రాజెక్టుల విషయంలో ఆలస్యం జరుగుతోంది, దాని విషయంలో క్లారిటీ కావాలి. ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో నిర్మిస్తే బాగుంటుందన్నది మా అభిప్రాయం . కాంతాల పల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని స్పీడప్ చేస్తే బాగుంటుంది, అలాగే దుమ్ముగూడెం ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరు తున్నాం .

సా.6.00

అధ్యక్షా, 610 GO ఇంప్లిమెంటేషన్‌కి సంబంధించి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అమలుజరుగుతున్నా రీపాట్రియేషన్ మరియు ఇతర విషయాలకు సంబంధించి ఉద్యోగులంతా ఆందోళనలో ఉన్నారు. ఆ సెంటిమెంట్ బలోపేతం కావడానికి ఆస్కారం ఉంది. అందువల్ల 610 GOని చిత్తశుద్ధితో అమలు చెయ్యమని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఉభయ కమ్యూనిస్ట్ పార్టీల సభ్యులు మంచి సలహాలు ఇచ్చారు. సమస్యను రిజాల్వ్ చెయ్యాలని మాకూ ఉంది. కాని, చెయ్యడానికి అనుకూలమైన పరిస్థితులు లేవనేదే మా బాధ. నేను ఇంతకు ముందు చెప్పాను. మహిళలకు సంబంధించి పార్లమెంట్‌లో, అసెంబ్లీలో రిజర్వేషన్స్ కల్పించాలని కాంగ్రెస్ పార్టీ చాలా గట్టిగా ఆలోచన చేస్తుంది, ప్రయత్నం చేస్తుంది. మా చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరు కదా? ముఖ్యంగా అటామిక్ న్యూక్లియర్ డీల్ విషయంలో మేము ఎంత సీరియస్‌గా ఉన్నామో మీకు తెలుసు కదా! No one else may need to say that. మేము ఎంత సీరియస్‌గా ఉన్నా చెయ్యలేకపోతున్నాము. కారణం ఏమిటంటే, మీరందరూ వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి ఇందులో కూడా ఈ విధమైన సమస్యలున్నాయి. కన్సెన్సస్ ఎమర్జ్ కావడం లేదు కాబట్టి చెయ్యలేకపోతున్నాము. ఆ కన్సెన్సస్ పొలిటికల్ పార్టీస్‌తో, స్టేక్ హోల్డర్స్‌తో కావలసి వస్తుంది, అది వీలు కావడం లేదు. ఇది సమస్య అని అంటున్నాము. But, still the issue is alive, as and when it can be decided, it will be decided. అందుకని అప్రాప్రియేట్ అని టైం పెట్టాము. So, let us work for a solution at an appropriate time.

రెండవది, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి చెప్పారు. You cannot bite something which you cannot chew. ఎంతైతే నోట్లో పెట్టుకోగలుగుతామో అంతే నములడానికి అవకాశం ఉండాలి. నములడానికి అవకాశం లేకండా నోట్లో పెట్టుకుంటే చాలా ఇబ్బంది పడతాము. కొన్ని ప్రాంతాలకు సంబంధించి బడ్జెట్ అలకేషన్స్ పెట్టుకుంటాము. బడ్జెట్ ఈ మేరకు అని పెట్టుకుంటాము. నలభై శాతం జనాభా ఉన్న ప్రాంతాలకు యాభై శాతం బడ్జెట్ పెట్టి, ఆ యాభై శాతం బడ్జెట్‌లో ఏ మేరకు ఏ ఏ ఎకరాలకు తొందరగా నీళ్లు ఇవ్వగలుగుతాము, ఏ ఏ ప్రాజెక్టులు తొందరగా పూర్తి చెయ్యగలుగుతామనే విషయాలను చూడాలి. Ultimate గా proof pudding is eating గే కదా! నేను ప్రాజెక్ట్ కట్టాను అని గవర్నమెంట్ అంటే ఎవరికీ ఇష్టం ఉండదు కదా! No one will be happy about it . ప్రాజెక్టులు కట్టేది ఫోటోలు తీసి, సంతోషపడడానికి కాదు కదా! ప్రాజెక్టులు కట్టాలంటే కాలువలు నిర్మాణం కావాలి, ఆ కాలువల ద్వారా చిన్న కాలువలు, పెద్ద కాలువలు అన్నీ రావాలి. Ultimate గా పొలంలోకి నీళ్లు రావాలి. దానిని దృష్టిలో పెట్టుకొని ఉన్న డబ్బు సక్రమంగా ఖర్చుపెట్టి ఎంత ఎక్కువగా పొలంలోకి నీళ్లు వచ్చే వీలుంటే అంత ఎక్కువగా ప్రయత్నం చేస్తున్నాము. దీనిపై ఖర్చు చెయ్యడానికి ఇంత డబ్బు ఉంది అన్నప్పుడు, అందులో కనీసం యాభై శాతమైన మిగిలిన రెండు ప్రాంతాలకు కలిపి ఖర్చు పెట్టాలి కదా! అసలు ఆంధ్రా ప్రాంతానికి సంబంధించి చాలా తక్కువ ఖర్చు పెడుతున్నాము. దీనికి సంబంధించి డిమాండ్స్‌లో చాలా డీటెయిల్డ్‌గా మాట్లాడుదాము. Thanks to some political parties. పోలవరం ప్రాజెక్టుకు వాళ్లు అడ్డుపడ్డారు. పోలవరం ప్రాజెక్టుకు అడ్డుపడకపోతే ఈపాటికి దాని మీద కూడా ఖర్చు వచ్చేది. మేము అయితే చిత్తశుద్ధితో తెలంగాణాప్రాంతానికి సంబంధించి, ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ప్రాజెక్టులను నిర్మించే ఏర్పాటు చేస్తున్నాము. సి.పి.ఐ పార్టీ కూడా ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి చూసి వచ్చింది. They were really happy. దాంట్లో అనుమానం లేదు. ఇంకా ఎక్కువ చెయ్యాలనుకుంటే కేంద్రప్రభుత్వం నుండి ఎక్కువ నిధులు తెప్పించే ప్రయత్నం చేద్దాం. మన రాష్ట్రానికి సంబంధించిన నిధులలో ఇంకా ఎక్కువగా ఖర్చు పెడతాము. వచ్చే సంవత్సరం 16,500 కోట్ల రూపాయలని అనుకుంటున్నాము. దాంట్లో ఇంకా ఏమైనా పెంచడానికి అవకాశం ఉంటే చూద్దాము. మొత్తం మీద రాష్ట్రానికి సంబంధించి సమతుల్యమైన అభివృద్ధితోబాటు తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఎక్కువ అభివృద్ధి చెయ్యడానికి ఈ రాష్ట్రప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందనే విషయాన్ని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 AM tomorrow. i.,e., 5th March, 2008

(The House then adjourned at 6.05 PM to meet again at 8.30 AM tomorrow i.,e., 5th March, 2008)